సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00

సంపుటి: 18
సంచిక: 311

ఆదివారం 1-2-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండుగ రోజు'

GRT JEWELLERS Since 1964

ANDHRA PRADESH | TELANGANA | KARNATAKA | TAMIL NADU | PUDUCHERRY || SINGAPORE

Shop online at: www.grtjewels.com | GRT LIVE VIDEO SHOPPING Shop from the comfort of your home

: 1800 203 1000 / 1800 599 1515 | Follow us:

SCAN THE QR CODE FOR STORE LOCATOR

ఆమెకు ఆర్థిక శక్తి!

● జెండర్ బడ్జెటింగ్

'బడ్జెట్ అనేది మన స్వేచ్ఛకు పరిమితులు విధించకూడదు. మరింత స్వేచ్ఛ ఇవ్వాలి' అనేది పాత మాట. ' బడ్జెట్ అనేది స్వేచ్ఛ మాత్రమే కాదు మహిళా సాధికారతకు దారి చూపాలి. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు బడ్జెట్ ద్వారా కొత్త శక్తి ఇవ్వాలి' అనేది కొత్త మాట. 'బడ్జెట్-2026' నుంచి మహిళలు ఆశిస్తున్నది ఏమిటి? బడ్జెట్ రూపకల్పనలో జెండర్ ఇన్‌టెన్షనాలిటీ ప్రాధాన్యత ఏమిటి? ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు కావాల్సింది ఏమిటి?... తెలుసుకుందాం...

గత కాలాల సంగతి ఎలా ఉన్నా, ప్రస్తుతం బడ్జెట్ రూపకల్పనలో జెండర్ ఇన్‌టెన్షనాలిటీ (జేఈ) కీలకంగా మారింది. 'జేఈ' అనేది మహిళల అవసరాలు, ఆకాంక్షలు, ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని చేసే డిజైనింగ్.

'గత బడ్జెట్ చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లకు కొత్త అవకాశాలను సృష్టించింది, పెట్టుబడి, టర్నోవర్ పరిమితులను పెంచింది. క్రెడిట్ గ్యారెంటీ కవరేజీని రూ. 5 కోట్ల నుండి రూ. 10 కోట్లకు రెట్టింపు చేసింది. స్టార్టప్‌లు, ఎగుమతిదారులకు అధిక కాలపరిమితి గల రుణాలను అందించింది. రాబోయే అయిదేళ్లలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలకు రూ. 2 కోట్ల వరకు టర్మ్ లోన్లు అందించాలనే ప్రభుత్వ ప్రణాళికతో ఉపశమనం లభించింది. పెద్ద సంస్థలను స్థాపించాలని, పారిశ్రామిక వృద్ధికి దోహదపడాలని, ఉద్యోగాలు సృష్టించాలని మహిళలు కోరుకుంటున్నారు' అంటున్నారు భారతీయ యువశక్తి ట్రస్ట్ (బివైఎస్‌టీ) మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మీ వెంకటేశన్.

జెండర్ బడ్జెటింగ్ అంటే...

జెండర్ బడ్జెటింగ్‌ను జెండర్ సెన్సిటివ్ బడ్జెట్ అని కూడా పిలుస్తారు. బడ్జెట్‌లో లింగ అసమానతలు లేకుండా చూసుకోవడమే జెండర్ బడ్జెటింగ్. ముఖ్యమైన అంశాలలో మహిళలు కీలక నిర్ణయాలు తీసుకునేలా చేయడం, పురుషులు, మహిళల మధ్య వనరుల పంపిణీలో సమానత్వం ఉండేలా చూడడం జెండర్ బడ్జెటింగ్ ప్రాథమిక లక్ష్యం.



సెంటర్ ఫర్ ఎక్సలెన్స్

2026 బడ్జెట్ నుండి ఆశిస్తున్న వాటిలో ముఖ్యమైనది...అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి మహిళలకు తగినంత సహకారం అందించడం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్స్, డీప్-టెక్ లాంటి రంగాలలో మహిళల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని పీహెచ్‌డీ సీసీఐ (పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్) మహిళల ప్రతినిధి బృందం కోరుతోంది.

ప్రోత్సాహకాలు, విధానపరమైన మద్దతు ద్వారా మహిళల నేతృత్వంలోని పరిశ్రమలు, సేవారంగాలకు ప్రోత్సాహం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నత విద్య అభ్యసించే మహిళలకు, ముఖ్యంగా 'స్టెమ్' విభాగాలకు సంబంధించిన మహిళలకు స్కాలర్‌షిప్‌లు అందించాలని, మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరుచుకోవడానికి మహిళల నేతృత్వంలోని వ్యాపార సంస్థలకు పన్ను ప్రోత్సాహకాలను అందించాలనీ కోరారు. ఆఫీసులలో మహిళా ఉద్యోగులకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ నివారణలాంటి ఆరోగ్య సంరక్షణ సేవలకు సంబంధించి ఆరోగ్య పథకాలను అందించాలని కోరారు.

మెరుగైన ఆర్థిక వ్యవస్థ కోసం..

'మహిళల నేతృత్వంలోని కంపెనీలకు అందుబాటులో ఉండే పథకాలను ప్రవేశ పెట్టాలని, ముఖ్యంగా కొలేటరల్-ఫ్రీ క్రెడిట్, వడ్డీ రాయితీ...మొదలైన వాటి ద్వారా సహకారం అందించాలని కోరుకుంటున్నాను. చిన్నా, పెద్ద పట్టణాలలో ఉన్న మహిళా వ్యాపారులలో ఎంతో సృజనాత్మకత ఉంది. గొప్ప ఆశయాలు ఉన్నాయి. ప్రోత్సాహకాలు అందించడం ద్వారా వారి సామర్థ్యాన్ని మరింతగా మెరుగుపరచవచ్చు. మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో వారు కీలక భాగస్వాములు అయ్యేలా సహాయపడవచ్చు. మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడం అనేది కేవలం కలిసికట్టుగా ముందుకు సాగడం మాత్రమే కాదు భవిష్యత్తు కోసం మెరుగైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం కూడా' అంటున్నారు క్రిమినల్ లాయర్ నుంచి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారిన 'రూట్స్ కేఫ్' ఫౌండర్ మీనాక్షి కుమార్.

'మన దేశంలో రిటైల్ కాస్మెస్యూటికల్ పరిశ్రమలో ఎంతో మార్పు వచ్చింది. దీనిలో మహిళా వినియోగదారులు కీలకపాత్ర పోషిస్తున్నారు. స్వల్పకాలిక పరిష్కారాల కంటే దీర్ఘకాలిక చర్మ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కాస్మెస్యూటికల్స్‌ను కేవలం అందాల విభాగంగా మాత్రమే చూడకుండా ఆరోగ్య సంరక్షణ-విశ్లేషణ వర్గంగా అధికారికంగా గుర్తించే అవకాశాన్ని కేంద్ర బడ్జెట్ 2026 ఇస్తుందని ఆశిస్తున్నాం. సమర్థవంతమైన చర్మ సంరక్షణ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆ రంగం మరింత అభివృద్ధి అయ్యేలా చేయవచ్చు. దేశీయ తయారీ, ఎగుమతులను ప్రోత్సహించడం ద్వారా మన దేశంలోని బ్యూటీ-ఫార్మా పరిశ్రమ బలోపేతం అవుతుంది. దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుంది' అంటున్నారు బ్యూటీ-ఫార్మాకు చెందిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌లు.

అసమానతలు లేకుండా...

మా వాహక్, విట్ట సఖీగా మహిళలు సమర్థవంతంగా పనిచేస్తున్నారు. '2047 నాటికి అందరికీ బీమా' అనే లక్ష్యాన్ని చేరుకోవడానికి బీమా వాహక్‌లకు కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చి, ప్రోత్సాహకాలను అందించాల్సిన అవసరం ఉంది.

'బడ్జెట్ అనేది ఎప్పుడూ ఆసక్తికరమే. అయితే గత కొంతకాలంగా స్త్రీ సాధికారత దృష్ట్యా అది మరింత ఆసక్తికరంగా మారింది. జెండర్ బడ్జెటింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చే ధోరణి పెరగడం సంతోషం కలిగిస్తోంది. బడ్జెట్‌లో మహిళలకు ఇచ్చే ప్రాధాన్యత మీదే వారి పురోగతి ఆధారపడి ఉంటుంది' అంటున్నారు ఆర్థిక విశ్లేషకులు.

తాజ్ మహల్ డైమండ్ @74 కోట్లు...

17వ శతాబ్దంలో మొఘల్ రాణి నూర్జహాన్ వాడిన నగ అది. బ్రిటిష్ కాలంలో దేశం దాటిన ఆణిముత్యం 1972లో ఎలిజబెత్ టేలర్‌కు గిఫ్ట్ ఇచ్చిన రిచర్డ్ బర్టన్ ఇప్పుడు హాలీవుడ్ నటి మార్గోట్ రాబీ చేతిలో నూర్జహాన్ నగ

హాలీవుడ్ నటి మార్గోట్ రాబీ తన చిత్రం వుథరింగ్ హైట్స్ ప్రమోషన్‌లో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలో ఇటీవల ఆమె లాస్ ఏంజిల్స్‌లోని టీసీఎల్ చైనీస్ థియేటర్‌లో జరిగిన ప్రీమియమ్ షోలో తళుక్కున మెరిశారు. అందులో ఆమె ధరించిన 69.42 క్యారెట్ల నెక్లెస్ అందరినీ ఆకట్టుకుంది. 74 కోట్ల రూపాయల విలువైన ఆ నగ ఇప్పటిది కాదు. 17వ శతాబ్దం నాటిది. చెప్పాలంటే.. అది భారత్‌కు చెందిన అమూల్యమైన నగ. అప్పట్లో మొఘల్ రాణి నూర్జహాన్ వాడిన నగపై.. ప్రత్యేక కథనం..!

జహంగీర్ ఇచ్చిన బహుమతి...

17వ శతాబ్దం ఆరంభంలో మొఘల్ చక్రవర్తి జహంగీర్ అందాల భామ నూర్జహాన్‌ను మనువాడిన విషయం తెలిసిందే..! 1611లో జరిగిన ఈ వివాహం సందర్భంగా ఆయన నూర్జహాన్‌కు ఓ నెక్లెస్‌ను బహూకరించాడు. 69.42 క్యారెట్ల ఆ నగపై అప్పటి అధికారిక భాష పర్షియన్‌లో 'ప్రేమ ఎప్పటికీ శాశ్వతం' అని చెక్కించారు. మొఘల్ సామ్రాజ్యంలో నూర్జహాన్‌ను అందాల రాణి అని, ఫ్యాషన్ డిజైనర్ అని పిలిచేవారు. అంతే కాదు. మొఘల్ బేగంలు ఎవరూ పరదా దాటి బయటకు వచ్చేవారు కాదు. కానీ, జహంగీర్‌కు 20వ భార్య అయిన నూర్జహాన్ మాత్రం రాచరిక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆమె పేరిట నాణేలు కూడా ముద్రితమయ్యాయి. ఆమె ఎన్నెన్నో ఫత్వాలను జారీ చేశారు. న్యాయనిర్ణయంలో.. కోర్టు హాలులో ఆమె జహంగీర్‌తో కలిసి కూర్చుని, తీర్పులిచ్చేవారు. జహంగీర్ మరణం తర్వాత.. ఆమె క్రమంగా పరిపాలనకు దూరమయ్యారు. 1645లో లాహోర్‌లో మరణించారు. ఆ తర్వాత ఆ నెక్లెస్ షాజహాన్ భార్య ముంతాజ్ బేగంకు వారసత్వంగా అందింది.

నగకు నామకరణం...

ముంతాజ్ మరణం తర్వాత.. షాజహాన్ ఆమె పేరిట తాజ్‌మహల్‌ను నిర్మించాడని మనకు తెలుసు. ముంతాజ్ మరణానంతరం ఈ నగకు 'తాజ్ మహల్ డైమండ్' అని నామకరణం చేశారు. అప్పటినుంచి ఈ నెక్లెస్ అదేపేరుతో కొనసాగుతోంది. బ్రిటిషర్ల కాలంలో కొహినూర్ వజ్రం, నెమలి సింహాసనం మాదిరిగానే.. 'తాజ్ మహల్ డైమండ్' నెక్లెస్ కూడా దోపిడీకి గురైంది. ఆ తర్వాత 20వ శతాబ్దం వరకు ఆ నెక్లెస్ ఎన్నెన్నో చేతులు మారి.. 1971లో ఫ్రెంచ్ లగ్జరీ బ్రాండ్ కార్టియర్ చేతికి వెళ్లింది. కార్టియర్ దానికి మెరుగులు దిద్ది, కొన్ని చిన్నచిన్న వజ్రాలు, కెంపులను జోడించారు. విమానాశ్రయంలో అమ్మకానికి పెట్టారు.

ఎలిజబెత్ టేలర్‌కు గిఫ్ట్‌గా...

1972లో అప్పటి హాలీవుడ్ స్టార్ రిచర్డ్ బర్టన్ తన భార్య, నటి ఎలిజబెత్ టేలర్‌కు ఓ చక్కటి గిఫ్ట్ ఇవ్వాలని, అది ఎన్నటికీ గుర్తుండేలా.. చెరిగిపోని గుర్తుగా ఉండాలని భావించారు. ఆ సమయంలోనే.. విమానాశ్రయంలో కార్టియర్ ప్రదర్శనకు పెట్టిన నూర్జహాన్ నగపై ఎలిజబెత్ టేలర్‌కు మక్కువ కలిగింది. దాంతో రిచర్డ్... ఆమెకు తెలియకుండా ఆ నగను కొన్నారు. ఆ తర్వాత ఎలిజబెత్‌కు దాన్ని సర్‌ప్రైజ్ గిఫ్ట్‌గా ఇచ్చారు. దాంతో ఎలిజబెత్ ఉబ్బితబ్బిబ్బైపోయింది. తన ఆభరణాల కలెక్షన్‌లో ఈ నగను ఆమె అత్యంత ప్రముఖంగా చూసుకునేది. క్లియోపాత్రా సినిమా సెట్‌లో ఎలిజబెత్, రిచర్డ్ మధ్య ప్రేమ చిగురించగా..ఈ నగను ఆ ప్రేమకు ప్రతిరూపంగా ఆమె భావించేది. ఎలిజబెత్ తనకు ఆస్కార్ వచ్చినప్పుడు.. ఆ పురస్కారాన్ని అందుకునే సమయంలోనూ ఈ నగను ధరించారు. 2011లో ఆమె మరణం తర్వాత.. ఎలిజబెత్ టేలర్ ఎయిడ్స్ ఫౌండేషన్ కోసం ఈ నగను 8.8 మిలియన్ డాలర్లకు.. అంటే రూ.74 కోట్లకు విక్రయించారు. ఆ తర్వాత ఈ నగ గురించి ఎవరికీ పెద్దగా సమాచారం తెలియదు. నూర్జహాన్ నెక్లెస్‌ను అంతా మరచిపోతున్న తరుణంలో.. ఈ నెలలో మార్గోట్ రాబీ ఆ నగతో తళుక్కున మెరిసి.. ఆభరణాల ప్రియులను, తన అభిమానులను ఆశ్చర్యపరిచారు.

– హెచ్. కమలాపతి రావు, సాక్షి వెబ్ డెస్క్

సాక్షి సినిమా

ఏడు తరాలు గుర్తుండిపోతుంది - నవీన్ పొలిశెట్టి

● మీనాక్షీ చౌదరి, బాబీ, నవీన్ పొలిశెట్టి, నాగవంశీ

''నిర్మాత నాగవంశీ సినిమాని ఎంతో ప్రేమిస్తాడు. సినిమాని ఎంత ప్రేమిస్తే, అంత మంచి విజయం వస్తుందని మాలాంటి వారు కూడా వంశీని చూసి నేర్చుకోవాలి. మూవీ కోసం నవీన్ పొలిశెట్టి ప్రాణం పెడతాడు. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని చెప్పడానికి ఉదాహరణ 'అనగనగా ఒక రాజు'' అని నిర్మాత, టీఎఫ్‌డీసీ చైర్మన్ 'దిల్' రాజు చెప్పారు. నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ చౌదరి జోడీగా నటించిన చిత్రం 'అనగనగా ఒక రాజు'. మారి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా జనవరి 14న విడుదలై, రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన విజయోత్సవానికి 'దిల్' రాజు, దర్శకుడు బాబీ కొల్లి అతిథులుగా హాజరయ్యారు. బాబీ మాట్లాడుతూ– ''ఇటీవల నేను చిరంజీవిగారిని కలిసినప్పుడు... 'అనగనగా ఒక రాజు' బాగుందట కదా... ఈ తరంలో నాకు బాగా నచ్చిన హీరో నవీన్'' అన్నారు. ''ఈ సంక్రాంతి మా యూనిట్‌కి ఏడు తరాలు అటు, ఏడు తరాలు ఇటు గుర్తుండిపోతుంది'' అని నవీన్ పొలిశెట్టి చెప్పారు. ''మా డిస్ట్రిబ్యూటర్లు మంచి లాభాలు చూశామనడం సంతోషాన్నిచ్చింది'' అన్నారు సూర్యదేవర నాగవంశీ. ''ప్రేక్షకులు ఎంజాయ్ చేయడం చూసి మా కష్టమంతా మర్చిపోయాను'' అని మారి తెలిపారు. మీనాక్షీ చౌదరి, రచయిత్రి, క్రియేటివ్ డైరెక్టర్ చిన్మయి, రచయిత చంద్రబోస్ మాట్లాడారు.

ఎస్ఎస్ఆర్ 61 ఆరంభం

● దేవిశ్రీ ప్రసాద్, సింగీతం శ్రీనివాసరావు, నాగ్ అశ్విన్

ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రారంభమైంది. 'ఎస్ఎస్ఆర్ 61' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై నాగ్ అశ్విన్ నిర్మించనున్నారు. ఈ మూవీ ప్రారంభం సందర్భంగా విడుదల చేసిన వీడియోలో సింగీతం క్రియేటివిటీ, ఆయనకి సినిమాలపై ఉన్న ప్రేమ, తరతరాల దర్శకులపై ఆయన ప్రభావాన్ని గుర్తు చేసే క్లిప్స్ ఆకట్టుకున్నాయి. ''సింగీతం శ్రీనివాసరావుగారు తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడి' మూవీకి క్రియేటివ్ సహకారం అందించిన ఆయన... ఇప్పుడు స్వయంగా 'ఎస్ఎస్ఆర్ 61' కోసం దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించడం మరింత ఎనర్జీని తీసుకు రానుంది. ఈ ప్రాజెక్ట్ భారతీయ సినిమాలో ఒక మైలురాయిలా నిలిచేలా ఉంటుంది'' అని యూనిట్ పేర్కొంది.

జోడీ కుదిరింది

● శ్రీలీల, ధనుష్

ఈ ఏడాది పొంగల్‌కి రిలీజైన 'పరాశక్తి' చిత్రంతో కోలీవుడ్‌కి పరిచయం అయ్యారు హీరోయిన్ శ్రీలీల. తాజాగా కోలీవుడ్‌లో మరో చాన్స్‌ను దక్కించుకున్నారీ బ్యూటీ. ధనుష్ హీరోగా 'అమరన్' ఫేమ్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. ధనుష్ కెరీర్‌లోని 55వ సినిమా ఇది. వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్ టెక్ స్టూడియోస్ సంస్థలు ఈ సినిమాను నిర్మించనున్నాయి. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రలో శ్రీలీల నటించనున్నారు. ఈ విషయాన్ని శనివారం మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు తొలుత సాయిపల్లవి పేరు వినిపించింది. అయితే శ్రీలీల ఈ చాన్స్‌ను దక్కించుకున్నారు. అలాగే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉంటారని, ఒకరు శ్రీలీల అయితే, మరొకరు సాయిపల్లవి అనే ఊహాగానాలు కూడా కోలీవుడ్‌లో వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో మలయాళ నటుడు మమ్ముట్టి ఓ ప్రధాన పాత్రలో నటించనున్నారన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఈ విషయాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.

తప్పు అంత నాదేనంటు...

● కయాదు, విశ్వక్ సేన్

''వెళ్లిపోమాకే, ఈ నగరానికి ఏమైంది, ఫలక్‌నుమా దాస్, హిట్..' ఇలా మంచి సినిమా చేసిన ప్రతిసారీ నన్ను సపోర్ట్ చేశారు ప్రేక్షకులు. నా గత చిత్రాలు ఒకట్రెండు పూర్తి స్థాయిలో మెప్పించలేకపోయాయి. అయితే 'ఫంకీ'తో మళ్లీ ఒకటి నుంచి మొదలుపెడుతున్నా. అనుదీప్ రచన, హాస్యం భిన్నంగా ఉంటాయి. 'ఫంకీ' అందరికీ మంచి అనుభూతినిస్తుంది'' అన్నారు విశ్వక్ సేన్. ఆయన హీరోగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఫంకీ'. కేవీ అనుదీప్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా ఫిబ్రవరి 13న రిలీజ్ కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'ఒప్పేసుకుంట పిల్ల తప్పు అంత నాదేనంటు రట్టాటటావ్' అంటూ సాగే సెకండ్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. దేవ్ పవార్ సాహిత్యం అందించిన ఈ పాటని రామ్ మిరియాల పాడారు. ''ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు'' అన్నారు కేవీ అనుదీప్. ''మా సినిమా ఆద్యంతం నవ్విస్తుంది'' అన్నారు కయాదు.

ఆ ఆనందమే వేరు - తరుణ్ భాస్కర్

''యాక్టర్‌గా వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ నా ప్రయారిటీ డైరెక్షనే. ఒక క్రియేటివ్ థాట్‌తో కథ రెడీ చేసుకుని, ఆ కథను స్క్రీన్‌పై చూసుకుంటే ఆ ఆనందం వేరుగా ఉంటుంది. ఈ ఏడాది నేను నటించిన మరో రెండు సినిమాలు రిలీజ్‌కి రెడీ అవుతున్నాయి. వీటి తర్వాత దర్శకత్వంపై మరింత ఫోకస్ పెడతాను'' అని తరుణ్ భాస్కర్ చెప్పారు. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. మలయాళ హిట్ ఫిల్మ్ 'జయ జయ జయ జయహే'కు రీమేక్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనూప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు నిర్మించిన ఈ చిత్రం జనవరి 30న విడుదలైంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ– ''ఈ సినిమాను చూసిన ఆడియన్స్ ఇదొక ఒరిజినల్ సినిమాలానే ఫీలవుతున్నారు. కథకు కనెక్ట్ అవుతున్నారు. ఈ సినిమాలో ఓంకార్ నాయుడు పాత్ర చేశాను. యాక్టర్‌గా నేనిప్పటివరకు చేసిన రోల్స్‌లో నాకు ఇది చాలెంజింగ్. నేను పుట్టి పెరిగింది అంతా తెలంగాణలోనే. కానీ ఓంకార్ నాయుడు పాత్ర గోదావరి యాస మాట్లాడాలి. నా మిత్రుడు వర్మ, లాంగ్వేజ్ కోచ్ వినోద్‌గార్ల సహాయంతో ఈ రోల్ చేశాను. డైలాగ్స్ లేకుండా ఎమోషన్ చూపించడం టఫ్. ఈషా ఈ పాత్రను అద్భుతంగా చేసింది. ఈ సినిమా క్రెడిట్ అంతా సజీవ్‌దే. 'ఈ నగరానికి ఏమైంది?' పార్టు 2 చిత్రీకరణ జరుగుతోంది. 30 ఏళ్లు దాటిన తర్వాత అబ్బాయిలకు ఉండే సమస్యలు, టెన్షన్స్‌తో ఈ సినిమా కథ సాగుతుంది. వెంకటేశ్‌గారు హీరోగా నా డైరెక్షన్‌లోని సినిమాకు ఇంకా వర్క్ చేయాలి'' అని చెప్పారు.

త్వరలో వన్ ప్లస్ వన్ ఆఫర్

● శ్రీలు, మౌనిక, శ్రీరామ్

నిమ్మల శ్రీరామ్, మౌనిక హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'వన్ ప్లస్ వన్ ఆఫర్'. ఏఎస్ఆర్ (శ్రీరామ్) దర్శకత్వంలో వి. వేణు గోపాల్‌రెడ్డి నిర్మించిన ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కానుంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు దర్శకుడు వి. సముద్ర, నటుడు పృథ్వీ ముఖ్య అతిథులుగా హాజరై, ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వి. సముద్ర మాట్లాడుతూ– ''వన్ ప్లస్ హండ్రెడ్ అనేలా దర్శకుడు శ్రీరామ్‌గారు వంద సినిమాలు చేయాలి. ఈ సినిమాలోని విలన్ రాజేశ్‌ను చూస్తుంటే మన విలన్ అజయ్‌లా కనిపిస్తున్నారు'' అని చెప్పారు. ''కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ఇది'' అని శ్రీరామ్ పేర్కొన్నారు. ''శ్రీరామ్ ఈ సినిమా టైటిల్ చెప్పి, కథ ఒప్పించాడు. మా సినిమాను ప్రేక్షకులు ఆదరించాలి'' అని అన్నారు వేణు గోపాల్ రెడ్డి. మౌనిక, రాజేశ్ మాట్లాడారు.

హారర్ రెడీ

● శివ, ఎస్తేర్

శివ కంఠమనేని, ధన్యా బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రీత, హరీష్ నటించిన చిత్రం 'అమరావతికి ఆహ్వానం'. జీవీకే దర్శకత్వం వహించారు. జి. రాంబాబు యాదవ్ సమర్పణలో ముప్పా వెంకయ్య చౌదరి నిర్మాణ సారథ్యంలో కేఎస్ శంకర్ రావు, ఆర్. వెంకటేశ్వర రావు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మూవీ టీజర్‌ను నిర్మాత, నటుడు మురళీమోహన్ విడుదల చేసి,''అమరావతికి ఆహ్వానం' మంచి విజయం సాధించాలి'' అన్నారు. ''హారర్ జానర్‌లో మా సినిమాను నిర్మించాం'' అని వెంకటేశ్వర రావు చెప్పారు. జీవీకే మాట్లాడుతూ– ''మా మూవీ మంచి కంటెంట్‌తో వస్తోంది'' అని తెలిపారు. ''హారర్ ఎలిమెంట్స్‌తో పాటు ప్రేక్షకులకు నచ్చే అన్ని కమర్షియల్ అంశాలతో ఈ సినిమా ఆకట్టుకునేలా ఉంటుంది'' అని శివ కంఠమనేని, ఎస్తేర్ పేర్కొన్నారు.

కొత్త ప్రేమకథ

● పృథ్వీ పెరిచెర్ల, శ్రీధర్, మురళీ కృష్ణంరాజు, శ్రుతీ శెట్టి, నాగిరెడ్డి

మురళీ కృష్ణంరాజు, శ్రుతీ శెట్టి, ఆనంద్ ప్రధాన తారాగణంగా పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వంలో రూపొందిన సినిమా 'సైకి'. నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దర్శక-నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ– ''సైకి' కంటెంట్ చూస్తుంటే ఈ చిత్రంలో ఒక ఇంటెన్స్ లవ్‌స్టోరీ ఉందనిపిస్తోంది. ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు. ''ఈ సినిమాతో నేను హీరోగా పరిచయం కావడం సంతోషంగా ఉంది. మా దర్శకుడు పృథ్వీ, నిర్మాతలు నాగిరెడ్డి, శ్రీలక్ష్మిలు ఈ సినిమాకు నిజమైన హీరోలు'' అని చెప్పారు. ''ఈ సినిమా జర్నీలో సపోర్ట్ చేసిన టీమ్‌కి థ్యాంక్స్'' అన్నారు పృథ్వీ పెరిచెర్ల. ''హార్ట్ టచింగ్ ఎమోషన్స్‌తో ఉన్న ఒక కొత్త ప్రేమకథా చిత్రం ఇది'' అని చెప్పారు నాగిరెడ్డి. ''ఈ చిత్రంలో డెప్త్ ఉన్న పాత్ర చేసే చాన్స్ ఇచ్చిన దర్శక-నిర్మాతలకు ధన్యవాదాలు'' అని చెప్పారు శ్రుతీ శెట్టి. నటి కేఎల్‌కే మణి బామ్మ, ఛాయాగ్రాహకుడు రసూల్ ఎల్లోర్ మాట్లాడారు.

‘పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 311

ఆదివారం 1-2-2026



ఇషాన్ మెరుపు సెంచరీ

న్యూజిలాండ్‌తో చివరి టి20లో భారత్ 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతం చేసుకుంది. భారత్ 271 పరుగులు చేయగా, కివీస్ 225 పరుగులకు పరిమితమైంది.

- వివరాలు స్పోర్ట్స్‌లో..

ఆమెకు ఆర్థిక శక్తి!

‘బడ్జెట్-2026’ నుంచి మహిళలు ఆశిస్తున్నది ఏమిటి?.. బడ్జెట్ రూపకల్పనలో జెండర్ ఇన్‌టెన్సనాలిటీ ప్రాధాన్యత ఏమిటి?.. ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు కావాల్సింది ఏమిటి?

- వివరాలు ఫ్యామిలీలో..

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

గుంటూరులో మాజీ మంత్రి అంబటి నివాసంపై దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేస్తున్న టీడీపీ గూండాలు

అంబటి కార్యాలయానికి నిప్పు పెడుతున్న టీడీపీ రౌడీ

పచ్చమూకలు నిప్పంటించడంతో మంటల్లో కాలిపోతున్న కారు

జంగిల్ రాజ్

రాష్ట్రంలో పరాకాష్టకు చేరిన చంద్రబాబు దుర్మార్గ పాలన

ప్రశ్నిస్తున్నారని మాజీ మంత్రి, కాపు నేత అంబటి రాంబాబుపై హత్యాయత్నం

మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

చేయి చేసుకున్న టీడీపీ నేతలు మల్లీ, కనపర్తి తదితరులు.. టీడీపీ ‘ముఖ్య’ నేతల ఆదేశాలతో ఎమ్మెల్యే గల్లా మాధవి నేతృత్వంలో ఇల్లు, కార్యాలయంపై దాడి

ఫర్నీచర్, కార్లు ధ్వంసం.. రాళ్లు, కోడిగుడ్లు, కర్రలు, రాడ్లతో బీభత్సం

పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గాయాలు

పథకం ప్రకారమే కర్రలు, ఇనుపరాడ్లతో దాడికి వచ్చిన టీడీపీ గూండాలు

వందల సంఖ్యలో ఇంటి చుట్టూ చేరి చెలరేగిపోయిన టీడీపీ అల్లరి మూకలు

సాయంత్రం 5 గంటల నుంచి అర్ధరాత్రి దాటినా కొనసాగిన దారుణకాండ

ఏ దశలోనూ నిలువరించకుండా చోద్యం చూసిన వందలాది మంది పోలీసులు

లోకేశ్ కార్యాలయం నుంచి ప్రతి నిమిషం పర్యవేక్షణ..

రాత్రి 10 గంటలకు పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టిన రౌడీలు

అక్రమ కేసుతో అంబటి అరెస్ట్.. గుర్తు తెలియని ప్రాంతానికి తరలింపు

అంతకు ముందు అంబటికి ఫోన్ చేసి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్

ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలను కలిసేందుకు ఎస్పీ ససేమిరా

2లో

అంబటిని హత్య చేసేందుకు ఆయన కార్యాలయంలోకి ప్రవేశించిన టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త రామచంద్రరావు

మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు చేస్తారా?

తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మా వారిపై దాడులు చేస్తారా?

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

- ఇన్నాళ్లుగా భక్తుల మనోభావాలతో ఆడుకున్న మీరు ఇప్పుడు ప్రశ్నిస్తున్న వారిని మీ గూండాలతో చంపాలని చూస్తారా?
- నిజాలు బయటకు వచ్చాయని తట్టుకోలేక హింసకు దిగుతారా?
- మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మీ గూండాలు హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా
- వరుసగా మా పార్టీ సీనియర్ నేతలపై జరుగుతున్న దాడులు రాష్ట్రంలో భయానక పరిస్థితులకు నిదర్శనం
- తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరుతున్నా

2లో

- వైఎస్సార్‌సీపీ నాయకులకు భద్రత కల్పించాలని కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి
- సీఎం చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్, కేంద్ర హోంశాఖను ట్యాగ్ చేస్తూ ‘ఎక్స్’లో పోస్టు

చంద్రబాబును ఉద్దేశించి ఏ వ్యాఖ్యలు చేయలేదు

నన్ను హత్య చేసేందుకు టీడీపీ గూండాలు మూకుమ్మడిగా వచ్చారు: అంబటి రాంబాబు

2లో

రెడ్‌బుక్ రాక్షసం

3లో

తిరుమల నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదన్న ప్రతిష్టాత్మక ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ ల్యాబ్‌లు, సీబీఐ

లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం బెడిసికొట్టడంతో డైవర్షన్ కుట్ర.. వైఎస్సార్‌సీపీ నేతలపై హత్యాయత్నాలు

న్యూస్‌రీల్

సాల్మన్ హత్యపై సీబీఐ దర్యాప్తు జరిపించండి

పల్నాడు జిల్లా పిన్నెల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మంద సాల్మన్ దారుణ హత్యపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ అతని భార్య కుమారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నిందితులపై కాకుండా మరణించిన తన భర్తపై కేసు పెట్టారని ఆమె వాపోయారు.

13లో

రేషన్ డీలర్ల ఎంపిక ఆపండి



కొత్త మార్గదర్శకాలు జారీ చేసే వరకు రేషన్ డీలర్ల ఎంపికను ఖరారు చేయవద్దంటూ గతంలోనే ఆదేశాలిచ్చినా ప్రభుత్వం అమలు చేయకపోవడాన్ని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా జరిగిన డీలర్ల ఎంపిక చట్టరీత్యా చెల్లదని తేల్చిచెప్పింది.

13లో

ఎన్టీఆర్ నుంచి పదవిని, జగన్ పథకాల క్రెడిట్‌ను తీసుకోవడం తప్ప తిరిగి ఏమిచ్చారు?

సవాళ్లపై సవారీ!

ఆర్థిక సంక్లిష్టతల నడుమ నేడు 2026-27 కేంద్ర బడ్జెట్

వరుసగా తొమ్మిదోసారి ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

వృద్ధికి ఊతం, తయారీకి చేయూతతో గేమ్ ఛేంజింగ్‌లా ఉండొచ్చని నిపుణుల అంచనా

త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కొత్త పథకాలు ప్రవేశపెట్టే అవకాశం

ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టొచ్చంటున్న ఆర్థికవేత్తలు

5లో

ఈసారైనా కరుణించేనా?

గత బడ్జెట్‌లో ఏపీకి మొండిచేయి

ఎన్‌డీఏలో చంద్రబాబు కీలకంగా ఉన్నా ప్రయోజనం శూన్యం

- రాష్ట్రానికి నిధుల సాధనలో బాబు, కూటమి ఎంపీలు పూర్తిగా విఫలం
- ఢిల్లీలో ఉత్తుత్తి పర్యటనలే తప్ప సాధించిందేమీ లేదు
- అదొచ్చేస్తోంది.. ఇదొచ్చేస్తోంది.. అంటూ లీకులిచ్చి ఎల్లో మీడియాతో డప్పు కొట్టించుకుంటున్న చంద్రబాబు

- వివరాలు 5లో

బాబును వదలని ‘స్కిల్’

స్కిల్‌స్కామ్ కేసులో ఈడీ దూకుడు

సీఐడీ సిట్ కేసును ఇటీవల అడ్డగోలుగా క్లోజ్ చేసిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం

- కానీ దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ.. విశాఖలోని ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో అనుబంధ చార్జిషీట్ దాఖలు
- చంద్రబాబు సన్నిహితుల డిజైన్ టెక్ కంపెనీకి చెందిన మరో రూ.23.54 కోట్ల ఆస్తులు జప్తు
- షెల్ కంపెనీలతో నిధులు కొల్లగొట్టినట్టుగా గుర్తింపు
- చంద్రబాబు సన్నిహితులపై అభియోగాలు నమోదు
- స్కిల్ స్కామ్ కేసు దర్యాప్తును ముమ్మరం చేసిన ఈడీ
- 2014-19 మధ్య బాబు ప్రభుత్వ హయాంలో స్కిల్‌స్కామ్
- సీమెన్స్ కంపెనీకి తెలియకుండానే ఆ కంపెనీ పేరుతో ప్రాజెక్టు
- అధికారులు వద్దన్నా రూ.371 కోట్లు విడుదల చేసిన అప్పటి సీఎం బాబు.. అందులో రూ.315 కోట్లను షెల్ కంపెనీల ద్వారా తరలించినట్లు గుర్తింపు.. 2018లో పుణెలో కేంద్ర జీఎస్టీ అధికారుల సోదాల్లో బయటపడ్డ స్కిల్ స్కామ్
- ఆనాటి సీఎంగా అది బయటకు రాకుండా అడ్డుకున్న బాబు
- 2019లో సామాజిక కార్యకర్త ద్వారా వెలుగులోకి
- సీఐడీ దర్యాప్తునకు ఆదేశించిన గత ప్రభుత్వం
- సాక్ష్యాలతో దొరికిన చంద్రబాబును రిమాండ్‌కు పంపిన కోర్టు.. 52 రోజులు జైలులో ఉన్న చంద్రబాబు

14లో

రమేష్ మృతదేహంతో కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కుటుంబసభ్యులు, దళిత సంఘాలు

ఎమ్మార్పీఎస్ నేత దారుణ హత్య

ట్రాక్టర్‌తో ఢీకొట్టి రాడ్లతో విచక్షణారహితంగా దుండగుల దాడి

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్ మృతి

హత్యపై భగ్గుమన్న కుటుంబసభ్యులు, దళిత, గిరిజన సంఘాలు

మృతదేహంతో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా

మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్

కర్నూలు డీఎస్పీ జోక్యంతో మృతదేహం స్వగ్రామానికి తరలింపు

13లో

కాంగోలో కూలిన బతుకులు

డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ప్రకృతి విలయానికి 200 మంది కార్మికులు బలయ్యారు. ఉత్తర కివూ ప్రావిన్సులో కొండచరియలు విరిగి పడటంతో బలహీనపడిన గనులు బుధవారం కుప్పకూలడంతో భూగర్భంలో విధుల్లో ఉన్న పెద్ద సంఖ్యలో కార్మికులు సజీవసమాధి అయ్యారు.

6లో

45 రోజుల్లో కంచె నిర్మిస్తాం

చొరబాటుదారులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. బెంగాల్‌లో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని.. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె నిర్మించి చొరబాటుదారులను అడ్డుకుంటామని చెప్పారు.

6లో

• పింఛన్ల పంపిణీ వద్ద తోపులాట..

వృద్ధురాలు బలి

శాంతమ్మ మృతదేహం

- ఉదయం 7 గంటల నుంచే పింఛన్ల కోసం వృద్ధుల పడిగాపులు
- 10 గంటల తర్వాత మొదలైన పంపిణీ
- బారులుదీరిన వృద్ధులు, దివ్యాంగులు.. ఈ క్రమంలో తోపులాట
- నీరసించిన వృద్ధురాలు శాంతమ్మ అక్కడికక్కడే కుప్పకూలి మృతి
- చిత్తూరు జిల్లా పాలసముద్రంలో విషాదం

13లో

అరవ శ్రీధర్ సిఫారసుతోనే అబార్షన్

కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సిఫారసుతోనే తన అబార్షన్‌కు ఆస్పత్రి వైద్యులు సహకరించారని అరవ శ్రీధర్ బాధితురాలు మరో వీడియో విడుదల చేశారు. సంజీవిని హాస్పిటల్ వైద్యులు తనకు స్కానింగ్ చేసి అబార్షన్‌కు మాత్రలు ఇవ్వడంతో గర్భం పోగొట్టుకున్నట్లు వాపోయారు.

5లో

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఓ యువకుడు బార్‌లో అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. కల్తీ మద్యం తాగడం వల్లే చనిపోయాడని యువకుడి స్నేహితులు ఆరోపిస్తున్నారు. బార్ సిబ్బంది యువకుడి శవాన్ని బయటకు లాగిపడేసినట్లు తెలిసింది.

13లో

క్లుప్తంగా...

అంబటి ప్రాణాలకు ముప్పు ఉంది

- ఆయనకు తక్షణమే భద్రత కల్పించాలి
- లేకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- సీఎస్‌కు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని సీఎస్ కె.విజయానంద్‌కు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ వివరించారు. అంబటి ప్రాణాలకు ముప్పు ఉందని, తక్షణమే భద్రత కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు. అంబటిపై గుంటూరులో టీడీపీ గూండాలు, అసాంఘిక శక్తులు హత్యాయత్నం చేయడంపై సీఎస్, డీజీపీలకు వివరించేందుకు బొత్స వారిద్దరికీ ఫోన్ చేశారు. కానీ, వారు ఫోన్‌లు ఎత్తలేదు. బొత్స వరుసగా ఫోన్‌లు చేస్తుండటంతో ఎట్టకేలకు శనివారం రాత్రి సీఎస్ విజయానంద్ ఫోన్ ఎత్తారు. సీఎస్‌తో బొత్స మాట్లాడుతూ..అంబటికి రక్షణ కల్పించడంలో పోలీసు అధికారుల వైఫల్యాన్ని వివరించారు. రాజకీయ నేతలకు, పౌరులకు రక్షణ కల్పించడంలో పరిపాలనా యంత్రాంగం ఘోరంగా విఫలమైందని ఆక్షేపించారు. డీజీపీ, పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

అంబటికి భద్రత కల్పించండి

డీజీపీకి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి లేఖ

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన హత్యాయత్నంపై తక్షణమే నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయించి, దాడికి కారణమైన వారిని, దానికి కుట్ర పన్నిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డీజీపీని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. తక్షణమే అంబటి రాంబాబుకు భద్రత కల్పించాలని కోరింది. ఈ మేరకు డీజీపీకి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి శనివారం లేఖ రాశారు. గుంటూరులో శనివారం అంబటి రాంబాబు నివాసాన్ని చుట్టుముట్టి టీడీపీ గూండాలు, అసాంఘిక శక్తులు దాడికి పాల్పడడం అత్యంత ఆందోళనకరమైన పరిణామమని లేఖలో వైఎస్సార్‌సీపీ పేర్కొంది. ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేయాలన్న ఉద్దేశంతోనే ఈ దాడికి కుట్రపన్నారని ఆరోపించింది. ఇది రాజకీయ ప్రేరేపిత హింసకు పరాకాష్ట అని స్పష్టం చేసింది. గూండాలు, రౌడీలను రెచ్చగొట్టి దాడులను ప్రోత్సహిస్తోన్న శక్తుల వెనుక అధికార పార్టీకి చెందిన వ్యక్తుల పాత్ర ఉందని పేర్కొంది. ఈ ఘటన సమయంలో పోలీసులు స్పందించలేదని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతోందని విమర్శించింది.

రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారు

హైకోర్టులో అంబటి రాంబాబు సతీమణి పిటిషన్

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి శనివారం హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనతోపాటు 60 మందిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని ఆమె అందులో పేర్కొన్నారు. తనకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని, శాంతిభద్రతల సమస్య ఉందని పిటిషన్‌లో వివరించారు. తనకు 24 గంటలు భద్రత కల్పించాలని, అందుకు అనుగుణంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి కోరారు.

జంగిల్ రాజ్..

రాష్ట్రంలో పరాకాష్టకు చేరిన చంద్రబాబు దుర్మార్గ పాలన

ప్రశ్నిస్తున్నారని కాపు నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై హత్యాయత్నం

అంబటి రాంబాబు కారుపై దాడిచేస్తున్న టీడీపీ గూండాలు

అంబటి నివాసం వద్ద చెప్పు చూపుతూ బూతులు తిడుతున్న టీడీపీ నేత మాధవి

అంబటిపై బూతులతో రెచ్చిపోతున్న టీడీపీ నేత వందన వీడియో కోసం ఈ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

సాక్షి, టాస్క్‌ఫోర్స్: చంద్రబాబు రెడ్‌బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో జంగిల్ రాజ్ సృష్టిస్తోంది. టీడీపీ గూండాలు బహిరంగంగా ఆయుధాలు చేతబట్టి వైఎస్సార్‌సీపీ నేత, కాపు నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై శనివారం హత్యాయత్నం చేయడం కలకలం రేపింది. కర్రలు, రాడ్లు, కోడిగుడ్లతో దాడి చేస్తూ అంబటి ఇంటి వద్ద టీడీపీ రౌడీలు రెచ్చిపోయారు. కార్యాలయంలోనూ విధ్వంసం సృష్టించారు. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. తుదకు పెట్రోల్ పోసి నిప్పంటించారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కుట్ర బెడిసి కొట్టడంతో దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఏకంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు పాలకులు బరి తెగించారు. ఈ క్రమంలో వందలాది మంది పోలీసుల సమక్షంలోనే మాజీ మంత్రి ఇంటిపై దాడికి దిగినా వారు చోద్యం చూస్తూ మిన్నకుండి పోవడం విస్తుగొలుపుతోంది. వందల మంది రౌడీలు ఒకేసారి అంబటి రాంబాబు ఇంటిపైకి దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ఆయనపైనా దాడి చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి అర్ధరాత్రి దాటినా విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఒక పథకం ప్రకారం అంబటి రాంబాబును భౌతికంగా నిర్మూలించాలన్న తెలుగుదేశం పార్టీ కుట్రలో భాగంగా గూండాలను పంపించి ఆయనపై ఉదయం నుంచి దాడి చేయడానికి టీడీపీ ప్రయత్నాలు చేసింది.

అర్ధరాత్రి దాటినా..

టీడీపీ కార్యకర్తల దిగ్బంధనంలో ఉన్న అంబటి రాంబాబు కార్యాలయంపై శనివారం రాత్రి 10 గంటల తర్వాత రెండోసారి దాడికి తెగబడ్డారు. సుత్తులతో గోడలు బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు. పెద్ద పెద్ద దుంగలను తీసుకు వచ్చి కిటికీలను పగులగొట్టారు. నాపరాయి ముక్కలతోపాటు, పెద్ద పెద్ద రాళ్లను అంబటి రాంబాబు ఉన్న పార్టీ కార్యాలయంపై విసురుతున్నారు. కవరేజ్ చేస్తున్న మీడియాపై కూడా దాడులకు తెగబడ్డారు. ఆర్ టీవీ కెమెరామెన్‌తో పాటు పలువురు విలేకరులపై దాడికి ప్రయత్నించారు. కాగా, అంబటి రాంబాబుపై టీడీపీ నేత పిల్లి మాణిక్యరావు ఫిర్యాదు మేరకు ఒక కేసు.. సుమోటోగా మరో కేసు నమోదు చేసి, రాత్రి 10.35 గంటలకు అరెస్టు చేశారు. ఆయనపై 126(2), 132, 196(1), 352, 351(2), 292 రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఆయన్ను పోలీసులు గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకువెళ్లిన తర్వాత తెలుగుదేశం గూండాలు పార్టీ కార్యాలయాన్ని పూర్తిగా ధ్వంసం చేయడానికి పూనుకున్నారు. కార్యాలయానికి నిప్పు పెట్టారు. పార్టీ కార్యాలయంలో చిక్కుకుపోయిన ఇతర నేతలు, మీడియా ప్రతినిధులు అతి కష్టంగా బయటకు వచ్చారు. అంబటి ఇంటి వద్ద సాగిన దారుణకాండ యావత్తు ప్రతి నిమిషాన్ని మంత్రి లోకేశ్ పర్యవేక్షించారని టీడీపీ శ్రేణులు బహిరంగంగా చెప్పుకోవడం గమనార్హం.

పక్కా స్కెచ్‌తో దాడులు

శనివారం ఉదయం గుంటూరు రూరల్ మండలం గోరంట్లలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసేందుకు బయలుదేరిన మాజీ మంత్రి అంబటి రాంబాబు నగరాల మీదుగా కారులో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు కారును అడ్డగించి దాడికి ప్రయత్నం చేశారు. దారి పొడవునా కర్రలు పట్టుకొని కేకలు వేస్తూ రెచ్చగొట్టారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ వందన.. అంబటి రాంబాబును ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబుకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెలుగుదేశం పార్టీ నేతలు తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. పూజా కార్యక్రమం పూర్తి చేసుకుని తిరిగి సిద్ధార్థనగర్‌లోని తన కార్యాలయానికి అంబటి చేరుకున్నారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబును ఉద్దేశించి తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. కల్తీ నెయ్యిపై గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించాలని చెప్పినందుకే తనపై దాడికి తెగబడ్డారన్నారు. చంద్రబాబుకు దమ్ముంటే రావాలని అన్నానని, చంద్రబాబుని బూతులు తిట్టాలనే ఉద్దేశం లేనేలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు, లోకేశ్, రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడే ప్రసక్తి లేదని, తన ఇంట్లోని కుక్కలు కూడా భయపడవని చెప్పారు. ఒకవేళ అరెస్ట్ చేసినా, జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈలోగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు అంబటి రాంబాబుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గుంటూరు నల్లపాడు సీఐ వంశీధర్ అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి నోటీసు ఇవ్వడానికి వచ్చానని చెప్పి కొద్దిసేపు అక్కడి పరిస్థితులు గమనించి వెళ్లిపోయారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లంక మాధవి అంబటి ఇంటి ముందుకు వచ్చి చెప్పు చూపించి దుర్భాషలాడారు. రండి తేల్చుకుందాం అంటూ బూతులు తిడుతూ రెచ్చగొట్టారు.

కర్రలు, రాడ్లతో దాడి చేస్తూ బీభత్సం

అప్పటికే పథకం ప్రకారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త గల్లా రామచంద్రరావు నేతృత్వంలో వందలాది మంది కర్రలు, ఇనుపరాడ్లు పట్టుకుని అంబటి రాంబాబు ఇంటి చుట్టూ చేరుకున్నారు. అప్పటికే పోలీసులు భారీ సంఖ్యలో మోహరించినా, టీడీపీ గూండాలు నేరుగా అంబటి రాంబాబు ఇల్లు, కార్యాలయం మీద విరుచుకుపడ్డారు. కార్యాలయంలో ఉన్న అంబటి రాంబాబుపై తెలుగుదేశం నేతలు అబ్బూరి మల్లి, కనపర్తి శ్రీనివాసరావు, రాయపాటి అమృతరావు, నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త రామచంద్రరావు, మహిళా నాయకులు దాడికి దిగారు. పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. ఫర్నీచర్ పగలగొట్టారు. ఇంటిపై దాడి చేసి తలుపులు, కిటికీలు పగులగొట్టారు. అంబటి రాంబాబు భార్య, కూతురు ప్రాణభయంతో ఇంట్లోని ఓ గదిలో దాక్కున్నారు. టీడీపీ గూండాలు ఇంటి ఆవరణ, పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న వాహనాలను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశారు. కోడిగుడ్లు విసిరారు. ఈ విధ్వంసకాండ అంతా పూర్తవుతుండగా అప్పుడు పోలీసులు టీడీపీ గూండాలను బతిమాలి బయటకు పంపారు. అప్పటి వరకూ అక్కడే ఉండి ఎవరిని అడ్డుకోకుండా చోద్యం చూశారు. ఈ దాడిలో పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గాయపడ్డారు. గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి.. అంబటి రాంబాబు బయటకు రావాలని సవాలు విసిరారు. మీ ఇంటి కుక్క భయపడదేమో, మీరు భయపడేలా చేస్తామంటూ దాడులను ప్రోత్సహించారు. అంబటి దిష్టి బొమ్మను దహనం చేశారు.

బూతులు తిడుతూ.. రెచ్చగొడుతూ

టీడీపీ నాయకుడు, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కొంత మంది వికలాంగులను సైతం తీసుకొచ్చి మైక్‌లో బూతులు తిట్టారు. 'నా కొడకా.. అంబటీ బయటికి రారా..' అంటూ రెచ్చిపోయారు. మాజీ మంత్రి అని కూడా చూడకుండా, వయసుకు గౌరవం ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు బూతు పురాణం లంకించుకున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన ఈ బీభత్సం రాత్రి 10 గంటలు అయినప్పటికీ కొనసాగింది. ఫోన్లు చేసి గుంపులు గుంపులుగా తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలను అక్కడికి రప్పించారు. హిజ్రాలను, దివ్యాంగులను కూడా తీసుకువచ్చి గొడవ చేయించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కూడా జనాన్ని అక్కడికి తరలించారు. అంబటి రాంబాబు కార్యాలయంలో అప్పటికే ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నూరి ఫాతిమా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు వినోద్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆళ్ల కిరణ్, పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సైదా ఖాన్ తదితరులు అంబటి కార్యాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. గొడవ విషయం తెలియగానే పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబటి రాంబాబుకు ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పోలీసులే దగ్గరుండి దాడి చేయించారని సర్వత్రా చర్చ

అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేస్తున్న గూండాలపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, వచ్చిన వారికి బందోబస్తు కల్పించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఇద్దరు డీఎస్పీలు, నగరంలో ఉన్న సీఐలు, ఎస్‌ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ ఒక్కరు కూడా దాడులకు దిగుతున్న వారిని చెదరగొట్టే ప్రయత్నం చేయలేదు. ఈ దాడిని పోలీసులే దగ్గరుండి చేయిస్తున్నట్లుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కళ్లెదుటే ఫర్నీచర్‌ను ధ్వంసం చేస్తుంటే.. కార్లపై దాడులు చేస్తుంటే చోద్యం చూడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ మాత్రం దానికి అక్కడికి పోలీసులు ఎందుకొచ్చారని నిలదీస్తున్నారు. పోలీసు వ్యవస్థ పని తీరు చాలా అవమానకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ హోం మంత్రి సుచరిత, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పార్టీ సమన్వయకర్తలు బలసాని కిరణ్‌కుమార్, వనమా బాలవజ్రకుమార్, దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఎస్పీతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఆయన అందుబాటులోకి రాలేదు. గంటకు పైగా నాయకులు ఎస్పీ ఇంటి ముందు నిలబడే ఉన్నారు. చివరికి ఎస్పీ లైన్‌లోకి వచ్చి తాను గుంటూరులో లేనని, అడిషనల్ ఎస్పీని కలవాలని చెప్పారు. ఐజీ కూడా ఫోన్‌కు అందుబాటులోకి రాలేదు.

వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం నేతపై టీడీపీ గూండాల దాడి

గాయపడిన అశోక్ యాదవ్

అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ గూండాలు దాడికి తెగబడుతుండగా ఆ సమయంలో అక్కడే ఉన్న ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు దారం అశోక్‌యాదవ్‌పై విరుచుకు పడ్డారు. కర్రలు, రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అతని కారును సైతం ధ్వంసం చేశారు. తీవ్రగాయాలతో స్పృహ కోల్పోయిన అశోక్‌ను వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, స్థానికులు ఆసుపత్రికి తరలించారు. తమకు అడ్డువచ్చిన ఎవరినైనా చంపేస్తాం రండిరా అంటూ టీడీపీ గూండాలు తనపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని అశోక్ వాపోయాడు.

చంద్రబాబును ఉద్దేశించి ఏ వ్యాఖ్యలు చేయలేదు

- నన్ను హత్య చేసేందుకు టీడీపీ గూండాలు మూకుమ్మడిగా వచ్చారు
- ప్రాణ రక్షణ నిమిత్తం గట్టిగా మాట్లాడాను
- అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నా..బెయిల్‌కు కూడా దరఖాస్తు చేయను
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి స్పష్టీకరణ

మీడియాతో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): సీఎం చంద్రబాబును ఉద్దేశించి తాను ఏ వ్యాఖ్యలు చేయలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని ఆయన నివాసం వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో టీడీపీ శ్రేణులు వివాదాస్పద ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని, అక్కడికి వెళ్లి ఇటువంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదని, 24 గంటల్లో ఆ ఫ్లెక్సీని తొలగించాలని చెప్పి తాను వచ్చేశానని తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు వద్దకు వెళ్లింది ఫ్లెక్సీలు చించేందుకు కాదని, వాటిని తొలగించాలని చెప్పేందుకు మాత్రమే వెళ్లానని స్పష్టం చేశారు. అక్కడి నుంచి కారులో వెళుతుండగా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఇనుపరాడ్లు, కర్రలు, రాళ్లు చేతపట్టుకుని ఒక్కసారిగా తన కారు పైకి తెగబడ్డారని చెప్పారు. టీడీపీకి చెందిన ఓ మహిళ అసభ్యకరంగా మాట్లాడటంతో తాను ప్రతిస్పందనగా వ్యాఖ్యలు చేశానని చెప్పారు. ఈలోగా చంద్రబాబూ దమ్ముంటే రావాలని అన్నానని, చంద్రబాబుని బూతులు తిట్టాలనే ఉద్దేశం తనకు లేనేలేదని స్పష్టం చేశారు. తనపై కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడి చేయడానికి టీడీపీ గూండాలు కారు డోరు తీశారని, తాను ప్రాణ రక్షణ నిమిత్తం అక్కడున్న వారిపై మాట్లాడానని చెప్పారు. తనను హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం వేళ టీడీపీ నాయకురాలు (లంకా మాధవి) సిద్ధార్థనగర్‌లోని తన ఇంటి వద్దకు వచ్చి చెప్పు పట్టుకుని నానాయాగీ చేసినా పోలీసులు ఆమెను ఆపలేదని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్‌ల రెడ్ బుక్ రాజ్యాంగానికి భయపడే ప్రసక్తేలేదని, తన ఇంట్లోని కుక్కలు కూడా భయపడవని చెప్పారు. తాను అరెస్ట్‌కు భయపడేదే లేదని, ఒకవేళ అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని, బెయిల్‌కు కూడా దరఖాస్తు చేయనని స్పష్టం చేశారు. తన ఇంటి వద్దకు పార్టీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్‌పై, తనపై అభిమానంతో వచ్చారని.. అంతేతప్ప తన అరెస్ట్‌ను అడ్డుకునేందుకు కాదని స్పష్టం చేశారు.

అంబటి రాంబాబు కార్యాలయానికి నిప్పు పెట్టిన తెలుగుదేశం పార్టీ గూండాలు

రారా చూసుకుందాం.. ఇక్కడే పాతేస్తాం

గోరంట్లలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో 'రారా చూసుకుందాం.. నిన్ను ఇక్కడే పాతేస్తాం' అంటూ రాయలేని పదాలతో టీడీపీ గూండాలు బూతు పురాణంతో విరుచుకు పడటంతో భక్తులు హడలిపోయారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలియుగదైవం వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై చేసిన ఆరోపణలు అసత్యమని సీబీఐ సిట్ నివేదికలో వెల్లడి కావడంతో శనివారం అంబటి రాంబాబు గోరంట్లలోని శ్రీవేంకటేశ్వరాలయంలో పాపపరిహార పూజల్లో పాల్గొన్నారు. ఇది తెలిసిన టీడీపీ గూండాలు కర్రలు, ఇనుపరాడ్లు తీసుకుని అంబటిపైకి దూసుకొచ్చారు. వేలాది మంది భక్తులు చూస్తుండగా.. పోలీసుల సమక్షంలో అంబటిపై హత్యాయత్నానికి తెగబడ్డారు. టీడీపీ మహిళా గూండాలు సైతం అసభ్య పదజాలంతో రోడ్లపై కర్రలు, రాడ్లతో హల్‌చల్ చేశారు. టీడీపీ గూండాలను అడ్డుకోవాల్సిన పోలీసులు.. అక్కడ నుంచి వెళ్లాలని అంబటి పట్ల దురుసుగా ప్రవర్తించారు. అక్కడి నుంచి ముందుకు కదులుతున్న అంబటి కారుపై టీడీపీ గూండాలు రాడ్లు, కర్రలతో దాడికి దిగి కారు అద్దాలను పగలగొట్టి హత్య చేయడానికి యత్నించారు. టీడీపీ గూండాల హడావుడికి అమరావతి రోడ్డులో ప్రయాణికులు సైతం భయాందోళనకు గురయ్యారు.

కర్రలు, రాడ్లతో గుంటూరు అమరావతి రోడ్డు చిల్లీస్ సెంటర్‌లో టీడీపీ గూండాలు

మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు చేస్తారా?

తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మా వారిపై దాడులు చేస్తారా?

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

- ఇన్నాళ్లుగా భక్తుల మనోభావాలతో ఆడుకున్న మీరు ఇప్పుడు ప్రశ్నిస్తున్న వారిని మీ గూండాలతో చంపాలని చూస్తారా?
- నిజాలు బయటకు వచ్చాయని తట్టుకోలేక హింసకు దిగుతారా?
- మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మీ గూండాలు హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా
- వరుసగా మా పార్టీ సీనియర్ నాయకులపై జరుగుతున్న దాడులు రాష్ట్రంలో భయానక పరిస్థితులకు నిదర్శనం
- తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరుతున్నా
- వైఎస్సార్‌సీపీ నాయకులకు భద్రత కల్పించాలని కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి
- సీఎం చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్, కేంద్ర హోంశాఖను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్'లో పోస్టు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేయడాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మా వారిపై దాడులు చేస్తారా? అంటూ సీఎం చంద్రబాబును నిలదీశారు. నిజాలు బయటకు వచ్చాయని తట్టుకోలేక హింసకు దిగుతారా? అంటూ మండిపడ్డారు. మీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా కూలిపోయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ''జంగిల్ రాజ్''గా మారిపోయిందంటూ సీఎం చంద్రబాబు వైఖరిని తూర్పారబట్టారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులపై వరుసగా జరుగుతున్న దాడులు రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితులకు నిదర్శనంగా నిలుస్తున్నాయని, గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులకు తగిన భద్రత కల్పించాలంటూ కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్, కేంద్ర హోం శాఖను ట్యాగ్ చేస్తూ శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వైఎస్ జగన్ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఇంకా ఏమన్నారంటే..

ఆటవిక రాజ్యాన్ని సృష్టించారు

''చంద్రబాబు గారూ.. మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులు చేస్తారా? తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మావారిపై దాడులు చేస్తారా? ఇన్నాళ్లుగా భక్తుల మనోభావాలతో ఆడుకున్న మీరు, ఇప్పుడు ప్రశ్నిస్తున్న వారిని మీ గూండాలతో చంపాలని చూస్తారా? నిజాలు బయటకు వచ్చాయని తట్టుకోలేక హింసకు దిగుతారా? మీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా కూలిపోయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ''జంగిల్‌రాజ్''గా మారిపోయింది కదా.. చట్టం, న్యాయం అన్న పదాలకు అర్థం లేకుండా, ఆటవిక రాజ్యాన్ని మీరు సృష్టించారు.

పోలీసులు దాడులకు కాపలా కాశారు

మా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నపై మీ గూండాలు హత్యాయత్నం చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ రోజు ఉదయం రాంబాబు అన్నపై టీడీపీ గూండాలు కర్రలు, రాడ్లతో దాడికి యత్నించినప్పటికీ, ఆయనకు తగిన రక్షణ కల్పించడంలో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారు. చంద్రబాబు గారూ.. మీ ఆదేశాలతోనే మీ టీడీపీ రౌడీలు ఆయన ఇంటి పైకి వెళ్లి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిన పోలీసులు, దాడులకు కాపలా కాసినట్టుగా ప్రవర్తించడం అత్యంత దారుణం, అత్యంత భయంకరం.

తప్పులు కప్పిపుచ్చుకునేందుకే మళ్లీ కొత్త కుట్రలు

తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, పశువుల కొవ్వు, పందికొవ్వు కలిసిందంటూ మీరు చేసిన భారీ కుట్ర, దేశంలోని ప్రతిష్టాత్మక ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ ల్యాబ్‌లు ఇచ్చిన నివేదికలతో పూర్తిగా భగ్నమైంది. కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయ పరచినందుకు దేశ వ్యాప్తంగానే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు మిమ్మల్ని చీదరించుకుంటున్నారు. క్షమాపణ చెప్పాల్సిన స్థితిలో ఉండి కూడా, మీ తప్పులను దాచి పెట్టేందుకు మళ్లీ కొత్త కుట్రలకు తెరలేపుతున్నారు. దాంట్లో భాగమే ఈ హేయమైన దాడులు. ప్రతిష్టాత్మక ల్యాబుల నివేదికలను అపహాస్యం చేస్తూ ఫ్లెక్సీలు కట్టించడం, తప్పుడు ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, మా పార్టీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడులపై దాడులు చేయించారు. అక్కడితో ఆగకుండా, మీ దుర్మార్గాలను నిరంతరం ప్రశ్నిస్తున్న అంబటి రాంబాబును లక్ష్యంగా చేసుకుని ఏకంగా హత్యాయత్నం చేయించడమే మీ నియంత స్వభావానికి, దుర్మార్గానికి నిదర్శనం.

మీ వైఖరి అత్యంత ప్రమాదకరం

చంద్రబాబు గారూ.. మీరు ఒక కరుడుగట్టిన గూండాగా, ఓ నియంతగా తయారయ్యారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ వ్యవస్థలకు మీ వైఖరి అత్యంత ప్రమాదకరం. వరుసగా మా పార్టీ సీనియర్ నాయకులపై జరుగుతున్న దాడులు రాష్ట్రంలో భయానక పరిస్థితులకు నిదర్శనంగా నిలిచాయి. రాష్ట్ర గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని నేను కోరుతున్నాను. దాడులను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమైన డీజీపీ, గుంటూరు డీఐజీ, ఎస్పీ సహా బాధ్యత వహించాల్సిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వైఎస్సార్‌సీపీ నాయకులకు తగిన భద్రత కల్పించాలంటూ కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అంశంపై మా పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందించే కార్యక్రమాన్ని చేపడతారు' అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

అంబటికి వైఎస్ జగన్ పరామర్శ

ధైర్యంగా ఉండాలని.. పార్టీ మొత్తం అండగా ఉంటుందంటూ భరోసా

వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాలు హత్యాయత్నానికి పాల్పడిన నేపథ్యంలో ఆయనను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఫోన్‌లో పరామర్శించారు. పార్టీ మొత్తం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని ఆయనకు భరోసా ఇచ్చారు. రాష్ట్రం జంగిల్‌రాజ్‌గా మారిపోయిందని, చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారంటూ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు దుర్మార్గాలు రోజురోజుకీ పెరిగిపోయాయని అన్నారు. టీడీపీ మూకలు ఉద్దేశపూర్వకంగానే హత్యాయత్నం, దాడులకు తెగబడ్డాయని, కూటమి అరాచక పాలనను ప్రజలు సహించబోరన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకుల్లా వ్యవహరించారని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెడ్‌బుక్ రాక్షసం.. జంగిల్ రాజ్ బీభత్సం

దాడులు, దౌర్జన్యాలతో టీడీపీ రౌడీ మూకల స్వైర విహారం

లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుష్ప్రచారం బెడిసికొట్టడంతో డైవర్షన్ కుట్ర

టీడీపీ పెద్దల ప్రోద్బలంతో వైఎస్సార్‌సీపీ నేతలపై హత్యాయత్నాలకు కుతంత్రం

పక్కా స్కెచ్‌తో అంబటి రాంబాబుపై హత్యాయత్నం

అంబటి కార్యాలయంపై దాడికి దూసుకొస్తున్న టీడీపీ గూండాలు, దాడికి తెగబడుతున్న టీడీపీ మూకలు

టీడీపీ గూండాలు దాడి చేయడంతో చిందర వందరగా దేవుడి ఫొటోలు, ధ్వంసమైన ఫ్రిజ్

సాక్షి, అమరావతి: చంద్రబాబు రెడ్‌బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై తాము చేసిన దుష్ప్రచార కుట్ర బెడిసి కొట్టడంతో చంద్రబాబు ముఠా అసహనంతో రగిలిపోతోంది. దాంతో తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు తాము పన్నిన పన్నాగం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఏకంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు బరి తెగించారు. అదే ముసుగులో తాము లక్ష్యంగా చేసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలపై హత్యాయత్నాలకు తెగబడటంతోపాటు.. వారిపైనే అక్రమ కేసులు నమోదు చేసి వేధించేందుకు కుతంత్రం పన్నారు. ఈ పచ్చ మూకల దారుణ బీభత్స కాండను పోలీసు యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తోంది. వరుస దాడులు, దౌర్జన్యాలు, హత్యాయత్నాలతో రాష్ట్రంలో చంద్రబాబు ముఠా రావణకాష్టం రగిలిస్తోంది.

లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచార కుట్ర బెడిసి కొట్టడంతో..

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి కళంకం తీసుకువచ్చేందుకు చంద్రబాబు చేసిన దుష్ప్రచార కుట్ర బెడిసి కొట్టింది. తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, పశువుల కొవ్వు, పందికొవ్వు కలిసిందంటూ చేసిన భారీ కుట్ర, దేశంలోని ప్రతిష్టాత్మక ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ ల్యాబ్‌లు ఇచ్చిన నివేదికలతో పూర్తిగా భగ్నమైంది. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ దర్యాప్తులో స్పష్టం కావడంతో శ్రీవారి భక్తులు ఊరట చెందారు. కాగా ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న చంద్రబాబు రాజకీయ కుట్ర కోసం ఇంతగా దిగజారడంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో ఆ అంశంపై నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు టీడీపీ కూటమి అత్యవసరంగా మరో కుతంత్రానికి తెరతీసింది. లడ్డూ ప్రసాదంపై టీడీపీ దుష్ప్రచారంతో లడ్డూ ప్రసాదానికి కలిగిన కళంకానికి పరిహారంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాయశ్చిత్త పూజలు, యజ్ఞాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇదే అదనుగా డైవర్షన్ రాజకీయాల కోసం చంద్రబాబు ప్రభుత్వం కొత్త కుతంత్రం పన్నింది. ప్రాయశ్చిత్త దీక్షలు, పూజలను అడ్డుకోవడం పేరుతో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులకు తెగబడాలని తమ పార్టీ కార్యకర్తలు, గూండాలను రంగంలోకి దించింది. కర్రలు, రాడ్లు, రాళ్లు, ఇతర మారణాయుధాలు పట్టుకుని మరీ కనిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడులతో విరుచుకు పడాలని ఆదేశించింది. పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా ఉండి పరోక్షంగా సహకరిస్తారని.. టీడీపీ గూండాలు ఎవరూ వెనక్కు తగ్గవద్దని స్పష్టం చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు స్వయంగా అధికార పార్టీనే పన్నాగం పన్నడం విభ్రాంతి కలిగిస్తోంది. తద్వారా లడ్డూ ప్రసాదంపై తాము చేసిన దుష్ప్రచారం నుంచి ప్రజల దృష్టిని శాంతిభద్రతల సమస్యపైకి మళ్లించాలన్నది టీడీపీ లక్ష్యం. అదే అవకాశంగా చేసుకుని తాము లక్ష్యంగా చేసుకున్న వైఎస్సార్‌సీపీ కీలక నేతలపై దాడులు, దౌర్జన్యాలకు తెగబడాలన్నది లోగుట్టు. అనంతరం వారిపైనే అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేయాలన్నది పన్నాగం. వెరసి తిరుమలపై చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు మరచిపోయేట్టు చేయడమే టీడీపీ కుట్ర అంతిమ లక్ష్యం.

పక్కా పన్నాగంతోనే అంబటిపై హత్యాయత్నం

ప్రభుత్వ ముఖ్యనేత ఆదేశాలతో టీడీపీ గూండాలు బరితెగించారు. టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పక్కా పన్నాగంతో హత్యాయత్నానికి తెగబడ్డారు. లడ్డూ ప్రసాదానికి చంద్రబాబు కలిగించిన కళంకానికి ప్రాయశ్చిత్త కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆయన గుంటూరులోని గోరంట్లకు శనివారం ఉదయం బయలుదేరారు. అప్పటికే కర్రలు, రాడ్లు, రాళ్లు పట్టుకుని మాటువేసిన టీడీపీ గూండాలు అంబటి రాంబాబు వాహనంపై ఒక్కసారిగా ముప్పేట దాడి చేశారు. ఆయన వాహనంపైకి రాళ్లు విసిరి బీభత్సం సృష్టించారు. వాహనాన్ని కదలనివ్వకుండా అడ్డుకుని ఆయన్ని కిందకు దించి హత్య చేయాలన్నది వారి లక్ష్యం. ఆయన వాహనంపైకి టీడీపీ గూండాలు దండెత్తినా సరే పోలీసులు వారిని వారించేందుకు యత్నించనే లేదు. ఆ హత్యాయత్నం నుంచి అంబటి రాంబాబు అతి కష్టం మీద తప్పించుకుని బయటపడ్డారు. కానీ టీడీపీ గూండాలు మాత్రం శాంతించ లేదు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలోనే టీడీపీ రౌడీలు అంబటి రాంబాబు నివాసంపై దాడి చేసి బీభత్సం సృష్టించారు. విచక్షణారహితంగా రాళ్లు విసిరారు. ఆయన నివాసంలోకి చొరబడి ఫర్నీచర్, అద్దాలు ధ్వంసం చేసి భయోత్పాతం సృష్టించారు. ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాన్ని ధ్వంసం చేశారు. ఇంట్లో వారిపై దాడికి పాల్పడ్డారు. రాత్రికి ఆయన కారుకు, కార్యాలయానికి నిప్పు పెట్టారు.

బాధితుడైన అంబటి రాంబాబుపైనే అక్రమ కేసు

టీడీపీ గూండాల దాడిలో బాధితుడైన అంబటి రాంబాబుపైనే అక్రమ కేసు నమోదు చేసి పోలీసులు తమ ప్రభు భక్తిని చాటుకున్నారు. తనపై హత్యాయత్నానికి పాల్పడుతున్న వారిని వారించేందుకు అంబటి రాంబాబు యత్నించారు. తనను అసభ్య పదజాలంతో దూషిస్తున్న వారితో ఆయన వాగ్వాదానికి దిగారు. ఆ వాగ్వాదాన్ని వక్రీకరిస్తూ టీడీపీ కార్యకర్తలు ఆయనపైనే ఫిర్యాదు చేయడం గమనార్హం. ఆ వెంటనే నకిరేకల్ పోలీసులు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. ఆయన్ను అరెస్టు చేసేందుకు గుంటూరులోని ఆయన నివాసానికి భారీ సంఖ్యలో పోలీసులు చేరుకున్నారు. ఆయనపై వేర్వేరు పోలీసు స్టేషన్లలో అక్రమ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ పెద్దలు ఆదేశించారు. అంటే ఆయనపై అక్రమ కేసు ఒక్క నకిరేకల్ పోలీసు స్టేషన్‌కే పరిమితం కాదని స్పష్టమవుతోంది. తద్వారా ఆయన్ను వేధించాలన్నదే ప్రభుత్వ పెద్దల లక్ష్యం. కాగా, తమకు భద్రత కల్పించాలని అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి రాష్ట్ర హైకోర్టులో శనివారం రాత్రి అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు.

దాడులు, దౌర్జన్యాలతో భయోత్పాతం

లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుష్ప్రచార కుట్రకు ప్రాయశ్చిత్త పూజలు చేసే వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులతో విరుచుకుపడాలని టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశించింది. ఈ క్రమంలో తిరుపతిలో పరిహార హోమం నిర్వహిస్తున్న టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై దాడికి యత్నించారు. పల్నాడు జిల్లా యడ్లపాడులోని వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి తిరిగి వస్తున్న మాజీ మంత్రి విడుదల రజనీపై టీడీపీ రౌడీ మూకలు దూషిస్తూ దాడికి యత్నించారు. వినుకొండలో పరిహార పూజలు నిర్వహించి ర్యాలీగా వస్తున్న మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడును అడ్డుకున్నారు. ఆయుధాలు పట్టుకుని రోడ్లపై తిరుగుతున్న టీడీపీ గూండాలను విడిచిపెట్టి, తమను అడ్డుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీంతో లాఠీలతో పోలీసులు విరుచకుపడ్డారు. ఈ ఘటనలో బ్రహ్మానాయుడు గాయపడ్డారు. కానీ లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేస్తూ టీడీపీ నేతలు పెట్టిన ఫ్లెక్సీలను పోలీసులు తొలగించకపోవడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఇదే రీతిలో టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు కొమ్ము కాస్తున్నారు. ప్రభుత్వ పెద్దల కుట్ర, పోలీసుల అండతో టీడీపీ రౌడీ మూకలు రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలతో అరాచకానికి తెగబడుతున్నాయి.

పోలీసు విధులేంటి? వారు చేసిందేంటి?

అంబటి లక్ష్యంగా టీడీపీ గూండాల దాడి.. టీడీపీ గూండాగిరికి ప్రభుత్వ యంత్రాంగం దాసోహం

రాష్ట్రంలో చంద్రబాబు రౌడీ మూకలు సృష్టిస్తున్న జంగిల్ రాజ్ అరాచకానికి పోలీసు యంత్రాంగం కొమ్ము కాస్తోంది. అంబటి రాంబాబును అంతం చేయడమే లక్ష్యంగా టీడీపీ గూండాలు శనివారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఆయన వాహనం, పార్టీ కార్యాలయం, నివాసాలపై వరుస దాడులకు తెగబడ్డారు. అయినా పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విస్మయ పరిచింది. అంబటి ప్రాణాలకు ముప్పు ఉందని గుర్తించిన వైఎస్సార్‌సీపీ అధిష్టానం.. ముఖ్య నేతలు ఆయనకు తక్షణం భద్రత కల్పించాలని కోరేందుకు చేసిన ప్రయత్నాలను ఉన్నతాధికారులు పట్టించుకోలేదు. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రతినిధులు ఈ అంశంపై డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాతో మాట్లాడేందుకు యత్నించినా ఆయన స్పందించలేదు. ఓ మాజీ మంత్రి ప్రాణాలకు ముప్పు ఉందనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లేందుకు ఐదారు గంటల పాటు ప్రయత్నించినా కనీసం అందుబాటులోకి రాలేదు. శాంతి భద్రతల అదనపు డీజీ మధుసూదన్‌రెడ్డిని సంప్రదించేందుకు బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి ప్రయత్నించారు. ఆయన కూడా వారికి అందుబాటులోకి రాలేదు. దాంతో అంబటి రాంబాబుకు భద్రత కల్పించే అంశాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ దృష్టికి తీసుకువెళ్లేందుకు బొత్స సత్యనారాయణ చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. కనీసం గుంటూరు జిల్లా ఎస్పీతో మాట్లాడి అంబటికి పటిష్ట భద్రత కల్పించాలని కోరాలని బొత్స, వైవీ సుబ్బారెడ్డి ప్రయత్నించారు. వారిద్దరి ఫోన్ కాల్స్‌కు గుంటూరు ఎస్పీ స్పందించ లేదు.

ఉద్దేశపూర్వకంగా పోలీసు పెద్దల ప్రేక్షక పాత్ర

వందలాది మంది టీడీపీ గూండాలు దాడితో అంబటి రాంబాబు దంపతులు ఓ గదిలో తలుపు వేసుకుని ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వచ్చింది. పరిస్థితి చేయి దాటిపోతుండడంతో మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితతోపాటు పలువురు వైఎస్సార్‌సీపీ నేతల బృందం గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్‌ను కలిసేందుకు శనివారం రాత్రి ఆయన కార్యాలయానికి వెళ్లింది. దాదాపు గంటపాటు ఎస్పీ కార్యాలయంలో వేచి ఉన్నా ఎస్పీ వకుల్ జిందాల్ వారిని కలవనేలేదు. గంట తర్వాత అదనపు ఎస్పీ రమణమూర్తిని కలవమని సమాచారం ఇచ్చారు.

పోలీసులు వదిలేయడంతో అంబటిపై దాడి చేసేందుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలోకి వెళ్తున్న టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త రామచంద్రరావు

దాంతో వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం అదనపు ఎస్పీ రమణమూర్తిని కలిసి పరిస్థితిని వివరించారు. రాత్రి 10.30 గంటల సమయంలో అంబటి రాంబాబును పోలీసులు ఆయన నివాసంలో అదుపులోకి తీసుకుని గుర్తు తెలియని ప్రదేశానికి తరలించారు. మరోవైపు టీడీపీ గూండాలు శనివారం అర్ధరాత్రి దాటినా అంబటి రాంబాబు కార్యాలయం, నివాసాలపై దాడులకు పాల్పడుతూ విధ్వంసం సృష్టిస్తూనే ఉన్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆయ ఇంటి ముందున్న కారుకు నిప్పంటించారు. తెల్లవారేసరికి ఆయన నివాసాన్ని నేలమట్టం చేస్తామని టీడీపీ గూండాలు బహిరంగంగా ప్రకటిస్తున్నా పోలీసులు మాత్రం వారిని అడ్డుకునేందుకు కనీసం ప్రయత్నించక పోవడం విస్మయ పరుస్తోంది. ప్రభుత్వ పెద్దల మౌఖిక ఆదేశాలతోనే పోలీసు పెద్దలు ఉద్దేశ పూర్వకంగా ప్రేక్షక పాత్ర పోషించినట్లు స్పష్టమవుతోంది. కాగా, ఇటీవల వైఎస్సార్‌సీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై టీడీపీ రౌడీ మూకలు ఇదే తీరులో విధ్వంసం సృష్టించినా పోలీసులు స్పందించలేదు. పైగా ఆయనపైనే కేసు పెట్టారు.

సరికొత్త డైవర్షన్ డ్రామా

ప్రపంచంలో కోట్లాది మంది భక్తులు వేంకటేశ్వర స్వామి పేరు చెప్తే తన్మయులవుతారు. అలాంటి స్వామి వారిని రాజకీయాల్లోకి లాక్కొచ్చారు. ఆ పన్నాగం పారక, నిజాలు బయటకు రావడంతో ప్రజలు ఛీకొడతారనే భయంతో చంద్రబాబు సరికొత్త డైవర్షన్ డ్రామాకు తెర తీశారు. ఇందులో భాగంగా గుంటూరులో శనివారం అంబటి రాంబాబుపై చాలా దుర్మార్గంగా హత్యాయత్నం చేశారు.

– కురసాల కన్నబాబు, మాజీ మంత్రి

అసత్యాలతో ఎదురుదాడి..

మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలన కొనసాగుతోంది. తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ తేల్చి చెప్పాయి. దీంతో దిక్కు తోచని స్థితిలో, కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించకుండా, మళ్లీ అవే అసత్యాలతో ఎదురుదాడి చేస్తున్నారు.

– పేర్ని వెంకట్రామయ్య (నాని), మాజీ మంత్రి

– గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి

ప్రశ్నించినందుకే అంబటిని హతమార్చే కుట్ర

మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారన్న కారణంతో ఆయన్ను హతమార్చాలని కుట్రలు చేస్తున్నారు. 1988లో ప్రతిపక్షంలో ఉన్న వంగవీటి రంగా అప్పటి టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హత్య చేశారు. 2016లో తునిలో ముద్రగడ టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాజమండ్రి జైలులో పెట్టి వేధించారు. ఇవాళ అదే తరహాలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రశ్నిస్తున్నారని అంబటి రాంబాబును హత్య చేయాలని ప్రయత్నించారు.

– గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి

చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

ఏ భయం, భక్తీ లేకుండా శ్రీవేంకటేశ్వరస్వామిని కూడా చంద్రబాబు రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం. వీటిని ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులు చేయడం అత్యంత హేయం. ఇకనైనా కూటమి ప్రభుత్వ పెద్దలు వైఖరి మార్చుకోవాలి. చేసిన తప్పులకు ముక్కు నేలకు రాసి, శ్రీవారి భక్తులకు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్‌లు క్షమాపణ చెప్పాలి.

– సాకే శైలజానాథ్, మాజీ మంత్రి,

– కోన రఘుపతి, మాజీ డిప్యూటీ స్పీకర్

పోలీసులు టీడీపీ గూండాలకు సహకరించడమా?

రాష్ట్రంలో టీడీపీ గూండాల పాలన సాగుతోంది. కాపు నేత, మాజీమంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాల దాడిని చూస్తే ప్రజాస్వామ్యం ఏ రకంగా ఖూనీ అవుతుందో అర్థమవుతోంది. పోలీసు వ్యవస్థ పచ్చ చొక్కాలు వేసుకుని టీడీపీ గూండాలకు సహకరించడం సిగ్గుచేటు.

– డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి

కాపులను అణచి వేయడమే మీ లక్ష్యమా?

కాపుల్లో ప్రశ్నించే వారిని తుద ముట్టడించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోంది. గతంలో కాపు నేత వంగవీటి మోహన రంగాను హత్య చేయించింది మీరు (చంద్రబాబు) కాదా? కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను చంపాలని చూడటం నిజం కాదా? నేడు అంబటిని, రేపు పేర్ని నానిని, ఆ తర్వాత కాపుల్లో ప్రశ్నించే నన్ను, జక్కంపూడి రాజా, దాడిశెట్టి రాజా.. ఇలా అందరిపై దాడులు చేస్తూ పోతారా? అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోండి.

– తోట త్రిమూర్తులు, ఎమ్మెల్సీ

ఎల్లకాలం మీ దుర్మార్గ పాలనే సాగదు

రాజకీయ స్వార్థం కోసం కోట్లాది మంది భక్తుల మనోభావాలతో చంద్రబాబు ఆడుకున్నారు. దీనిపై రాష్ట్ర ప్రజలంతా నిలదీస్తుంటే సమాధానం చెప్పుకోలేక వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులతో ప్రజల దృష్టి మళ్లించేలా కుట్ర పన్నారు. ఇది చాలా దుర్మార్గం. తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. మీ దుర్మార్గ పాలన ఎల్లకాలం సాగదని గుర్తుంచుకోండి.

– చెల్లుబోయిన వేణు, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ మంత్రులు

రాక్షసుల మాదిరి అంబటిపై దాడి

- 500 మందికిపైగా టీడీపీ మూకలతో గృహ నిర్బంధం
- ఏఎస్పీకి వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం వినతిపత్రం

మాట్లాడుతున్న మేకతోటి సుచరిత

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): 'రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రాక్షసుల మాదిరి మాజీ మంత్రి అంబటి రాంబాబుపై, ఆయన కార్యాలయం, ఇంటిపై టీడీపీ రౌడీలు దాడికి తెగబడ్డారు. ఇంట్లో విధ్వంసం సృష్టించారు. కార్యాలయంలో ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. తుదకు కార్యాలయాన్ని తగులబెట్టారు. ఈ పరిస్థితిలో అంబటి రాంబాబుకు, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలకు రక్షణ కల్పించాలి' అని ఆ పార్టీ ప్రతినిధి బృందం గుంటూరు జిల్లా ఏఎస్పీ (పరిపాలన) రమణమూర్తికి విజ్ఞప్తి చేసింది. డీజీపీ, డీఐజీ, ఎస్పీ తదితర పోలీసు ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఏఎస్పీ కార్యాలయం వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సుచరిత, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 500 మందికి పైగా టీడీపీ రౌడీలను పంపి, అంబటి రాంబాబుని చంపేందుకు ప్రయత్నించారని ధ్వజమెత్తారు.

వినుకొండలో బొల్లా ర్యాలీపై పోలీసుల లాఠీచార్జి

తలకు గాయమై సొమ్మసిల్లిన వైఎస్సార్‌సీపీ నేత బొల్లా

రోడ్డుపై బైఠాయించిన బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ: హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేస్తోన్న వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై పోలీసులు విరుచుకుపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండలోని శ్రీనివాస్ నగర్ దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ర్యాలీగా వెళుతున్న బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు పోనివ్వకుండా నిలువరించడంతో బొల్లా పాదయాత్రగా బయలుదేరారు. ఆయనను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో బొల్లా తలపై గాయమై సొమ్మసిల్లి పడిపోయారు. పార్టీ కార్యకర్తలు సపర్యలు చేయడంతో అనంతరం రోడ్డుపై బైఠాయించి పోలీసుల తీరుకు నిరసనగా నినాదాలు చేశారు.

ఆద్యంతం పోలీసుల అత్యుత్సాహం..

ర్యాలీగా బయలుదేరిన బొల్లా బ్రహ్మనాయుడు వెంట పోలీసులు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు. పోలీసులు భారీగా ర్యాలీని అనుసరించారు. ఉదయం నుంచి పట్టణంలోని శివయ్యస్థూపం సెంటర్, సురేష్ మహల్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండు సెంటర్ల వద్ద టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు పోలీసులు కాపలా కాశారు. ఈ క్రమంలో ఫ్లెక్సీలను మీరు తొలగిస్తారా? లేకపోతే మేము తొలగించాలా? అని పోలీసులను బొల్లా ప్రశ్నించారు. దీంతో చేసేదేం లేక మున్సిపల్ అధికారుల ద్వారా ఫ్లెక్సీలు తొలగిస్తామని బొల్లాకు పోలీసులు చెప్పారు. వెంటనే తమ ముందే వాటిని తొలగించాలని లేనిపక్షంలో ఆందోళన విరమించేది లేదని పోలీసులకు బొల్లా తేల్చి చెప్పారు. వెంటనే ఆందోళన విరమించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. దీంతో మీ ఇష్టం వచ్చింది చేసుకోండి మేము దేనికైనా సిద్ధం.. అవసరమైతే అరెస్టు చేసుకోండి. కానీ ఫ్లెక్సీలు మాత్రం తొలగించాలి అని బొల్లా తేల్చి చెప్పారు.

రాష్ట్రం మీ ఎస్టేట్ కాదు.. ప్రజలు బానిసలు కాదు

- చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం మండిపాటు
- బ్రిటీష్ హయాంలో కూడా ఇలాంటి పాలన చూడలేదు
- ప్రజలు తిరగబడే రోజు త్వరలోనే వస్తుంది
- అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోండి
- రేపు వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మీ పరిస్థితి ఏంటి?



సాక్షి ప్రతినిధి, కాకినాడ: 'రాష్ట్రం మీ ఎస్టేట్ కాదు.. ప్రజలు మీ బానిసలు కాదు.. ఎల్లప్పుడూ అధికారంలో మీరే ఉంటారనుకోవద్దు.. ఈ రోజు మీరు సాగిస్తున్న అరాచకం మిమ్మల్ని, మీ పార్టీని ముంచేయడం ఖాయం' అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన ఇలాగే కొనసాగితే.. భవిష్యత్‌లో అదే తరహా ఫలితాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు చవి చూడాల్సి వస్తుందని శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. 'బ్రిటీష్ హయాంలో సైతం ఇంత దారుణం లేదు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన సాగించండి. ప్రజలు తిరగబడితే పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలి. ఆ రోజు త్వరలోనే వస్తుంది' అని హితవు పలికారు. గత 24 గంటల్లోనే వైఎస్సార్‌సీపీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై దాడులకు తెగబడటం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మాజీ మంత్రి, బీసీ నాయకురాలు విడదల రజనిపై శుక్రవారం, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై శనివారం టీడీపీ రౌడీ మూకలు దాడి చేయడం హేయం. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓటు వేసి గెలిపించింది ప్రతిపక్ష పార్టీ నేతలు, అమాయక ప్రజలపై దాడులు చేయాలని కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. చేతిలో అధికారం ఉందని ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తుండటం అన్యాయం. అధికారం శాశ్వతం కాదు. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పీఠం మారినప్పుడు ఇప్పుడు దాడులు చేస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తల పరిస్థితి ఏమిటో ఆలోచించండి. అధికార పార్టీ పాలన సవ్యంగా లేనప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు, నేతలు సమస్యలపై ఆందోళనలు చేసి, నిరసన తెలియజేసే హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. దీన్ని కాలరాయాలని అనుకోవడం సరికాదు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆందోళనలు చేయలేదా?' అని ముద్రగడ ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు విచ్ఛిన్నం

- మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దిగ్భ్రాంతికరమైన హత్యాయత్నం
- సాయుధ గూండాలు ఇంట్లోకి చొరబడి ఆస్తులు, వాహనాల ధ్వంసం
- కేంద్ర హోంశాఖకు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి లేఖ
- ప్రజాస్వామ్య హక్కులు, వ్యక్తిగత భద్రతలను కాపాడాలంటూ ఎన్‌హెచ్‌ఆర్సీ ఛైర్‌పర్సన్‌కు లేఖ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు ఆందోళనకర రీతిలో విచ్ఛిన్నమయ్యాయని.. తక్షణమే జోక్యం చేసుకుని శాంతిభద్రతలను పునరుద్ధరించాలని, వ్యక్తిగత భద్రతను కాపాడాలని కోరుతూ కేంద్ర హోం శాఖ కార్యదర్శి, జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) ఛైర్‌పర్సన్‌కు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి శనివారం వేర్వేరుగా లేఖలు రాశారు. జనవరి 31న (శనివారం) గుంటూరు జిల్లాలో నివాసంలో ఉన్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దిగ్భ్రాంతికరమైన హత్యాయత్నాన్ని లేఖలో వైవీ సుబ్బారెడ్డి ప్రస్తావించారు. సాయుధదాడికి పాల్పడిన గూండాలు, అసాంఘిక శక్తులతో కూడిన పెద్ద సమూహం అంబటి ఇంట్లోకి చొరబడి ఆస్తులు, వాహనాలను ధ్వంసం చేసి, ప్రాణాలకు హాని కలిగించడానికి ప్రయత్నించిందన్నారు. దాడి స్పష్టంగా వ్యవస్థీకృతంగా, ముందస్తు ప్రణాళికతో జరిగిందని లేఖలో పేర్కొన్నారు. హింస కొనసాగుతున్నప్పుడు సంఘటనా స్థలంలో ఉన్న పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోకపోగా మౌనంగా ప్రేక్షకుల మాదిరి ఉండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి, చర్య తీసుకోని అధికారులలో జవాబుదారీతనం తీసుకురావడానికి.. రాజకీయ నాయకులు, పౌరులకు రక్షణ కల్పించడానికి కేంద్ర హోంశాఖ వెంటనే జోక్యం చేసుకోవాలని లేఖలో ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులు, వ్యక్తిగత భద్రతను కాపాడాలని మానవ హక్కుల కమిషన్‌ను వైవీ సుబ్బారెడ్డి అభ్యర్థించారు. కేంద్రం సకాలంలో జోక్యం చేసుకోవాలని కోరారు.

శరీర పరిధియే ధర్మములకు నిలయం కావున,
ఆ పరిధి లోపలే చెప్పబడినదానిని గీత అన్నారు.
భగవంతుడు చెప్పింది కావున భగవద్గీత.
– హిందూ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** పౌర్ణమి తె.4.16 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి బ.పాడ్యమి, **నక్షత్రం:** పుష్యమి రా.12.47 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** ఉ.9.26 నుండి 10.57 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.20 నుండి 5.05 వరకు, **అమృత ఘడియలు:** సా.6.40 నుండి 8.11 వరకు, **మాఘపౌర్ణమి.**

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.51
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నిర్మలా సీతారామన్ (ఆర్థిక మంత్రి)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

మంచి టీమ్‌కి హెడ్‌గా ఉండటం, మంచి హెడ్ కింద టీమ్‌లో ఉండటం, రెండూ ఒకే విధమైన బాధ్యతలు!

టీమ్‌లోని వాళ్లు టీమ్‌లో ఉంటూనే హెడ్‌గా పని చేయాలి. హెడ్‌గా ఉన్నవాళ్లు హెడ్‌గా ఉంటూనే టీమ్‌లో పని చేయాలి. అప్పుడే మంచి హెడ్, మంచి టీమ్ తయారవుతారు! మునుపటి 8 బడ్జెట్‌లు కూడా నాకు ఇదే నేర్పించాయి.

ఈ రోజు ఉదయం 11 గంటలకు లోక్‌సభలో నా 9వ బడ్జెట్. ఆర్థిక మంత్రిగా మాత్రమే ఇది నా బడ్జెట్. అసలు కసరత్తంతా నా టీమ్‌ది. కనుక, బడ్జెట్ సమర్పణ కూడా అదృశ్యంగా నా టీమ్‌దే అవుతుంది. సెక్రెటరీలు ఆరుగురు, అడ్వైజర్ ఒకరు... మొత్తం ఏడుగురు అపర చాణక్యులు!

బడ్జెట్‌లో ఏముందో ఇంకొన్ని గంటల్లో దేశ ప్రజలకు తెలిసిపోతుంది. బడ్జెట్‌ను తయారు చేయటంలో నా టీమ్ కష్టం ఎంతుందో చెప్పాలంటే మాత్రం అది బడ్జెట్ ప్రసంగాన్ని మించిన ప్రసంగమే అవుతుంది!

టీమ్‌లోని అనురాధా ఠాకూర్ ఎకనమిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ. బడ్జెట్ రూమ్‌లోకి ప్రవేశించిన తొలి మహిళ! నేటి బడ్జెట్‌కు ప్రాథమిక రూపశిల్పి. హల్వాను అడుగంటకుండా ఉడికించటంలోని వివిధ స్థాయుల సన్నని మంటల గురించి తెలిసిన నిపుణురాలు. ఇంట్లో మనుషుల్ని కదిలించకుండానే ఇంటి గదుల్ని, గోడల్ని పునర్నిర్మించగల నేర్పరి.

అజయ్ సేఠ్ ఫైనాన్స్ సెక్రెటరీ. గ్రాండ్ మాస్టర్! బడ్జెట్ టీమ్‌లోని సెక్రెటరీలందరికీ కెప్టెన్. 'ఆర్థిక లోటు' వార్నింగ్ సిగ్నల్ ఎర్రగా వెలిగి ఆరిపోతున్నా కూడా చలించని శాంత మనస్కుడైన పైలట్!

అరవింద్ శ్రీవాత్సవ రెవిన్యూ సెక్రెటరీ. బడ్జెట్‌లో కొత్త ముఖం. ముక్కులు పిండకుండా, బుగ్గలు పుణికి పన్నులు వసూలు చేయగల టాక్స్ కలెక్టర్. బడ్జెట్ స్పీచ్‌లో పార్ట్–బి ఆయనదే. పన్నుల పెంపు, తగ్గింపు ఉండేది ఆ పార్ట్‌లోనే. డిన్నర్ బిల్లుని సమానంగా పంచే ధర్మరాజు. ఒకరెవరైనా అదనంగా ఆర్డర్ చేసి ఉంటే, వారికి అదనంగా 'వడ్డించే' నియమబద్ధుడు.

ఉమ్లున్మాంగ్ ఉవల్నామ్ 'ఎక్స్‌పెండిచర్' సెక్రెటరీ. ప్రభుత్వాన్ని దేనినీ కొననివ్వరు. ఏం అడిగినా సరే, 'ఇప్పుడు కాదు బాస్' అనేస్తారు.

అనంత నాగేశ్వరన్ ఛీఫ్ ఎకనమిక్ అడ్వైజర్. డేటా డిటెక్టివ్. సంక్లిష్టమైన ప్రపంచ గందరగోళాన్ని 'ఆర్థిక సర్వే'గా అనువదిస్తారు. గాలివానలు సహాయకరంగా ఉంటాయా, లేక మనం తుపానులోకి వెళ్లబోతున్నామా అన్నది ఆర్థిక శాఖకు చెబుతారు. వర్షం వచ్చే ముందు మీ గొడుగు విరిగిపోయిందన్న విషయాన్ని కూడా కచ్చితంగా మీకు గుర్తు చేస్తారు.

నాగరాజు ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రెటరీ. బ్యాంకుల వైద్యుడు. బ్యాంకుల ఆరోగ్యాన్ని పరిరక్షించటం కోసం, మీరు 'టీ' తాగి చేసిన డిజిటల్ చెల్లింపులు లోప భూయిష్ఠంగా లేకుండా చూసుకునేది ఆయనే.

అరుణిష్ చావ్లా ఇన్వెస్ట్‌మెంట్‌లు, పబ్లిక్ అసెట్‌ల కార్యదర్శి. ప్రభుత్వ కంపెనీల వాటాల కోసం కొనుగోలుదారులను వెతికి పెడతారు. వెతికి పడతారు. ఆయనొక ఇ–బే వేలం పవర్ సెల్లర్. ప్రభుత్వానికి లాభం వస్తుందంటే ఎవరి చేతనైనా ఏదైనా కొనిపించేస్తారు.

నిజంగా, ఎంత గొప్ప టీమ్! కాకపోతే, ఇలాంటి టీమ్ ఉన్న ప్రతి లీడర్‌కీ ఎదురయ్యే సమస్య ఒకటే. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కి కూర్చున్నప్పుడు డైనింగ్ టేబుల్ మీద ఉన్నవి ఇడ్లీ, వడ మాత్రమే అయినా ఆ రెండిట్లోంచి కూడా ఒక దానిని ఎంపిక చేసుకోలేక సతమతం అవటానికి తగినంత సమయాన్నింకా చేతిలో మిగిల్చే ఉంచుతారు!

నాదీ ఇప్పుడు అటువంటి సమస్యే. ఏ కలర్ శారీ బాగుంటుందా అని ఆలోచిస్తూ, తెరిచి ఉన్న అల్మరా ముందు నిలబడి పోవటం అన్నది నాకు ఏనాడూ సమయం దొరకని పని. కానీ ఇవాళ నా టీమ్ నా చేత ఆ పనిని చేయించబోతున్నట్లే ఉంది!

హైందవానికి ఆలన... జగన్ పాలన

అభిప్రాయం

భూమన కరుణాకరరెడ్డి

చెరువు లేని చోట చేపలు పట్టిస్తాననీ, ఆకాశంలో కదలకుండా సూర్యుణ్ణి అలాగే ఉంచేస్తాననీ, గాలి పూసి ఏ గాయం అయినా మాయం చేస్తాననీ చెప్పి, ప్రసార మాధ్యమాల ద్వారా అది ఆయనకే సాధ్యం అని ఊదర గొట్టించి, మాటి మాటికీ ప్రజలను నమ్మించి అందలం ఎక్కి గొంతు కోసేవారు ఒకరు.

ఇచ్చిన మాట కోసం, చేసిన వాగ్దానం కోసం, చెప్పిన నిజం నిలబెట్టడం కోసం, పేదవాడి కడుపు నింపడం కోసం, దిగువనున్న వారికి ఎగువ తరగతి చదువు అందివ్వడం కోసం, ప్రజల ఆరోగ్యం కోసం, సంక్షేమ పథకాల నిత్యవికాసం కోసం, జనం కొరకు, జనం మధ్య నిలబడి పనిచేసినవారు మరొకరు.

మొదటి వారు చంద్రబాబు నాయుడు అయితే, రెండవ వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. అబద్ధానికీ నిజానికీ, చీకటికీ వెలుగుకూ మధ్య ఉన్నంత స్పష్టమైన తేడా ఈ ఇద్దరిలో!

ఏమీ చేయకుండానే చేసినట్లు, చేస్తున్నట్లు, చేస్తూనే ఉన్నట్లు చెప్పి నమ్మించగలగడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. పత్రికలు ఆయన చేతిలో ఉన్నాయి. ఆయన రాగానికి తాళం వేసి, తప్పెట్లు మోగించి అభివృద్ధి ఆకాశం దాటేసింది అంటూ అరుస్తాయి. చిటికెల పందిళ్ళకు, ఊహల ఉత్సవాలకు, గాలిలో ఘనమైన మేడలకు, గ్రాఫిక్ ఇంద్రజాలాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. నేలమీద నిలబడి, కరోనాలో సైతం ప్రజల కోసం కష్టపడి, చేసిన ప్రతి వాగ్దానాన్నీ నిలబెట్టుకుని పెద్దగా ప్రచారం చేసుకోలేక పోయిన నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి.

శ్రీవారి పనులు ఆపొద్దు!

పదుల సంఖ్యలో ఆలయాలను నేలమట్టం చేసిన చంద్రబాబు సనాతన ధర్మాన్ని, హైందవ ధర్మాన్ని నిలబెడతానని నిస్సిగ్గుగా చెబుతున్నాడు. దేవుడిని, దేవుడి ప్రసాదాన్ని రాజకీయం చేసిన మొదటి రాక్షస రాజకీయ నాయకుడు ఈయనే. నిజానికి హైందవ ధర్మానికీ, తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికీ అపారమైన సేవ చేసిన వ్యక్తి జగన్ మాత్రమే. అంత సేవ చేసిన ఆయనను చంద్రబాబు విష ప్రచారపు ముసుగు వేసి అన్యుడని అవహేళన చేశాడు.

> అప్పటికి కొద్దికాలం క్రితమే వైఎస్ జగన్ సుదీర్ఘమైన పాదయాత్రతో 3,648 కి.మీ. నడిచి ఉన్నారు. ఆ అలసట కూడా మరిచి శ్రీవారి దర్శనానికి అలిపిరి మెట్ల మార్గంలో కాలినడకన పాదరక్షలు లేకుండా వెళ్ళారు. అలాంటి భక్తుడిని అన్యమతస్థుడని చంద్రబాబు, ఆయన మీడియా ప్రచారం చేశాయి.

జగన్ ముఖ్యమంత్రి అయిన కాలం నుంచి ఎన్నికల వరకు తిరుమల శ్రీవారికి, హైందవ ధర్మానికి ఆయన చేసిన సేవ ప్రత్యక్షంగా చూసినవాడిగా, ఆత్మ సాక్షిగా గుండెమీద చేయి వేసుకుని ఈ మాటలు చెబుతున్నాను. ఈ వ్యాసం రాస్తున్నాను. అందరికీ తెలియాల్సిన పచ్చి నిజాలివి. పచ్చమీడియా ఎప్పటికీ అంగీకరించని వాస్తవాలివి.

తిరుమల శ్రీవారి మీద జగన్‌కు అపారమైన భక్తి, విశ్వాసం. 2019లో అఖండమైన మెజారిటీతో జగన్ ఎన్నికలలో విజయం సాధించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందే ఆయన తిరుమలకు వచ్చి, శ్రీవారి ఆశీస్సులు పొందిన అనంతరమే అధికార పీఠంపై కూర్చున్నారు.

ఆ రోజు జగన్‌తో పాటు నేనూ కారులో ఉన్నాను. అప్పుడు గరుడ వారధి (శ్రీనివాస సేతు) పనులు జరుగుతున్నాయి. ఆ స్తంభాలను చూసి 'ఏమిటిది' అని అడిగారు. ''ఇది శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే యాత్రికుల సౌకర్యం కోసం నిర్మిస్తున్న ఫ్లై ఓవర్. దాదాపు 40 కోట్లు చంద్రబాబు హారతి చేశాడు. దీన్ని ఆపడం మంచిది'' అని కారులోని ఓ ముఖ్య వ్యక్తి చెప్పాడు. దానికి జగన్ నవ్వుతూ, ''శ్రీవారికీ, ఆయన భక్తులకూ ఉపయోగపడే వంతెనను ఆపడం అన్యాయం. వాటా తీసుకున్న వారి పాపం వారికే తగులుతుంది, తగిలింది. ఆపొద్దు, మరింత మెరుగుగా నిర్మించండి'' అన్నారు. అభివృద్ధి పనులు ఎవరు ప్రారంభించినా ఆపకూడదు అన్నది ఆయన భావన.

అప్పటికి కొద్దికాలం క్రితమే ఆయన సుదీర్ఘమైన పాదయాత్రతో 3,648 కి.మీ. నడిచి ఉన్నారు. ఆ అలసట కూడా మరిచి శ్రీవారి దర్శనానికి అలిపిరి మెట్ల మార్గంలో కాలినడకన పాదరక్షలు లేకుండా వెళ్ళారు. అలాంటి భక్తుడిని అన్యమతస్థుడు అని చంద్రబాబు, ఆయన మీడియా కొండంత ప్రచారం చేశాయి. జగన్ ఎంత సంప్రదాయబద్ధంగా ఆలోచిస్తారంటే, ఆయనకు తిరుపతి గంగమ్మ గురించి ఆమె శ్రీవారి చెల్లెలు అని చెప్పాను. ఆయన ముందుగా, ముఖ్యమంత్రిగా గంగమ్మను దర్శించుకునే శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆలయాల పునరుద్ధరణ, గోసంరక్షణ

శ్రీవారి వైభవ ప్రచారానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు జగన్ చేసిన సేవ మరెవ్వరూ చేయలేదు. భక్తికీ, రాజకీయానికీ ముడిపెట్టేంత నైచ్యానికి ఆయన ఏనాడూ దిగజారలేదు. ధర్మాచరణ అంటే రాజకీయ అవసరాలకు శ్రీవారినీ, ప్రసాదాన్నీ వాడుకోవడం కాదు. శ్రీవారి ప్రసాదంలో పంది కొవ్వు, చేపకొవ్వు కలిసి కల్తీ జరిగిందని అసత్య ప్రచారం చేసిన వాళ్ళు భక్తులా? నిజానికి ఆ కొవ్వు వారి మస్తిష్కపు మకిలి.

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుమలలో నిరంతర వేదఘోష ప్రతిధ్వనించింది. కోవిడ్ కాలం నుండి 'నాద నీరాజన వేదిక' మీద నిత్యం భారత, భాగవత, రామాయణ, సుందరకాండల ప్రవచన పరిమళం ఆ వైకుంఠాన్ని చేరింది.

శ్రీవాణి ట్రస్టు ద్వారా శ్రీవారి దర్శన భాగ్యం కల్పించింది జగన్. ఆ నిధుల ద్వారా దేశ వ్యాప్తంగా 3,500 ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ జరిగింది. దాన్ని సహించలేక ఆ రోజు ఆ ట్రస్టును విమర్శించాడు చంద్రబాబు. ఆ నిధులు ఎవరి జేబుల్లోకో వెళ్తున్నాయనీ, అధికారం వస్తే ఆ ట్రస్టు రద్దు చేస్తామనీ బీరాలు పలికాడు. ఇప్పుడు ఆ టికెట్ల సంఖ్య పెంచి, ఆలయాలు నిర్మిస్తాం అంటున్నాడు. ఎంత వంచన!

గోసంతతిని మరింత పెంచాలని భావించి దేశంలో వివిధ ప్రాంతాల నుంచి విరాళాల క్రింద గిర్, కాంక్రేజ్, సాహిపాల్, పుంగనూరు, ఒంగోలు జాతులకు చెందిన గోమాతలను తిరుపతి గోశాలకు తీసుకువచ్చాం. వాటి సంరక్షణ, సంతతి వృద్ధికి మొదటిసారిగా ప్రణాళికలు తయారు చేసి అమలు పరిచాం. తెలుగు రాష్ట్రాలలోని గోశాలలను గుర్తించి మేత, నిర్వహణ వ్యయం అందించాం. అనేక ఆలయాలకు గోవులను విరాళంగా అందించాం. గోసేవా భాగ్యం హైందవ భక్తులందరికీ అందాలని అలిపిరి వద్ద గోమాత ప్రదక్షిణ శాలను ఏర్పాటు చేశాం. ప్రస్తుత ప్రభుత్వంలో గోశాలల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో పత్రికలు, మీడియా చెప్పాయి. ఇప్పటి దేవస్థానం అధ్యక్షుడే ముందు కాదని... తర్వాత అంగీకరించాడు.

వెన్నలాంటి మనసున్న వేంకటేశ్వరుడు నవనీత ప్రియుడు. జగన్ ముఖ్యమంత్రి కావటానికి ముందు ఆ సేవ యాంత్రికంగా జరిగేది. దాన్ని పూర్తిగా మార్చివేశారు జగన్. శ్రీవారి సేవకుల సహాయంతో మజ్జిగను చిలికించి అప్పుడే తీసిన ఆ నవనీతాన్ని ఆ నవనీత చోరుడికి ఆరగింపుగా అందించే ఏర్పాటు చేశారు. ఎంత భాగ్యం ఇది. ఎంత సేవ ఇది. ఎంత మంచి ఆలోచన ఇది.

ఎన్నెన్ని సంస్కరణలు!

తిరుమల ఆస్థాన మండపంలో జాతీయ వేదసభ నిర్వహించాం. దేశంలోని ప్రముఖ పీఠాధిపతులను, మఠాధిపతులను ఆహ్వానించి హైందవ ధర్మ పరిరక్షణకు, వ్యాప్తికి అవసరమైన కార్యక్రమాలను, సలహాలను వారి నుంచి స్వీకరించాం. ఇతర మతాల వారు హిందూమతం స్వీకరించాలి అనుకుంటే అందుకు కేంద్రం తిరుమల కావాలని తీర్మానించాం. అందుకు ఒక వేదిక ఏర్పాటు చేశాం. దేశంలోనే ఇంతటి విప్లవాత్మక నిర్ణయం మొదటిగా తీసుకున్నది తి.తి.దేవస్థానమే. దానికి కారణం జగన్.

వేదమూర్తి, వేదస్వరూపుడు అయిన శ్రీవారికి నిత్యం వేద ఘోష వినిపించాలని, భక్తులు అది విని తరించాలని అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ హోమం ప్రారంభించాం. యువతరాన్ని సక్రమ మార్గంలో ఉంచాలని, శ్రీవారి భక్తి మరింతగా వారి హృదయాలలో నిండాలని శ్రీవారి గోవింద నామకోటి ప్రారంభించాం. యువతీ యువకులు గోవింద నామకోటి రాసి, ఆలయ అధికారులకు అందజేస్తే వారి కుటుంబానికి శ్రీవారి బ్రేక్ దర్శన సౌకర్యం కలిగించాం. దేశంలోని ప్రముఖ పండితుల సహాయంతో శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మస్థలాన్ని గుర్తించాం. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు సౌకర్యాలు కల్పించాం.

శ్రీవారికి, శ్రీవారి వివిధ ఆలయాలలో ఉపయోగించిన పుష్పాలను వృథాగా పారవేయక వాటితో అగరుబత్తుల తయారీ ప్రారంభించాం. సప్తగిరులకు గుర్తుగా ఏడురకాల పరిమళాల అగరుబత్తులు తయారు చేశాం. స్వామివారికి అలంకరించిన సుమాల పరిమళం... అగరుబత్తీగా మన ఇంట వెలగడం, ఆ పరిమళ భక్తి పరవశంలో మనం లీనం కావటం ఎంత అదృష్టం. అదీ గాక దీనివల్ల ఎందరో మహిళలకు ఉపాధి ఏర్పడింది.

బ్రేక్ దర్శనాలను దాదాపు తగ్గించి, సామాన్య భక్తుల దర్శనాలకు ప్రాముఖ్యం ఇచ్చాం. క్యూలైన్లలో వేచివుండే భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు కాఫీ, టీ, పాలు పంపిణీ చేశాం. కొండ మీద ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాం. శ్రీవారి ప్రసాదాల కవర్లను కూడా ప్లాస్టిక్ రహితంగా తయారుచేయించాం. కొండమీద పర్యావరణ హితమైన విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టాం. శిలాతోరణం వద్ద 10 ఎకరాలలో పవిత్ర ఉద్యానవనం, గోగర్భం డ్యామ్ వద్ద 25 ఎకరాలలో పవిత్ర శ్రీగంధ ఉద్యానవనం ఏర్పాటు చేశాం.

2021 అక్టోబరు 30, 31 తేదీలలో తిరుపతి మహతి ఆడిటోరియంలో జాతీయ గో సమ్మేళనం నిర్వహించాం. వివిధ మఠాధిపతులు, పీఠాధిపతులు హాజరయ్యారు. గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపాం. తిరుమలలో నేడు ప్రతి పౌర్ణమికి శ్రీవారికి జరుగుతున్న గరుడసేవ ప్రవేశపెట్టింది జగన్ తండ్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి. నాలుగు మాడ వీధులలో భక్తులు పాదరక్షలు ధరించ రాదని నిర్ణయం తీసుకున్నవారు జగన్‌మోహన్ రెడ్డి. అలిపిరి నుంచి కాలినడకన దర్శనం చేసుకున్న సమయంలో వారికి ఈ ఆలోచన వచ్చిందట. అలాంటి వ్యక్తిని, భక్తుడిని బూట్లు ధరించి పూజలు చేసేవారు విమర్శించడం ఎంత అన్యాయం?

భక్తుల కోసం...

అలిపిరి కాలినడక మార్గపు పైకప్పు ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం నిర్మించారు. అది పూర్తిగా పాడయింది. భక్తులకు అసౌకర్యంగా ఉండేది. ఓ దాత సహాయంతో, దాదాపు 25 కోట్ల వ్యయంతో దానిని పునర్నిర్మించాం. ఆ ఆదేశం ఇచ్చింది జగనే. ముఖ్యమంత్రిగా ఆయన దాన్ని 2021 అక్టోబరు 11న ప్రారంభించారు. కార్తీక మాసంలో మహిళల సామూహిక దీపారాధన ఉత్సవాలను 2020 నవంబరు 30న ప్రారంభించాం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు, హైదరాబాదు, చెన్నై, బెంగుళూరు నగరాలలో సైతం ఈ కార్యక్రమం నిర్వహించాం.

తిరుమలలో రూ. 100 కోట్ల వ్యయంతో మ్యూజియం అభివృద్ధి పనులు చేపట్టాం. ఈ మ్యూజియంలో సుమారు 4 వేల అరుదైన, అపురూపమైన హైందవధర్మ కళాఖండాలు, దేవతామూర్తులు రూపకల్పన చేశాం. శ్రీవారి వైభవం ప్రపంచంలోని వారందరూ తెలుసుకోవాలని, శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌ను హిందీ, కన్నడ భాషల్లో ప్రారంభించింది జగనే.

తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో అధునాతన సి.టి. స్కాన్, ఎక్స్ రే మిషన్లు, 34 కోట్ల రూపాయల వ్యయంతో రోగుల కోసం నూతన గదులు నిర్మించాం. పేదలకు ఉచితంగా మోకాలు ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ క్రింద చేయించాం. చెవుడు, మూగ పిల్లలకు రూ.10 లక్షలు ఖర్చు అయ్యే కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషను ఉచితంగా చేయించాం. పెదవి చీలికతో ఇబ్బందులు పడుతున్న పిల్లలకు స్మైల్ లైన్ సంస్థ సహకారంతో ఉచితంగా గ్రహణం మొర్రి ఆపరేషన్లు నిర్వహించాం.

శ్రీవారికి తల్లి వకుళమాత. ఆమె ఆలయాన్ని ఏ పాలక మండలీ, ఏ ముఖ్యమంత్రీ పట్టించుకోలేదు. ఆ శిథిల ఆలయాన్ని ఓ దాత సాయంతో 12 కోట్ల రూపాయల వ్యయంతో వైభవంగా నిర్మించాం. దాన్ని జగన్ 2022 జూన్ 23న ప్రారంభించారు. తిరుమల శ్రీవారికి జరిగే అన్ని సేవలూ భక్తులందరూ దర్శించాలని, వైభవోత్సవాల పేరుతో వివిధ ప్రాంతాలలో నిర్వహించాం. మఠాధిపతులు, పీఠాధిపతులను సంప్రదించి వారి అనుమతితో వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజులు ఉండేలా మార్పు చేశాం. దానివల్ల ఏటా దాదాపు 8 లక్షలమంది భక్తులు వైకుంఠ ద్వార ప్రవేశం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల వారికి స్వామిపట్ల మరింత భక్తి భావం ఏర్పడాలని, వారికి ఉచిత రవాణా, ఆహార, వసతి ఏర్పాట్లను చేసి వైకుంఠద్వార దర్శనం చేయించాం.

ఉద్యోగుల కోసం...

తి.తి.దే. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగి చనిపోయిన 90 రోజుల లోపు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా వ్యవస్థలో మార్పులు తెచ్చాం. అంతకు ముందు ఆ ఉద్యోగం రావడానికి సంవత్సరాలు పట్టేది. ఇందులో భాగంగా ఒకేరోజు 119 మందికి నియామక ఉత్తర్వులు ఇచ్చాం. ఈ మార్పులు జగన్ వల్లే సాధ్యమయ్యాయి.

తి.తి.దేవస్థానం ఉద్యోగులకు చెన్నై, బెంగుళూరు నగరాల్లోని కార్పొరేట్ ఆస్పత్రులలో నగదు రహిత వైద్య సేవలు, చికిత్సలు అందించేలా 2022 జనవరి 7న ఒప్పందం చేసుకున్నాం. శ్రీవేంకటేశ్వర మ్యాన్‌పవర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాదాపు 14 వేల మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులను ఒకే గొడుగు కిందికి తెచ్చాం. వీరందరికీ సీనియారిటీ, హోదాను బట్టి జీతాన్ని 3 వేల నుంచి 20 వేల వరకు పెంచాం.

తి.తి.దేవస్థానం ఉద్యోగులకు జగన్‌మోహన్ రెడ్డి హయాంలో జరిగిన మేలు ఒక చరిత్ర. ఈ ఉద్యోగులందరికీ న్యాయ వివాదాలు లేకుండా ఇంటి స్థలాలు ఇవ్వడం కోసం వడమాలపేట మండలం, పాదిరేడు అరణ్యం గ్రామం వద్ద 300 ఎకరాల భూమిని సేకరించాం. ఇందుకోసం ఉద్యోగులు చెల్లించాల్సిన రూ.60 కోట్లు యాజమాన్యమే కలెక్టరుకు చెల్లించేలా చేసి భూమిని స్వాధీనం చేసుకున్నాం. ఈ భూమిని చదును చేసి, రోడ్లు, కాలువలు, ఇతర సౌకర్యాలు కల్పించాం. ప్రతి ఉద్యోగికీ 50 అంకణాల భూమి చొప్పున 5,518 మంది ఉద్యోగులకు జగన్ చేతుల మీదుగా పంపిణీ చేశాం. భవిష్యత్తు అవసరాల కోసం ఆ భూమిని ఆనుకుని ఉన్న మరో 132 ఎకరాల భూమిని రూ. 25 కోట్లు చెల్లించి కొనుగోలు చేశాం. తి.తి.దే. విశ్రాంత ఉద్యోగులకు కూడా ఇంటిస్థలాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో శ్రీకాళహస్తి మండలం, పల్లం వద్ద భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాం. కానీ అధికార మార్పిడి వల్ల నీలినీడలు ఏర్పడ్డాయి.

> వైఎస్ జగన్ హయాంలో శ్రీవాణి ట్రస్టు నిధుల ద్వారా దేశ వ్యాప్తంగా 3,500 ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ జరిగింది. దాన్ని సహించలేక ఆ రోజు ఆ ట్రస్టును విమర్శించాడు చంద్రబాబు. ఇప్పుడు ఆ టికెట్ల సంఖ్య పెంచి, ఆలయాలు నిర్మిస్తాం అంటున్నాడు. ఎంత వంచన!

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఇలాంటి వేల ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. కోవిడ్ వల్ల ప్రభుత్వం మీద ఎంతో ఆర్థికభారం పడినా ఆయన ఏ సంక్షేమ పథకమూ ఆపలేదు. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే జనం కోసం, సత్యం కోసం నిలబడినవారు బలయ్యారు. సోక్రటీసుకు విషం పెట్టి, బ్రూనోను శరీరమంతా తగులబెట్టి చంపారు. భగత్‌సింగును ఉరితీశారు. అల్లూరి సీతారామ రాజును కాల్చి చంపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తల నరికారు. ప్రజల కోసం నిలబడిన వారి అధికారం, జీవిత కాలం స్వల్పమే అయింది. జగన్ అధికార కాలం కూడా వేల అబద్ధాల మబ్బుల ముందు మసక బారింది. ఆయన ఓడిపోయాడే గాని ఇంకా చనిపోలేదు కదా అని తన అనుయాయి, శిష్యుని చేత బహిరంగంగా అనిపించిన పాషాణ హృదయ కుటిలత్వం చంద్రబాబుది.

హైందవ ధర్మ రక్షణకు జగన్ చేసింది కొండంత, ఇక్కడ నేను చెప్పింది గోరంత. ఆయనపై నీచ నికృష్ట ఆరోపణలు చేసిన బూట్ల బాబు, గాలి సోకినట్లు గోల చేసే పవనానందులు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. అందుకే మళ్ళీ మళ్ళీ అంటాను: హైందవానికి ఆలన – జగన్ పాలన అని.

ఓం నమో వేంకటేశాయ!

వ్యాసకర్త టీటీడీ పాలక మండలి మాజీ ఛైర్మన్

రాజకీయ అరిటాకుల్లోనే బడ్జెట్ వడ్డనలు?

సందర్భం

అలీ చాగులే

భారతదేశం వంటి సువిశాల, వైవిధ్యభరిత దేశంలో కేంద్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదు; అది దేశ పరిపాలనకు వెన్నెముక వంటిది. విభిన్న ప్రాంతాల మధ్య నెలకొన్న ఆర్థిక అసమానతలను, రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకుంటే బడ్జెట్ ప్రాధాన్యం మరింత స్పష్టమవుతుంది. ప్రభుత్వ వనరుల సమీకరణ, ప్రజాధన వ్యయం, ఆర్థిక వృద్ధి లక్ష్యాలు, సాంఘిక సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను ఇది ఆవిష్కరిస్తుంది. పరిమిత వనరులతోనే అద్భుతాలు సాధించాలనే ప్రభుత్వ తపన ఇందులో కనిపిస్తుంది. అయితే, ఏ బడ్జెట్ అయినా కేవలం పన్నులు, వ్యయ ప్రకటనలకే పరిమితం కాదు; అందులో ఆర్థిక అంశాలతో పాటు రాజకీయ కోణం కూడా మిళితమై ఉంటుంది. ఓటర్లకు స్పష్టమైన సంకేతాలు పంపే క్రమంలో ఎన్నికలు, ఇతర రాజకీయ ప్రాధాన్యాలు కోశ విధానాలపై ప్రభావం చూపుతాయని గత అనుభవాలు చెబుతున్నాయి.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై దృష్టి

రానున్న కొద్ది నెలల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, బడ్జెట్ కేటాయింపులు, విధానపరమైన ప్రోత్సాహకాలు సహజంగానే నిశిత పరిశీలనకు గురవుతాయి. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు, కోశ క్రమశిక్షణకు తాము కట్టుబడి ఉన్నామని కేంద్రం చెబుతున్నప్పటికీ, రాజకీయ అవసరాలను కాదనలేం. అస్సాం మినహా ఎన్నికలకు వెళ్తున్న మిగిలిన రాష్ట్రాల్లో ఎన్డీఏ యేతర ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. జనాకర్షక పథకాలకు దూరంగా ఉంటూ, ఆదాయానికి తగినట్లుగా ఖర్చు చేయడమే బడ్జెట్ సిద్ధాంతమైనా, ఎన్నికలు జరిగే రాష్ట్రాల డిమాండ్లపై సానుకూలంగా సంకేతాలిచ్చే అవకాశం ఉంది.

బడ్జెట్ ప్రతిపాదనల ద్వారా రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం జరుగుతోందనే విమర్శలు కొత్తేమీ కాదు. 2019

◆ ద్రవ్యలోటు వల్ల ఆర్థికంగా సమర్థించుకోలేని విధంగా విచ్చలవిడిగా నిధులు కేటాయించడం ఈసారి కష్టమే. పతాక శీర్షికల కోసం కాకుండా, క్షేత్రస్థాయి అవసరాలను బట్టి పెట్టుబడి ప్రణాళికలు ఉండవచ్చు.

తాత్కాలిక బడ్జెట్ అప్పట్లో అధికార పార్టీ ఎన్నికల ప్రణాళికలా ఉందని విమర్శలు ఎదుర్కొంది. అలాగే, గత ఏడాది జూలై బడ్జెట్‌లో బిహార్‌లోని వ్యవసాయం, పర్యాటక రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం వెనుక రాజకీయ కారణాలున్నాయి. ఈసారి కూడా అటువంటి 'వరాల' జల్లు కురిసే అవకాశం ఉన్నప్పటికీ, జీడీపీలో ద్రవ్య లోటును 4–4.5 శాతానికి పరిమితం చేయాల్సిన ఒత్తిడి కేంద్రంపై ఉంది. అంటే, ఆర్థికంగా సమర్థించుకోలేని విధంగా విచ్చలవిడిగా నిధులు కేటాయించడం ఈసారి కష్టమే. పతాక శీర్షికల కోసం కాకుండా, క్షేత్రస్థాయి అవసరాలను బట్టి పెట్టుబడి ప్రణాళికలు ఉండవచ్చు.

రాజకీయ వ్యూహానిదే పైచేయా?

అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి కొనసాగుతున్న వేళ, ఆర్థిక అంశాలపై రాజకీయం పైచేయి సాధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు నానుతున్న తరుణంలో, నిర్మలా సీతారామన్ పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలకు ఇచ్చే ప్రాధాన్యం చర్చనీయాంశం కానుంది. ముఖ్యంగా కేరళలో ఓట్ల శాతం పెంచుకోవడానికి, బెంగాల్‌లో అధికార పీఠం దక్కించుకోవడానికి 'డబుల్ ఇంజన్' అభివృద్ధి నినాదాన్ని బడ్జెట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేంద్రం యోచిస్తోంది.

ఆర్థికంగా మహారాష్ట్ర తర్వాత తమిళనాడు దేశంలోనే రెండో పెద్ద రాష్ట్రంగా నిలుస్తోంది. జాతీయ జీడీపీలో ఈ రాష్ట్ర వాటా 9 శాతంగా ఉండటంతో పాటు పారిశ్రామికంగా, తలసరి ఆదాయం పరంగా ముందుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రాబల్యం పెరుగుతున్నప్పటికీ, తమిళనాడు, కేరళల్లో పరిస్థితి భిన్నంగా ఉంది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. అక్కడ అధికారం కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను మమతా బెనర్జీ గట్టిగా ప్రతిఘటిస్తున్నారు. కేంద్రం బెంగాల్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తోందనీ, రాష్ట్ర హక్కులను కాలరాస్తోందనీ ఆమె ఆరోపిస్తున్నారు. స్థానిక అస్తిత్వ కార్డును వాడుతూ బీజేపీని 'బయటి' శక్తిగా చిత్రీకరిస్తున్నారు. భారీ మౌలిక వసతుల ప్రాజెక్టుల ద్వారా ఈ కథనాన్ని తిప్పికొట్టాలని కేంద్రం భావిస్తోంది. అదే సమయంలో, అస్సాంలో బీజేపీ పటిష్ఠంగా ఉండటంతో అక్కడ పెద్దగా కొత్త ప్రకటనలు అవసరం లేకపోవచ్చు.

పశ్చిమ బెంగాల్, తమిళనాడులో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఎన్నికల ముందు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు ఫలితాలను మారుస్తుంటాయి. కేరళ విషయానికొస్తే, ఆ రాష్ట్రం ఇప్పటికే భారీ రుణ భారంతో కొట్టుమిట్టాడుతోంది. అందువల్ల కొత్త జనాకర్షక పథకాలకు అక్కడ ఆస్కారం తక్కువ. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కేరళలో కమల దళానికి సానుకూలత పెంచవచ్చు. అస్సాం ఇప్పటికే కేంద్ర సహాయాన్ని తగినంతగా పొందుతోంది.

బడ్జెట్ కూడా ఎన్నికల సాధనమే!

సబ్సిడీలు, సంక్షేమ పథకాలు ఇప్పటికి కొన్నేళ్ళుగా రాష్ట్రాల రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్నాయి. ఎన్నికల వేళలో కేంద్ర బడ్జెట్ సరాగాలు కూడా దానికి తోడ్పడుతున్నాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చేందుకు ఇంకా చాలా సమయం ఉంది కనుక, ఫిబ్రవరి 1న ప్రకటించే బడ్జెట్ కూడా ఆ సంప్రదాయానికి భిన్నంగా ఉండక పోవచ్చు. సిసలైన సంక్షేమానికీ, 'ఉచితాలకూ' మధ్యనున్న తేడాను గుర్తించాలని చర్చలు సాగుతున్నప్పటికీ, ఆర్థిక విధానం, రాజకీయ వ్యూహం అవిభాజ్యమైనవిగానే ఉంటున్నాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్రానికీ ఎన్నికలకు వెళుతున్న మూడు ఎన్డీఏ యేతర రాష్ట్రాలకూ మధ్య సంబంధాలు సజావుగా లేవు. కేంద్రం ఆ విషయంలో తన పేరు ప్రతిష్ఠలను చక్కదిద్దుకునేందుకు 2026 బడ్జెట్ పలు అవకాశాలు కల్పిస్తోంది. ఎన్నికలకు వెళుతున్న రాష్ట్రాలకు బడ్జెట్‌లో కొన్ని వాగ్దానాలు, పథకాలకు నిధుల పెంపుదలలు, ప్రాజెక్టులతో ముడిపడిన నిధులు, మౌలిక వసతులకు మద్దతు చోటుచేసుకుంటే ఆశ్చర్యపోవనవసరం లేదు.

వ్యాసకర్త సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్

సవాళ్లపై సవారీ!

ఆర్థిక సంక్లిష్టతల నడుమ నేడు పార్లమెంటు ముందుకు 2026-27 కేంద్ర బడ్జెట్

అమెరికా టారిఫ్‌లు, తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు, ద్రవ్యోల్బణం ఓవైపు.. జీడీపీ వృద్ధి మందగమనం, ప్రపంచ దేశాల్లో అనిశ్చితితో రూపాయి పతనం, భగ్గుమంటున్న బంగారం, వెండి ధరలు, ఉపాధిని మింగేస్తున్న ఏఐ ద్వారా ఎదురవుతున్న సవాళ్లు మరోవైపు.. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కేంద్రం మరికొన్ని గంటల్లో 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. నేటి బడ్జెట్ ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చేలా, యువతకు ఉత్సాహాన్ని కలిగించేలా, మౌలిక రంగాలను మెరిపించేలా గేమ్ ఛేంజింగ్ విధానాలతో ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు బడ్జెట్‌లో నజరానాలు ప్రకటిస్తారని భావిస్తున్నారు. తయారీ నుంచి మౌలిక సదుపాయాల వరకు.. ఉద్యోగ సృష్టి నుంచి గ్రామీణాభివృద్ధి వరకు.. పునరుత్పాదక శక్తి నుంచి డిజిటల్ ఆవిష్కరణల వరకు.. దేశ ఆర్థిక ఇంజన్‌ను నడిపించే అనేక వ్యూహాత్మక విధానాలను కేంద్రం ఈ బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం ఉంది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే వృద్ధి వేగాన్ని కొనసాగించడంతోపాటు ఆర్థిక వ్యవస్థను రక్షించే సంస్కరణలను ఈ బడ్జెట్ చేపడుతుందని భావిస్తున్నారు.

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి పార్లమెంటులో 2026–27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి బడ్జెట్‌ను ఆదివారం ప్రవేశపెడుతుండటం విశేషం. కేంద్రం గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఐటీ, జీఎస్టీ శ్లాబుల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులకు తోడు మౌలిక సదుపాయాల కల్పనపై వ్యయం, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత వంటివి ఇప్పటివరకు అమెరికా సుంకాలను తట్టుకోవడానికి దోహదపడ్డాయి. అయితే ఇప్పుడు ఆర్థిక వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి కేంద్రం సరికొత్త చర్యలు తీసుకోవాల్సి ఉంది.

సవాళ్లు ఎన్నో..

ఈసారి కేంద్ర బడ్జెట్ ఎన్నో సంక్లిష్ట పరిస్థితుల మధ్య వస్తోంది. దేశంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అస్థిరంగా మారిన కమోడిటీల ధరలు, ప్రధాన బ్యాంకులు అనుసరించిన ద్రవ్య విధానాల వంటి సమస్యలు దేశ ఆర్థిక వ్యవస్థను కమ్ముకున్నాయి. దేశీయంగా ఆర్థిక లోటును తగ్గించుకుంటూనే వినియోగాన్ని పెంచడం, ఉద్యోగ కల్పనను వేగవంతం చేయడం, మూలధన వ్యయాన్ని పెంచాలన్న ఒత్తిళ్లను కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొంటోంది. అయితే పన్ను తగ్గింపుల వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గడం వల్ల కొత్త బడ్జెట్‌లో ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడానికి కేంద్రానికి ఉన్న అవకాశాలను పరిమితం చేసింది. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సరికొత్త ఆర్థిక వృద్ధి చోదకాన్ని కనుగొనడం నిర్మలా సీతారామన్‌కు అతిపెద్ద సవాల్ కానుంది. అమెరికాతో వాణిజ్య చర్చలపై అనిశ్చితి కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీలను విక్రయిస్తుండటం, రూపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోవడంతో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ధరించడం కూడా ఆమె ముందున్న మరో కష్టతరమైన లక్ష్యమని ఆర్థికవేత్తలు అంటున్నారు.

- వరుసగా తొమ్మిదోసారి ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- వృద్ధికి ఊతం, తయారీకి చేయూతతో గేమ్ ఛేంజింగ్‌లా ఉండొచ్చని నిపుణుల అంచనా
- త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కొత్త పథకాలు ప్రవేశపెట్టే అవకాశం
- ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టొచ్చంటున్న ఆర్థికవేత్తలు

కొన్ని ఊరటలు..

- కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ ధరల పెంపు భారాన్ని వినియోగదారులపై వేయకుండా అంతర్గతంగా సర్దుబాటు చేసుకొనే అవకాశముంది. అలాగే, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాల కోసం కొత్త పథకాలను ప్రకటించొచ్చు.
- రైల్వే, పునరుత్పాదక ఇంధన, పట్టణ రవాణా రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ మూలధన వ్యయం పెరగొచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.
- పన్నుల విషయంలో పెద్ద మార్పులు ఉండే అవకాశం లేదు. కార్పొరేట్ పన్ను రేట్లు మారకపోవచ్చు.
- ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత లభించనుంది. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, ఈవీ రంగాలకు మరింత చేయూత అందించే అవకాశం ఉంది.
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బడ్జెట్ కేటయింపులు పెంచడమో లేదా క్రెడిట్ గ్యారెంటీలు ఇవ్వడమో ఉండొచ్చని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. మొత్తంగా నిర్మలమ్మ బడ్జెట్ పద్దు ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయకుండా వృద్ధిని కొనసాగించడమే లక్ష్యంగా ఉంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఎస్‌బీఐ రీసెర్చ్ ఆర్థికవేత్తల అంచనా ప్రకారం ప్రభుత్వ మూలధన వ్యయం రూ. 12 లక్షల కోట్లు దాటొచ్చు.

ఈసారైనా కరుణించేనా..?

- గత బడ్జెట్‌లో ఏపీకి మొండిచేయి చూపిన నిర్మలమ్మ
- బీహార్‌కు వరాలిచ్చి ఏపీని పట్టించుకోని కేంద్ర ఆర్థిక మంత్రి
- ఎన్‌డీఏలో చంద్రబాబు కీలకంగా ఉన్నా ప్రయోజనం సున్నా
- ఢిల్లీలో ఉత్తుత్తి పర్యటనలే తప్ప సాధించిందేమీ లేదు

2024 – 25 కేంద్ర బడ్జెట్‌లో అమరావతి కోసం ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి రూ.15 వేల కోట్ల అప్పు తప్ప రాష్ట్రానికి ఒనగూరిందేమీ లేదు. నిర్మలమ్మ వరాలన్నీ బీహార్‌కు ఇచ్చేస్తే సీఎం చంద్రబాబు, కూటమి ఎంపీలు మౌనం వహించారు. కీలకమైన కేకే రైల్వే లైన్ లేకుండానే విశాఖ జోన్ ఏర్పాటు చేసేస్తున్నా నోరు మెదపలేకపోతున్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులూ మౌనం వహిస్తున్నారు. కీలకమైన కేకే లైన్‌తో కూడిన జోన్ ఏర్పాటుకు కేంద్రాన్ని డిమాండ్ చేయలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో నేటికీ కేంద్ర పెద్దల నుంచి స్పష్టత సాధించడంలో చంద్రబాబు విఫలమయ్యారు. తరచూ ఢిల్లీ వెళ్తున్నా కేసుల ఎత్తివేతపైనే శ్రద్ధ పెడుతున్నారు తప్పా రాష్ట్ర ప్రయోజనాలను పట్టిచుకోవడం లేదు.

సాక్షి, న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్ వైపు ఏపీ ప్రజానీకం ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొండిచేయి చూపిన నిర్మలమ్మ... ఈసారైనా రాష్ట్ర అవసరాలు తీర్చేందుకు అవసరమైన నిధులు కేటాయించి, కొత్త వరాలేమైనా ఇస్తారేమోనని ఉత్కంఠతో ఉన్నారు. తన వల్లే కేంద్రంలో బీజేపీ పాలన సాగిస్తోందని గొప్పలు చెప్పుకునే సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలు, హక్కులు కాపాడడంలో, నిధులు సాధించడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారు. గతేడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగింది. అమరావతి కోసం అప్పు తప్ప సీఎం చంద్రబాబు, కూటమి ఎంపీలు, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఏమీ సాధించలేకపోయారు. సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చంద్రబాబు నిత్యం ఢిల్లీ వచ్చి వెళ్తున్నా ఏపీకి ఒరిగింది శూన్యం. ఇప్పటి వరకు ప్రత్యేక విమానాల్లో 27 సార్లు ఢిల్లీకి వచ్చి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో భేటీ అయినా నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ తన అనుకూల ఎల్లో మీడియాను పిలిపించుకోవడం... తనకు తోచింది చెప్పి డప్పు కొట్టించుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిపోయింది. రాష్ట్రానికి అది వచ్చేస్తోంది... ఇది వచ్చేస్తోంది అంటూ బాబు లీకులివ్వడం... వాటిని పట్టుకుని ఎల్లో మీడియా డప్పు కొట్టడం... ఇంతకు మించి రాష్ట్రానికి ఒనగూరిన ప్రయోజనాలేం లేవని మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

కర్నూలు నగరం పాతబస్తీలోని చెన్నకేశవ స్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు

అన్నమయ్య జిల్లా రాయచోటిలో శ్రీవీరభద్రస్వామి ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

జీవీఎంసీ 49వ వార్డులోని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, పార్టీ శ్రేణులు

బాబు, పవన్, లోకేశ్‌కు మంచి బుద్ధి ఇవ్వాలి

తిరుమల లడ్డూపై విషప్రచారంపై వెల్లువెత్తిన నిరసన

- రాష్ట్రవ్యాప్తంగా భారీ ర్యాలీలతో ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రత్యేక పూజలు
- టీడీపీ కూటమి నేతల బాధ్యతారాహిత్యానికి వ్యతిరేకంగా పాప ప్రక్షాళన ప్రార్థనలు
- శ్రీవారి భక్తుల మనోభావాలను రక్షించాలని కోరుతూ అద్దంకిలో ప్రధాని మోదీకి లేఖ

సాక్షి నెట్‌వర్క్: తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, లోకేశ్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నేతలు, శ్రేణులు ఎక్కడికక్కడ భారీ ర్యాలీలు నిర్వహించి ఆలయాల్లో పెద్దఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల కల్తీ ఆరోపణలపై ప్రాయశ్చిత్త పూజలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, సమన్వయకర్తలు, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పూజల్లో పాల్గొన్నారు. లడ్డూలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని, కల్తీ జరగలేదని సిట్ దర్యాప్తులో స్పష్టంగా తేలినా టీడీపీ కూటమి నేతలు బాధ్యతారహిత్యమైన ప్రకటనలు, వదంతులు వ్యాప్తి చేస్తుండడాన్ని నిరసిస్తూ అభిషేకాలు, పాప ప్రక్షాళన పూజలు చేశారు. తెనాలిలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అరచేతిలో కర్పూరం వెలిగించుకుని హారతి ఇచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ 101 టెంకాయలు కొట్టారు. శ్రీవారి భక్తుల మనోభావాలను రక్షించాలని కోరుతూ అద్దంకిలో ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరంలో ఎమ్మెల్సీ ఉదయభాస్కర్ (అనంతబాబు) శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం మెట్లను కడిగి ప్రార్థన చేశారు. జిల్లా కేంద్రం పార్వతీపురంలో ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో నాయకులు రోడ్డుపైనే బైఠాయించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. విశాఖ పశ్చిమంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాకలోని శ్రీ వేంకటేశ్వరస్వామి గుడిలో మెట్లు కడిగారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని పలు ఆలయాలను నాయకులు శుద్ధిచేశారు. కొన్నిచోట్ల కొబ్బరికాయలు కొట్టారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ప్రత్యేక పూజలు చేసేందుకు ర్యాలీగా వస్తున్న వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులు

22ఏలోని భూముల్ని గీతంకు ఎలా బదలాయిస్తారు?

- వాటిని జీవీఎంసీ ఎలా క్రమబద్ధీకరిస్తుంది?
- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ లేఖ

సాక్షి, అమరావతి : విశాఖ రూరల్ మండలం ఎండాడ, రుషికొండ పరిధిలోని నిషేధిత జాబితా 22ఏలో ఉన్న భూములను గీతం యూనివర్సిటీకి ఎలా బదలాయిస్తారని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గీతం యూనివర్సిటీకి గతంలోనూ, ప్రస్తుతం ఇస్తున్న భూముల్లో 22ఏ భూములున్నాయనే విషయం రెవెన్యూ, జీవీఎంసీ అధికారులకు తెలియకపోవడం బాధాకరమన్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మికి శనివారం మరోసారి లేఖ రాశారు. సీసీఎల్ఏ జయలక్ష్మికి రాసిన లేఖలో.. ఎండాడలో సర్వే నెంబర్లు 15/1–15/5, 16/4, 17/29, 17/30, 18/2, 20/5, 19/1, 19/2, 19/9, రుషికొండలో 37/2, 55/5 సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలో ఉన్నట్లు తెలిపారు. ఎండాడలో సర్వే నెంబర్ 17లో ఉన్న 67.37 ఎకరాల అదనపు ప్రభుత్వ భూమి నిషేధిత జాబితాలో ఉన్నా 2025 జనవరి 30న గుట్టుచప్పుడు కాకుండా గీతంకు బదలాయించినట్లు శర్మ పేర్కొన్నారు. ఆ భూముల మార్కెట్ ధర రూ.1,500 కోట్లకు పైనే ఉందని, ఈ బదలాయింపు సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని లేఖలో స్పష్టంచేశారు. ఎండాడ, రుషికొండ అడంగల్ రికార్డులను బట్టి ఈ సర్వే నెంబర్లే కాకుండా ఇతర సర్వే నెంబర్లలోని భూములను కూడా గీతం వర్సిటీ ఆక్రమించిందన్నారు. టూరిజం శాఖకు కేటాయించిన భూములు, అసైన్డ్ భూములు కూడా గీతం ఆక్రమణలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయాలను పరిశీలించకుండా వాటిని గీతంకు క్రమబద్ధీకరించేందుకు అనుమతించడం చట్ట విరుద్ధమని ఆయన తెలిపారు.

సాయిప్రసాద్‌కు రాసిన లేఖలోని అంశాలు..

జీవీఎంసీ సమావేశంలో గీతం యూనివర్సిటీకి ప్రభుత్వ భూములు బదలాయించడానికి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకపక్షంగా ఆమోదించడం బాధాకరం. జీవీఎంసీ ఆమోదించిన భూముల్లో 22ఏ జాబితాలో ఉన్న భూములు కూడా ఉన్నాయి. జిల్లా రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ క్షుణ్ణంగా పరిశీలించకుండా ఈ ప్రతిపాదనను ఆమోదించడం కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే. 2025 జులై 16న కె. సుందరరామరాజు వర్సెస్ ఏపీ ప్రభుత్వానికి సంబంధించిన కేసులో (రిట్ పిటిషన్ నెం :8940/2017) హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఈ భూముల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే..

- కోర్టు తీర్పు ప్రకారం ఎండాడలో సర్వే నెంబర్ 19లోని 85 ఎకరాలు కొండ పోరంబోకు భూమిగా తేలింది. అలాంటి భూమిలో నిర్మాణాలను జీవీఎంసీ తన మాస్టర్ ప్లాన్‌లో నిషేధించింది. ఈ నేపథ్యంలో గీతంకు ఆ భూమిని ఇవ్వడానికి ఎలా అనుమతించారు?
- ఇక ఆ సర్వే నెంబరులోని 2.5 ఎకరాల విషయంలో 2025 జులై 16న హైకోర్టు ఇచ్చిన తీర్పు విషయాన్ని జీవీఎంసీకి పంపిన లేఖలో తహశీల్దార్ ఎందుకు ప్రస్తావించలేదు?
- నేను గతంలో రాసిన లేఖల్లో గీతం ఆక్రమించిన భూముల్లో డీపట్టా భూములు కూడా ఉండవచ్చని.. అలాంటి భూములను ఆక్రమించడం నిషేధించారని.. దానిపైనా దర్యాప్తు చేయాలని కోరాను. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను పెద్దలకు ఎలా క్రమబద్ధీకరిస్తారు?

సత్య షోరూంలో ఫుల్‌మూన్ డే ప్రత్యేక ఆఫర్లు

సాక్షి, అమరావతి : ఈ ఫుల్‌మూన్ డే సందర్భంగా వినియోగదారుల కోసం సత్య షోరూంలు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. గృహావసరాలకు అవసరమైన వస్తువులపై ఆఫర్లు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సంస్థ తెలిపింది. ఈ ఫుల్‌మూన్ డే సేల్ ఫిబ్రవరి 1వ తేదీ ఉ.9 గంటల నుంచి రాత్రి 12 వరకు అన్ని సత్య షోరూంలలో లైవ్‌గా కొనసాగుతుంది. ఎంపిక చేసిన ఉత్పత్తులపై అదనంగా ఉచిత గిఫ్ట్ ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయని సత్య సంస్థ తెలిపింది. ఈ ఆఫర్లు పరిమిత కాలానికే వర్తిస్తాయని తెలిపింది.

శ్రీభరత్‌ను ఎంపీకి అనర్హుడిగా ప్రకటించాలి: సీపీఎం

డాబాగార్డెన్స్: ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని ఆఫీస్ ఆఫ్ బెనిఫిట్స్ నిబంధనలకు విరుద్ధంగా తమ అధికారాలు ఉపయోగించి ఆక్రమించిన ప్రభుత్వ భూమిని అధికారికంగా పొందడానికి ప్రయత్నిస్తున్న గీతం వర్సిటీ అధినేత, విశాఖ ఎంపీ శ్రీభరత్‌ను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం ఇక్కడ సీపీఎం నేతలతో కలిసి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు.

అరవ శ్రీధర్ సిఫారసుతోనే అబార్షన్

- తొలిసారి బాధితురాలి స్నేహితురాలితో మాత్రలు పంపిన ఎమ్మెల్యే
- అబార్షన్ చేసిన రైల్వే కోడూరులోని సంజీవిని హాస్పిటల్ వైద్యులు?
- ఎన్ఎంసీ నియమాలను ఉల్లంఘించి, కూటమి ఎమ్మెల్యే పైశాచికత్వం

పుల్లంపేట: కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సిఫారసుతోనే తనకు ఆసుపత్రి వైద్యులు అబార్షన్‌కు సహకరించారని అరవ శ్రీధర్ బాధితురాలు శనివారం మరో వీడియో విడుదల చేశారు. ఎమ్మెల్యే చొరవతో రైల్వే కోడూరులోని సంజీవిని హాస్పిటల్ వైద్యులు తనకు స్కానింగ్ చేసి అబార్షన్‌కు మాత్రలు ఇవ్వడంతో గర్భం పోగొట్టుకున్నట్లు వీడియోలో పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబరు 5న కారులో సంజీవిని ఆసుపత్రికి తీసుకెళ్లి, అప్పటికే మాట్లాడిన వైద్యులతో పరీక్షలు చేయించి, అబార్షన్‌కు మాత్రలు ఇప్పించినట్లు బాధితురాలు చెప్పారు. తొలిసారి తన స్నేహితుని ద్వారా ఇలాంటి మాత్రలు తెప్పించి అబార్షన్ చేయించారని వివరించారు. ఓ ప్రజాప్రతినిధి ఇలా మెడికల్ కౌన్సిల్ నియమాలను ఉల్లంఘించి, స్త్రీల పట్ల ఇంత పైశాచికంగా ప్రవర్తించడంపై పలువురు తప్పు పడుతున్నారు. అరవ శ్రీధర్‌ను చట్టబద్ధ పదవి నుంచి తొలగించాల్సిన అవసరముందన్నారు. ఎమ్మెల్యే చెప్పాడని అబార్షన్ టాబ్లెట్స్ ఇచ్చి సహకరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మందులను వైద్యులు సిఫారసు చేయడం గానీ, మెడికల్ షాపుల్లో విక్రయించడం గాని చేయకూడదు. డ్రగ్ కౌన్సిల్ ఈ విషయంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కాగా, సంజీవిని ఆసుపత్రి వైద్యుడు ఇటీవల మాట్లాడుతూ.. తమ ఆసుపత్రిలో ఎలాంటి అబార్షన్ చేయలేదని, స్కానింగ్ చేసి, మెడికల్ ప్రిస్క్రిప్షన్ రాసిచ్చామని చెప్పారు.

ఢిల్లీకి చేరిన కూటమి ఎమ్మెల్యే శ్రీధర్ పంచాయితీ

జాతీయ హ్యూమన్ రైట్స్‌కు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ

రైల్వేకోడూరు అర్బన్: కొద్ది రోజులుగా వెలుగులోకి వస్తున్న కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లీలలు రైల్వే కోడూరు నియోజకవర్గంలో సంచలనంగా మారాయి. మరో వైపు బాధితురాలు శనివారం అన్ని వీడియోలు, సాక్ష్యాలతో ఢిల్లీలోని జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. జాతీయ మానవహక్కుల కమిషన్ విచారణకు స్వీకరించింది.బాధితురాలికి న్యాయం చేసేంత వరకు పోరాడుతామని ఆమె తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

హిందూపురంలో అర్ధరాత్రి పోలీసుల హంగామా

- నోటీసుల పేరుతో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక ఇంటికి అర్ధరాత్రి వెళ్లిన పోలీసులు
- మహిళలతో వ్యవహరించే తీరు ఇదేనా? అంటూ దీపిక ఆగ్రహం

చిలమత్తూరు: శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో పోలీసుల తీరు వివాదాస్పదంగా మారింది. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక పూజలను అడ్డుకునేందుకు విచక్షణారహితంగా వ్యవహరించారు. నోటీసుల పేరుతో అర్ధరాత్రి సమయంలో ఆమె ఇంటికి వెళ్లి హడావుడి చేశారు. పోలీసుల తీరుపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తాయి. వివరాలు.. తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నిరసిస్తూ, వారికి మంచి బుద్ధిని ప్రసాదించాలని వేడుకునేందుకు దీపిక శనివారం ఆలయానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అలాగే మీడియా సమావేశం నిర్వహించాలని భావించి.. పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి దీపిక ఇంటికి చేరుకున్నారు. నోటీసుల పేరుతో ఆమె ఇంటి తలుపు తట్టారు. దీనిపై దీపిక, ఆమె భర్త వేణురెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ ఇలా ఒక మహిళా నాయకురాలి ఇంటికి వస్తారా అని మండిపడ్డారు. మహిళలతో పోలీసులు వ్యవహరించే తీరు ఇదేనా అని నిలదీశారు. దీంతో పోలీసులు నోటీసులు ఇవ్వకుండానే వెనుదిరిగారు. మళ్లీ కొంతసేపటికి వచ్చి శనివారం ఉదయం వరకు దీపిక ఇంటి వద్దే ఉన్నారు. అయినా కూడా దీపిక పోలీసుల పహారాను దాటుకొని.. ఆలయానికి చేరుకొని.. పూజలు చేశారు.

పోలీసులపై మండిపడుతున్న సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి

క్లుప్తంగా...

మహిళపై లైంగికదాడికి కానిస్టేబుల్ యత్నం

పుట్లూరు: అనంతపురం జిల్లా పుట్లూరు మండలం అరకటివేముల గ్రామంలో శుక్రవారం ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ మారుతీ కుమార్ లైంగికదాడికి యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. అరకటివేముల గ్రామానికి చెందిన మంచాల మారుతీ కుమార్ యల్లనూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం గ్రామానికి చెందిన మహిళ మొక్కజొన్న పొలం వద్దకు వెళ్లిన సమయంలో లైంగిక దాడికి యత్నించాడు.సహకరించకపోతే చంపేస్తానని బెదిరించాడు. భౌతిక దాడి చేయడంతో పాటు ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సురేంద్ర బాబు తెలిపారు.

కౌలు రైతు బలవన్మరణం

ప్రత్తిపాడు: పంట దిబ్బతినడంతో అప్పులు రుణం తీసుకున్న వారి నుంచి ఒత్తిడి పెరగడంతో దిక్కుతోచని స్థితిలో ఓ కౌలు రైతు పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పుసులూరు గ్రామానికి చెందిన కౌలు రైతు దొడ్డెంపూడి శివశంకర్(42)దాక్షు కాలంగా వ్యవసాయం చేస్తున్నాడు. మూడేళ్లుగా సాగు చేసిన వరి, మిర్చి, అపరాలకు తెగుళ్లు ఆశించడంతో పాటు ప్రకృతి కూడా అనుకూలించకపోవడంతో దిగుబడులు పతనమయ్యాయి. పంటల సాగుకు సుమారు రూ. 20 లక్షల వరకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టాడు. పంటలు సరిగా పండకపోవడం, ధరలు కూడా ఆశించిన మేర లేకపోవడం, ప్రభుత్వ మద్దతు కొరవడటంతో తీవ్ర నష్టాలపాలయ్యాడు. ఈ నేపథ్యంలో అప్పులిచ్చిన వారు బాకీ చెల్లించాలంటూ ఒత్తిడి చేయడంతో కొంతకాలం కిందట కుటుంబ సభ్యులు ఇల్లు అమ్మి కొంత మేర అప్పుల వాళ్లకు బకాయిలు చెల్లించారు. అయినా ఇంకా బకాయిలు ఉండడంతో పాటు కుటుంబానికి ఏమీ చేయలేకపోతున్నానని మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి శివశంకర్ పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

ప్రజల ఆరోగ్యానికి బాధ్యత మాది

ముఖ్యమంత్రి చంద్రబాబు

కుప్పం : ప్రజల ఆరోగ్యానికి బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం చేరుకున్న ముఖ్యమంత్రి రెండో రోజు శనివారం చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం, తులసినాయనపల్లి బహిరంగ సభలో మాట్లాడారు. ఎరువులు, ఇతర రసాయనాలతో సాగు చేసిన పంటల వల్ల మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని, రైతులు సేంద్రియ సేద్యం వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. కుప్పంను గ్రీన్ రిడార్‌గా మారుస్తామన్నారు. మెరుగైన ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును కుప్పంలో ప్రయోగాత్మకంగా చేపట్టామని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు గుడుపల్లె మండలం, బెగ్గిలిపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

'తీవ్ర సంక్షోభంలో వ్యవసాయ రంగం'

కొరిటెపాడు(గుంటూరు): దేశ వ్యాప్తంగా రైతుల సమస్యలపై వివిధ సంఘాలతో కలిసి ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నట్టు అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు అశోక్ ధావలే తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు గత మూడు రోజులుగా గుంటూరులో జరుగుతున్నాయి. ఆ సమావేశ వివరాలను కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్‌తో కలిసి శనివారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఎన్డీఏ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోందని, వాటిపై దేశవ్యాప్తంగా వివిధ దశల్లో పోరాటాలు చేసేందుకు ఏఐకేఎస్ బృహత్తర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే తమ సంఘంలో ఉన్న 1.53 కోట్ల మంది రైతులు, కౌలు రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు, వివిధ రంగాలకు చెందిన కార్మికులతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వంపై పోరాటం కొనసాగించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12వ తేదీన కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు రైతులు, వ్యవసాయ కార్మికుల సంపూర్ణ మద్దతు ఉన్నట్లు తెలిపారు.

11 ఏళ్లలో లక్షల మంది ఆత్మహత్యలు

ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వివరాల ప్రకారం గత 11 ఏళ్ల కాలంలో 5 లక్షల మంది రైతులు, వలస కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు, అందులోనూ యునైటెడ్ నేషన్స్ వారి గణాంకాల ప్రకారం దేశంలో లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. దేశంలో మహిళా రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

అంతరిక్షంలోకి 10 లక్షల ఏఐ శాటిలైట్లు!

సూపర్ కంప్యూటర్ల వలయాన్ని సృష్టించనున్న ఎలాన్‌మస్క్

- అంతరిక్షం నుంచే నేరుగా ఏఐ సేవలు
- అనుమతి కోసం అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌కు దరఖాస్తు చేసిన స్పేస్‌ఎక్స్

ప్రైవేట్ అంతరిక్ష రంగం, కృత్రిమ మేధ రంగాలను అత్యంత వేగంగా విస్తరించే బృహత్తర ప్రాజెక్టుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ రంగం సిద్ధంచేస్తున్నారు. మానవాళి కృత్రిమ మేధ అవసరాలను వందల కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్షం నుంచే నేరుగా తీర్చేందుకు ఏకంగా 10,00,000 ఏఐ సూపర్‌కంప్యూటర్లను నింగిలోకి పంపనున్నారు. ఒక్కో కృత్రిమమేధ సూపర్‌కంప్యూటర్‌ను ఒక్కో ఉపగ్రహంతో అనుసంధానించి సేవలు అందించాలని మస్క్‌కు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ 'స్పేస్‌ఎక్స్'లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం మొత్తంగా 10 లక్షల ఏఐ సూపర్‌కంప్యూటర్ ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లాలని స్పేస్‌ఎక్స్ నిర్ణయించింది. ప్రయోగాల కోసం అమెరికా ప్రభుత్వ అనుమతి కోరారు. అతిపెద్ద జల్లెడ మాదిరిగా శాటిలైట్లన్నీ ఒకదానితో మరోటి లేజర్ కాంతిపుంజంతో అనుసంధానమై ఉంటాయి. తద్వారా ఉమ్మడిగా ఊహించనంత వేగంగా కృత్రిమ మేధ సేవలను అందించనున్నాయి. ఇన్నేసి సూపర్‌కంప్యూటర్లను భూమిపై సర్వర్‌ఫామ్‌లో ఏర్పాటు చేసి నిర్వహించాలంటే అత్యధిక స్థాయిలో విద్యుత్‌ను నిరంతరంగా సరఫరాచేయాల్సి ఉంటుంది. ఇది ఇప్పట్లో సాధ్యమయ్యే పని కాకపోవడంతో సౌరశక్తిని ఉపయోగించుకుని ఆకాశంలోనే అతిపెద్ద సోలార్‌ప్యానెల్ వ్యవస్థను ఏర్పాటుచేసి తద్వారా 10 లక్షల ఏఐ కంప్యూటర్ల శక్తి అవసరాలు తీర్చనున్నారు. 1968లో వచ్చిన '2001: స్పేస్ ఒడిస్సీ'హాలీవుడ్ చిత్రంలో 'హాల్ 9000'కృత్రిమమేధావి చేసే ప్రయోగాలు ఇన్నాళ్లూ సినిమాలకే పరిమితంకాగా ఇకపై వాటిని నిజజీవితంలోకి తీసుకొస్తామని ఎలాన్ మస్క్ ప్రకటించారు. ఏఐ కంప్యూటర్ల దండును నింగిలో మోహరింపజేసి ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది వినియోగదారుల కృత్రిమమేధ అవసరాలు తీర్చబోతున్నామని మస్క్ వివరించారు. ఈ వ్యవస్థకు 'ఆర్బిటల్ డేటా సెంటర్ సిస్టమ్'అని పేరు పెట్టారు. ఇది అందుబాటులోకి వస్తే భూమిపై వినియోగదారులకు సంబంధించిన విపరీతమైన సమాచారం, సంక్లిష్టమైన డేటాను అత్యధిక వేగంతో ప్రాసెస్ చేయడమూ సాధ్యమవుతుంది. ఎప్పటికప్పుడు కొత్త తరహా ఏఐ మోడళ్లను పరీక్షించి అందుబాటులోకి తేవచ్చు. భూమి నుంచి 500 నుంచి 2,000 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నారు. వీటిని ఒకదానితో మరోటి ఢీకొట్టకుండా వీలైనంత దూరంలో కక్ష్యలో స్థిరపరచనున్నారు. ''ఊహించనంతగా వచ్చి పడుతున్న ఏఐ డిమాండ్‌ను అందుకోవాలంటే భూమి మీద సౌకర్యాల విస్తరణతో సాధ్యంకాదు. అంతరిక్షంలో కక్ష్యల్లో కొలువుతీరిన లక్షలాది ఉపగ్రహాలతోనే ఇది సాధ్యం. పుష్కలంగా లభించే సౌరశక్తిని ఒడిసిపట్టి ఈ సూపర్‌కంప్యూటర్ల విద్యుత్‌శక్తి అవసరాలు తీర్చుతాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా కేంద్రంగా అంతరిక్షాన్ని సిద్ధంచేయబోతున్నాం''అని మస్క్ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేశారు.

స్టార్‌లింక్ స్ఫూర్తితో..

ఇప్పటికే వేలాది కృత్రిమ ఉపగ్రహాలతో మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ విశ్వవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. దీని స్ఫూర్తితోనే ఏఐ సేవలు అందించేందుకు ఆర్బిటల్ డేటా సెంటర్ సిస్టమ్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ నెలలోనే ఇందుకు సంబంధించిన పనులు మొదలెట్టారు. ఇందుకోసం అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్(యూఎస్ఎఫ్‌సీసీ) వద్ద స్పేస్‌ఎక్స్ దరఖాస్తు చేసుకుంది. భూమిపై ఏర్పాటుచేసిన డేటా సెంటర్లు పవర్ గ్రిడ్‌లతో అనుసంధానమై ఉన్నాయి. విద్యుత్ అంతరాయం పెద్ద అవరోధంగా తయారైంది. అతిపెద్ద సర్వర్‌ఫామ్‌ల ఏర్పాటుకు భూమి సేకరణ ఇబ్బందిగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో భూమి సేకరణ అనేది ఖరీదైన వ్యవహారంగా తయారైంది. విద్యుత్ తయారీకి బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను వినియోగిస్తారు. దీంతో ఇంతపెద్ద ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు రావడమూ కష్టమే. ఈ సమస్యలేవీ అంతరిక్షంలో ఉండవు. ఆ కారణంతోనూ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు నింగిని వేదికగా ఎంపికచేశారు. భూమి మీద ఏఐ సూపర్‌కంప్యూటర్లను చల్లబరిచేందుకు కూలింగ్ వ్యవస్థలు అవసరం. అదే అంతరిక్షంలో శూన్యం ఉంటుందికాబట్టి ఇది సహజ రిఫ్రిజిరేటర్‌గా పనిచేస్తుంది. రాత్రిళ్లు అత్యల్ప ఉష్ణోగ్రతలకు ఏఐ వ్యవస్థ ఆటోమేటిక్‌గా చల్లబడుతుంది. విద్యుత్ అవసరం కూడా ఉండదు. 10 లక్షల ఉపగ్రహాల మధ్య సమాచారాన్ని హైస్పీడ్ లేజర్ కాంతిపుంజం రూపంలో బదిలీచేస్తారు. దీంతో ట్రిలియన్ల బైట్ల డేటా వేగంగా సరఫరా అవుతుంది. ఈ వ్యవస్థ మొత్తం ఆకాశంలో ఏర్పాటయ్యాక ప్రతి టన్ను సౌరఫలకాల వ్యవస్థ నుంచి ఏకంగా 100 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుంది. దీంతో అక్కడి డేటా సెంటర్ల శక్తి అవసరాలు సైతం తీరనున్నాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర ప్రమాణం

ముంబై/బారామతి: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర పవార్(62) శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని ముంబైలోని రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించారు. మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర పవార్ రికార్డుకెక్కారు. అంతకుముందు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు. ఉదయం నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(అజిత్ పవార్) శాసనసభాపక్షం సమావేశమైంది. సునేత్ర పవార్‌ను తమ నేతగా ఎన్నుకుంది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అజిత్ పవార్ జనవరి 28న విమాన ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన భార్య సునేత్రను నూతన ఉప ముఖ్యమంత్రిగా నియమించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. సునేత్ర ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారే, ఛగన్ భుజబల్ తదితరులు హాజరయ్యారు. సునేత్ర చిన్నకుమారుడు జయ్ పవార్, ఆయన భార్య కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు 'అజిత్ దాదా అమర్ రహే'అంటూ నినాదాలు చేశారు. సునేత్ర పవార్ ఆరు నెలల్లోగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంది. తన భర్త మరణంతో ఖాళీ అయిన బారామతి అసెంబ్లీ స్థానం నుంచి ఉప ఎన్నికలో ఆమె పోటీ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు సునేత్ర పవార్‌కు ఎక్సైజ్, క్రీడలు, మైనార్టీల అభివృద్ధి శాఖలను కేటాయించారు. ఆమె భర్త నిర్వర్తించిన ఆర్థిక, ప్రణాళిక శాఖలను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తనవద్దే అట్టిపెట్టుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సునేత్ర 'ఎక్స్'లో పోస్టుచేశారు. తన భర్త ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఛత్రపతి శివాజీ, సాహూ, పూలే, అంబేడ్కర్ వంటి మహనీయుల ఆదర్శాలే తనకు స్ఫూర్తి అని ఉద్ఘాటించారు.

ప్రధాని మోదీ అభినందనలు

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆమె నిరంతరం కృషి చేస్తారన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో పోస్టుచేశారు. దివంగత నేత అజిత్ పవార్ ఆశయాలను సునేత్ర నెరవేర్చాలని ఆకాంక్షించారు.

ఎన్సీపీ(అజిత్ పవార్) శాసనసభాపక్ష నేతగా ఎన్నిక

- రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా
- సునేత్రకు ఎక్సైజ్, క్రీడలు, మైనార్టీ అభివృద్ధి శాఖలు కేటాయింపు

ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సునేత్ర పవార్

ఆ సంగతి నాకు తెలియదు: శరద్ పవార్

సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న సంగతి తనకు ముందుగా తెలియదని ఎన్సీపీ(శరద్ పవార్) అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారానే తనకు తెలిసిందని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం గురించి ఎవరూ తనతో చర్చించలేదని చెప్పారు. ఎన్సీపీ(అజిత్ పవార్)లో అంతర్గతంగా చర్చించుకొని నిర్ణయం తీసుకొని ఉంటారని అభిప్రాయపడ్డారు. ఆయన శనివారం బారామతిలో మీడియాతో మాట్లాడారు. రెండు ఎన్సీపీలు విలీనం కావాలని అజిత్ పవార్ కోరుకున్నట్లు తెలిపారు. విలీనం గురించి ఫిబ్రవరి 12న ప్రకటించాలని అజిత్ పవార్ నిర్ణయించినట్లు వెల్లడించారు. రెండు పార్టీలు కలిసిపోవాలని ఆయన బలంగా కోరుకున్నారని స్పష్టంచేశారు. అది సాధ్యమవుతుందని తాను భావిస్తున్నట్లు శరద్ పవార్ వ్యాఖ్యానించారు.

ఇజ్రాయెల్ భీకర దాడులు

గాజాలో ఆరుగురు చిన్నారులు సహా 31 మంది మృతి

కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాక అత్యధిక మరణాలు

దెయిర్ అల్–బలాహ్: గాజా ప్రాంతంపై ఇజ్రాయెల్ ఆర్మీ భారీ వైమానికదాడులకు దిగింది. శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం వేర్వేరు ప్రాంతాలపై జరిగిన దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా కనీసం 31 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. గతేడాది అక్టోబర్ 10వ తేదీ నుంచి అమలవుతున్న కాల్పుల విరమణ ఒప్పందం సమయంలో ఇజ్రాయెల్ దాడుల్లో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించడం ఇదే మొదటిసారని చెబుతున్నారు. హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనలకు పాల్పడుతోందంటూ శుక్రవారం ఆరోపణలు చేసిన ఇజ్రాయెల్..కొద్ది గంటల్లోనే గాజా సిటీలోని అపార్టుమెంట్ భవనం, పోలీస్‌స్టేషన్‌లతోపాటు ఖాన్‌యూనిస్‌లోని శరణార్థుల టెంట్‌పై ప్రధానంగా దాడులు జరిపింది. పోలీస్ స్టేషన్‌పై జరిగిన దాడిలో 14 మంది చనిపోగా, పలువురు గాయపడ్డారని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. టెంట్‌పై జరిగిన దాడిలో మంటలు చెలరేగి ఒక తండ్రి, అతడి ముగ్గురు పిల్లలు, మరో ముగ్గురు మనవలు మృతి చెందారు. గాజా సిటీలోని అపార్టుమెంట్ భవనంపై జరిగిన మరో దాడిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులు చనిపోయారు. గాజా సిటీలోని పోలీస్‌స్టేషన్‌పై జరిగిన దాడిలో నలుగురు మహిళా పోలీసులు సహా 14 మంది మృతి చెందారని ఆస్పత్రి వర్గాలు వివరించాయి. జబాలియా శరణార్థి శిబిరంపై జరిగిన మరో దాడిలో ఒకరు చనిపోయినట్లు నాస్సెర్ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ చర్యలను హమాస్ తీవ్రంగా ఖండించింది. దాడులను ఆపేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తేవాలని అమెరికాను, ఇతర దేశాలను కోరింది. అయితే, ఒప్పందంలోని షరతులను హమాస్ ఉల్లంఘిస్తున్నందునే దాడులకు దిగాల్సి వచ్చిందని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. తమ దాడుల్లో రఫాలోని ఓ టన్నెల్ నుంచి బయటకు వస్తున్న ముగ్గురు సాయుధులు మరణించారని ప్రకటించింది. కాగా, కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చాక ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో శుక్రవారం వరకు కనీసం 520 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. ఇలా ఉండగా, గాజా వాసులకు జీవనాధారమైన ఈజిప్టు సరిహద్దుల్లోని రఫా క్రాసింగ్‌ను పాదచారుల కోసం ఆదివారం తెరుస్తామంటూ ఇజ్రాయెల్ శుక్రవారం ప్రకటన చేయడం తెల్సిందే. దీంతో, కాల్పుల విరమణ ఒప్పందం అమలు రెండో దశ ప్రారంభమైందని భావిస్తున్న తరుణంలో ఇజ్రాయెల్ మళ్లీ దాడులకు తెగబడటం ఆందోళన కలిగించే పరిణామమని పరిశీలకులు అంటున్నారు.

ఆత్మగౌరవం తాకట్టు పెట్టి అప్పులు అడగాల్సి వచ్చింది

పాక్ ప్రధాని షెహబాజ్ ఆవేదన

ఇస్లామాబాద్: సంక్షోభాల ఊబిలో కూరుకుపోయిన దేశాన్ని అప్పులతోనైనా బయటపడేసేందుకు తమ ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తోందని, ఈ క్రమంలో ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టాల్సి వస్తోందని పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఇస్లామాబాద్‌లో పాకిస్తాన్‌కు చెందిన దిగ్గజ వ్యాపారవేత్తలు, ఎగుమతిదారులను సత్కారించిన కార్యక్రమంలో షెహబాజ్ పాల్గొని ప్రసంగించారు. ''సాంకేతిక కారణాలను సాకుగాచూపి పాక్ దివాళా దీసిందని కొందరు మా పరువు తీసే ప్రయత్నంచేశారు. మేం అధికారంలోకి వచ్చేనాటికి దేశ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) తమ ఆర్థిక పథకంలో భాగంగా మాకు భారీ రుణాలు ఇవ్వడంతో మేం కాస్తంత ఊపిరి పీల్చుకున్నాం. ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్‌తో కలిసి విదేశాల్లో అగ్రనేతలను అప్పుల కోసం బతిమాలాం. బిలియన్ డాలర్ల రుణాలు తీసుకొచ్చాం. మిత్రదేశాలను మరీ అతిగా రుణాలను అడగలేం కదా. కానీ రుణాల కోసం వాళ్ల ముందు తలవంచక తప్పలేదు. కొన్నిసార్లు అర్థంపర్థంలేని, అనవసరమైన హామీలను నెరవేర్చాల్సి వచ్చింది. సద్దుకుపోకతప్పదు''అని షెహబాజ్ అన్నారు.

కొత్తగా సైబర్ సెక్యూరిటీ వ్యూహాత్మక భాగస్వామ్యం

జపాన్, బ్రిటన్ నిర్ణయం

టోక్యో: సైబర్ సెక్యూరిటీతోపాటు అరుదైన ఖనిజాల సరఫరాలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, పరస్పరం కలిసి పని చేయాలని జపాన్, బ్రిటన్ నిర్ణయించుకున్నాయి. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ శనివారం జపాన్‌లో పర్యటించారు. జపాన్ ప్రధాని సనే తకాయిచీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. జపాన్, బ్రిటన్ సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం ఇరువురు నేతలు మీడియాతో మాట్లాడారు. అట్లాంటిక్, ఇండో–పసిఫిక్‌లో సహకారం, భద్రతపై తకాయిచీతో చర్చించినట్లు స్టార్మర్ తెలిపారు. తమ ఆర్థిక వ్యవస్థలను కాపాడుకోవడానికి సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని నిర్ణయించామని, ఇందుకోసం కలిపి పనిచేస్తామని చెప్పారు. ఇందుకోసం కొత్తగా సైబర్ సెక్యూరిటీ వ్యూహాత్మక బాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. మరోవైపు అరుదైన ఖనిజాల విషయంలో బ్రిటన్‌తో పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

45 రోజుల్లో కంచె నిర్మిస్తాం

బెంగాల్‌లో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

- చొరబాటుదార్లను కచ్చితంగా అడ్డుకుంటాం
- అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తాం
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ
- బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తలతో సమావేశం

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. చొరబాటుదార్లను కాపాడుతోందని, అవినీతిని వ్యవస్థీకృతంగా మార్చిందని, ఎన్నికల్లో లబ్ధి కోసం సరిహద్దుల్లో భద్రతను ఉద్దేశపూర్వకంగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. దేశ భద్రత కోసం బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం అత్యవసరం అని తేల్చిచెప్పారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బారక్‌పూర్‌లో శనివారం బీజేపీ కార్యకర్తల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది రాజకీయపరమైన అంశం కాదని.. దేశ భద్రత కోణంలో పార్టీని గెలిపించుకోవాలని స్పష్టంచేశారు. చొరబాటుదార్లను ముద్దు చేస్తున్న తృణమూల్ కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి భూమి కేటాయించాలని కోర్టు ఆదేశించినా మమతా బెనర్జీ ప్రభుత్వం లెక్కచేయడం లేదని ఆరోపించారు. చొరబాటుదార్లను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని, అంతిమంగా దేశ భద్రతకు ప్రమాదం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. పొరుగుదేశం నుంచి పశ్చిమ బెంగాల్‌లోకి విచ్చలవిడిగా అక్రమ వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. చొరబాటుదార్లను అడ్డుకోవడానికి బెంగాల్ ప్రభుత్వం గానీ, పోలీసులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. చొరబాటుదార్లు బెంగాల్‌లో సులువుగా లభిస్తున్న ఫేక్ డాక్యుమెంట్లు తీసుకొని దేశమంతటా విస్తరిస్తున్నారని చెప్పారు.

నేను హామీ ఇస్తున్నా..

''సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహకరించడం లేదని సాక్షాత్తూ కలకత్తా హైకోర్టు తప్పుపట్టింది. బీఎస్ఎఫ్‌కు భూమి ఇవ్వడం లేదని ఆక్షేపించింది. కోర్టు ఆదేశాల ప్రకారం మార్చి 31వ లోగా ప్రభుత్వం భూమి కేటాయించాలి. ప్రభుత్వం స్పందించినా స్పందించకపోయినా.. నేను హామీ ఇస్తున్నా. ఏప్రిల్‌లో బీజేపీ ముఖ్యమంత్రి కొలువుదీరడం తథ్యం. బీజేపీ ప్రభుత్వం రాగానే 45 రోజుల్లోగా కంచె నిర్మాణం పూర్తిచేస్తాం. హామీలు అమలు చేయడంలో రికార్డులు సృష్టించిన ఘనత బీజేపీదే. అస్సాంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక చొరబాటుదార్లను కట్టడి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అక్రమ వలసలు యథేచ్ఛగా జరిగాయి. బీజేపీ రాగానే పరిస్థితి మారిపోయింది. అస్సాం తరహాలో బెంగాల్‌లోనూ చొరబాట్లను అడ్డుకోవడం ఖాయం.

అమిత్ షా

ఓటర్ల జాబితా ప్రక్షాళన జరగాల్సిందే

బెంగాల్‌లో కేవలం చొరబాటుదార్ల ఓట్ల కోసమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను మమతా బెనర్జీ గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారు. ఎవరికి నచ్చినా నచ్చకున్నా సరే ఓటర్ల జాబితా నుంచి చొరబాటుదార్ల పేర్లు తొలగించక తప్పదు. ఓటర్ల జాబితా ప్రక్షాళన జరగాల్సిందే. బెంగాల్‌లో మతువా, నామశూద్ర సామాజిక వర్గాలను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ వేధింపులకు గురిచేస్తోంది. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలో త్వరలో రాబోతున్న బీజేపీ ప్రభుత్వం మీకు రక్షణ కల్పిస్తుంది. మమతా బెనర్జీ పాలనలో అవినీతి వ్యవస్థీకృతంగా మారింది. అవినీతి మంత్రులకు ఎన్నికల్లో టికెట్లు నిరాకరించే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా? బీజేపీ వచ్చాక అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తాం. వందేమాతర గీతంపై పార్లమెంట్‌లో చర్చ చేపట్టడాన్ని తృణమూల్ కాంగ్రెస్ వ్యతిరేకించింది. చొరబాటుదార్లను బుజ్జగించడానికే ఆరాటపడింది. అందుకే ఆ పార్టీని కూకటివేళ్లతో సహా పెకిలించివేయాలి. దేశభక్తులు, జాతీయవాదుల ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలి. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 50 శాతానికి పైగా ఓట్లు సాధించి అధికారంలోకి వస్తుంది. 2026 సంవత్సరం తృణమూల్ కాంగ్రెస్‌కు టాటా, బైబై చెప్పే సంవత్సరం''అని అమిత్ షా స్పష్టంచేశారు.

ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మీరా నాయర్

న్యూయార్క్: జెఫ్రీ ఎప్‌స్టీన్‌పై అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన దర్యాప్తు పత్రాల్లో బాలీవుడ్ దర్శకురాలు, న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ తల్లి మీరా నాయర్ పేరు సైతం ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఎప్‌స్టీన్ ప్రియురాలు మాక్స్‌వెల్ ఇచ్చిన విందుకు మీరా నాయర్ హాజరైనట్లు ఓ ఈమెయిల్ సందేశాన్ని ఈ పత్రాల్లో ప్రస్తావించారు. మాక్స్‌వెల్ ఇంట్లో జరిగిన ఓ సినిమా ప్రదర్శనకు, ఆ తర్వాత జరిగిన విందులో ఆమె పాల్గొన్నట్లు ఇందులో ఉంది. 2009 అక్టోబర్ 21న ఈ ఈమెయిల్‌ను అమెరికన్ ప్రచురణకర్త పెగ్గీ సీగెల్ మరొకరికి పంపించారు. బిల్ క్లింటన్, జెఫ్ బెజోస్ కూడా హాజరైనట్లు మెయిల్‌లో పోస్టుచేశారు. ఈ సినిమా మహిళలకు బాగా నచ్చిందని పేర్కొన్నారు. అయితే, అది ఏ సినిమా అన్నది మెయిల్‌లో స్పష్టంగాలేదు. అందుబాటులో ఉన్న వివరాలను బట్టి చూస్తే అది 'అమెలియా'అనే చిత్రం. మీరా నాయర్ దర్శకత్వం వహించారు. అమెరికా పైలట్ అమెలియా ఇయర్‌హర్ట్ జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హిల్లరీ స్వాంక్, రిచర్డ్ గెరే నటించారు. విమానంలో ప్రపంచాన్ని చుట్టి రావాలన్న ప్రయత్నంలో అమెలియా 1937లో పసిఫిక్ సముద్రంపై ఉండగా అదృశ్యమయ్యారు. అయితే, ఎప్‌స్టీన్ పత్రాల్లో తన పేరు ప్రస్తావనకు రావడంపై మీరా నాయర్ ఇంకా స్పందించలేదు.

మోదీ పేరు పట్ల భారత ప్రభుత్వం అభ్యంతరం

ఎప్‌స్టీన్ దర్యాప్తు పత్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించడం పట్ల భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. మోదీ గురించి, ఆయన చేసిన ఇజ్రాయెల్ పర్యటన గురించి ఈమెయిల్ సందేశాన్ని ఈ పత్రాల్లో పొందుపర్చినట్లు తమ దృష్టికి వచ్చిందని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017 జూలైలో ప్రధానమంత్రి మోదీ ఇజ్రాయెల్‌లో అధికారిక పర్యటన నిర్వహించారని వెల్లడించారు. ఆ విషయాన్ని పక్కన పెడితే.. ఈమెయిల్‌లోని మిగిలిన ప్రస్తావనలు దోషులుగా తేలిన నేరస్తులు వ్యాప్తి చేస్తున్న చెత్త పుకార్లు మాత్రమేనని స్పష్టంచేశారు.

30 లక్షల పేజీల పత్రాలు

2 వేల వీడియోలు, 1.80 లక్షల ఫొటోలు

న్యూయార్క్: అమెరికా కుబేరుడు, ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌పై దర్యాప్తునకు సంబంధించిన కీలక పత్రాలను అమెరికా న్యాయ శాఖ తాజాగా విడుదల చేసింది. 30 లక్షల పేజీల పత్రాలతోపాటు 2 వేల వీడియోలు, 1.80 లక్షల ఫొటోలు బయటపెట్టడం గమనార్హం. పలువురు యువతులు, బాలికలపై ఎప్‌స్టీన్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా డొనాల్డ్ ట్రంప్, బిల్ క్లింటన్ వంటి ప్రముఖులు, ధనవంతులతో ఎప్‌స్టీన్ జరిపిన సంభాషణలపైనా దర్యాప్తు జరిగింది. దర్యాప్తు వివరాలు, పత్రాలను చట్ట ప్రకారమే బహిర్గతం చేసినట్లు న్యాయశాఖ వెల్లడించింది. వీటిని శుక్రవారం తమ వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. ఇందులో ఆండ్రూ మౌంట్‌బాటన్ విండ్సర్ (ప్రిన్స్ ఆండ్రూ), ఎలాన్ మస్క్ తదితర మిత్రులతోనూ ఎప్‌స్టీన్ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఈ–మెయిల్స్ ఇందులో ఉన్నాయి. ఎప్‌స్టీన్‌తోపాటు ఆయన ప్రియురాలు మాక్స్‌వెల్ నిర్వాకాలపై దర్యాప్తు వివరాలు బయటపెట్టాలని ప్రజల నుంచి, రాజకీయ పార్టీల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్‌పరెన్సీ చట్టాన్ని తీసుకొచ్చింది. న్యాయ శాఖ గత నెలలో పరిమితంగా కొన్ని పత్రాలు విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో తాజాగా మొత్తం ఫైళ్లు బయటపెట్టింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఎప్‌స్టీన్ బంధం చర్చనీయాంశంగా మారుతోంది. చాలామంది ప్రముఖులకు అమ్మాయిలను ఎరవేసి, తన పనులు పూర్తిచేసుకున్నట్లు ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు వచ్చాయి. అయితే, అతడితో చాలా ఏళ్ల క్రితమే సంబంధాలు తెంచేసుకున్నానని ట్రంప్ ఇటీవల వివరణ ఇచ్చారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ 1953 జనవరి 20న న్యూయార్క్‌లో జన్మించాడు. లైంగిక వేధింపులకు సంబంధించి ఆయనపై పలు అభియోగాలు నమోదయ్యాయి. 18 ఏళ్లలోపు బాలికలను వేధించినట్లు నిరూపణ జరిగింది. 2019 ఆగస్టు 10 న్యూయార్క్ జైలులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

కూలిన బతుకులు

- గనులు కుప్పకూలడంతో 200 మంది కార్మికుల సజీవ సమాధి
- తూర్పు కాంగో గనుల్లో పెను విషాదం

గోమా: డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ప్రకృతి విలయానికి 200 మంది కార్మికులు బలయ్యారు. ఈ వారంలో ఉత్తర కివూ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిన పడటంతో బలహీనపడిన గనులు బుధవారం కుప్పకూలడంతో భూగర్భంలో విధుల్లో ఉన్న 200 మందికిపైగా కార్మికులు సజీవసమాధి అయ్యారు. రుబాయా మైన్స్‌గా పిలబడే ఆ ప్రాంతంలోని గనుల ముఖద్వారాలన్నీ కుప్పకూలాయి. దీంతో మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని నార్త్ కివూ ప్రావిన్స్ గవర్నర్ అధికార ప్రతినిధి లుముంబా కంబేరే ముయిసా ప్రకటించారు. రుబాయా గనుల్లో ముఖ్యంగా కోల్టన్ ముడి ఖనిజం కోసం తవ్వకాలు జరుపుతారు. కొలంబైట్ టాంటలైట్‌గా పిలిచే ఈ అత్యంత విలువైన లోహాన్ని అత్యాధునిక ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తారు. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, విమాన ఇంజిన్లు, కంప్యూటర్లలో ఉపయోగించే అత్యంత శక్తివంతమైన కెపాసిటర్లలో కోల్టన్ ముడి ఖనిజాన్ని వాడతారు. మొత్తం ప్రపంచ కోల్టన్ అవసరాల్లో 15 శాతం ఖనిజం కేవలం ఈ గనుల నుంచి వెళ్తోంది. దీంతో అత్యధిక లాభాలు గడించాలనే దుర్బుద్ధితో సరైన రక్షణ ఏర్పాట్లు లేకుండానే పేద కార్మికులను ప్రమాదకర గనుల్లోకి పంపించి గంటల తరబడి పనిచేయిస్తున్నారు. ఈ ప్రాంతం ఇప్పుడు ఎం23 అనే తిరుగుబాటుదారుల చేతుల్లో ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దాని పర్యవసానంగా గనులు కూలాయని తిరుగుబాటుదారుల ప్రభుత్వం పేర్కొంది. ''ఇంకా కొందరు ఆ బురదల్లో కూరుకుపోయి ఉంటారు. గాయపడిన వారిని సమీప రుబాయా పట్టణ ఆస్పత్రులకు తరలించి చికిత్సనందిస్తున్నాం. గోమా పట్టణ ఆస్పత్రుల్లోనూ పలువురిని చేర్పించాం. గనుల సమీప శిబిరాలను తక్షణం ఖాళీ చేయించి స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాం''అని ముయిసా చెప్పారు.

చేతులతోనే తవ్వకం, అధ్వాన ఏర్పాట్లు..

ఆ గనుల్లో సురక్షిత పరిస్థితులు అనేవే ఉండవని అక్కడ గతంలో పనిచేసిన కార్మికుడు చెప్పాడు. ''ఎలాంటి భారీ యంత్రాలు లేకుండా మైనింగ్ జరుగుతుంది. కార్మికులు ఉత్త చేతులతో చిన్న పనిముట్లతో తవ్వకాలు చేస్తారు. గని పైకప్పు కూలకుండా పటిష్టమైన తాత్కాలిక నిర్మాణాలు ఏమీ ఉండవు. గనుల నిర్వహణ అధ్వానంగా ఉంటుంది. సమాంతరంగా గనులను తవ్వుతారు. దీంతో ఒక్కటి కూలితే మిగతావన్నీ కూలడం ఖాయం''అని క్లోవిస్ మహేర్ అనే మాజీ కార్మికుడు చెప్పారు. మధ్య ఆఫ్రికా దేశమైన తూర్పు కాంగోలో రుబాయా ప్రాంతం అత్యంత కీలకమైంది. ఇక్కడ దశాబ్దాలుగా హింస రాజ్యమేలుతోంది. సమీప రువాండా దేశ దన్నుతో ఎం23 తిరుగుబాటుదారులుసహా పలు రెబల్ గ్రూప్‌లు ప్రభుత్వ సాయుధ బలగాలతో తరచూ ఘర్షణలకు దిగుతూ రక్తపుటేరులు పారిస్తున్నాయి. అంతర్యుద్ధం కారణంగా దశాబ్దాల్లో తూర్పు కాంగో నుంచి 70 లక్షల మంది జనం తమ సొంతూళ్లను వదిలి వెళ్లిపోయారు. ఒక్క ఈ జనవరిలోనే మరో లక్ష మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

ఆలయానికి విరాళం

నరసరావుపేట రూరల్: ఇసప్పాలెంలోని మహంకాళి ఆలయ నిర్మాణానికి కొనకంచి రామయ్య, జయశ్రీ దంపతులు రూ.1,11,116 విరాళంగా అందజేశారు.

గుంటూరు సిద్ధార్థ నగర్‌లోని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపైకి దూసుకొస్తున్న టీడీపీ మూకలు

అరాచకం

మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపైన, ఆఫీసుపైన పచ్చ గూండాల దాడి

సాక్షి టాస్క్‌ఫోర్స్ : రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న తెలుగుదేశం నేతలు గుంటూరు నగరంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో విధ్వంసానికి తెగబడ్డారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అంబటి రాంబాబు ఇంటిని ముట్టడించి ఆరున్నర గంటలకు పైగా విధ్వంసం సృష్టించారు. ఇంత జరుగుతున్నా డీజీపీ నుంచి ఐజీ, ఎస్పీల వరకు ఒక్కరు కూడా అందుబాటులోకి రాలేదు. రెండు సార్లు శాసన సభ్యులుగా, మాజీ మంత్రిగా పనిచేసి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షునిగా ఉన్న అంబటికి రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అంబటి ఇంటితోపాటు, పార్టీ కార్యాలయంపై దాడికి దిగారు. ఒక దశలో అంబటిపై చేయి చేసుకున్నారు. పార్టీ కార్యాలయంపై రాళ్లు రువ్వారు. ఆ దృశ్యాలను కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడికి దిగారు. కోడిగుడ్లు, నాపరాళ్లు, బండ రాళ్లు విసిరి విధ్వంసం సృష్టించారు. టీడీపీ మూకలు పూటుగా మద్యం తాగి భయానక వాతావరణం సృష్టించాయి. ఒక దశలో పెద్ద దుంగలు తెచ్చి, అంబటి ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. కార్యాలయానికి నిప్పు పెట్టి వికృతానందం పొందారు. విద్యుత్ సరఫరా కట్ చేయించి మరీ దాడులు చేశారు. మూడు వ్యానులతో పాటు పదుల సంఖ్యలో జీపుల్లో వచ్చిన పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల దిగ్బంధంలో ఉన్న అంబటి కార్యాలయంలో మళ్లీ రాత్రి పది గంటల తర్వాత రెండోసారి దాడికి తెగబడ్డారు. సుత్తులతో గోడలు బద్దలు కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. పెద్ద పెద్ద దుంగలు తెచ్చి కిటికీలు పగులగొట్టారు. నాపరాయి ముక్కలు, పెద్ద పెద్ద రాళ్లను పార్టీ కార్యాలయంపై విసిరారు. ఆరు గంటల విధ్వంసం అనంతరం పోలీసులు వజ్రా వాహనాన్ని తెచ్చి రాంబాబును అరెస్టు చేశారు.

అంబటి ఇంటిపై దాడికి తెగబడిన తెలుగుదేశం పార్టీ గూండాలు

ఇంటి సమీపంలో సీసీ కెమెరాల ధ్వంసం

చెప్పు చూపుతున్న టీడీపీ నేత లంకా మాధవి

టీడీపీ మూకల దాడిలో ధ్వంసమైన అంబటి రాంబాబు నివాసంలో వాహనం

పచ్చ మూకల దాడిలో ధ్వంసమైన ఫర్నిచర్

ఇంటి గోడలను సైతం కూల్చివేసిన టీడీపీ మూకలు

ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

తిరుమల లడ్డూ విషయమై టీడీపీ చేసిన ఆరోపణలు అబద్ధమని తేలడంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు చంద్రబాబు తెరలేపాలని, అందులో భాగంగానే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడికి పాల్పడ్డారని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. పోలీసుల దగ్గరుండి దాడులను ప్రోత్సహించినట్లు ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. ప్రశాంతమైన గుంటూరులో అశాంతిని నెలకొల్పారన్నారు. ఈ దాడులను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అంబటి రాంబాబుకు రక్షణ కల్పించాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం పోలీసుల అండతో ఇలాంటి హింసలకు పాల్పడటం సరికాదన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడుస్తోందని, అందుకు నిలువెత్తు నిదర్శనం మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసం పై టీడీపీ గుండాలు దాడి చేయటమేనన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా.. లేదా అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు.

దిగజారిన శాంతిభద్రతలు

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. గూండాలు హత్యాయత్నాలకు పాల్పడుతున్నా పోలీసులు సైతం చూస్తూ ఊరుకునే పరిస్థితి నెలకొంది. తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు, అతని తొత్తులు చేసిన అసత్య ప్రచారం అంతా బూటకమని సీబీఐ తేల్చటంతో చంద్రబాబు ప్రజలను మభ్య పెట్టేందుకు మరో అసత్య ప్రచారం ఫ్లెక్సీలతో చేయాలని చూశారు. తానే స్వయంగా క్యాబినెట్ మీటింగ్‌లో చెప్పటం చూస్తే రాష్ట్రం పరిస్థితి అర్థమవుతోంది. ఎమ్మెల్యే ఏకంగా ఇంటిపై దాడికి పాల్పడటం చూస్తే టీడీపీ గూండాలు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో తెలుస్తోంది. మాజీ మంత్రికి రక్షణ కల్పించలేని రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో బాబు, లోకేష్ రెడ్‌బుక్ పాలన నడుస్తోంది. కేవలం గూండాలకు అడుగులకు మడుగులు ఒత్తుతూ పోలీసులు సైతం దాడులను అడ్డుకోలేకపోతున్నారు. రాష్ట్రంలో అత్యయిక పరిస్థితి నెలకొంది. గవర్నర్ పట్టించుకుని ప్రజా రక్షణకోసం గవర్నర్ పాలన తీసుకురావాలి.

– బలసాని కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ ప్రత్తిపాడు సమన్వయకర్త

ప్రజాస్వామ్యం ఎక్కడ ..

మాజీ మంత్రి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు అంబటి రాంబాబుపై దాడి టీడీపీ దుర్మార్గ పాలనకు నిదర్శనం. ఈ ఘటనతో రాష్ట్రంలో చట్ట వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని స్పష్టమవుతోంది. ప్రజా సమస్యలపై నిర్భయంగా గొంతెత్తుతున్న ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురి చేయాలన్న ఉద్దేశంతోనే దాడులు చేస్తున్నారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపిత హింసకు పరాకాష్ట. రాష్ట్రంలో రాజకీయంగా బలంగా ఉన్న అంబటి రాంబాబును లక్ష్యంగా చేసుకుని దాడికి పాల్పడటం హేయమైన చర్య. ప్రతిపక్షాలను రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలా దాడులు చేసి భయపెట్టాలని చూడటం సిగ్గుచేటు.

– అంబటి మురళీకృష్ణ,
వైఎస్సార్ సీపీ పొన్నూరు సమన్వయకర్త

మరో రకం డైవర్షన్ రాజకీయాలు

అంబటి రాంబాబు కారును అడ్డగించటం, ఇంటిపై దాడి చేయటం దారుణం. వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై టీడీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు. సీబీఐ కూడా లడ్డూలో కల్తీ లేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ ఫ్లెక్సీలు ఏర్పాటుచేసినా పోలీసులు వాటిని తొలగించలేదు. ఇదే విషయమై ప్రశ్నించిన అంబటి రాంబాబు కారును అడ్డగించి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. ఇంటిపై దాడికి వెళ్లారు. తాను పరుషంగా మాట్లాడానేగానీ, చంద్రబాబును దూషించలేదని అంబటి రాంబాబు చెబుతున్నా అరెస్టు చేయాలనటం దుర్మార్గం. లడ్డూప్రసాదంపై ఆరోపణలు అసత్య ప్రచారమని తేలటంతో మరో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను వివాదం చేయటం అందులో భాగం.

– అన్నాబత్తుని శివకుమార్,
వైఎస్సార్ సీపీ తెనాలి సమన్వయకర్త

రాష్ట్రంలో విధ్వంస పాలన

రాష్ట్రంలో విధ్వంస పాలన నడుస్తోంది. అందుకు నిలువెత్తు నిదర్శనం మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసం పై టీడీపీ గూండాలు దాడి చేయటమే. రాజకీయంగా ఆయన్ను ఎదుర్కోలేక అత్యంత దుర్మార్గంగా ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా... లేదా... అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గంటలపాటు దాడి జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం బాధాకరం. ఇంత దారుణమైన రీతిలో దాడులు చేసి వైఎస్సార్ సీపీ శ్రేణులను భయపెట్టాలని చూస్తున్నారు. వీటికి ఏమాత్రం మేం భయపడం. అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

– షేక్ నూరిఫాతిమా,
వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు

తెనాలి వైకుంఠపురం దేవస్థానంలో సంప్రోక్షణ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పార్టీ శ్రేణులు

గోవిందా.. టీడీపీకి బుద్ధుందా!

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు అంటూ అభాండాలు

- చంద్రబాబు ప్రభుత్వ దుష్ప్రచారానికి తెరదించేలా సీబీఐ నివేదిక
- సీఎం, డిప్యూటీ సీఎంలకు మంచి బుద్ధి ప్రసాదించాలని జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల పూజలు

తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకే కాదు.. దేశ, విదేశాల్లోని హిందువులకు కూడా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే ఎంతో భక్తి. ఆ ఆలయంలో ఇచ్చే లడ్డూ మహాప్రసాదం అంటే పరమ పవిత్రమైనదని కోట్లాది మంది భక్తుల విశ్వాసం. అలాంటి అత్యంత విలువైన స్వామి వారి ప్రసాదం విషయంలోనూ టీడీపీ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేయడంపై భక్తులు రగిలిపోతున్నారు. పాలకులకు సద్బుద్ధి ప్రసాదించాలని శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పూజలు చేశాయి.

గోరంట్ల శ్రీవెంకటేశ్వరాలయంలో ప్రదక్షిణలు చేస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, నేతలు

పొన్నూరు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పూజలు చేస్తున్న సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

తాడికొండ రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు

వెంకటపాలెం వెంకటేశ్వర ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న మాజీ మంత్రి మేకతోటి సుచరిత, నేతలు

నల్లపాడు వెంకటేశ్వర ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని

మంగళగిరి వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త దొంతిరెడ్డి, చిల్లపల్లి తదితరులు

గుంటూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా

క్లుప్తంగా

తెనాలి ఇన్‌చార్జి సబ్ కలెక్టర్‌గా శ్రీనివాస్

తెనాలి: తెనాలి ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్‌గా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. తెనాలి సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహ పదోన్నతిపై బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. కొద్దిరోజుల క్రితమే ఆమె పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. దీంతో ఇన్‌ఛార్జ్ సబ్‌కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ హోదాలోని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.

క్వారీ తిరునాళ్లపై సమీక్ష

స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం క్వారీలో గల శ్రీబాలకోటేశ్వరస్వామి తిరునాళ్ల ఏర్పాట్లపై డివిజన్‌స్థాయి కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. డివిజనులోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆలయ ఈవో హాజరయ్యారు. ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే తిరునాళ్ల సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లపై చర్చించారు. మరోసారి పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌తో కో-ఆర్డినేషన్ సమావేశం జరుగుతుందని అధికారులు తెలిపారు.

రెండు మట్టి లారీలు సీజ్

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలను తాడేపల్లి పోలీసులు సీజ్ చేసి శనివారం కేసు నమోదు చేశారు. రాజధాని ప్రాంతం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా వస్తున్న ఈ రెండు లారీలను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ అపర్ణ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

తిరుమల ప్రసాదానికి బాబు చేసింది ఘోర అపచారం

- బాబు కుట్రల వల్ల రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి స్వామి
- బాబు, పవన్ చేసిన తప్పుకు పాప పరిహార పూజలు చేస్తున్నాం
- ఫ్లెక్సీలతో మరో పాపానికి పడికడుతున్నారు
- దేవుడంటే బాబుకు కనీసం భక్తి లేకుండాపోయింది
- గోరంట్ల వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

గోరంట్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

గుంటూరు రూరల్: తిరుమల ప్రసాదంలో పశువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు ఒక అబద్ధం చెబితే దానిని నిజం చేసేందుకు పవన్‌కళ్యాణ్ మరో అడుగు ముందుకు వేసి సనాతన ధర్మం పేరుతో మరిన్ని అబద్ధాలను పలికారని వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. మండలంలోని గోరంట్ల గ్రామంలో వేంచేసి యున్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చేసిన అబద్ధపు ప్రచారానికి పాప పరిహారంగా బాబుకు బుద్ధి రావాలని కోరుతూ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక భారీ కుట్ర పూర్తిగా బద్దలైందన్నారు. సీబీఐ విచారణలో తిరుమల తిరుపతి లడ్డూలో ఎటువంటి కల్తీ లేదని తేలిందన్నారు. లడ్డూలో కొవ్వు కలిసిందని చెప్పి అబద్ధపు ప్రచారం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నేడు సీబీఐ విచారణ తరువాత నోరు మెదపటంలేదన్నారు. లడ్డూలో కొవ్వు కలిసిందని దేవ వ్యాపారం చేస్తూ ఆ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి భక్తుల హిందువుల మనోభావాలను దెబ్బతీశామని గుర్తించి తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పు చేశారు. మరల అబద్ధపు ప్రచార ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వెంకటేశ్వరస్వామి పవన్‌కల్యాణ్, చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని కోరారు. దేశంలోనే ప్రముఖమైన ఎన్‌డీడీబీ, ఎన్‌ఈఆర్‌ఎల్ ల్యాబ్‌లు పరీక్షల పేరు చేసి చంద్రబాబు ఆరోపించిన ఎటువంటి కొవ్వు గానీ, గొడ్డు కొవ్వుకానీ, పంది కొవ్వుకానీ తిరుమల ప్రసాదంలో వాడే నెయ్యిలో లేదని నివేదికలు ఇచ్చాయన్నారు. దీంతో తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు మరో డ్రామా అబద్ధాల డ్రామా మొదలుపెట్టారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రంగస్థల నట దర్శకుడు శివరామరెడ్డి

15వ వర్ధంతి సభలో వక్తల నివాళి

నూతక్కి(తెనాలి): ప్రముఖ రంగస్థల దర్శకుడు, నటుడు అన్నపురెడ్డి శివరామరెడ్డి 15వ వర్ధంతి సభను శనివారం మంగళగిరి మండలం నూతక్కిలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. శివరామరెడ్డి నటనను, దర్శక ప్రతిభను కొనియాడుతూ వక్తలు నివాళులర్పించారు. నటుడు జొన్నల పేరిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కూర్మారెడ్డి, వల్లూరి శివప్రసాద్, ప్రజానాట్యమండలి గాయకుడు జగన్ తదితరులు మాట్లాడారు.

జొన్నల పేరిరెడ్డిని సత్కరిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

అట్టహాసంగా విజ్ఞాన్ బాలోత్సవం ప్రారంభం

గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభ వేడుకల్లో ముఖ్య అతిథి వాల్తేరు డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య పట్టిణిటి (ఐఆర్‌ఎఎస్), విజ్ఞాన్ సీఈఓ డాక్టర్ కూరపాటి మేఘన, విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు బెలూన్లు ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది.

– చేబ్రోలు

పైన నృత్యాలు.... కింద పరీక్షలు

- ఇబ్బందులు పడ్డ విద్యార్థులు
- నిర్లక్ష్యంగా వర్శిటీ పరిశీలకుడు

మంగళగిరి టౌన్: ఓ పక్కవిద్యార్థులు పరీక్షలు రాస్తున్న సమయంలోనే మరో పక్క విద్యార్థులు నృత్యాలు చేసిన సంఘటన మంగళగిరి పట్టణంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు మంగళగిరి పట్టణ పరిధిలోని వీజేపీ అండ్ డీఎల్‌బీ డిగ్రీ కళాశాలలో శనివారం డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు మొదటి అంతస్తులో జరుగుతున్నాయి. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్న సమయంలో అదే భవనంలోని రెండవ అంతస్తులో మంగళగిరి కొత్తపేటలోని ఓ కళాశాలకు చెందిన వార్షికోత్సవ, ఫెయిర్‌వెల్ వేడుకలు నిర్వహించారు. ఎక్కువ శబ్దాలతో మ్యూజిక్ సిస్టమ్ పెట్టి విద్యార్థులు డ్యాన్సులతో సందడి చేసుకున్నారు. అదే సమయంలో కింద ఫ్లోర్‌లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షపై ఏకాగ్రత కోల్పోయామని వాపోయారు. కనీసం కింది అంతస్తులో పరీక్షలు జరుగుతున్నాయని కూడా లెక్క చేయకుండా సౌండ్ తగ్గించుకుండా ఉండడంతో పరీక్ష అయ్యేంత వరకు ఇబ్బంది పడ్డామని పలువురు విద్యార్థులు పరీక్ష అనంతరం వ్యాఖ్యానించారు. పరీక్షలకు నాగార్జున యూనివర్సిటీ నుంచి వచ్చిన అబ్జర్వర్ కూడా పట్టించుకోలేదంటూ విమర్శించారు. మాస్ కాపీయింగ్ జరిగినట్టు చర్చించుకుంటున్నారు. మధ్యాహ్నం భోజనం సమయంలో అబ్జర్వర్‌ను వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానించడంతో కొంత సమయం అబ్జర్వర్ పరీక్ష కేంద్రంలో లేకుండా, మాస్ కాపీయింగ్‌కు సహకరించినట్లు ఆరోపణలు వినిపించాయి.

ఆర్‌వీఆర్‌జేసీ విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్‌కు జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి

గుంటూరు రూరల్: కళాశాల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్ జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించి, సమాజానికి ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలకు ఆర్‌వీఆర్ జేసీ కళాశాల కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుండటం గర్వకారణమని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె మురళీమోహన్, డాక్టర్ జగదీష్‌లు పేర్కొన్నారు. శనివారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో శారీరక వికలాంగులు, వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇంటర్నెట్ సదుపాయం అవసరం లేకుండా కేవలం మనిషి గొంతు ఆదేశాలతో పని చేసే స్మార్ట్ వాయిస్ కంట్రోల్డ్ వీల్ చైర్ (ప్రొటోటైప్) విద్యార్థులు ఆవిష్కరించారని తెలిపారు. ఈ ఆవిష్కరణకు ప్రథమ స్థానం దక్కడంతో పాటు రూ.25,000 నగదు బహుమతి ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. సమాజానికి మేలు చేసే సాంకేతిక పరిష్కారాలతో ముందుకు సాగడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె కృష్ణప్రసాద్‌లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.భార్గవ్‌నాగతేజ, కె.సాయిచైతన్య, తృతీయ సంవత్సరం చదువుతున్న పి.శేఖర్, ఐ.ఓ.టి విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్.అఖిల్‌శివచౌదరి కలసి రూపొందించిన వీల్ చైర్ ఎటువంటి వై-ఫై లేదా మొబైల్ డేటా అవసరం లేకుండా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ నాగమల్లేశ్వరరావు, డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ ఏ ముద్దు విద్యార్థులను అభినందించారు.

3న సాయిబాబా మందిర వార్షికోత్సవం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం తదితరులు

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీ సత్య షిర్డీ సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవ మహోత్సవం ఫిబ్రవరి 3వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో శుక్రవారం వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా ఏటా వేడుకలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. సంస్కృతి, సంప్రదాయాలే భావితరాలకు ఇచ్చే వారసత్వ సంపద అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 5.15 గంటలకు బాబాకు కాగడ హారతి, 6కు పాలాభిషేకం, 8కి అన్నాభిషేకం, 9 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 10 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, అన్న ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర పద్మశాలీయ సంఘం అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ అన్నె శేషారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులే స్వయంగా సాగు వివరాలు నమోదు చేయాలి

- వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలాని సుమున్
- పెదకాకాని, వెనిగండ్ల గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు

పెదకాకాని: రైతులు వారి మొబైల్ ఫోన్ ద్వారా సాగు వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మంజీర్ జిలాని సుమున్ అన్నారు. పెదకాకాని మండలం పెదకాకాని, వెనిగండ్ల గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలాని సుమున్ శనివారం ఆకస్మికంగా పర్యటించారు. ఏపీ ఎయిమ్స్ (ఏపిఏఐఎంఎస్) అనే యాప్‌ని రైతులు వారి మొబైల్ ఫోన్‌లో స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి ఆ యాప్ పనిచేసే విధానాన్ని రైతులకు వివరించారు. యాప్‌లో ఇంకా ఏమేమి జోడిస్తే బాగుంటుంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన పంటను తనంతట తానే నమోదు చేసుకునే విధానాన్ని బోయపాటి రమేష్ ద్వారా చేయించారు. మొక్కజొన్న పంటను పరిశీలించి కలుపు మందుల పిచికారి గురించి రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పురుగుమందుల ద్వారా కాకుండా మనుషుల ద్వారా కలుపును తీయిస్తే అయ్యే ఖర్చు, పురుగుమందుల ద్వారా కలుపు నివారణకు అయ్యే ఖర్చు గురించి తెలుసుకున్నారు. సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు, పైపులు ఇప్పించాలని రైతులు కోరారు. అనంతరం వెనిగండ్ల గ్రామాన్ని సందర్శించి జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా మట్టి నమూనాలను సేకరించటం, ఆన్‌లైన్ అప్‌లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు. గ్రామ రైతు పులగం రామిరెడ్డితోపాటు పలువురు రైతులు ఆయిల్ ఇంజిన్లు, పైపులు, నల్ల పట్టాలు, సిర్పాలిన్ పట్టాలు సబ్సిడీపై అందించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఐ.నాగేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ మోహన్‌రావు, ఏఓ కె రమణకుమార్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, లొకేషన్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సర్ఫేసి) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందర్భ సెక్షన్ 13(12)కు ... **1.** మెస్సర్స్ ... ఆర్థిక సంస్థ ... డి.నెం. 9/169, నరసరావుపేట రోడ్డు, ... గుంటూరు-522611. **2.** శ్రీ ... **3.** శ్రీ ... **4.** శ్రీ ... హైదరాబాద్-500025 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం తే. **30.06.2025 నాటికి రూ. 4,01,10,489.98** (...) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా తేది. **14.07.2025** న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

... సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద ... తేదీ. **30-01-2026**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనది ...

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎలువంటి లావాదేవీలు జరుపరాదని, ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం తే. **30.06.2025 నాటికి రూ. 4,01,10,489.98** (...) ...

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1: నరసరావుపేట జిల్లా, చిలకలూరిపేట మండలము, గోవిందాపురం శివారు, ... డి.నెం. 663/ఎ-బి లోని ఎకరా 1.03 సెంట్ల ... 2845 ... 518 ... (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2440/1997 తేదీ 04.04.1997 మరియు దాని రెక్టిఫికేషన్ డీడ్ నెం. 770/2016 తేదీ 20.01.2016 ప్రకారం).

ఐటమ్ నెం. 2: ... డి.నెం. 663/ఎ-ఎ లో ఉన్న ఎకరా 3.15 సెంట్ల ... సేల్ డీడ్ నెం. 4519/2016 ప్రకారం ... ఎకరా 0.96 సెంట్ల ... భూమి).

ఐటమ్ నెం. 3: ... సర్వే నెం. 663/ఎ-బి లో ఉన్న ఎకరా 0.50 సెంట్ల ... సేల్ డీడ్ నెం. 15424/2008 మరియు దాని రెక్టిఫికేషన్ డాక్యుమెంట్ నెం. 10280/2011 ప్రకారం ... ఎకరా 0.50 సెంట్ల ... భూమి).

ఐటమ్ నెం. 4: చిలకలూరిపేట మండలము, ... డి.నెం. 117/ఎ2 లో ఉన్న ఎకరా 1.09 సెంట్లు లేదా 5275.60 చదరపు గజాల ... సేల్ డీడ్ నెం. 7624/2010 ప్రకారం ఎకరా 1.09 సెంట్లు లేదా 5275.60 చదరపు గజాల ... భూమి).

తేది: **30.01.2026** అధీకృత అధికారి

ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank — ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695. ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్. 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

... తేది.26.02.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ...

ఇ-వేలం తేది & సమయం: తేది.25.02.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 25.02.2026, మ॥ 12.00 గం.ల లోపు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 25.02.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

బుణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనది)	ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ లక్ష్మీ వినాయక ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సాసం కోటేశ్వరరావు, తండ్రి : రమణ రావు బకాయి మొత్తం : తేది.28.01.2026 నాటికి రూ.5,11,87,179.65 పై - వడ్డీ + ఇతర ఖర్చులు	రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ తేది.11.12.2003 నాటి డాక్యుమెంట్ నెం.11704/2003 ప్రకారం ... డి.నెం.27, బ్లాక్ నెం.9, పట్టా నెం 1053 ... 1000 చదరపు గజాలు లేదా 836.13 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం ...	రూ. 424.65 లక్షలు	రూ. 42.46 లక్షలు

రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ తేది.09.08.2004 నాటి డాక్యుమెంట్ నెం.10009/2004 ప్రకారం: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ - డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ... డి.నెం. 27, బ్లాక్ నెం.9, పట్టా నెం.1053, ... 25 చదరపు గజాలు లేదా 20.90 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం ... పైన తెలిపిన స్థలం విస్తీర్ణం 25 చ॥గజాలు లేదా 20.90 చ॥మీ.లు., పైన తెలిపిన ఆస్తి యొక్క CERSAI Id : 400093329797

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.23.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన వివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో పొందుపరచిన "ఇ-వేలం" లింక్‌ను దర్శించండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 100 లక్షల నుండి 500 లక్షల వరకు ఉన్నట్లయితే రూ.1,00,000/- మరియు 500 లక్షలు కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.5,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడరును సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్: "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 29-01-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైన ప్లాట్స్ ఆ/కొ॥ సంప్రదించండి జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

FLAT FOR SALE

■ గుంటూరు నగరంపాలెం మెయిన్‌రోడ్ opp రిలయన్స్ స్మార్ట్ ముళ్ళపూడి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. 304 అమ్మకమునకు కలదు. 9603053455, 9177399776

■ గుంటూరు, నల్లపాడు రోడ్డులోని సీతారామ టౌన్‌షిప్‌లో తూర్పు ముఖంగా కొన్ని లగ్జరీ ఫ్లాట్‌లు అమ్మకానికి కలవు. సంప్రదించండి. 7893817275, 9849115045

HOUSE FOR SALE

■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్(ఈస్ట్‌రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ ✆ 91776 44898, 70933 21399.

LAND FOR SALE

■ 60 అ॥రోడ్డుని ఆనుకుని 4 ఎకరాలు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌నుండి 12 కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1 కి.మీ. 4 ఎకరాలు. రూ. 5 కోట్లు ✆ 83175 28192

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు పెంకుటిల్లు రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, BPCL పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు అమ్మకానికి భూమి. ఫోన్ నంబర్ : 9553322091, 9553322081.

PLOT FOR SALE

■ అమరావతి ORR దగ్గరగా సత్తెనపల్లి పట్టణంలో CRDA, RERA అప్రూవల్‌లో మంచినీటి వసతితో 80%లోన్ సౌకర్యంతో చ॥గ॥ 10,999/- గల ప్లాట్ల కొరకు సం॥ బాబు - 9912353046

■ Hyd హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, కుంట్లూర్ మెట్టు బాటసింగారం శ్రీమిత్ర జనచైతన్య వెంచర్స్ ప్లాట్ కొన. 9553973999, 6303049720

TO-LET

■ అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ S.P.బంగ్లా ఎదురు గ్రౌండ్‌లో మూడు గదుల పోర్షన్ మరియు 3వ ఫ్లోర్‌లో డబల్ బెడ్‌రూమ్ 24 గం॥ మంచినీటితో అన్ని వసతులతో ఫ్యామిలీకు, బ్యాచిలర్స్‌కు అద్దెకు గలవు. 9959125860

SERVICES

BABY CARE CENTER

■ సంతోష్ బేబీకేర్ సెంటర్ 4 నెలల నుండి 4 సం॥ వరకు మీ పాప/ బాబులను జాగ్రత్తగా చూడబడును. 2వ లైను అంకమ్మనగర్, గుంటూరు. 8686209090, 8686309090

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ రజక కన్వర్ట్ క్రిస్టియన్, బి.టెక్ సాఫ్ట్‌వేర్ జాబ్, 25సం., 5'.5", వరుడికి రజక కన్వర్ట్ క్రిస్టియన్ అమ్మాయి కావలెను. సంప్ర. 86394 58719

WANTED

■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ:18-28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ ప్రముఖ హైకోర్టు న్యాయవాది దగ్గర పని చేయుటకు టైపు వచ్చిన జూనియర్ లాయర్ కావలెను. రూము సౌకర్యము కలదు. 8106719134, 9346928984

■ వాంటెడ్ పురుషులు వ: 20 టూ 44 సం॥ గుడ్‌శాలరీ / 8 గం॥ డ్యూటీ+ ESI+ EPF + 4 w/o's ఫ్రీ జాబ్, నో ఫీజ్, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్. బి.వి.ప్రసాద్. E.G ✆ 91000 28528

■ సేల్స్‌మెన్స్ కావలెను. జీ: 18వేలు + కమీషన్ అ: 10th, ఆసక్తి, అనుభవం గలవారు సంప్ర: 98484 14482 శివ కిషోర్ ఇండస్ట్రీస్, మార్వాడి గుడి ఎదురు నందు తెనాలి.

■ మా సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ లేడీస్ కావలెను. 10th పాస్/ ఫెయిల్ to PG, ఫోన్: 7386485962, 7330711162

■ అకౌంటెంట్ కమ్ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. బీకాం, 3 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, తెలుగు, ఇంగ్లీష్ భాషల పై పరిజ్ఞానం, రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు రిసెప్షన్ మేనేజర్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. జీతం: 13000/- ఫోన్: 7794946666

■ తుమ్మలపాలెం ప్రముఖ కంపెనీలో ASO లుగా పనిచేయుటకు Ex సర్వీస్‌మెన్‌లు కావలెను. మంచి జీతం PF / ESI Q:12th, 26లో 8గం॥వ. 48 లోపు ✆ 944185 3786

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20,000 - 31,000/- భో + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

■ సిటీ జంబో జిరాక్స్ 8/1 అరండల్‌పేట గుంటూరు నందు జిరాక్స్ తీయుటకు యువకులు మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ గుంటూరు లోకల్ వారు మాత్రమే సంప్ర॥ 9441065559

■ గుంటూరు కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్య భర్తలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వసతి సౌకర్యం కలదు. 9866132828, 9441121025

■ తెనాలి, మంగళగిరి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ:డిగ్రీ, జీ: 15000+3000. సంప్ర: 91214 69383

■ తెనాలి రేపల్లె గుంటూరులో పని చేయుటకు ఆయాలు నర్సులు కేర్ టేకర్స్ (M/F) కావలెను. జీతం: 18000/-. సం॥ 7991523705, 7893145549

■ గుంటూరు స్తంభాలగరువు ప్రఖ్యాత సింధూరి దివ్యాంగుల సంస్థ నందు పనిచేయుటకు 40సం॥ లోపు పనిమనిషి కావలెను. సంప్ర॥ 9666589589

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్ తయారుచేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్ 9640729906

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)

ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే

ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ... పాఠకులు ... గమనించగలరు.

క్లుప్తంగా

ఆర్థిక సాయం పంపిణీ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న కవల పిల్లల వైద్యఖర్చుల నిమిత్తం తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు ఎల్‌ఓసీ చెక్కును శనివారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. తాడేపల్లి నులకపేటకు చెందిన లోకనాథం మోహన్‌సాయి, వాసంతి దంపతులకు ఐవీఎఫ్ ద్వారా జన్మించిన కవల పిల్లలు అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మంత్రి నారా లోకేష్ సూచన మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 6.72 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

వినతిపత్రం అందజేత

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ చిర్రావూరులోని జవహర్‌లాల్ నెహ్రూ బాలల పార్లమెంట్ గ్రూప్ సమావేశాన్ని గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. బాలలు గ్రామ పంచాయితీ సహాయకార్యదర్శి ఆర్కిన్ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో దోమలు అధికంగా ఉన్నాయని, సమస్య పరిష్కరించాలని కోరారు. సిబ్బంది అర్పో పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 29 ఫిర్యాదులు

తాడికొండ: శనివారం ఏపీసీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు మొత్తం 29 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడి సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్వహించిన 'గ్రీవెన్స్ డే'లో ల్యాండ్ పూలింగ్, భవనాలు/లే అవుట్ల అనుమతులు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యల గురించి వెలవురు రాజధాని ప్రాంత వాసులు తమ అర్జీలను కమిషనర్ కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవతేజలకు అందజేశారు. పరిష్కారానికి వారు హామీ ఇచ్చారు. అమరావతిలో భూమి వ్యవహారాలకు సంబంధించి 17, డెవలప్‌మెంట్ ప్రమోషన్‌కు సంబంధించి 3, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి 2, ప్లానింగ్‌కు సంబంధించి 2 తదితర ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన

తాడికొండ: జాతీయ రహదారి భద్రతా మాసం సందర్భంగా ఏపీ సీఆర్డీఏ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీఆర్డీఏ స్పెషల్ కమిషనర్ యు.పాల్ సుధాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. తుళ్లూరు పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సీఐ బి.కోటేశ్వరరావు, సీఆర్డీఏ ఓఎస్‌డీ స్పెషలిస్ట్ జి.గోపీకృష్ణ, వి. హరికృష్ణ, వి.ప్రదీప్, ఎం.ఆరోన్ పాల్ పాల్గొన్నారు.

2న శ్రీదత్తపీఠంలో విశేష పూజలు

ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని శ్రీదత్తపీఠంలో ఫిబ్రవరి 2 నుండి మూడు రోజులపాటు విశిష్ట పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు శ్రీదత్తపీఠ నిర్వాహకులు జయశంకర్ శనివారం తెలిపారు. 2న మహాగణపతి హోమం, 3న మహా సుదర్శన హోమం, 4న మహాదత్త హోమం ఉంటాయని చెప్పారు.

విత్తనశుద్ధితో అధిక దిగుబడి

తెనాలిటౌన్: విత్తనశుద్ధి చేయడం వల్ల మొలకశాతం వృద్ధి చెంది తెగుళ్ల నివారణ సాధ్యపడటమేకాక తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు రైతులకు సూచించారు. రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో శనివారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడారు. విత్తన శుద్ధి అంటే నాటే ముందు విత్తనాలకు శిలీంద్రనాశకాలు, కీటకనాశకాలు, జీవన ఎరువులను పట్టించే ప్రక్రియగా చెప్పారు. ఇది తెగుళ్లు, పురుగుల నుంచి విత్తనాలను రక్షించి మొలక శాతాన్ని పెంచి చీడ వ్యాప్తిని బలోపేతం చేస్తుందని వివరించారు. తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని తెలిపారు. కొన్ని పైరులలో కందం తొలుచు పురుగు ఆకులపై రంధ్రాలు కాండంలోపలికి జొరబడి మొక్క చిగురును హరిస్తుందని తెలిపారు. కాండంలో రంధ్రాలు, డెడ్‌హార్ట్ నివారణకు అవసరమైన మందులను వివరించారు. పొలంలో కలుపు లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో మురళి, వీఏఏ లావణ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు బాలగోపాల్ పుస్తకంపై పరిచయం

తెనాలి: మానవ హక్కుల ఉద్యమకారుడు కె.బాలగోపాల్ రచన 'రాజ్యాంగాన్ని ఎలా చూడాలి?' పుస్తకంపై పరిచయసభ ఆదివారం తెనాలిలో నిర్వహించనున్నారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో సాయంత్రం 5.30 గంటలకు కవిరాజు పార్కులోని వీకేక్ భవన్లో ఏర్పాటైన సభకు సామాజిక విశ్లేషకుడు జీఎస్ నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. హైకోర్టు న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి వై.రాజా, ప్రధానకార్యదర్శి వై.రాజేష్, ఏఎన్‌యూ రాజనీతిశాస్త్రం ఆచార్యులు వి.అంజిరెడ్డి పాల్గొంటారు.

దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

- వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ నేతల ప్రత్యేక పూజలు
- టీడీపీ నేతలు, పోలీసుల అత్యుత్సాహం

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

మంగళగిరి టౌన్: చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహనరావు విమర్శించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పాప ప్రక్షాళన కోసం శనివారం మంగళగిరి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలపై వారికి జ్ఞానం కలిగించి మంచి బుద్ధిని ఇవ్వాలని దేవుడిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజల్ని భయపెట్టాలని ప్రయత్నం చేస్తే వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. దేవుడ్ని సైతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం చంద్రబాబుకే చెల్లుతుందని వ్యాఖ్యానించారు. గడిచిన 20 నెలల్లో రూ. లక్షల కోట్ల అప్పు తెచ్చి రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు. అరాచక పాలన తప్ప ప్రజలకు మేలు ఎక్కడ జరిగిందని నిలదీశారు. ప్రజలకు ఉపయోగపడే ఆలోచనలను చంద్రబాబు ప్రభుత్వానికి కలుగజేయమని, వారికి మంచి బుద్ధి రావాలని కోరుకున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హుందాగా పరిపాలన చేయాలని, అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ప్రతిపక్ష పార్టీలపై బురదజల్లే ప్రయత్నం తప్ప మరో ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వమే అల్లర్లు సృష్టిస్తోందని, టీడీపీ నేతలకు నిద్రలో కూడా వైఎస్ జగనే గుర్తుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ, మండల అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ నేతల అత్యుత్సాహం...

ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు మంగళగిరి ఘాట్‌రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వైఎస్సార్‌సీపీ నాయకులు చేరుకునే సమయానికి కొందరు టీడీపీ నేతలు అక్కడకు చేరుకుని నినాదాలు చేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మీడియాతో మాట్లాడే సమయంలో బైక్‌హారన్లు మోగిస్తూ పెద్ద పెద్దగా శబ్దాలు చేస్తూ ఇబ్బంది పెట్టాలని చూశారు. వాటిని సైతం లెక్కచేయకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశాంతంగా మీడియా సమావేశాన్ని నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ నేతలతో వాగ్వివాదం చేస్తున్న పోలీసులు

దేవస్థానం బయట హడావుడి చేస్తున్న టీడీపీ నాయకులు

పోలీసుల తీరుపై విమర్శలు....

వైఎస్సార్‌సీపీ నాయకులు దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న సమయంలో మంగళగిరి పట్టణ పోలీసులు అక్కడకు చేరుకుని కార్యక్రమం నిర్వహించడానికి అనుమతి లేదని, బయటకు వెళ్లాలన్నారు. ఈ క్రమంలో నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గుడిలో దర్శనం చేసుకోవడానికి రాకూడదా అంటూ పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల తీరు అక్కడి భక్తులను సైతం విస్మయానికి గురిచేసింది. బయట నాయకులు మీడియా సమావేశంలో టీడీపీ నేతలు బైక్ హారన్లు కొడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నా, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. పోలీసుల తీరు సరైనది కాదని విమర్శించారు.

వెంకటపాలెం ఆలయంలో సుచరిత పూజలు

తాడికొండ: తుళ్ళూరు మండలం వెంకటపాలెంలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ హోం మంత్రి , వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మేకతోటి సుచరిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల శ్రీ వారి లడ్డూలలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల దుష్ప్రచారంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్న నేపథ్యంలో వారికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపి అశుద్ధం చేశామని నిందలు వేసిందని టీడీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ఎంక్వయిరీ చేసి ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టం చేసిందన్నారు. ప్రతి విషయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నిందలు వేయాలని టీడీపీ ప్రభుత్వం చూస్తోందన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చెయ్యొద్దని కోరుకుంటున్నామని అన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే వారే దానిని పాటించడం లేదని గుర్తు చేశారు. వికృత, నీచ రాజకీయాల కోసం ఏది పడితే అది మాట్లాడవద్దని కోరారు. ఇకనైనా సిగ్గుమాలిన చర్యలకు స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకన్న భక్తుల మనోభావాలతో చెలగాటం

- టీడీపీ ప్రభుత్వం పాలనలో విఫలమై దేవుడిని అడ్డంపెట్టి డైవర్షన్ రాజకీయాలు
- తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు

తాడికొండ రామాలయంలో పూజలు నిర్వహించేందుకు వస్తున్న వనమా బాల వజ్రబాబు తదితరులు

తాడికొండ: దేశ వ్యాప్తంగా ఉన్న తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు అన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందనే దుర్మార్గపు వ్యాఖ్యలు చేసిన బాబు, పవన్‌లకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన శనివారం తాడికొండలోని రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఏ ఉద్దేశంతో మాట్లాడారో ఆ భాషను ఓసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. బాబు చెప్పిందే తడవుగా పవన్ కళ్యాణ్ చీపురు, నీళ్లు తీసుకొని మెట్లు కడిగాడని ఎద్దేవా చేశారు. ఎక్కడైనా స్వామి వారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని నిర్ధారణ అయిందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిన పాలనను ప్రజలు గమనించి తిరస్కరిస్తున్నారని దీనిని డైవర్ట్ చేయడానికి కొత్త వాటికి తెరలేపి శ్రీ వేంకటేశ్వర స్వామి వారితో కూడా ఆటలాడటం మొదలుపెట్టారని ఆరోపించారు. దేవుడితో ఆటలాడితో ఆయనకు ఏం చేయాలో తెలుసు కదా అని గుర్తు చేశారు. నాడు టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దానిని చాలెంజ్ చేసి నేరుగా సుప్రీం కోర్టులో వేసి చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి మీరు వేసిన నిందను మేం కడుక్కోవాల్సిన పరిస్థితి కల్పించారన్నారు. సుప్రీంకోర్టు విచారణలో ఎక్కడా కూడా జంతువుల కొవ్వు కలవలేదని సిట్ దర్యాప్తు సంస్థ స్పష్టంగా వెల్లడించిందని తెలిపారు. ఇప్పుడు ప్రజలకు చంద్రబాబు ఏం సమాధానం చెబుతారన్నారు. రాజకీయాలను చంద్రబాబు వంద రకాలుగా చేస్తారని, మామను వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రివి అయ్యారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించి చాలా సార్లు ముఖ్యమంత్రివి అయ్యారని, చివరకు స్వార్థ ప్రయోజనాల కోసం దేవుడి లడ్డూ గురించి కూడా నీచంగా మాట్లాడుతున్నారని, ఆ శిక్ష నుంచి ఆయన తప్పించుకోలేరని అన్నారు. చంద్రబాబు నైజం ప్రజలకు అర్థమైందని, ఆయనకు వెన్నుపోటు అలవాటని తెలిసిపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ నేడు బాబు, పవన్‌లకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ పూజలతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తోపాటు వారి మాటలు భుజాన వేసుకొని మోస్తున్న టీడీపీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తాను ఏది చెబితే అది ప్రజలు నమ్ముతారని బాబు అనుకుంటున్నారని, ఆ రోజులు ఎప్పుడో పోయాయని తెలిపారు. ఇకనైనా చిత్తశుద్ధి గల రాజకీయాలు చేయాలని హితవు పలికారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడని, ఆ విషయం గుర్తుపెట్టుకొని రాజకీయాలు చేస్తే మంచిదన్నారు. కార్యక్రమంలో తాడికొండ, ఫిరంగిపురం, తుళ్ళూరు మండల పార్టీ అధ్యక్షులు వంగా పోలారెడ్డి, మార్పుల శివరామిరెడ్డి, మైనేని నాగ మల్లేశ్వరరావు పలు విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబటి ఇంటిపై దాడి హేయం

- రెచ్చగొట్టేలా టీడీపీ గూండాలు వ్యవహరిస్తున్నారు
- రెడ్‌బుక్ రాజ్యాంగం ఎంతోకాలం పనిచేయదు
- మంగళగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దొంతిరెడ్డి

తాడేపల్లి రూరల్ : మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేయడం హేయమని వైఎస్సార్‌సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. శనివారం మంగళగిరి ఆత్మకూరులో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వేమారెడ్డి మాట్లాడుతూ టీడీపీ గూండాలు దాడి చేస్తుంటే, పోలీసులు కూడా అడ్డుకోలేదని అన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి లడ్డూ కల్తీ విషయమై టీడీపీ అసత్య ప్రచారం చేస్తోందని, న్యాయస్థానాలు లడ్డూలో కల్తీ జరగలేదని స్పష్టం చేసినా టీడీపీ ఆధ్వర్యంలో పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం తగదన్నారు. కనీసం వాటిని పోలీసులు తొలగించలేదని విమర్శించారు. అసత్యాలను సత్యాలుగా చూపే ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు అంబటి రాంబాబు పూజలు చేసేందుకు వెళుతుండగా టీడీపీ గూండాలు యత్నించడం దారుణమన్నారు. నాయకులు ఎవరూ ఇలాంటి వారిని భవిష్యత్తులో కాపాడలేరని, మిమ్మల్ని రెచ్చగొట్టిన వారు సంతోషంగా ఉంటారని, ఇబ్బందులు పడాల్సింది వారేనని అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం ఎంతోకాలం పనిచేయదని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడికి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసమే తిరుపతి లడ్డూ చరిత్రను దెబ్బతీసేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు.

ప్రజా పరిపాలన పేరుతో రాక్షస రాజ్యం

- టీడీపీ నాయకుల వికృత చర్యలను ఖండిస్తే దాడులు
- మాజీ మంత్రి అంబటిపై దాడిని ఖండించిన బాల వజ్రబాబు

వనమా బాల వజ్రబాబు

తాడికొండ: ప్రజా పరిపాలన పేరుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస రాజ్యం నడుపుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు అన్నారు. మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబుపై టీడీపీ శ్రేణులు దాడులకు తెగబడటాన్ని ఆయన ఖండించారు. బాబు, పవన్‌ల తప్పిదాలను కప్పిపుచ్చుకొనేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని మండిపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూ కల్తీ జరగలేదని సిట్ క్లీన్‌చిట్ ఇస్తే టీడీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపడం సిగ్గుచేటన్నారు. నిజంగా వారికి దేవుడిపై, భక్తుల మనోభావాలపై గౌరవం ఉంటే తలవంచుకొని దేవుడి పాదాల చెంత క్షమాపణ చెప్పాలన్నారు. దుర్మార్గపు చర్యలకు తెగబడటం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. నిజాలను ప్రశ్నిస్తే రాష్ట్రంలో తప్పుడు కేసులు బనాయించడం, దాడులకు తెగబడటం, బెదిరింపులకు గురిచేయడం వంటి చర్యలతో రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో ఉందన్నారు. ఆటవిక చర్యలకు పాల్పడుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి వారందరికీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని, దీన్ని గుర్తుంచుకొని మసలుకుంటే మంచిదన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న స్వర్ణలతాదేవి

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని సెయింట్ జేవియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర కళాశాలల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్ష్ సంస్థ కో ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆరు జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. మోజెస్ తెలిపారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలపై కృష్ణవేణి డిగ్రీ కాలేజీ (నరసరావుపేట) గెలుపొంది లీగ్‌లోకి ప్రవేశించింది. రెండో నాకౌట్ మ్యాచ్‌లో ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్(ముప్పాళ్ల) కళాశాల... సెయింట్ జేవియర్స్ ఫార్మసీ కళాశాలపై గెలిచింది. లీగ్‌లోకి ఆచార్యనాగార్జున యూనివర్సిటీ టీమ్, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్లు కూడా ప్రవేశించాయి. సెలక్షన్ కమిటీ మెంబర్లుగా డాక్టర్. పాతూరి శ్రీనివాస్, డాక్టర్. వెంకట్రావు, ఈదర ఆదిబాబు వ్యవహరించారు. కార్యక్రమంలో కార్ష్ డైరెక్టర్ డాక్టర్ కె.మేరి, టోర్నమెంట్ చైర్మన్ డాక్టర్ జీవన్ మణిబాబు, పీడీలు జె.ప్రేమ్‌కుమార్, అరవింద్‌లు పాల్గొన్నారు.

మారని కార్మికుల జీవితాలు

కార్మికులకు మద్దతు తెలియజేస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ హెచ్చరించారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన యూనియన్ నాయకులు సుభాని, అంకయ్య, ఇస్మాయిల్, గురవయ్య, మాణిక్యరావులతో కలసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం సుమారు 30 సంవత్సరాలకు పైగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. గత 424 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. దీక్షల్లో పిచ్చయ్య, సాంబయ్య, హగ్గయ్య, నాగయ్య, సూర్యప్రకాష్ కూర్చొనగా, కార్యక్రమంలో సుధ, బేబమ్మ, నవనీతం, సువర్ణ, అన్నమ్మ, సారమ్మ, విజయశ్రీ, రిబ్కా తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో అవగాహన సదస్సు

అధ్యాపకులకు అవగాహన కల్పిస్తున్న అనిసా బేగం

తాడేపల్లి రూరల్ : గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో స్టాఫ్ కాలేజ్, వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు శనివారం మానసిక అరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఐడబ్ల్యూసీ జిల్లా 302 జీవన హెల్ప్‌లైన్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ అనిసా బేగం, సన్‌రైజ్ హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగం క్లినికల్ అసిస్టెంట్, కౌన్సిలర్ డాక్టర్ తేజావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకటరామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, అకడమిక్ స్టాఫ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక రాణి, వాల్యూ ఎడ్యుకేషనల్ సెల్ విభాగాధిపతి డాక్టర్ బి.పవన్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

దుగ్గిరాలలో ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

దుగ్గిరాల: దుగ్గిరాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం నిర్వహించారు. డ్వామా పీడీ పి.శివశంకర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. లెక్కల్లో తేడాలను గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్‌లకు జరిమానా విధించారు. హాజరు కాని వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ ఎ.విజయ బాస్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్ తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి సంచార ఆధార్ శిబిరాలు

దుగ్గిరాల: మండలంలో ఫిబ్రవరి నెలలో 2 నుండి 20 వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు దుగ్గిరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం శవనివారం ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఎంపీడీవోఎ. శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. చిలువూరు, ఈమని, శృంగారపురం, రేవేంద్రపాడు, పెదకొండూరు, దుగ్గిరాల సచివాలయాలలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నక్ష సర్వేను త్వరితగతిన పూర్తిచేయండి

కమిషనర్ అలీమ్ బాషా

మాట్లాడుతున్న కమిషనర్

మంగళగిరి టౌన్: నక్ష సర్వేను అవకతవకలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా ఆదేశించారు. ఎంటీఎంసీ కార్యాలయంలో సచివాలయ అడ్మిన్, వార్డు ఎమినిటీ, ఇంజనీరింగ్ కార్యదర్శులతో శనివారం నక్ష సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే వల్ల భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి రానుందని తెలిపారు. అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలి

తెనాలిటౌన్: కాంప్లెక్స్ ఎరువుల వినియోగం వలన భూమి దెబ్బతిన్నడమేగాక మట్టి నిస్సారమవుతుందని రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ కనబరచాలని ఏడీఏ ఆర్.విజయబాబు సూచించారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో శనివారం జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్‌లో భాగంగా మట్టి నమూనాల సేకరణ నిర్వహించారు. ఏడీఏ ఆర్.విజయబాబు, మండల వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు మాట్లాడారు. జిల్లాలో ఇది వరకే ప్రకృతి వ్యవసాయంలో ఉన్న 80 గ్రామాలకు అదనంగా మరో 76 గ్రామాలు గుర్తింపు పొందినట్లు చెప్పారు. ఎంపికైన గ్రామాల నుంచి 125 మంది రైతులను నమోదు చేసినట్లు వెల్లడించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

అల్‌కరాజ్ X జొకోవిచ్

నేడు ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్

మధ్యాహ్నం గం. 2 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

9 జొకోవిచ్ (సెర్బియా), అల్‌కరాజ్ (స్పెయిన్) మధ్య ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు జరగ్గా... 5 జొకోవిచ్, 4 అల్‌కరాజ్ గెలిచారు.

భారత్ ధనాధన్ 'షో'

● ఇషాన్ కిషన్ 43 బంతుల్లో 10 సిక్స్‌లు, 6 ఫోర్లతో 103
కివీస్‌పై ఆఖరి టి20లో 46 పరుగులతో విజయం ● చెలరేగిన సూర్య, పాండ్యా

తిరువనంతపురం: పొట్టి ప్రపంచకప్‌కు ముందు భారత్ పెద్ద పండగే చేసుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగింది. శనివారం జరిగిన ఐదో టి20లో టీమిండియా 46 పరుగులతో కివీస్‌ను ఓడించింది. 4–1 ఆధిక్యంతో సిరీస్‌ను ముగించింది. మొదట భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు చేసింది. టి20ల్లో భారత్‌కిది మూడో అత్యధిక స్కోరు కావడం విశేషం. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (43 బంతుల్లో 103; 6 ఫోర్లు, 10 సిక్స్‌లు) కెరీర్‌లో తొలి సెంచరీతో చెలరేగాడు. కెప్టెన్ సూర్యకుమార్ (30 బంతుల్లో 63; 4 ఫోర్లు, 6 సిక్స్‌లు), హార్దిక్ పాండ్యా (17 బంతుల్లో 42; 1 ఫోర్, 4 సిక్స్‌లు) కూడా సిక్సర్ల మోత మోగించారు. అనంతరం న్యూజిలాండ్ 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌటైంది. అలెన్ (38 బంతుల్లో 80; 8 ఫోర్లు, 6 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. అర్ష్‌దీప్‌కు 5 వికెట్లు దక్కాయి.

మెరుపు భాగస్వామ్యం...

అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) సిక్స్‌తో ఖాతా తెరిచిన భారత్ తొలి ఓవర్లో మరో 2 ఫోర్లతో 14 పరుగులు సాధించింది. రెండో ఓవర్లోనూ 2 ఫోర్లు, ఓ సిక్స్‌తో 15 పరుగులు పిండుకుంది. సొంత మైదానంలోనూ సామ్సన్ (6) మరో అవకాశాన్ని వృథా చేసుకొని నిరాశపర్చాడు. పవర్‌ప్లేలో భారత్ స్కోరు 54/2. ఆ తర్వాత ఇషాన్ కిషన్ దంచేయడంతో మైదానం హోరెత్తింది. సాంట్నర్ పదో ఓవర్లో సూర్య ఓ సిక్స్ కొడితే స్ట్రయిక్ అందుకున్న కిషన్ 4, 6 కొట్టాడు. దీంతో ఈ ఓవర్లో 20 పరుగులు వచ్చాయి. జట్టు స్కోరు కూడా వంద దాటింది. ఓ వైపు నుంచి ఇషాన్, మరోవైపు నుంచి కెప్టెన్ సూర్యకుమార్ కివీస్ బౌలర్లను నిర్దయగా బాదేశారు. 28 బంతుల్లో ఇషాన్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. తర్వాత ఇష్ సోధి వేసిన 12వ ఓవరైతే ప్రతి బంతి లైన్ అవతలే! మొదటి బంతి వైడ్ అయి **ఊపిరి పీల్చుకుంటే తర్వాతి బంతుల్ని కిషన్ 4, 4, 4, 6, 4, 6లుగా బాదేశాడు. ఈ ఒక్క ఓవర్లోనే 29** పరుగులొచ్చాయి. బౌలర్లు ఎంతమంది మారినా... కిషన్ ధాటి మారనేలేదు. 26 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాక సూర్య నిష్క్రమించాడు. హార్దిక్ పాండ్యా కూడా దూకుడుగా ఆడటంతో 16వ ఓవర్లోనే భారత్ 200 మార్క్ చేరుకుంది. సాంట్నర్ 17వ ఓవర్లో పాండ్యా 6, 2, 4, 1 ధాటిని ప్రదర్శిస్తే మిగిలిన 2 బంతుల్ని సిక్స్‌లు బాదిన కిషన్ 42 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. ఫెర్గూసన్ వేసిన మూడో ఓవర్లో (2 పరుగులు, 1 వికెట్), సాంట్నర్ వేసిన 8వ ఓవర్లో మాత్రమే (5 పరుగులు) భారత్ బౌండరీ రాబట్టలేకపోయింది.

అలెన్ అర్ధ సెంచరీ...

ఆరంభంలోనే సీఫర్ట్ (5) అవుటైనా... అలెన్, రచిన్ రవీంద్ర (17 బంతుల్లో 30; 2 ఫోర్లు, 2 సిక్స్) న్యూజిలాండ్ స్కోరును పరుగెత్తించారు. **రెండో వికెట్‌కు సరిగ్గా 100 పరుగులు జోడించాక అలెన్ దూకుడుకు అక్షర్ అడ్డుకట్ట వేశాడు. తర్వాత అర్ష్‌దీప్, అక్షర్ కట్టుదిట్టమైన బౌలింగ్‌కు 20 పరుగుల వ్యవధిలో ఫిలిప్స్ (7), రచిన్, సాంట్నర్ (0) వికెట్లను కోల్పోవడంతో కివీస్ పనైపోయింది. మిచెల్ (26), ఆఖర్లో ఇష్ సోధి (15 బంతుల్లో 33;** 1 ఫోర్, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడటంతో న్యూజిలాండ్ 200 పైచిలుకు పరుగులు దాటగలిగింది.

తిలక్ వర్మ రెడీ...

టి20 ప్రపంచకప్‌నకు ముందు భారత జట్టుకు శుభవార్త. హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ పూర్తి స్థాయిలో కోలుకున్నాడు. గాయం కారణంగా న్యూజిలాండ్‌తో సిరీస్‌కు దూరమైన తిలక్... బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. అతడు మంగళవారం ముంబైలో టీమిండియాతో కలవనున్నాడు. కివీస్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆకట్టుకోలేకపోయిన సంజు సామ్సన్ స్థానంలో టి20 ప్రపంచకప్‌లో ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ఖాయం కాగా... తిలక్ వర్మ మూడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (బి) ఫెర్గూసన్ 30; సామ్సన్ (సి) జాకబ్స్ (బి) ఫెర్గూసన్ 6; ఇషాన్ కిషన్ (సి) ఫిలిప్స్ (బి) డఫీ 103; సూర్యకుమార్ (స్టంప్డ్) సీఫర్ట్ (బి) సాంట్నర్ 63; పాండ్యా (సి) జాకబ్స్ (బి) జేమీసన్ 42; రింకూ నాటౌట్ 8; దూబే నాటౌట్ 7; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 271.** వికెట్ల పతనం: 1–31, 2–48, 3–185, 4–233, 5–261. బౌలింగ్: డఫీ 4–0–53–1, జేమీసన్ 4–0–59–1, ఫెర్గూసన్ 4–0–41–2, ఇష్ సోధి 3–0–48–0, ఫిలిప్స్ 1–0–10–0, సాంట్నర్ 4–0–60–1.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: సీఫర్ట్ (సి) పాండ్యా **(బి) అర్ష్‌దీప్ 5;** అలెన్ (సి) రింకూ (బి) అక్షర్ **80; రచిన్ (సి) అక్షర్** (బి) అర్ష్‌దీప్ 30; ఫిలిప్స్ **(సి) రింకూ (బి)** అక్షర్ 7; మిచెల్ (బి) అర్ష్‌దీప్ **26; సాంట్నర్** (సి) సూర్య (బి) అర్ష్‌దీప్ 0; **జాకబ్స్ (బి) వరుణ్** 7; జేమీసన్ (బి) అర్ష్‌దీప్ **9; ఇష్ సోధి (సి)** అర్ష్‌దీప్ (బి) రింకూ 33; **ఫెర్గూసన్ (బి)** అక్షర్ 3; డఫీ నాటౌట్ 9; **ఎక్స్‌ట్రాలు 16;** మొత్తం (19.4 ఓవర్లలో **ఆలౌట్) 225 వికెట్ల** పతనం: 1–17, 2–117, **3–131, 4–137,** 5–137, 6–166, 7–179, **8–180, 9–191,** 10–225. బౌలింగ్: అర్ష్‌దీప్ **4–0–51–5,** పాండ్యా 2–0–15–0, బుమ్రా **4–0–58–0,** వరుణ్ 4–0–36–1, అక్షర్ 4–0–33–3, అభిషేక్ 1–0–13–0, రింకూ సింగ్ 0.4–0–7–1.

3 టి20ల్లో భారత్‌కు ఇది మూడో అత్యధిక స్కోరు. గతంలో 297/6 (బంగ్లాదేశ్‌పై), 283/1 (దక్షిణాఫ్రికాపై) సాధించింది.

3 రోహిత్, కోహ్లి తర్వాత అంతర్జాతీయ టి20ల్లో 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న మూడో భారత ఆటగాడిగా సూర్యకుమార్ (3030) నిలిచాడు. ఓవరాల్‌గా ఈ మైలురాయిని దాటిన 12 మందిలో అతి తక్కువ బంతుల్లో (1822) సూర్య ఈ ఘనతను అందుకోవడం విశేషం.

1 అర్ష్‌దీప్ కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన (5/51) నమోదు చేశాడు.

భారత్ X పాకిస్తాన్

● నేడు అండర్-19 ప్రపంచకప్ 'సూపర్ సిక్స్' చివరి మ్యాచ్
● మధ్యాహ్నం గం.1 నుంచి జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

బులావాయో (జింబాబ్వే): అండర్–19 ప్రపంచకప్‌లో యువ భారత జట్టు కీలక సమరానికి సిద్ధమైంది. సెమీఫైనల్లో చోటు దక్కించుకునేందుకు ఆదివారం 'సూపర్ సిక్స్' గ్రూప్–2లో దాయాది పాకిస్తాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటి వరకు ఈ టోర్నమెంట్‌లో ఆడిన అన్నీ మ్యాచ్‌ల్లో గెలిచి అజేయంగా కొనసాగుతున్న ఆయుశ్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు... చిరకాల ప్రత్యర్థిపై కూడా అదే జోరు కొనసాగిస్తూ సెమీఫైనల్‌కు చేరాలని భావిస్తోంది. ఇటీవల ఆసియాకప్ ఫైనల్లో పాకిస్తాన్ చేతిలో పరాజయం పాలైన భారత్ ఆ ఓటమికి బదులు తీర్చుకోవడంతో పాటు... ఆరో సారి వరల్డ్‌కప్ చేజిక్కించుకునే దిశగా మరో ముందడుగు వేయాలని చూస్తోంది. టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో అమెరికాపై ఆ తర్వాత బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌పై విజయాలు సాధించిన యువభారత్... సూపర్ సిక్స్ తొలి మ్యాచ్‌లో జింబాబ్వేపై గెలిచింది. ఇప్పుడు పాక్‌పై కూడా నెగ్గితే గ్రూప్–2 నుంచి నేరుగా సెమీఫైనల్‌కు చేరనుంది. ఓడినా భారత జట్టుకు అవకాశాలు ఉన్నాయి. గ్రూప్‌లో మూడో స్థానంలో ఉన్న పాకిస్తాన్... భారత జట్టుపై భారీ తేడాతో గెలిస్తే తప్ప సెమీస్ చేరడం కష్టమే. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్, ఆయుశ్ మాత్రే, వేదాంత్ త్రివేది, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందుతో భారత జట్టు బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. బౌలింగ్‌లో అంబరీశ్, ఉధవ్ మోహన్, హెనిల్ పటేల్ కీలకం కానున్నారు. మరోవైపు పాకిస్తాన్ జట్టులో ఓపెనర్ సమీర్ మిన్హాస్ ఫుల్‌ఫామ్‌లో ఉన్నాడు. ఆసియాకప్ ఫైనల్లో భారత జట్టుపై భారీ సెంచరీతో మ్యాచ్‌ను లాగేసుకున్న అతడిని త్వరగా పెవిలియన్‌కు పంపాల్సిన అవసరముంది.

హైదరాబాద్ 631 ఆలౌట్

'శత'క్కొట్టిన ప్రజ్ఞయ్ రెడ్డి ● ఛత్తీస్‌గఢ్ రెండో ఇన్నింగ్స్ 100/2

సాక్షి, హైదరాబాద్: బ్యాటర్లు దంచికొట్టడంతో రంజీ ట్రోఫీ చివరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు భారీ స్కోరు చేసింది. గ్రూప్ 'డి'లో భాగంగా సికింద్రాబాద్ జింఖానా మైదానంలో ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఓవర్‌నైట్ స్కోరు 415/4తో మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన హైదరాబాద్ 154 ఓవర్లలో 631 పరుగులకు ఆలౌటైంది. ప్రజ్ఞయ్ రెడ్డి (126; 14 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో కదం తొక్కగా... క్రితం రోజే శతకం పూర్తి చేసుకున్న హిమతేజ (258 బంతుల్లో 171; 18 ఫోర్లు, 1 సిక్స్) డబుల్ సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఛత్తీస్‌గఢ్ శనివారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది.

జ్ఞానేశ్వర్ డబుల్ సెంచరీ

రంజీ ట్రోఫీ గ్రూప్ 'ఎ'లో భాగంగా నాగాలాండ్‌తో సావోమిలో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు భారీ స్కోరు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 267/5తో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జట్టు చివరకు 130 ఓవర్లలో 9 వికెట్లకు 536 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. సీఆర్ జ్ఞానేశ్వర్ (227 నాటౌట్; 21 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ డబుల్ సెంచరీతో కదంతొక్కాడు. శశికాంత్ (138 బంతుల్లో 60; 5 ఫోర్లు), త్రిపురాన విజయ్ (94 బంతుల్లో 58; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అతడికి సహకారం అందించారు. అనంతరం నాగాలాండ్ శనివారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లలో 4 వికెట్లకు 85 పరుగులు చేసింది.

ఢిల్లీ గెలిస్తే 'ఎలిమినేటర్'కు అర్హత

● నేడు యూపీతో ఆఖరి లీగ్ మ్యాచ్
● రా. 7.30 నుంచి 'స్టార్‌స్పోర్ట్స్', 'జియో హాట్‌స్టార్'లలో ప్రత్యక్ష ప్రసారం

వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఓడిపోవడం ఢిల్లీ క్యాపిటల్స్ అవకాశాల్ని మెరుగుపరిచాయి. టోర్నీలో మూడు సార్లు రన్నరప్‌గా నిలిచిన క్యాపిటల్స్‌కే 'ఎలిమినేటర్' చాన్స్ ఉంది. నేడు యూపీ వారియర్స్‌తో జరిగే చివరి లీగ్ పోరులో ఢిల్లీ గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో పనిలేకుండా నేరుగా గుజరాత్ జెయింట్స్‌తో ఎలిమినేటర్ ఆడే అర్హత సాధిస్తుంది. అయితే ఓడినా ముందంజ వేసేందుకు స్వల్ప అవకాశం ఉంది. పాయింట్ల పట్టికలో ముంబై, ఢిల్లీకి ప్రస్తుతం సమానంగా 6 పాయింట్లు ఉన్నాయి. అయితే ముంబైకంటే ఢిల్లీ రన్‌రేట్ చాలా తక్కువగా ఉంది. రన్‌రేట్ మైనస్‌లో ఉంది. అయితే నెట్ రన్‌రేట్‌ను మెరుగుపరుచుకుంటే ఢిల్లీ ముందుకెళుతుంది. షఫాలీ, లిజెల్లీ, లారా వోల్వార్డ్‌లతో కూడిన టాపార్డర్ ధాటిగా పరుగులు చక్కబెడితే యూపీపై భారీస్కోరును సునాయాసంగానే సాధించవచ్చు. కెప్టెన్ జెమీమా, మరిజాన్, నికీ ప్రసాద్‌లు కూడా ధనాధన్ ఆట ఆడేయగలరు. బౌలింగ్‌లో షినెల్ హెన్రీ, మరిజాన్, నందిని, శ్రీచరణిలు ఢిల్లీ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మరోవైపు అట్టడుగున ఉన్న యూపీ కేవలం రెండే మ్యాచ్‌ల్లో గెలిచింది.

టి20 వరల్డ్‌కప్‌నకు కమిన్స్ దూరం

మెల్‌బోర్న్: టి20 ప్రపంచకప్‌నకు ముందు ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా స్టార్ పేసర్ పాట్ కమిన్స్ వరల్డ్‌కప్‌నకు దూరమయ్యాడు. వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్న కమిన్స్ పూర్తి స్థాయిలో కోలుకోకపోవడంతో... అతడి స్థానంలో బెన్ డ్వార్షుయ్‌ను ఎంపిక చేశారు.

ఫైనల్లో దేవిక

బ్యాంకాక్: థాయ్‌లాండ్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత రైజింగ్ స్టార్ దేవిక సిహాగ్ సంచలన ప్రదర్శన కొనసాగిస్తోంది. క్వార్టర్స్‌లో టాప్ సీడ్ సుపనిడ కటెథోంగ్ (థాయ్‌లాండ్)ను చిత్తు చేసిన దేవిక... సెమీస్‌లోనూ అదే జోరు కొనసాగిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో అన్‌సీడెడ్ దేవిక 22–20, 21–13తో ఐదో సీడ్ హువాంగ్ యు (చైనీస్ తైపీ)పై గెలుపొందింది. తొలి గేమ్‌లో ఒక దశలో 15–10తో వెనుకబడిపోయినప్పటికీ ఏమాత్రం ఒత్తిడికి గురికాని 20 ఏళ్ల దేవిక వరుస పాయింట్లతో విజయం సాధించింది. ఆదివారం జరగనున్న తుదిపోరులో ప్రపంచ 63వ ర్యాంకర్ గోహ్ జిన్ వెయ్ (మలేసియా)తో దేవిక తలపడనుంది.

పాకిస్తాన్‌దే సిరీస్

రెండో టి20లోనూ ఆస్ట్రేలియా ఓటమి

లాహోర్: ఐసీసీ టి20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు పాకిస్తాన్ జట్టు ఆస్ట్రేలియాపై సిరీస్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన రెండో పోరులో పాకిస్తాన్ 90 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. మొదట పాకిస్తాన్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 198 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సల్మాన్ ఆగా (76; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), ఉస్మాన్ ఖాన్ (53; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం ఆస్ట్రేలియా 15.4 ఓవర్లలో 108 పరుగులకు ఆలౌటైంది. కామెరాన్ గ్రీన్ (20 బంతుల్లో 35; 1 ఫోర్, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... మిగిలినవాళ్లు ప్రభావం చూపలేక పోయారు. అబ్రార్ అహ్మద్, షాదాబ్ ఖాన్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

'ఆస్ట్రేలియన్' చాంప్ రిబాకినా

తొలి సారి టైటిల్ సాధించిన కజకిస్తాన్ ప్లేయర్

ఫైనల్లో నంబర్‌వన్ సబలెంకాపై విజయం ● రిబాకినా కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ టైటిల్ ఎలెనా రిబాకినా సొంతమైంది. వరల్డ్ నంబర్‌వన్ సబలెంకాతో మూడు సెట్‌ల పాటు సాగిన తుది పోరులో ఈ కజకిస్తాన్ స్టార్ పైచేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఒక దశలో 0–3తో వెనుకబడిన రిబాకినా... పట్టుదలతో పోరాడి విజయాన్ని అందుకోవడం విశేషం.

మెల్‌బోర్న్: మూడేళ్ల క్రితం...2023 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్...ఎలెనా రిబాకినాతో జరిగిన ఫైనల్లో అరైనా సబలెంకా 4–6, 6–3, 6–4తో విజయం సాధించి టైటిల్ సొంతం చేసుకుంది. 2026లో అదే టోర్నీ, అదే వేదికపై ఫైనల్ పోరు...ఈ సారి ఫలితం 'రివర్స్' అయింది. రిబాకినా (కజకిస్తాన్) నాటి మ్యాచ్‌కు ప్రతీకారం తీర్చుకుంటూ చాంపియన్‌గా నిలిచింది. 6–4, 4–6, 6–4తో సబలెంకా (బెలారస్)ను ఓడించి ట్రోఫీని తన ఖాతాలో వేసుకుంది. 2 గంటల 18 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌ను ఐదో సీడ్ రిబాకినా పదునైన ఏస్‌తో ముగించింది. విజేతగా నిలిచిన రిబాకినాకు 4.15 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 38 కోట్లు), రన్నరప్ సబలెంకాకు 2.15 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 20 కోట్లు) ప్రైజ్‌మనీగా లభించాయి.

"నా ఆనందాన్ని ప్రదర్శించేందుకు మాటలు రావడం లేదు. ఒక యుద్ధంలో గెలిచినంత గర్వంగా ఉంది. చివరి పాయింట్‌కు ముందు బయట నేను ప్రశాంతంగా కనిపించినా లోపల గుండె అమిత వేగంతో కొట్టుకుంటోంది. దీనిని ముగించేందుకు ఇంతకంటే సరైన సమయం రాదనిపించింది. మూడేళ్ల క్రితం దక్కిన ఓటమికి ఇప్పుడు సాంత్వన లభించినట్లుంది. ఇలాంటి ఫలితం దక్కడం చాలా సంతోషంగా అనిపిస్తోంది. సీజన్ మొత్తానికి కావాల్సిన ఆత్మవిశ్వాసం దక్కింది'

- ఎలెనా రిబాకినా

హోరాహోరీ పోరు...

2022లో వింబుల్డన్ నెగ్గిన తర్వాత మరే గ్రాండ్‌స్లామ్ టోర్నీలోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబర్చని రిబాకినా ఈ సారి టైటిల్ వేటలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. తొలి సెట్‌లో తొలి గేమ్‌ను రిబాకినా బ్రేక్ చేసి 2–0తో ముందంజ వేసిన తర్వాత ఇద్దరూ తమ సర్వీస్‌లు నిలబెట్టుకుంటూ వచ్చారు. అయితే పదో గేమ్‌ను నిలబెట్టుకున్న కజక్ ప్లేయర్ సెట్‌ను సొంతం చేసుకుంది. రెండో సెట్‌లో సబలెంకా కోలుకుంది. 5–4తో ఆధిక్యంలోకి వెళ్లిన ఆమె పదో గేమ్‌ను బ్రేక్ చేసి సెట్‌ను తన ఖాతాలో వేసుకుంది. మూడో గేమ్‌లో కూడా ఆరంభంలో బెలారస్ ప్లేయర్ పూర్తి ఆధిక్యం కనబరుస్తూ 3–0తో దూసుకుపోయింది. అయితే ఈ దశలో రిబాకినా ఒక్కసారిగా చెలరేగింది. వరుసగా ఐదు గేమ్‌లు గెలుచుకొని 5–3తో పైచేయి సాధించింది. తర్వాతి గేమ్‌లో సబలెంకా తన సర్వీస్‌ను నిలబెట్టుకున్నా...ఆ తర్వాత రిబాకినా సత్తా చాటి సెట్‌ను, మ్యాచ్‌ను సొంతం చేసుకొని ఆనందం ప్రదర్శించింది. రిబాకినా 6 ఏస్‌లు కొట్టగా, సబలెంకా 5 ఏస్‌లు సంధించింది. 2019లో నవోమీ ఒసాకా తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ముగ్గురు టాప్–10 ప్లేయర్లను ఓడించి టైటిల్ సాధించిన తొలి క్రీడాకారిణిగా రిబాకినా నిలిచింది. ఫైనల్‌కు ముందు ఆమె స్వియాటెక్, పెగులాలపై గెలుపొందింది.

రష్యానుంచి వలస వెళ్లి...

2025లో ప్రతిష్టాత్మక డబ్ల్యూటీఏ ఫైనల్స్ టైటిల్ గెలిచిన రిబాకినా అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. ఈ ఫైనల్లో సబలెంకాపైనే విజయం సాధించి మహిళల క్రీడా చరిత్రలో అత్యధిక ప్రైజ్‌మనీ (సుమారు రూ. 48 కోట్లు) అందుకున్న ప్లేయర్‌గా ఆమె ఘనత సాధించింది. గత 21 మ్యాచుల్లో రిబాకినా 20 గెలుచుకుంది. అద్భుతమైన సర్వీస్, బలమైన గ్రౌండ్‌స్ట్రోక్‌లతో ఆమె దూసుకుపోతోంది. గత ఏడాది రిబాకినా ఏకంగా 516 ఏస్‌లు బాదడం విశేషం. రష్యాలో పుట్టిన 27 ఏళ్ల రిబాకినా జూనియర్ స్థాయిలో ఆ దేశానికి ప్రాతినిధ్యం వహించింది. చిన్నారిగా ఉన్నప్పుడు జిమ్నాస్టిక్స్, ఐస్ స్కేటింగ్ వైపు మొగ్గు చూపినా... ఆ తర్వాత రిబాకినా టెన్నిస్ వైపు మళ్లింది. జూనియర్ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా మూడో స్థానాన్ని కూడా అందుకుంది. 19 ఏళ్ల వయసులో కెరీర్‌లో ఎదుగుతున్న సమయంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే పొరుగున ఉన్న కజకిస్తాన్ దేశపు టెన్నిస్ సంఘం చేయూతనిచ్చేందుకు సిద్ధమైంది. అయితే జాతీయత మార్చుకొని తమ దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరగా రిబాకినా అందుకు సిద్ధమై దేశం మారింది. కొత్త దేశం తరపున 2018లో యూఎస్ ఓపెన్ క్వాలిఫయింగ్స్ ఆడినా మెయిన్ డ్రాకు అర్హత సాధించలేదు. అయితే ఆ తర్వాత తన చక్కటి ఆటతీరుతో రిబాకినా గుర్తింపు తెచ్చుకుంది. 2019లో డబ్ల్యూటీఏ న్యూకమర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుతో ఆమెకు తొలిసారి సీనియర్ సర్క్యూట్‌లో గుర్తింపు లభించడం కెరీర్‌లో మేలిమలుపు. 2022లో వింబుల్డన్‌ను గెలుచుకోవడంతో రిబాకినా కెరీర్ అత్యుత్తమ దశకు చేరింది. ప్రస్తుతం ఐదో ర్యాంక్‌లో ఉన్న రిబాకినా సోమవారం ప్రకటించే కొత్త డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి చేరుతుంది.

2 రిబాకినాకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2022లో ఆమె వింబుల్డన్ గెలుచుకుంది.

12 రిబాకినా కెరీర్‌లో ఇది 12వ డబ్ల్యూటీఏ టైటిల్. ఇందులో 2025 డబ్ల్యూటీఏ ఫైనల్స్ టైటిల్ కూడా ఉంది.

2 గత దశాబ్ద కాలంలో వోజ్నియాకి తర్వాత వరుసగా డబ్ల్యూటీఏ ఫైనల్స్, ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన రెండో క్రీడాకారిణి రిబాకినా.

Tenth Class English Model Paper

SSC MODEL PAPER – II

English (Third Language)

Time : 3.15 hours Max. Marks : 100

Instructions:

1. The question paper has 37 questions in three sections (A, B and C)
2. Answer all the questions on a separate answer book supplied to you.
3. 15 minutes of time is allotted exclusively for reading the question paper and 3 hours for writing the answers.
4. Answer all the questions of SECTION - B(Grammar and Vocabulary) in the same order at one place in your answer book.

SECTION - A : READING COMPREHENSION

(Questions 1- 5) : ***Read the following passage carefully.***

LOMOV : It's cold... I'm trembling all over, just as if I'd got an examination before me. The great thing is, I must have my mind made up. If I give myself time to think, to hesitate, to talk a lot, to look for an ideal, or for real love, then I'll never get married. Brr... It's cold! Natalya Stepanovna is an excellent housekeeper, not bad-looking, well-educated. What more do I want? But I'm getting a noise in my ears from excitement. [Drinks] And it's impossible for me not to marry. In the first place, I'm already 35 — a critical age, so to speak. In the second place, I ought to lead a quiet and regular life. I suffer from palpitations, I'm excitable and always getting awfully upset; at this very moment my lips are trembling, and there's a twitch in my right eyebrow. But the very worst of all is the way I sleep. **(The Proposal)**

Now, answer the following questions

1. Why is Lomov trembling all over ?

2. What does Lomov think will happen if he hesitates or looks for real love ?

3. What is Lomov's main concern about waiting too long to get married ?
A) He will lose interest in marriage.
B) He will never get married.
C) He will find a better partner.

4. What age does Lomov consider to be critical for marriage ?
A) 25 B) 30 C) 35

5. Which symptom does Lomov not mention experiencing due to his excitement ?
A) Headache B) Twitch in his eyebrow
C) Trembling lips

(Questions 6-10): ***Read the following stanza carefully.***

He should be snarling around houses At the jungle's edge,
Baring his white fangs, his claws,
Terrorising the village
! But he's locked in a concrete cell, His strength behind bars,
Stalking the length of his cage, Ignoring visitors.
He hears the last voice at night, **(A Tiger in the Zoo)**

Now, answer the following questions

6. Who is he' in the stanza?

7. Where should he be snarling ?

8. How did he terrorise the villagers?
A) With his fangs
B) with hi bright eyes
C) With his roar

9. What is the last voice mentioned in the poem ?
A) visitor's voice
B) the animal's sound
C) the patrolling cars

10. Where was he according to the stanza ?
A) in aconcrete cell B) in the forest C) in the house

(Questions 11-15): Read the following passage carefully.

AUSABLE did not fit any description of a secret agent Fowler had ever read. Following him down the musty corridor of the gloomy French hotel where Ausable had a room, Fowler felt let down. It was a small room, on the sixth and top floor, and scarcely a setting for a romantic adventure.

Ausable was, for one thing, fat. Very fat. And then there was his accent. Though he spoke French and German passably, he had never altogether lost the American accent he had brought to Paris from Boston twenty years ago. **(The Midnight visitor)**

Choose the appropriate answer from the Options given: **5×1 = 5 M**

6. Where was the Ausable's room ?
A) seventh floor of a French hotel
B) the sixth and top floor of a French Hotel
C) the fifth and top floor of a French Hotel

7. Why was Fowler disappointed by Ausable when he met him ?
A) Because Ausable didn't have the personality of a spy.
B) Because he lived in a small room
C) Because he had never altogether lost the American accent.

8. How did the atmosphere of the French Hotel influence Fowler's mood ?
A) The atmosphere added to Fowler's feeling of disappointment.
B) The atmosphere added to Fowler's feeling of happiness.
C) The atmosphere added to Fowler's feeling of sadness.

9. How was the atmosphere of the French Hotel ?
A) gloomy, musty and small
B) gloomy and big
C) full of greenery

10. How many years ago did Ausable go to Paris ?
A) twenty years ago B) twenty five years ago
C) twenty three years ago

(Questions 16) : Study the bar graph



Now, answer the following.

i. What does the bar chart convey?
ii. What is the age group of the people in survey?
iii. The percentage of children who listen to music on TV is………
iv. What all means are the least preferred to listen to music?
a) Mobile phone, tablet and computer.
b) TV, Computer and vinyl
c) Vinyl, TV and CD
v. Choose the correct statement from the passage.
a) Mobile phone is the third best choice to listen to music.
b) MP3 played is the most preferred means of listening to music.
Tablet is the third most preferred choice of listening to music

(Question 17): ***Read the following passage carefully.***

Once upon a time, there lived a rich merchant in a village, by the name of Jeevandhara. He was the owner of a big business. The village, in which he lived was situated near a river. Once, due to heavy rains, the river was flooded. The whole village got submerged in neck-deep-water. The crops, houses and factories in the village were damaged and hundreds of people and cattle perished in the flood. Due to this flood, the merchant had to suffer heavy losses in the business. He decided to leave the village and try his luck in a new place. He planned to earn a lot of money and then come back to his native village to restart his business.

Now, arrange the following jumbled sentences into a meaningful order. **5 × 1 = 5 M**

a) There were heavy rains and the village was flooded.
b) He planned to earn a lot of money and come back.
c) There lived a merchant who owned a business in the village of Jeevandhara.
d) The village was submerged and a lot of people and cattle died.
e) The merchant suffered huge loses and wanted to leave the village.

SECTION — B
GRAMMAR & VOCABULARY

Note: Answer all the questions of Section - B in the same order at one place in your answer book.

18. Combine the following sentences using `who' **2 M**
The Indian Cricket team is going to meet the President. They won the world cup.

19. Change the following sentence into `passive voice' **2 M**

Continued on next page..

Bharathi collected the funds for needy people.

20. Change the following into Reported Speech. 2 M
Lomov said, "I am getting a noise in my ears from excitement."

21. Fill in the blanks with suitable preposition given in brackets. **2 × 1= 2 M**
i) Lencho is an ox .... man. (with, Of, in)
ii) He borrowed a pen ______ his friend. (by, of, from)

22. Edit the following passage. **4 × 1 = 4 M**
Mandela said that courage mean (a) not the absence of fear but the triumph over it. On the day of his inauguration, he were (b) filled with hope for his country. He believed that no one is born hating (c) another person. People must learn to love, because love comes nature (d) to the human heart.
a) .... b) ....
c) .... d) ....

23. Fill in the blanks with suitable articles. **2 × 1 = 2 M**
1. He wants to become ______ engineer in the future
2. My brother met ______ honest policeman yesterday.

24. Change the following into Repeated action in the past using 'would/used to'
i) During holidays, I always went to the seaside. **2 × 1 = 2 M**
ii) When I was a child, I liked peanuts.

25. Rewrite the sentences into a single sentence using Noun-modifiers. **2 × 1 = 2 M**
i) I received a birthday gift from my uncle. It was interesting and exciting.
ii) She planted a tree. It was young and delicate.

26. Give a suitable advice for the situation given below. **2 × 1 = 2 M**
Your sister never arranges her books properly. Advise her to keep her study table neat.

27. Read the following paragraph and write the synonyms of the underlined words, choosing the words given in the box. **4 × 1 = 4 M**

shut, too, choice, went on, as

Mij and I <u>remained</u> (a) in London for nearly a month. He would play for hours with a <u>selection</u> (b) of toys, ping-pong balls, marbles, rubber fruit, and a terrapin <u>shell</u> (c) that I had brought back from his <u>native</u> (d) marshes.

28. Read the following paragraph and write the antonyms of the underlined words. **4 × 1 = 4 M**
Let me put it more <u>clearly</u> (a), since no one will <u>believe</u> (b) that a thirteen-year-old girl is <u>completely</u> (c) alone in the world. And I'm not. I have <u>loving</u> (d) parents and a sixteen- year-old sister.

29. Fill the blanks with the right form of words given in the brackets. **2 × 1 = 2 M**
On the day of .... , (a) Tindugurdtion, indugurd/, indugurdted), I was overwhelmed with a .... (b) Tsensitive, sensib/e, sense) of history.

30. Complete the words with correct Prefixes and Suffixes given in the brackets. **2 × 1 = 2 M**
i) I am .... aware of the facts in this document. **(un, in)**
ii) The night was a sorrow .... **(ful, fully)** one.

31. Find the wrongly spelt word and write the correct spelling. **2 × 1 = 2 M**
i) vanish, mouldar, furnace, baker ....
ii) martial, rejiment, valour, licence ....

32. Read the following dictionary entry of the word given below. **2 × 1 = 2 M**

Hesitate: /'hszItelIt/ Verb Meanings: 1. To pause before doing something. 2. To feel unsure or unwilling. Antonym: Proceed Other Forms: Hesitation (noun), Hesitant (adj) Sentence: The pilot did not hesitate when he saw the black aeroplane.

Now, answer the following questions using the information above.
i) What is the noun form of "hesitate"?
ii) Give its antonym.

33. Use the following expressions in sentences of your own. **2 × 1 = 2 M**
i) Phrasal verb : make up for
Ans. ....
ii) Idiomatic expression : caught my eye
Ans. ....

34. Match the following. **4 × ½ = 2 M**

Part - A		Part - B
i) Sink	( )	a) move swiftly
ii) Descend	( )	b) go down below the surface
iii) Fit	( )	c) move downwards
iv) Float	( )	d) move near the surface

ANSWERS

1. Lomov is trembling because he is very nervous and excited about getting married.
2. He thinks that if he hesitates or looks for real love he will never get married.
3. B) He will never get married
4. B) 35
5. A) Headache
6. The tiger.
7. Around houses at the jungles edge.
8. A) with his fangs.
9. C) the patrolling cars.
10. A) in a concrete cell.
11. B) the sixth and top floor of a French hotel
12. A) because Ausable did not have the personality of a spy.
13. A) the atmosphere added to flowers feeling of disapointment.
14. A) gloomy, musty and small
15. A) 20 years ago
16. i. Share of 8 –15 year olds in GB using different devices to listen to music.
ii. 8 to 15 year olds
iii. 19%
iv. c) Vinyl, TV and CD
v. c) Tablet is the third most preferred choice.
17. c a d e b
18. The Indian cricket who won the world cup is going to meet the president.
19. The funds for needy people were collected by Bharathi.
20. Lomov said that he was getting a noise in his ears from excitement.
21. i) of ii) from
22. a) meant; b) he was; c) to hate; d) naturally
23. i) an; ii) an
24. i) During holidays I always used to go to the sea side
ii) When I was a child I used to like peanuts .
25. i) I received an interesting and exciting gift from my uncle.
ii) She planted a young and delicate tree.
26. You should keep your study table neat.
27. a) went on; b) choice; c) shut; d) as now
28. a) unclearly; b) disbelieve; c) partly; d) hateful
29. a) inauguration;
b) sense
30. i) Unaware
ii) sorrowful
31. i) moulder
ii) regiment
32. i) Hesitation
ii) proceed
33. i) She worked extra hours to make up for the lost time
ii) This painting caught my eye. so I bought it immediately.
Note: Any relevant sentence may be given credit.
34. b, c, a, d

C. Bhagya Sekhar Reddy
SA, English
Govt. High School
Chandragiri, Tirupati Dt

Daily Quiz

1. When the sun __, the flowers ___.
A) rises / bloom
B) rises / will bloom
C) will rise / bloom
D) rose / had bloomed

2. By the time I ___ my homework, it __ time for dinner.
A) finish / is
B) finished / was
C) had finished / was
D) finish / will be

3. If it ___ tomorrow, we ___ the game.
A) rains / will cancel
B) rains / cancel
C) will rain / cancel
D) rained / would cancel

4. The company ___ its new product next month, and it __ a huge success.
A) launches / will be
B) will launch / is
C) launches / is
D) will launch / will be

5. When she ___ the news, she ____ happy.
A) heard / was
B) hears / is
C) will hear / will be
D) had heard / was

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పెళ్ళిచూపులు

వధువు కావలెను

CNB/రీసెంట్‌గా రిటైర్డ్ గవర్నమెంట్ Bank, Manager, (Pensioner)కి విడో Family Pension వచ్చే వ్యక్తి కావలెను, age: 41-50 Details Ph: 9849072372 [HA-801312]

SC హిందూ మాల/ B.Tech, NIT, MBA/ C. Govt. సూపరిన్‌టెండ్/ ONGC/ 1,60,000/- PM/6' ఎత్తు/32 సం.ల. అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9908222406 [HA-15813]

గౌడ/కట్నప్రసక్తి లేదు/M.Tech, IIT/C. Govt. సైంటిస్ట్/DRDO 90,000/- PM/5'11"/29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9550166072 [HA-15813]

క్రిస్టియన్ మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ M.Tech/C.Govt Sr. ఆడిటర్/AG ఆఫీస్/ 70,000/-PM/5'11ఎత్తు/30 సం.ల. వరునికి వధువు కావలెను. ఫోన్: 6305007091 [HA-15813]

కుల ప్రసక్తి లేదు/ 2వ పెళ్ళి/ M.Tech/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/రైల్వే/ 85,000/- PM/5'11" ఎత్తు/35 సం.ల. పిల్లలు లేని అందమైన వరుడుకి వధువు కావలెను. ఫోన్: 6305007091 [HA-15815]

38సం.గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు కుల ప్రసక్తి లేదు నో డౌరి ఫోన్: 8008440189, 6301943220 [HA-15815]

SC మాల & క్రిస్టియన్/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/C. Govt. Bank Manager/ Bank of Baroda/80,000/- PM/5'8" ఎత్తు/ సం. వరునికి వధువు కావలెను. ఫోన్: 9676995093 [HA-15815]

వడ్డెర/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/C. Govt. Asst. ఇంజినీర్/జెన్ కో/ 90,000/- PM/5'10"/ 29సం. వరునికి వధువు కావలెను. ఫోన్: 8341650195 [HA-15815]

ఆర్యవైశ్య/28,5'8" B.Tech/Software Job (100 Cr బిజినెస్ Own Company Proposal) గల అందమైన వరునికి, సాంప్రదాయ కులప్రసక్తి లేని డిగ్రీ చదివిన అందమైన వధువు కావలెను. 8341742398 (డైరెక్ట్) [H-821112]

హిందూ Age 34, 5'7", హైదరాబాద్ లో బిజినెస్ చేసే, కట్నం ఆశించని, అందమైన వరునికి, 1వ, పిల్లలు లేని 2వ మంచి సంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను ✆ 93928 18189 [B-755620]

★★

కమ్మ, చౌదరి 45 Y, MA బిజినెస్ 35000/- PM, 5'7" సెటిల్ గల వరునికి ఏ బాదరబందీ లేని కమ్మ వధువు కావలెను. చదువు నిమిత్తం నో బ్రోకర్స్. సంప్ర: 96761 96915 [G-779320]

కుల పట్టింపు లేదు. డైరెక్ట్ 5'5"/కాపు /50yrs/ MA, M.Sc, LL.B / నెలకు, 40 వేల ఆదాయము కలిగి సుమారు రూ. 50 లక్షల స్థిరాస్తి గల వ్యక్తికి ద్వితీయ వివాహానికి మంచిమనసున్న వధువు కావలెను. సెల్: 8919549274 [HA-1285373]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Business, BE, MS, 27, 6' 1", Very Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6', Engineer, 300 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 28, 5' 7", Business Analyst, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 25, 5' 8", SWE, 27 L P/A, Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5' 5", Doctor, 20 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia Citizen, Graduate, 27, 5' 8", Manager, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, MBA (ISB), 32, 5' 11", Manager, 36 L P/A, Hyd, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 29, 6', Engineer, 400 K, H1, 20 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 29, 5' 10", Doctor, 70 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MBA, 35, 5' 8", Hyderabad, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MSc, MBA, PhD, 27, 5' 4", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 28, 5' 6", Software Engineer, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి Business, BBA, MS, 29, 5' 4", 40 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE (IIT), 28, 5' 3", 53 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

వరుడు కావలెను



రెడ్డి/2వ మ్యారేజ్/కుల, ఆస్తి పట్టింపు లేదు/30Y/ డిగ్రీ/బిజినెస్ & స్థిర ఆస్తి గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) 1st & 2nd అన్ని వయస్సుల వారికి సంబంధాలు మా వద్దన కలవు. ఫోన్: 9063623252. [HA-801312]

రెడ్డి/2వ మ్యారేజ్/కుల, ఆస్థి పట్టింపు లేదు/Age:40Y/ Q:డిగ్రీ/Govt Job మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) అన్ని వయస్సుల వారికి 1వ 2వ, సంబంధాలు మా వద్దన కలవు. ఫోన్: 9030062353 [HA-801312]

36yrs విడోవర్ కుల ప్రసక్తి లేదు. మంచి ఉద్యోగం కలిగి పిల్లలు లేని వెల్ సెటిల్డ్ అందమైన వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి Ph: 7416071259 [H-783687]

రెండో పెళ్ళి/విడో/55Y/ గుంటూరు/ లెక్చరర్/ సొంత ఇల్లు(రెంట్స్), Well సెటిల్డ్ పిల్లలు లేని బాధర బంధీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును) ఫోన్: 8519803423 [HA-801312]

క్రిస్టియన్ మాల/B.Tech, NIT/M.Tech/C.Govt జోనల్ ఆఫీసర్/సిగ్నల్ Dept/ రైల్వే/ 80,000/- PM, 5'5" ఎత్తు/26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9908222406 [HA-15813]

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యాట్రిమోని

The Ultimate Reddy's [VIPS & ELITE Matches]
Pro : G.P.R - 9966808059, 9059189869
- రెడ్డీస్ ప్రత్యేకం -

వధువు కావలెను

రెడ్డి/1994 / 5'11" / MS Engg / USA / 200Crs / 10 Lakhs per Month గల వరుడుకు తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1995/ 6 feet/Md Internal Medicine/ 100Crs/ Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1994 /6feet/ M.Tech/ 400 Crs/ Own Colleges గల వరుడుకి తగిన వదువు కావలెను. 9059189869.

రెడ్డి/1995 / 5'11" / MBH LLB/ 100 Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1993 / 5'8"/ IAS/50 Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1991/ 6 feet/ ISB MBA/ 500Crs/ Own Software Company గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1999 / 6 feet/ Ms Engee / 500Crs / Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1994 / 5'11" / MBA IIM/ Salary 80 Lakh's/ 30 Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన అందమైన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/డైవర్సీ: 1993 / 6 feet / MSC/ 50Cr/ Software Job/Salary 40 Lakhs గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1998 / 5'10"/ M.Tech/50 Crs/ Software Job/68 Lakhs Per Month గల వరుడుకి 1వ 2వ వధువు కావలెను. 9059189869.

వరుడు కావలెను

రెడ్డి/1997 / 5'4" / MBBS / 300 Crs / Own Business గల వధువుకి Business/ IAS/ Doctors వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1997 / 5'8" / MD Radiology / 50Crs ప్రాపర్టీ గల వధువుకి Doctor's or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/2000/ 5'5"/ MD General Medicine /50Crs ప్రాపర్టీ గల వధువుకి Doctors or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/2002 / 5'8" / BA, LLB / 200 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Business గల వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1998/5'6" / B.Tech/ 100 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Job or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1998 / 5'8" / MBA/50Crs ప్రాపర్టీ గల వధువుకు Job or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1995 / 5'6" / B.ARCH/ 50 Crs ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1997 /5'5"/ M.S Engg in USA/50Crs ప్రపర్టీ గల వధువుకు తగిన India or USAలో వున్న వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/డైవర్సీ: 1990 /MBA/ 5'4" / 30 Crs Own Startup Company గల వధువుకి 1వ 2వ వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/డైవర్సీ/ 1997 / 5'3" / MD General Medicine/40 Crs ప్రాపర్టీ గల వధువుకి 1వ 2వ వరుడు కావలెను. 9059189869.

[D-000]

SC హిందూ మాదిగ/B.Tech/Govt. Asst ఇంజినీర్/మిషన్ భగీరథ/62,000/- PM, 5'4" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6305007091 [HA-15813]

కుల పట్టింపు లేదు/21Y&22Y&24Y&25Y&26Y& 27Y&28Y& 29Y&30Y&31Y&33Y&34Y&36Y&37Y &39Y&40Y&41Y&42Y&43Y&45Y&47Y&48Y&49Y &50Y/"మా సేవ" (Since: 1998) ఫోన్: 9291503949 [HA-15909]

కమ్మ /50Y / విడో /Govt Job/ AEO/ Own Farm House/ 30 Acres & rents / 18 Lac income / కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. సంప్రదించండి Ph: 6304494883 [H-821229]

వైశ్య /50Y / విడో సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ /Own Function Hall/ 72 acres Land/ 20 Lac income కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి వరుడు కావలెను. CNB Ph: 9030505826 [H-821229]

FC / విడో /Fair/ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయి /Own House రెంట్స్ గల వధువుకి వరుడు కావలెను. Ph: 9502169643 [H-821229]

రెడ్డి /విడో /Govt Rtd Bank పెన్షనర్/ సొంత అపార్ట్‌మెంట్/ 30 ఎకరాల పొలం Own గ్రానైట్ బిజినెస్ /5L/-PM పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. కుల ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7732054195 [H-821229]

ఆస్తి కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. 50/విడో/5'4"/సొంత ఇల్లు / Govt టీచర్/ 80K/-PM/ 10 ఎకరాల కొబ్బరి తోట/పిల్లలు లేరు. కులప్రసక్తి లేదు. 7331146405 [H-821229]

వేదికలు

రెడ్డి/ NRI 26,28,30,32,35 సం.ల గవర్నమెంట్, ప్రైవేట్, బిజినెస్, SW, వధువులు మరియు వరుల పెళ్ళి సంబంధాలకు సంప్ర. 7893253814 [HA-801312]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివా హవేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యా సాధ్యాలు, వధూవరుల వివరాల ను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

పింఛన్లలో 'కోత'లా..?

- ఇంటి పన్ను, ఆస్తి పన్ను బకాయి పేరిట కోతలు
- ఇదేం చోద్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

కలవచర్లలో పంచాయతీ పన్ను బకాయి వసూలు చేసి, పింఛను లబ్ధిదారుకు అందిస్తున్న రశీదు

రాజానగరం: బోడి గుండుకు... మోకాలికి ముడి వేయడమంటే ఇదేనేమో..!! చంద్రబాబు సర్కారు వ్యవహరిస్తున్న తీరు అదే రీతిలో ఉంది. సర్కారు సాయం కోసం ఎదురు చూసే అభాగ్యులను కూడా చంద్రబాబు ప్రభుత్వం వదలడం లేదు. ఆస్తి పన్ను బకాయిల పేరిట ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల నగదులో కోత పెడుతున్నారు. లబ్ధిదారులకు పింఛను సొమ్ము పూర్తిగా అందజేయకుండా పన్ను బకాయి మినహాయించుకుని మిగిలిన మొత్తం వారి చేతుల్లో పెడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కలవచర్ల గ్రామంలో శనివారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో ఇంటి పన్ను బకాయిలున్న వారికి సిబ్బంది పూర్తి పింఛను చెల్లించ లేదు. దీనిపై లబ్ధిదారులు, స్థానికులు ప్రశ్నించడంతో పై అధికారులు చెప్పిన విధంగా తాము చేస్తున్నామని సిబ్బంది చెప్పారు. మరోవైపు గ్రామంలో ఒకచోట కూర్చుని లబ్ధిదారులను తమ వద్దకు రప్పించుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పన్ను కడితేనే పింఛను ఇస్తామన్నారు

ఇంటి పన్ను, కుళాయి పన్ను కడితేనే పింఛను ఇవ్వాలని ఆదేశాలు ఉన్నాయని సిబ్బంది చెప్పారు. తమ డ్యూటీ తాము చేస్తున్నామని పింఛన్లు ఇచ్చిన వారు చెబుతున్నారు. నా దగ్గర ఇంటి పన్ను బకాయి పేరుతో రూ.270 మినహాయించి మిగిలిన పింఛను అందించారు.

– పి.దుర్గారావు, కలవచర్ల

రేషన్ డీలర్ల ఎంపిక ఆపండి

- డీలర్ల ఎంపిక ప్రక్రియపై హైకోర్టు ధర్మాసనం కీలక తీర్పు
- కొత్త మార్గదర్శకాలు వచ్చే వరకు డీలర్ల ఎంపిక వద్దంటూ ఆదేశాలిచ్చినా అమలు చేయకపోవడంపై ఆక్షేపణ
- హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే ఎంపిక చేపట్టాలని ఆదేశం

సాక్షి, అమరావతి: రేషన్ దుకాణాల డీలర్ల ఎంపిక విషయంలో హైకోర్టు ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. డీలర్ల ఎంపిక నిమిత్తం నిర్వహిస్తున్న ఇంటర్వ్యూకు రాత పరీక్షతో సమానంగా 50 మార్కులను నిర్ణయించడాన్ని తప్పుపట్టింది. కొత్త మార్గదర్శకాలు జారీ చేసేంత వరకు డీలర్ల ఎంపికను ఖరారు చేయవద్దంటూ గతంలోనే ఆదేశాలిచ్చినా ప్రభుత్వం అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. ఇంటర్వ్యూలో 50 మార్కులను నిర్ధేశిస్తూ 2011లో జారీ చేసిన జీవో-4ను హైకోర్టు కొట్టేసినప్పటికీ ప్రభుత్వం 50 మార్కులతోనే ఎంపిక ప్రక్రియను కొనసాగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే అవుతుందని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా జరిగిన డీలర్ల ఎంపిక ప్రక్రియ మొత్తం చట్టరీత్యా చెల్లదని తేల్చిచెప్పింది. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా మార్కులను నిర్ణయించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుత కేసులో పిటిషన్‌ను కొట్టేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్టు ధర్మాసనం తెలిపింది. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా కొత్తగా ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం శుక్రవారం కీలక తీర్పునిచ్చింది.

50 శాతం మార్కులపై పిటిషన్

విజయనగరం జిల్లా సాలూరులోని షాపు నంబర్-15కు రేషన్ డీలర్ నియామకం కోసం 2012 ఫిబ్రవరి 9న పార్వతీపురం ఆర్డీవో నోటిఫికేషన్ జారీ చేశారు. 50 మార్కుల రాత పరీక్ష, 50 మార్కుల ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కోట నాగమణి అనే మహిళ 2012 ఫిబ్రవరి 26న జరిగిన రాతపరీక్షకు హాజరై 50కి 50 మార్కులు సాధించారు. అయితే.. ఇంటర్వ్యూలో అర్హత సాధించలేదు. దీంతో నాగమణి రేషన్ డీలర్ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇంటర్వ్యూకు 50 మార్కులను నిర్ధేశిస్తూ 2011లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 4ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి ఈ పిటిషన్‌ను కొట్టేశారు. దీనిని సవాల్ చేస్తూ నాగమణి ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. దీనిని విచారించిన ధర్మాసనం తీర్పునిస్తూ.. సాధారణ పరిస్థితుల్లో అయితే పిటిషనర్ నాగమణి ఓసారి అవకాశం తీసుకున్న తర్వాత ఎంపిక ప్రక్రియను సవాల్ చేయలేరంది. అయితే, ఇంటర్వ్యూకు 50 మార్కుల విషయంలో కొత్త మార్గదర్శకాలు జారీ చేయాలని గతంలోనే హైకోర్టు ఆదేశించినా.. జీవో-4ను కొట్టేసినా అధికారులు డీలర్ల ఎంపిక ప్రక్రియ విషయంలో ముందుకెళ్లారని ఆక్షేపించింది. ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే అవుతుందని తెలిపింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా జరిగిన ఈ మొత్తం ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని తేల్చి చెప్పింది. కాబట్టి నాగమణి పిటిషన్‌ను కొట్టేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్టు తెలిపింది. కొత్తగా ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

అమలులోకి ఈ-పంట స్వీయ నమోదు

- ఇకపై రైతులు యాప్ ద్వారా తమ పంట వివరాలను నమోదు చేయొచ్చు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ వెల్లడి

సాక్షి, అమరావతి: ఇక నుంచి రైతులు కూడా తాము సాగు చేసిన పంట వివరాలను సొంతంగా ఈ-పంటలో నమోదు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఇందుకోసం ఈ-పంట యాప్‌లో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారులు, మార్క్‌ఫెడ్ మేనేజర్లతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సేవా కేంద్రం సహాయకుల ద్వారా ఈ-పంట నమోదు జరుగుతోందన్నారు. అలాగే రైతులు సొంతంగా నమోదు చేసుకునే అవకాశం కూడా తెచ్చామని చెప్పారు. యాప్ ద్వారా ఈ-పంట నమోదు ప్రక్రియను ట్రాకింగ్ చేసుకోవచ్చన్నారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆధార్ నంబర్ ద్వారా యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఎంపిన్‌ను సెట్ చేసుకోవాలన్నారు. రైతు ఆధార్ నంబర్ ఆధారంగా వెబ్‌ల్యాండ్, ఆర్‌వోఆర్‌తో అనుసంధానమైన అన్ని భూకమతాలు యాప్‌లో కనిపిస్తాయని చెప్పారు. ఈ-పంట నమోదు సమయంలో రైతు పొలంలో నిల్చొని ఫొటో తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ సమాచారం సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకుడి ధ్రువీకరణ కోసం వెళ్తుందని చెప్పారు. పంట నమోదు స్థితిగతులపై రైతులకు ఎప్పటికప్పుడు మెసేజ్‌ల ద్వారా సమాచారం చేరుతుందన్నారు. ఈ యాప్ ద్వారా ఆర్ఎస్‌కే సహాయకుడు నమోదు చేసిన పంట వివరాలను పరిశీలించుకోవడంతో పాటు వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే ఫిర్యాదు కూడా చేసుకోవచ్చన్నారు. అనంతరం గుంటూరు జిల్లా పెదకాకాని రైతు సేవా కేంద్రంలో ఈ-పంట స్వీయ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు.

ఎమ్మార్పీఎస్ నేత దారుణ హత్య

- కర్నూలు జిల్లాలో ట్రాక్టర్‌తో ఢీకొట్టి రాడ్లతో విచక్షణారహితంగా దాడిచేసిన దుండగులు

కర్నూలు (సెంట్రల్)/తుగ్గలి : ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి నాయకుడు టీఎం రమేష్ (47) దారుణ హత్యకు గురయ్యారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొందిమడుగులలో శుక్రవారం సా.5.30 గంటల ప్రాంతంలో వాకింగ్‌కి వెళ్లినప్పుడు దుండగులు ఆయనపై దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయనను కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉ.8 గంటల ప్రాంతంలో మరణించారు. రమేష్ హత్యతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, దళిత, గిరిజన సంఘాల నేతలు తీవ్రస్థాయిలో భగ్గుమన్నారు. మృతదేహంతో కలెక్టరేట్‌ను ముట్టడించారు.

మాటువేసి విచక్షణారహితంగా దాడి..

ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న టీఎం రమేష్ దళితుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. దీంతో అనతి కాలంలోనే ఆయన ఎమ్మార్పీఎస్‌లో రాష్ట్రస్థాయి నాయకుడు అయ్యారు. ఈ నేపథ్యంలో.. ఇటీవల గ్రామంలో రెండు కులాలకు సంబంధించిన ఓ పంచాయితీలో బీసీ కులానికి చెందిన వ్యక్తికి అండగా నిలిచినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆగ్రహించిన మరో కులం వారే మాటువేసి రమేష్ ను హత్యచేసినట్లు అనుమానిస్తున్నారు. మృతుడు రోజూ సాయంత్రం నుసుసరాళ్ల రోడ్డుకు వాకింగ్‌కు వెళ్తారని పసిగట్టారు. ఆయన శుక్రవారం యథావిధిగా వాకింగ్‌కు వెళ్లి వస్తుండగా మొదట ట్రాక్టర్‌తో గుద్దారు. తరువాత 15-20 మంది దుండగులు రాడ్లు, కొడవళ్లతో విచక్షణరహితంగా దాడిచేశారు. రమేష్ చనిపోయాడని భావించి వెళ్లిపోయారు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే డోన్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడ నుంచి కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా శనివారం ఉదయం మరణించారు. దవడ భాగం దెబ్బతినడంతో ఆపరేషన్ కోసం తీసుకెళ్లగా చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.

భగ్గుమన్న దళిత, గిరిజన సంఘాలు..

టీఎం రమేష్ హత్యతో భార్య రాణి, ఇతర కుటుంబ సభ్యులతోపాటు దళిత, గిరిజన సంఘాలు అతని మృతదేహంతో కలెక్టరేట్‌ను ముట్టడించారు. రమేష్‌ను చంపిన హంతకులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉ.10 నుంచి 12 గంటల వరకు మృతదేహంతో కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య ప్రోద్బలంతోనే రమేష్ హత్య జరిగిందని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో దళితులపై హత్యలు, దాడులు పెరిగిపోయాయని, కలెక్టర్, ఎస్పీ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, ఎస్పీ తరపున కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాదు, కలెక్టర్ తరపున కలెక్టరేట్ ఏఓ శివరాముడు వచ్చి ధర్నాను విరమించాలని.. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిని తిరస్కరించి ముట్టడిని మరింత ఉధృతం చేయగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి పంపించారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు మాత్రం మధ్యాహ్నం రెండు గంటల వరకు నిరసనను కొనసాగించారు. అయినా కలెక్టర్ రాకపోవడంతో కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. అనంతరం, వీరి నిరసనను విరమించేందుకు డీఆర్వో సి.వెంకటనారాయణమ్మ అక్కడికి రాగా.. రమేష్ కుటుంబ సభ్యులకు రూ.5 కోట్ల పరిహారం ఇవ్వాలని.. దళిత, గిరిజన సంఘాల్లోని నాయకులకు ప్రభుత్వమే ఎస్కార్ట్ ఏర్పాటుచేయాలని కోరారు.

హత్యకు ఉపయోగించిన ట్రాక్టర్ (ఇన్‌సెట్లో) హతుడు రమేష్ (ఫైల్)

11 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసు..

రమేష్ హత్య కేసుకు సంబంధించి మొత్తం 11 మందిపై కేసు నమోదుచేసినట్లు పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య శనివారం తెలిపారు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన లాలు, సుభాన్‌తో పాటు మరో తొమ్మిదిమందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఇక పోస్టుమార్టం అనంతరం రమేష్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా డీఎస్పీ ఆధ్వర్యంలో గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటైంది.

పింఛన్ల పంపిణీ వద్ద తోపులాట..
వృద్ధురాలు బలి

- అటకెక్కిన ఇంటికే పింఛన్ పంపిణీ
- చిత్తూరు జిల్లా పాలసముద్రంలో ఘటన

పాలసముద్రం: చంద్రబాబు ప్రభుత్వ పింఛన్ పంపిణీ విధానం ఓ వృద్ధురాలి ఉసురు తీసింది. ఇంటికే పింఛన్ అందిస్తామని ప్రకటించినా ఆచరణలో అటకెక్కించారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఒకే చోట పింఛన్లు పంపిణీకి చేయడంతో జరిగిన తోపులాటలో నలిగిపోయిన వృద్ధురాలు పింఛన్ అందుకోకుండానే ప్రాణాలు విడిచింది. ఈ హృదయ విధారకమైన ఘటన చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలంలో శనివారం జరిగింది.

ఎంత ఘోరం

చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం క్రిష్ణజమ్మాపురం ఎస్టీ కాలనీకి చెందిన శాంతమ్మ పింఛను తీసుకునేందుకు శనివారం ఉదయం7 గంటలకే స్థానిక బస్‌స్టేషన్ వద్దకు వచ్చింది. కాసేపటికి మిగిలిన లబ్ధిదారులు చేరారు.10 గంటలైనా పింఛను ఇవ్వడానికి ఎవరూ రాలేదు. 10 గంటల తర్వాత అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు పింఛన్ ఇవ్వడానికి వచ్చారు. దీంతో అందరూ ఒకే సారి లేచి క్యూ కట్టడంతో తోపులాట జరిగింది. దీనికి తోడు ఉదయం నుంచి నిరీక్షించడంతో శాంతమ్మ పూర్తిగా నీరసించి పోయింది. అదే సమయంలో పింఛను ఇవ్వడానికి రెండుసార్లు కళ్లు స్కాన్ చేశారు. అది అప్‌లోడ్ కాలేదు. బయోమెట్రిక్‌లో వేలిముద్ర పెట్టగానే తల తిరిగి కిందపడి మృతి చెందింది. పింఛను సొమ్ము కూడా తీసుకోలేదు.దీంతో అక్కడ ఉన్న వారంతా నిశ్చేష్టులయ్యారు. అయ్యో ఎంత ఘోరం జరిగిపోయిందని వాపోయారు. ఇంటి వద్ద పింఛన్ ఇచ్చి ఉంటే శాంతమ్మ మృతి చెందేది కాదని కుటుంబ సభ్యులు తెలిపారు.

సాల్మన్ హత్యపై సీబీఐ దర్యాప్తు జరిపించండి

- హైకోర్టును ఆశ్రయించిన సాల్మన్ భార్య కుమారి
- ఈ కేసులో నిందితులపై కాకుండా మరణించిన నా భర్తపై కేసు పెట్టారు
- సీసీటీవీ పుటేజీని భద్రపరిచేలా ఆదేశించాలని వినతి

సాక్షి, అమరావతి : పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మంద సాల్మన్ దారుణ హత్యపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఆయన భార్య కుమారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జనవరి 11 నుంచి 13వ వరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లోని సీసీ కెమెరాల పుటేజీని భద్రపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును అభ్యర్థించారు. సాల్మన్ హత్య కేసులో పోలీసులు పక్షపాతంతో, అన్యాయంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కుమారి తన పిటిషన్‌లో ఆవేదన వెలిబుచ్చారు. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తును సీబీఐ లేదా స్వతంత్ర సంస్థకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నిందితులపై కేసు పెట్టాల్సిన పోలీసులు హత్యకు గురైన తన భర్త సాల్మన్‌పై కేసు నమోదు చేశారని వివరించారు. కుమ్మక్కు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగానికి పాల్పడిన పోలీసులపై కూడా దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ వ్యాజ్యంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, పల్నాడు ఎస్పీ, సీబీఐ డైరెక్టర్, మాచవరం పోలీసులను ప్రతివాదులుగా పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

- కల్తీ మద్యం తాగడం వల్లే చనిపోయాడంటున్న స్నేహితులు
- బార్‌లో చనిపోయిన యువకుడి శవాన్ని బయటకు లాగిపడేసిన సిబ్బంది

టాస్క్‌ఫోర్స్: కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఓ యువకుడు బార్‌లో అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. కల్తీ మద్యం తాగడం వల్లే ప్రాణాలు పోగొట్టుకున్నట్లు తోటి స్నేహితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరగడంతో బరితెగించిన బార్ సిబ్బంది యువకుడి మృతదేహాన్ని బయటకు లాగేసినట్లు విశ్వసనీయ సమాచారం. మచిలీపట్నంలోని గొడుగుపేటకు చెందిన కాసాని మహేష్ శుక్రవారం రాజుపేటలోని ఓ రెస్టారెంట్ అండ్ బార్‌కు వెళ్లి స్నేహితులతో కలిసి మద్యం తాగుతూ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చనిపోయాడని గుర్తించిన సిబ్బంది జనసేనపార్టీకి చెందిన బార్ యజమానికి సమాచారం అందించారు. అతడి ఆదేశాల మేరకు మహేష్ మృతదేహాన్ని సిబ్బంది బార్ బయటకు లాక్కెళ్లి పడేశారు. మృతిచెందిన మహేష్ టీడీపీ సీనియర్ నాయకుడి తమ్ముడి కొడుకు కావడంతో బార్ యజమాని (జనసేన నాయకుడు) వారితో ఉన్న పరిచయం మేరకు కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి మృతదేహాన్ని వారికి అప్పగించి చేతులు దులుపుకొన్నాడు. అయితే మహేష్ బార్‌లో చనిపోయినట్టు తెలుసుకున్న బంధువులు జనసేన నాయకుడిని గట్టిగా నిలదీయగా వారితో బేరసారాలు ఆడి బతిమలాడుకున్నట్లు తెలుస్తోంది.

మహేష్ (ఫైల్)

బాబును వదలని 'స్కిల్'

స్కిల్‌స్కామ్ కేసులో ఈడీ దూకుడు ● సీఐడీ సిట్ కేసును ఇటీవల అడ్డగోలుగా క్లోజ్ చేసిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం

- కానీ దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ
- విశాఖలోని ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో అనుబంధ చార్జిషీట్ దాఖలు
- బాబు సన్నిహితుల డిజైన్ టెక్ కంపెనీకి చెందిన మరో రూ.23.54 కోట్ల ఆస్తులు జప్తు

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: చంద్రబాబు సూత్రధారి, కుట్రదారు, లబ్ధిదారుగా సాగించిన స్కిల్ స్కామ్ కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి కొరఢా ఝుళిపించింది. సీఎం చంద్రబాబు ఇటీవల ఈ కేసును సీఐడీతో 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్' అంటూ కోర్టులో మూసివేయించుకున్నారు. అయితే, కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ మాత్రం ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని తేల్చి చెప్పింది. షెల్ కంపెనీల ద్వారా నిధులు అక్రమంగా తరలించారని వివరిస్తూ ఈడీ మరో అనుబంధ చార్జిషీట్ (సప్లిమెంటరీ ప్రాసిక్యూషన్ కంప్లెయింట్)ను విశాఖలోని ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) ప్రత్యేక కోర్టులో బుధవారం దాఖలు చేసింది. దీనిని కోర్టు అదే రోజు విచారణకు స్వీకరించినట్లు ఈడీ వెల్లడించింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న చంద్రబాబు సన్నిహితులకు చెందిన డిజైన్ టెక్ కంపెనీకి చెందిన మరో రూ.23.54 కోట్ల ఆస్తులను జప్తు చేసింది. స్కిల్ స్కామ్ కేసులో సీఐడీ దర్యాప్తును చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా మూసివేసిన నేపథ్యంలో.. ఈ కేసులో ఈడీ దర్యాప్తు వేగవంతం చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ స్కామ్‌కు పాల్పడిన తీరును ఈడీ సమగ్రంగా వివరించింది.

ED
5,398 posts
Follow
Posts Replies Highlights Media
ED @dir_ed · 1h
ED, Hyderabad Zonal Office has filed a Supplementary Prosecution Complaint against M/s Designtech Systems Private Limited (DTSPL), Vikas Khanvelkar, Suman Bose, Mukul Chandra Agarwal, Suresh Goyal & others under PMLA, 2002, in the case of cheating and diversion of funds in Andhra Show more
PRESS RELEASE

స్కిల్ స్కామ్ కేసులో అదనపు చార్జిషీట్ దాఖలు చేసినట్టు ఈడీ ప్రకటన

షెల్ కంపెనీల ముసుగులో నిధులు కొల్లగొట్టారు

2014–19 మధ్య అప్పటి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ప్రాజెక్టు ముసుగులో నిధులు కొల్లగొట్టి, షెల్ కంపెనీల ద్వారా నిధులు అక్రమంగా తరలించారని ఈడీ నిర్ధారించింది. ఈ మేరకు విశాఖపట్నంలోని సీబీఐ న్యాయస్థానంలో ఈ నెల 28న అదనపు చార్జ్‌షీట్ దాఖలు చేసినట్టు శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. 2014–19 మధ్య జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీకి తెలియకుండానే ఆ కంపెనీ ముసుగులో ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. సీమెన్స్ కంపెనీ 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూరుస్తాయని ఒప్పందం చేసుకున్నారు. కానీ సీమెన్స్ కంపెనీ ఒక్క రూపాయి వెచ్చించకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వబ నిధులు విడుదల చేసి డిజైన్‌టెక్ కంపెనీ, ఇతర కంపెనీల ద్వారా అక్రమంగా తరలించారని సీఐడీ నిగ్గు తేల్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ 1)గా అప్పటి, ప్రస్తుత సీఎం చంద్రబాబుతో పాటు ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. సీఐడీ సిట్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగానే ఈడీ కూడా కేసు నమోదు చేసింది. ప్రభుత్వ నిధులను షెల్ కంపెనీల ద్వారా అక్రమంగా సింగపూర్‌కు తరలించినట్టు దర్యాప్తులో గుర్తించింది. చంద్రబాబుకు సన్నిహితులు, ఆ కుంభకోణంతో ప్రమేయం ఉన్న షెల్ కంపెనీల ప్రతినిధులు సౌమ్యాద్రి శేఖర్ బోస్ అలియాస్ సుమన్ బోస్ (సీమెన్స్ కంపెనీ మాజీ ఎండీ), వికాస్ ఖన్విల్కర్ (డిజైన్ టెక్ కంపెనీ ఎండీ), ముకుల్‌చంద్ర అగర్వాల్ (స్కిల్లర్ కంపెనీ ప్రతినిధి), సురేశ్ గోయల్ (చార్టెడ్ అకౌంటెంట్)లను అరెస్టు చేసింది. డిజైన్ టెక్‌కు చెందిన రూ.31.20 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఈడీ 2023 మే నెలలో జప్తు చేసింది. కాగా ఈ స్కామ్ దర్యాప్తులో మరిన్ని ఆధారాలను గుర్తించింది. డిజైన్‌టెక్ సంస్థకు చెందిన మరో రూ.23.54 కోట్ల విలువైన స్థిరాస్తులను జప్తు చేసింది. దీంతో ఈ కేసులో ఈడీ ఇప్పటివరకు రూ.54.74 కోట్ల స్థిర, చరాస్తులను జప్తు చేసినట్టైంది. స్కిల్ స్కామ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని కూడా ఈడీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. అంటే చంద్రబాబు ప్రభుత్వం ఈ కేసును అడ్డగోలుగా మూసివేసినప్పటికీ, ఈడీ మాత్రం స్కిల్ స్కామ్ కేసు దర్యాప్తు కొనసాగుతోందని విస్పష్టంగా ప్రకటించింది.

ఏపీలో అడ్డగోలుగా కేసు క్లోజ్... చంద్రబాబు ఒత్తిడితో సీఐడీ నిర్వాకం

2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తనపై ఉన్న అవినీతి కేసులను మూసివేసే కుట్రకు చంద్రబాబు తెరతీశారు. ఆ బాధ్యతను తన ఆస్థాన న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాకు అప్పగించారు. అప్పటి, ప్రస్తుత డీజీపీలు ద్వారకా తిరుమలరావు, హరీశ్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో పాటు యావత్ పోలీసు, న్యాయ శాఖలను లూథ్రా గుప్పెట్లో పెట్టారు. చంద్రబాబుపై ఉన్న కేసుల్లో చార్జ్‌షీట్లను అటకెక్కించారు. న్యాయస్థానాల్లో విచారణకు సహాయ నిరాకరణ చేశారు. అధికారులను బెదిరించి, లొంగదీసుకుని కేసులు మూసివేయించుకుంటున్నారు. స్కిల్ కేసులో కూడా టీడీపీ ప్రధాన కార్యాలయం స్క్రిప్ట్‌ను సీఐడీ వల్లిస్తూ ఆధారాలు లేవంటూ 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్'గా ముద్రవేసింది. 'ఆ కేసును ఇక క్లోజ్ చేయాలని భావిస్తున్నాం.. మీ అభిప్రాయాన్ని వారం రోజుల్లో చెప్పండి' అని అప్పటి ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ బంగార్రాజుకు సీఐడీ నోటీసులిచ్చింది. ఆ కేసు నమోదు చేసిన సమయంలో తాను ఎండీగా లేనని, తనకు సంబంధం లేదని ఆయన చెప్పారు. వాస్తవానికి సీమెన్స్ ప్రాజెక్టు ముసుగులో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని ఆనాడు సీఐడీకి ఫిర్యాదు చేసింది అప్పటి ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్‌గా ఉన్న కె. అజయ్ రెడ్డి. ఆ కేసును మూసివేయాలని భావిస్తే.. నోటీసులు జారీ చేయాల్సింది అజయ్ రెడ్డికి. కానీ సీఐడీ అధికారులు అప్పటి ఎండీ బంగార్రాజుకు నోటీసులు జారీ చేయడం గమనార్హం. ఫిర్యాదుదారుడినైన తనకు తెలియకుండా స్కిల్ స్కామ్ కేసు మూసివేతను సవాల్ చేస్తూ అజయ్ రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయినా సరే సీఐడీ అభిప్రాయంతో విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఏకీభవిస్తూ స్కిల్ స్కామ్ కేసును మూసివేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు అజయ్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు. కాగా, మరోవైపు ఈడీ మాత్రం ఈ కేసులో దర్యాప్తును ముమ్మరం చేయడం... తాజాగా అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేయడం ఈ కేసులో దర్యాప్తు కొనసాగించడం ఎంత ప్రాధాన్యమో తేటతెల్లం చేస్తోంది. దీంతో చంద్రబాబు ముఠా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

అవినీతిని నిర్ధారించిన కాగ్

రాజ్యాంగబద్ధ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కూడా చంద్రబాబు హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నిర్ధారించింది. ఆ ప్రాజెక్టులో రూ.355 కోట్ల మేర ఖజానాకు గండి పడిందని నిగ్గు తేల్చింది.

బాబు అవినీతి స్కిల్ ఇదీ..

2014లో అధికారంలోకి రాగానే ప్రజాధనాన్ని కొల్లగొట్టటాన్నే చంద్రబాబు లక్ష్యంగా చేసుకున్నారు. జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీకి తెలియకుండానే ఆ కంపెనీ పేరుతో ప్రాజెక్టుతో కనికట్టు చేశారు. భారత్‌లో ఆ కంపెనీ ఎండీగా ఉన్న సుమన్ బోస్, డిజైన్‌టెక్ ఎంపీ వికాస్ వినాయక్ ఖన్విల్కర్ సహకారంతో చంద్రబాబు అక్రమాలకు తెర తీశారు. అడ్డగోలుగా నిధులు కొల్లగొట్టడానికి కేబినెట్ ఆమోదం కూడా లేకుండానే చంద్రబాబు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)ను ఏర్పాటు చేశారు. అనంతరం ఏపీఎస్ఎస్‌డీసీతో సీమెన్స్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకున్నట్టు మభ్యపెట్టారు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఇతర అంశాలకు సంబంధించిన ఇన్వాయిస్‌లు, ప్రాథమిక నివేదిక ప్రకారం ఈ ప్రాజెక్టు విలువ రూ.370 కోట్లు మాత్రమే. చంద్రబాబు దీన్ని అమాంతం రూ.3,300 కోట్లకు పెంచేశారు. ప్రభుత్వం పది శాతం నిధులు సమకూరిస్తే సీమెన్స్ 90 శాతం పెట్టుబడి పెట్టేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు 2015 జూన్ 30న ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాజెక్టు వ్యయంగా చెప్పుకున్న రూ.3,300 కోట్లలో కనీసం ఒక్క రూపాయి విలువైన ఆర్థిక సహకారంగానీ వస్తు సహాయాన్ని గానీ సీమెన్స్ అందించలేదు. అయినా, అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు, ఆర్థిక శాఖ కార్యదర్శి పీవీ రమేశ్, ప్రత్యేక కార్యదర్శి సునీత అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వం తన వాటా కింద జీఎస్టీ కలిపి డిజైన్‌టెక్ కంపెనీకి రూ.371 కోట్లు విడుదల చేశారు. ఈ కుంభకోణానికి రాచబాట పరుస్తూ మొత్తం 13 నోట్ ఫైళ్లలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు సంతకాలు చేశారు. డిజైన్‌టెక్‌కు చెల్లించిన రూ.371 కోట్లలో సాఫ్ట్‌వేర్ కొనుగోలు కోసం రూ.56 కోట్లు చెల్లించారు. మిగతా రూ.315 కోట్లను షెల్ కంపెనీల ద్వారా బోగస్ ఇన్వాయిస్‌లు సమర్పించి వివిధ దశల్లో అక్రమంగా తరలించారు. ప్రతి దశలోనూ షెల్ కంపెనీల సృష్టికర్తలు, దళారుల కమీషన్లు పోనూ చంద్రబాబుకు రూ.241 కోట్లు చేర్చినట్లు సీఐడీ నిర్ధారించింది. 2018లో కేంద్ర జీఎస్టీ అధికారులు పుణెలోని పలు షెల్ కంపెనీల్లో సోదాలు చేసి భారీగా నకిలీ ఇన్వాయిస్‌లను గుర్తించడంతో ఈ కుంభకోణం బయటపడింది. కేంద్ర జీఎస్టీ అధికారులు సమాచారం ఇచ్చినా అప్పటి టీడీపీ ప్రభుత్వంలో ఏసీబీ అధికారులు విచారణ చేయకుండా చంద్రబాబు అడ్డుకున్నారు. 2019లో పుణెకి చెందిన ఓ సామాజిక కార్యకర్త ఈ కుంభకోణం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడంతో చంద్రబాబు అవినీతి వెలుగులోకి వచ్చింది. సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టి ఆధారాలతో సహా నిగ్గు తేలింది. ఆ విధంగా కొల్లగొట్టిన నిధుల్లో రూ.77.37 కోట్లు హైదరాబాద్‌లోని టీడీపీ బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు కూడా దర్యాప్తులో వెల్లడైంది. చంద్రబాబు అవినీతి నెట్‌వర్క్‌ను సీఐడీ అధికారులు పక్కా ఆధారాలతో ఛేదించారు. ఈ కేసులో చంద్రబాబును ఏ–1గా పేర్కొంటూ చార్జ్‌షీట్ నమోదు చేసింది. ఐపీసీ సెక్షన్లు 120(బి), 166, 167, 418, 420, 465, 468, 471, 477(ఏ), 409, 201, 109 రెడ్‌విత్ 34, 37తోపాటు అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 13(2) రెడ్ విత్ 13(1) (సి), (డి) కింద అభియోగాలు నమోదు చేసి 2023, సెప్టెంబరు 9న చంద్రబాబును అరెస్టు చేసింది. సీఐడీ అధికారుల రిమాండ్ నివేదికతో ఏకీభవించిన ఏసీబీ న్యాయస్థానం చంద్రబాబుకు రిమాండ్ విధించింది. ఆయన రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అనంతరం ఆరోగ్య సమస్యలు సాకు చూపడంతో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంతేగానీ చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని చెప్పలేదు. కానీ, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దర్యాప్తు నిలుపుదల చేసి.. విచారణకు సహరించకుండా, అడ్డగోలుగా కేసును క్లోజ్ చేశారు.

విజ్ఞాన్ బాల మహోత్సవ్ ప్రారంభం


మాట్లాడుతున్న భవ్య వట్టికూటి

చేబ్రోలు: పోటీల్లో గెలుపోటములు ముఖ్యం కాదని, పాల్గొనడం ద్వారా పొందే అనుభవం, నేర్చుకునే నైపుణ్యాలే అసలైన సంపదని విశాఖపట్నంలోని ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి (ఐఆర్ఎంఎస్) అన్నారు. గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ వర్సిటీలో చిన్నారుల కోసం నిర్వహిస్తోన్న రెండో ఎడిషన్ రాష్ట్ర స్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. భవ్య మాట్లాడుతూ.. విద్యార్థులు కలలు కని, వాటిని కష్టపడి, పట్టుదలతో సాధించాలని సూచించారు. విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. ప్రతి ఆట ఒక పాఠమేనని, గెలుపును ఆనందంగా స్వీకరించి, ఓటమిని ఒక విలువైన పాఠంగా భావించాలన్నారు. విజ్ఞాన్ సీఈవో డాక్టర్ కూరపాటి మేఘన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఈ అనుభవాలను మధుర జ్ఞాపకాలుగా మలుచుకోవాలని, ఇతర పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి, వారిని స్నేహితులుగా మార్చుకోవాలన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 50కు పైగా ఈవెంట్లు–క్రీడలు, కళలు, సాహిత్యం, సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ కేవీ కృష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, డీన్లు పాల్గొన్నారు.

ఆగని పెద్ద పులి దాడులు

ఇటికిలకోట సమీపంలో రెండు గేదె దూడలు హతం

పోలవరం రూరల్: అడవిలోకి వెళ్లిపోయిందనుకున్న పెద్ద పులి తిరిగి ఏలూరు జిల్లా పోలవరం మండలంలోని ఇటికిలకోట గ్రామ సమీపంలో గేదె దూడలను చంపేసింది. శనివారం గ్రామానికి చెందిన మడకం కనకమ్మ గేదె దూడలు మృతి చెందినట్లు గ్రామస్తులకు చెప్పగా, వారు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అటవీ శాఖ రేంజ్ అధికారి ఎస్‌కే వలీ సిబ్బందితో కలసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి పెద్దపులి సంచరించినట్లు ధ్రువీకరించారు. అక్కడి నుంచి పట్టిసీమ ఎత్తిపోతల పవర్ హౌస్ వెనుక వరకు వచ్చినట్లుగా పులి అడుగులను గుర్తించారు. శుక్రవారం రాత్రి పోలవరం మండలంలో పులి సంచరించినట్లు అనుమానిస్తున్నారు. దీంతో పులి జాడను గుర్తించేందుకు 20 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్‌కే వలీ తెలిపారు. పాదముద్రలను బట్టి పులి గోదావరి నది దాటి సీతానగరం వైపు వెళ్లినట్లు భావిస్తున్నామని చెప్పారు. పోలవరం పరిసర ప్రాంతాల్లో పశువుల పాకల వద్ద రాత్రి పూట వెలుతురు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు సూచించారు. ఇటికిలకోట, వింజరం, పట్టిసీమ, పోలవరం, బంగారంపేట ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

'ఆర్టీఈ' ద్వారా ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలు

సాక్షి, అమరావతి: వచ్చే విద్యా సంవత్సరం (2026–27)లో ఉచిత, నిర్బంధ విద్య హక్కు చట్టం–2009 (ఆర్టీఈ) కింద ప్రభుత్వం ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అడ్మిషన్లు చేపడుతోంది. ఈ చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ స్కూళ్లల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లను నిరుపేదలకు కేటాయించాలి. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

హిందుస్థాన్ షిప్‌యార్డ్ సీఎండీగా వెంకటేశ్వర్లు

సాక్షి, విశాఖపట్నం: హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా కెప్టెన్ గంటి వెంకటేశ్వర్లు (రిటైర్డ్) శనివారం బాధ్యతలు స్వీకరించారు. హేమంత్ ఖత్రి రిటైర్ అయిన తర్వాత కమొడర్ గిరిదీప్ సింగ్ (రిటైర్డ్) సీఎండీగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన జనవరి 31న రిటైర్ అయ్యారు. ప్రస్తుతం షిప్ బిల్డింగ్ డైరెక్టర్‌గా ఉన్న కెప్టెన్ గంటి వెంకటేశ్వర్లుకు సీఎండీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

తిరుమల లడ్డూపై ఆగని దుష్ప్రచారం

మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి: తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని సీబీఐ సిట్ తుది చార్జిషీట్‌లో ఎక్కడా పేర్కొనకపోయినా, కేసు బ్రీఫ్ నోట్‌ని పట్టుకుని మంత్రి లోకేశ్ సహా కూటమి నాయకులు ఇంకా తప్పుడు ప్రచారం చేస్తూ హిందువుల మనోభావాలతో ఆడుకుంటున్నారని మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిట్ చార్జిషీట్‌లో పొందుపరిచిన ల్యాబ్ రిపోర్టులు కూడా జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడానికి ఆధారాల్లేవని స్పష్టంచేసినా వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు.

మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట గిరిజన సంఘాల ఐక్యవేదిక రిలే నిరాహార దీక్ష

కలెక్టరేట్ ఎదుట గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న నాయకులు

నెల్లూరు రూరల్: నెల్లూరు నగర కొత్త మేయర్ ఎన్నికకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నెల్లూరు కలెక్టరేట్ ఎదుట అంబేడ్కర్ గిరిజన సంఘాల మహా కూటమి నాయకులు బాపట్ల వెంకటపతి, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా చైర్మన్ బీఎల్ శేఖర్, గిరిజన నేత పోట్లూరి జయవర్ధన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తోందని, నాయకుల స్వార్థ రాజకీయాల కోసం నెల్లూరు గత మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దింపేశారని, గిరిజన పీఠంపై బీసీ నేతను ఇన్‌చార్జి మేయర్‌గా పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మేయర్ స్థానాన్ని గిరిజనులకు దక్కకుండా కుట్ర జరుగుతోందని విమర్శించారు. గిరిజనులకు కేటాయించిన మేయర్ పదవిని ఇతర కులాలు ఎలా అనుభవిస్తాయని నిలదీశారు. ఈ ప్రభుత్వం గిరిజనులను పట్టించుకోవడం లేదన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

ఫీజులు కట్టకపోతే కాలేజీకి రావద్దు

హుకుం జారీ చేసిన ఎన్ఎస్ఆర్ఐఈటీ యాజమాన్యం

ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులను కాలేజీ బయటే ఉంచిన యాజమాన్యం (ఫైల్)

తగరపువలస: ఫీజులు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని విశాఖ జిల్లా భీమిలి మండలం దాకమర్రిలోని నడింపల్లి సత్యనారాయణరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎన్ఎస్ఆర్ఐఈటీ) యాజమాన్యం విద్యార్థులకు హుకుం జారీ చేసింది. ఈ కళాశాలలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులను రెండు నెలలుగా యాజమాన్యం వేధిస్తున్నట్టు సమాచారం. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నందున యాజమాన్యం గత నవంబరులో ఫీజులు కట్టాలంటూ తల్లిదండ్రులకు సమాచారమిచ్చింది. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకువచ్చి అతి కష్టం మీద రూ.10వేలు చొప్పున చెల్లించారు. జనవరి 27న కూడా రెండో విడత ఫీజులు చెల్లించని విద్యార్థులను తరగతి గదుల్లోకి అనుమతించకుండా కాలేజీ యాజమాన్యం ఆవరణలో నిలబెట్టింది. ఫీజులు చెల్లిస్తేనే కళాశాలకు రావాలంటూ హుకుం జారీ చేసింది. దీనిపై తల్లిదండ్రులు కాలేజీ యాజమాన్యానికి ఫోన్ చేసి బతిమాలినా, స్పందించకపోగా దూకుడుగా సమాధానమిచ్చారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు కచ్చితంగా చెల్లించాల్సిందేనని కాలేజీ యాజమాన్యం స్పష్టం చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. తక్షణం ప్రభుత్వం కలగజేసుకుని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యార్థుల చేతిలో ప్లేట్లను లాక్కుని

గెంటేసిన అన్నక్యాంటీన్ సిబ్బంది

- యలమంచిలి పట్టణంలో ఇంటర్ విద్యార్థులకు తీవ్ర అవమానం
- భోజనం పెట్టేది లేదంటూ కాలర్ పట్టుకుని లాగేసిన అన్నక్యాంటీన్ సిబ్బంది
- తీవ్ర అవమాన భారంతో వెనుదిరిగిన విద్యార్థులు

అన్నక్యాంటీన్ సిబ్బంది దౌర్జన్యంపై మున్సిపల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధిత విద్యార్థులు

యలమంచిలి రూరల్: అన్న క్యాంటీన్లలో పనిచేసే సిబ్బంది తినడానికి వచ్చే వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారు. తిన్న ప్లేట్లు కడగాలని దబాయిస్తున్నారు. యలమంచిలి కొమ్మాయిగుండం చెరువు సమీపంలో ప్రధాన రహదారి పక్కనున్న అన్న క్యాంటీన్ వద్ద 10 మంది ఇంటర్మీడియెట్ విద్యార్థులు ప్లేట్లు పట్టుకుని క్యూలో నిల్చుని ఉండగా అక్కడ పనిచేసే సిబ్బంది అమానుషంగా ప్రవర్తించారు. దీంతో వారు ఆకలితోనే వెనుదిరిగిన ఘటన శనివారం వెలుగు చూసింది. పట్టణంలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ప్రశాంత్‌కుమార్, మదన్‌కుమార్, సెన్నంశెట్టి దుర్గాప్రసాద్, విజయ్ దుర్గాప్రసాద్, విజయ్‌రాజు, శివమణికంఠ, గోపీచంద్, లోకేష్, మోహన్, లక్ష్మీప్రసాద్ మధ్యాహ్నం భోజనానికి అన్నక్యాంటీన్‌కు వెళ్లారు. అక్కడ ప్లేట్లు పట్టుకుని క్యూలో నిల్చుని ఉండగా క్యాంటీన్‌లో పనిచేసే ఒక యువకుడు దురుసుగా ప్రవర్తిస్తూ, అవమానకర రీతిలో మాట్లాడాడు. ఇద్దరు విద్యార్థుల చేతిలో ప్లేట్లు లాక్కుని, చొక్కా కాలర్ పట్టుకుని క్యాంటీన్ నుంచి బయటకు లాక్కెళ్లాడు. ఈ ఘటనతో తీవ్ర అవమాన భారంతో విద్యార్థి దుర్గాప్రసాద్ అక్కడి నుంచి బాధపడుతూ ఆకలితోనే వెళ్లిపోయాడు. తమకు జరిగిన అవమానంపై బాధిత విద్యార్థులు యలమంచిలి మున్సిపల్ కమిషనర్, పట్టణ పోలీసులకు శనివారం సాయంత్రం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- మొదటి విడతలో 1,570 సెంటర్లలో నిర్వహణ
- సొంత కాలేజీల్లోనే సెంటర్లు
- కార్పొరేట్ కాలేజీలకు మేలు జరిగేలా జంబ్లింగ్ విధానం ఎత్తివేత



సాక్షి, అమరావతి: ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నేటి నుంచి ఈనెల 10 వరకు ఉదయం 9 నుంచి 12 గంటలు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రెండు సెషన్స్‌లో నిర్వహించనున్నారు. గత విద్యా సంవత్సరం నుంచి ఏ కాలేజీకి ఆ కాలేజీలోనే సెంటర్లు (సెల్ఫ్ సెంటర్స్) ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,274 సెంటర్లు, ఒకేషనల్ సబ్జెక్టులకు 624 సెంటర్లను ఏర్పాటు చేశారు. కాగా, మొదటి విడత (స్పెల్–1)లో 1,570 సెంటర్లలో ప్రాక్టికల్స్ జరగనున్నాయి.

జంబ్లింగ్ విధానం ఎత్తివేత

పబ్లిక్ పరీక్షలతో పాటు ప్రాక్టికల్ పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్‌ను నిర్మూలించేందుకు గతంలో జంబ్లింగ్ విధానం అమలు చేశారు. ఒక కాలేజీ విద్యార్థులు అదే కాలేజీలో ప్రాక్టికల్స్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఉండేది కాదు. దీంతో అన్ని కాలేజీల విద్యార్థులకు సమన్యాయం జరిగేది. కానీ, గత ఏడాది నుంచి జంబ్లింగ్ విధానం ఎత్తేసి, ఏ కాలేజీ విద్యార్థులకు ఆ కాలేజీలోనే ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థుల ప్రతిభతో సంబంధం లేకుండా మార్కుల నమోదు ప్రహసనంగా మారింది. ముఖ్యంగా కార్పొరేట్ కాలేజీలు దీనిని వరంగా మార్చుకున్నాయి. అలాగే, గతంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ లెక్చరర్లను మాత్రమే ప్రాక్టికల్ విధులకు నియమించేవారు. మ్యాథమెటిక్స్ లెక్చరర్లు మాత్రం పూర్తిగా కాలేజీ విధుల్లో ఉండేలా ఇంటర్ బోర్డు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఇప్పుడు ఈ విధానం కూడా పూర్తిగా మార్చేశారు.

ప్రైవేట్ స్కూల్ బస్సుకు తప్పిన పెనుప్రమాదం

- ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లిన బస్సు
- ఓవైపు నీటితో నిండివున్న బావి
- పెద్దరాయి అడ్డుపడడంతో ఆగిన బస్సు

ప్రమాద స్థలం వద్ద గుమికూడిన జనం

చెన్నేకొత్తపల్లి: శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలంలో విద్యార్థులను తీసుకెళుతున్న ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. చిన్నారులు క్షేమంగా బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు.. చెన్నేకొత్తపల్లి మండలం కోటంపల్లి, పైలబోయలపల్లి, వెంకటంపల్లి, ఒంటికొండ గ్రామాలకు చెందిన విద్యార్థులు ధర్మవరం సమీపంలోని వంశీకృష్ణ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. రోజూ పాఠశాలకు స్కూల్ బస్సులో వెళ్లి వస్తుంటారు. శనివారం ఉదయం కూడా బస్సులో పాఠశాలకు బయలుదేరారు. ఒంటికొండ నుంచి మేడాపురం మీదుగా స్కూలు బస్సు ధర్మవరం వెళుతుండగా.. మలుపు వద్ద నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కనే ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లి రాయిని ఢీకొని నిలిచిపోయింది. ఇదే ప్రాంతంలో ఎడమ వైపున నీటితో నిండివున్న పెద్దబావి ఉంది. దానికి ఎలాంటి రక్షణ గోడలూ లేవు. రాయి అడ్డు పడకపోతే పెద్ద ప్రమాదమే జరిగేది. ప్రమాద సమయంలో స్కూలు బస్సులో 60 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. అందరూ సురక్షితంగా బయట పడడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ధర్మవరం ఆర్టీవో రాణి బస్సు కండీషన్‌ను తనిఖీ చేశారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

Gold Memories 'పెళ్ళి సందడి' @ 30 ఏళ్ళు

చిన్న సినిమా చేసిన పెద్ద మేజిక్ పెళ్లిసందడి

చిన్న పాత్రలతో పేరు తెచ్చుకున్న ఓ నటుడు హీరో. ఆయన కథానాయకుడిగా అక్షరాలా అది రెండో సినిమానే! ఉత్తరాది నుంచి వచ్చిన ఒక హీరోయిన్‌కు తెలుగులో అదే తొలి సినిమా. మరో హీరోయినేమో అప్పుడప్పుడే పైకొస్తున్న వర్ధమాన నటి. ఈ కాంబినేషన్‌లో ఓ టాప్ మోస్ట్ డైరెక్టర్ సినిమా చేస్తే? ఆ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు అగ్రతారలు ఉవ్విళ్ళూరే సమయంలో అలాంటి చిరు ప్రయోగానికి ముగ్గురు అగ్ర నిర్మాతలు సిద్ధపడితే..? అదే... శ్రీకాంత్, దీప్తీ భట్నాగర్, రవళితో కె.రాఘవేంద్రరావు రూపొందించిన ఆనాటి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ బాక్సాఫీస్ రికార్డ్ 'పెళ్ళి సందడి'. 1996 జనవరి 12న రిలీజైన ఆ ఆల్‌టైమ్ మ్యూజికల్ హిట్‌కు మూడు దశాబ్దాలు దాటినా జనం మర్చిపోలేదు. 'కాఫీలు తాగారా? టిఫినీలు చేశారా?' అన్న విచిత్ర సంభాషణను ప్రజల భాష నేటికీ వదులుకోలేదు.

ఒక చిన్న పంతం... ఓ పెద్ద ఇండస్ట్రీ హిట్ సినిమాకు దారి తీసేందంటే నమ్ముతారా? అవును... 3 దశాబ్దాల క్రితం తెలుగు సినీ పరిశ్రమను వసూళ్ళ వర్షంతో తడిసి ముద్ద చేసిన 'పెళ్ళిసందడి' (1996) అక్షరాలా అలానే పుట్టింది.

మాటల యుద్ధంలో పుట్టిన కుటుంబ కథ

దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు అంటే... అప్పట్లో టాప్ స్టార్లతో, భారీ చిత్రాలతో బ్రహ్మాండ విజయాల సృష్టి కర్త. ఆయన పేరు చెప్పగానే సాధారణంగా అందరికీ అవే గుర్తొస్తాయి. 'టాప్ హీరోలు లేకుండా మీరు సినిమాలు తీయలేరండీ' అని నిర్మాత అల్లు అరవింద్ ఒకరోజు ఏదో చర్చల్లో... కాస్తంత ఉడికిస్తున్నట్టుగా రాఘవేంద్రరావుతో అన్నారు. అంతే... కెరీర్ ఆరంభంలోనే 'జ్యోతి' లాంటి చిన్న చిత్రాలతో సాహసం చేసి, హిట్లందుకున్న దర్శకేంద్రుడికి కోపం వచ్చింది. 'అగ్రహీరోల డేట్ల కోసం మీ నిర్మాతలంతా వెంటపడుతున్నారు కాబట్టే, ఈ పరిస్థితి. నిర్మాతలు ముందుకొస్తే చిన్న హీరోతో, మంచి కథతో సినిమా తీసేందుకు నేను రెడీ' అన్నది రాఘవేంద్రుడి జవాబు. 'మంచి కథ చెబితే మేమూ రెడీ' అన్నది అరవింద్ సవాలు. దర్శకేంద్రుడు ఆ ఛాలెంజ్ స్వీకరించారు.

అప్పటికే రాఘవేంద్రరావు మనసులో ఓ ఆలోచన మెదులుతోంది. అంతకు ఏడాది క్రితం రిలీజైన హిందీ చిత్రం 'హమ్ ఆప్కే హై కౌన్'(1994) దేశమంతటినీ ఊపేసింది. కుటుంబకథా నేపథ్యంలో అలాంటి మాంచి మ్యూజికల్ లవ్‌స్టోరీని తెలుగులో తీస్తే? అంతకు ముందే 'అల్లరి ప్రియుడు' (1993)ను పాపులర్ పాటలతో, సిల్వర్ జూబ్లీ హిట్ చేసిన ఘనత ఆయనది. ఈసారి సినిమా ఉండాల్సింది... అంతకు మించి! అదే శ్వాస, అదే ధ్యాస!! రచయిత సత్యానంద్‌ను పిలిచారు. శ్రీధర్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ అండ్ వైట్ కాలపు అక్కినేని 'పెళ్ళి కానుక (1960) ఫక్కీలో అక్కాచెల్లెళ్ళ సెంటిమెంటల్ ప్రేమకథ ఎప్పుడూ మంచి పేయింగ్ ఎలిమెంట్ అని సత్యానంద్ ప్రగాఢ నమ్మకం. అదే స్ఫూర్తితో అంతకు ముందు రాఘవేంద్రరావు దర్శకత్వంలోనే డి. రామానాయుడు నిర్మించిన శోభన్‌బాబు 'దేవత' (1982) లాంటి కొన్ని చిత్రాలు వచ్చాయి. 'దేవత'కు సత్యానందే మాటల రచయిత. అయినా ఏదో అసంతృప్తి. దాన్ని తీర్చేలా... ఈసారి మరింత పక్కాగా కుటుంబ నేపథ్యం, అక్కాచెల్లెళ్ళ సెంటిమెంట్, మంచి మ్యూజికల్‌గా ప్రేమ, త్యాగం నిండిన ముక్కోణ ప్రేమకథ సిద్ధమైపోయింది. కథ విని, అరవింద్ ఎగిరి గంతేశారు. ఆ కథే... ఆపై తెరకెక్కిన 'పెళ్ళి సందడి'.

అగ్రశ్రేణి పంపిణీదారులే... నిర్మాతలుగా!

'పెళ్ళిసందడి' నిర్మాణం గమ్మత్తుగా జరిగింది. రాఘవేంద్రరావు ఒకటే షరతు పెట్టారు. 'వీలైనంత తక్కువ ఖర్చులో సినిమా తీద్దాం. తీసిన సినిమాను వేరొకరి అమ్మేయకుండా, సొంతంగా రిలీజ్ చేయాలి. లాభమైనా, నష్టమైనా భరించాలి' అన్నారు. అరవింద్ ఓకే అన్నారు. ఫలితంగా 'పెళ్ళి సందడి' ఒకరికి నలుగురు నిర్మాతల సమష్టి ప్రయత్నంగా రూపొందింది. రాఘవేంద్రరావునూ నిర్మాణ భాగస్వామిగా చేసుకొని, 3 ప్రముఖ పంపిణీ సంస్థలు... 'గీతా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్' (అల్లు అరవింద్), 'వైజయంతీ ఎంటర్‌ప్రైజెస్' (అశ్వినీదత్), 'లక్ష్మీ ఫిలిమ్స్' (కె. జగదీశ్ ప్రసాద్) కలసి 'శ్రీరాఘవేంద్ర మూవీ కార్పొరేషన్' అనే కొత్త బ్యానర్‌పై నిర్మించారు. అరవింద్, అశ్వినీదత్‌లు అప్పటికి పూర్తిగా క్రేజీ ప్రాజెక్టులే నిర్మిస్తున్నారు. జగదీశ్‌ప్రసాద్ యాజమాన్యంలో పంపిణీ సంస్థగా పేరున్న లక్ష్మీ ఫిలిమ్స్ అంతకు ముందు రాఘవేంద్రరావు– హీరో కృష్ణల కాంబినేషన్‌లో 'వజ్రాయుధం' (1985), దర్శకుడు కోదండ రామిరెడ్డి– హీరో చిరంజీవితో 'కిరాతకుడు'(1986) లాంటి భారీ చిత్రాలే నిర్మించింది. అలాంటి ముగ్గురు బడా నిర్మాతలూ చిన్న ప్రాజెక్ట్ 'పెళ్ళిసందడి'తో రావడం విచిత్రమే.

నిజానికి, అంతకు అయిదేళ్ళ ముందు దర్శకుడు దాసరి నారాయణరావు ఇలాంటి చిరు ప్రయత్నమే చేశారు. అగ్ర నిర్మాతలు కె. దేవీవరప్రసాద్, టి. త్రివిక్రమరావు, అశ్వినీదత్‌లు ముగ్గురి సమష్టి నిర్మాణంలో, శారద ప్రధాన పాత్రధారిణిగా 'అమ్మ రాజీనామా' (1991 డిసెంబర్ 27) అనే చిన్న బడ్జెట్ లేడీ ఓరియంటెడ్ కుటుంబ కథాచిత్రాన్ని రూపొందించి, వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత మళ్ళీ ఆ తరహాలో పెద్ద నిర్మాతల చిన్న ప్రయత్నం 'పెళ్ళి సందడి'.

లక్షలు ఖర్చు పెడితే... కోట్లు వచ్చాయ్!

కేవలం కోటి రూపాయల పరిమిత బడ్జెట్‌లో తీయాలని టార్గెట్. రాఘవేంద్రరావు పారితోషికంగా రూ. 15 లక్షలు కూడా అందులోనే లెక్క. అయితే, అనుకున్నదాని కన్నా రూ. 5 లక్షలు ఎక్కువైంది. ఆ పెరిగిన కొద్దిపాటి వ్యయాన్ని తన పారితోషికం మొత్తం నుంచి రాఘవేంద్రరావే భరించారు. ముందుగా అనుకున్నట్టే సొంతంగానే రిలీజ్ చేశారు. ఒక్క సీడెడ్ ఏరియాలో నిర్మాత – పంపిణీదారు వి. దొరస్వామిరాజు సంస్థ వి.ఎం.సి. ద్వారా విడుదల చేశారు. అలా నలుగురు నిర్మాతలుగా కలసి, సరదాగా చేసిన ఈ ప్రయోగాత్మక ప్రయత్నం గురించి మొదట్లో ఎవరికీ ఏమంత అంచనాలు లేవు. సినిమా రిలీజ్ కన్నా ముందే ఆడియో సూపర్‌హిట్‌తో సంచలనం మొదలైంది. చివరకు ఆ ఏటి సంక్రాంతి చిత్రాలన్నిటిలో మేటిగా 'పెళ్ళి సందడి' నిలిచింది. కోటి రూపాయల్లో తీసిన చిన్న సినిమా కనివిని ఎరుగని రీతిలో రూ. 14 – 15 కోట్ల షేర్ వసూలు చేసింది. కమిషన్లు పోగా దాదాపు రూ. 10 కోట్ల లాభం తెచ్చింది.



దీప్తీ భట్నాగర్, శ్రీకాంత్

అచ్చమైన తెలుగింటి అక్కాచెల్లెళ్ళ పెళ్ళికళ

'పెళ్ళి సందడి' పూర్తి సంగీతాత్మక, వినోదభరిత, సకుటుంబ చిత్రం. బొడ్డు పక్కన అందమైన పుట్టుమచ్చ, ఆ పక్కనే దోపుకున్న వెండి తాళాల గుత్తితో ఉన్న ఓ స్వప్న సుందరిని హీరో (శ్రీకాంత్) ప్రేమిస్తుంటాడు. ఊరు, పేరు, ముక్కూ ముఖం తెలియని ఆ అమ్మాయిని కలల్లో ప్రేమిస్తున్నా, అనుకోకుండా మరో అమ్మాయి (రవళి)తో పెళ్ళికి ఒప్పుకోవాల్సి వస్తుంది. తీరా తన స్వప్నసుందరి (దీప్తీ భట్నాగర్) నిజజీవితంలో ఎదురయ్యేసరికి, ఖరారైన పెళ్ళిని కాదనే దాకా వస్తాడు. అక్కను చేసుకోవాల్సిన వాడే తనను గాఢంగా ప్రేమిస్తున్న ప్రియుడని తెలిశాక ఆ స్వప్న సుందరి త్యాగానికి సిద్ధపడుతుంది. అక్క కోసం చెల్లెలు... చెల్లెలి కోసం అక్క... త్యాగాల పరిణామం మిగతా కథ. ఈ సినిమా నిండా కమెడియన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులే. గోదావరి జిల్లా గౌరవాలు, పెళ్ళి వారింటి సరదాలు, సరసాలు, మర్యాదలు, కుటుంబ ఆప్యాయతలతో ప్రతి సీనూ అచ్చమైన వివాహ భోజనమే. వి. జయరామ్ కెమెరా పనితనంలో అల్లంపురం, కోసూరి నగర్, తొర్రేడు, తణుకు తదితర ప్రాంతాల్లో చిత్రీకరించిన ఆ సీన్లు, వాటికి ప్రాణం పోసిన నటీనటుల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే!

ఊరూరా... విజయయాత్ర

'పెళ్ళి సందడి'కి ముందు ఎప్పుడో బ్లాక్ అండ్ వైట్ సినిమాల రోజుల నుంచే సినీ వాణిజ్య రాజధాని విజయవాడలో కొత్త సినిమాల యూనిట్‌కు అభినందన సభలు, పాత్రికేయులతో ఇష్టాగోష్ఠి సమావేశాలు జరగడం ఆనవాయితీ. పత్రికలన్నీ ప్రధానంగా విజయవాడలో కేంద్రీకృతమై, పంపిణీదారులు ప్రధాన పాత్ర పోషించే ఆ రోజుల్లో అదొక మంచి పబ్లిసిటీ మార్గం కూడా! అలాగే, 1950లు – 1970ల మధ్యలో అక్కినేని 'రోజులు మారాయి' లాంటి సినిమాల మొదలు పలు సినీ విజయయాత్రలు జరిగేవి. క్రమంగా అవి తగ్గుముఖం పట్టాయి. పాతికేళ్ళ తర్వాత మళ్ళీ 'పెళ్ళి సందడి' ఆ ట్రెండ్‌ను పునరుద్ధరించింది. సక్సెస్ టూర్ల పేరిట చిత్ర ప్రధాన తారాగణం, దర్శక – నిర్మాతలు ప్రధాన కేంద్రాల్లో థియేటర్లను సందర్శిస్తూ, నేరుగా ప్రేక్షకులను కలుసుకొనే సంప్రదాయం నెలకొంది. అలా 1996 ఏప్రిల్‌లో 'పెళ్ళి సందడి' యూనిట్ అనేక కేంద్రాల్లో పర్యటించి, సక్సెస్ టూర్లను మళ్ళీ పాపులర్ చేసింది. అప్పటి నుంచి మూడు దశాబ్దాల తర్వాత తాజా 2026 సంక్రాంతికి సైతం మన సినిమాల యూనిట్స్ అనేకం తెలుగు నేలపైనే కాక, అమెరికా గడ్డ మీదా విజయయాత్రలు చేసి, ప్రేక్షకులతో మమేకమయ్యే మార్కెటింగ్ వైఖరిని అవలంబించడం విశేషం.

ఒంగోలులో 'పెళ్ళి సందడి' ఊరేగింపు

అశ్వినీదత్, అరవింద్

సంక్రాంతి రేసులో... సూపర్‌విన్నర్

ఆ ఏడాది సంక్రాంతి చిత్రాల్లో బాలకృష్ణ 'వంశానికొక్కడు' (1996 జనవరి 5) మంచి హిట్టయితే, అదే రోజున మలయాళ హిట్‌కు రీమేక్‌గా వచ్చిన నాగార్జున 'వజ్రం' బొత్తిగా సానబెట్టని రాయిగా మిగిలిపోయింది. అప్పట్లో వరుస విజయాలతో దూకుడు మీదున్న దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి జోరుకు తక్కిన బ్రేకులు వేసింది. ఇక, ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలోనే హీరో కృష్ణ 'సంప్రదాయం' (జనవరి 11), సురేశ్ కృష్ణ నిర్దేశకత్వంలో వెంకటేశ్ 'ధర్మచక్రం' (జనవరి 13) కూడా ఆ సంక్రాంతి కోడిపుంజులే. అంతకు ముందు ఏడాదే 'పెదరాయుడు'తో కలెక్షన్లలో ఇండస్ట్రీ రికార్డ్ సాధించిన మోహన్‌బాబు కాస్త ఆలస్యంగా 1996 జనవరి 20న 'సోగ్గాడి పెళ్ళాం'తో పలకరించారు. కానీ, ఆ పోటాపోటీ సంక్రాంతి సినీ బరిలో అనూహ్యంగా అన్నింటినీ ఓడించి పందెం గెలిచింది మాత్రం 'పెళ్ళిసందడే'!

మనసును తాకే సంగీతం! మెప్పించే సాహిత్యం!!

'పెళ్ళి సందడి'లో ఏ పాటకు ఆ పాటే గొప్ప. అన్నీ కథకు నప్పినవే... జనం మెచ్చినవే! ప్రేమను నిర్వచిస్తూ, పతాక సన్నివేశ గీతంగా వచ్చే 'హృదయమనే కోవెల తలుపులు తెరిచే తాళం...' అన్న సిరివెన్నెల రచన కథ క్లైమాక్స్‌కు ఆయువు పట్టయింది. సిరివెన్నెలే రాసిన 'సౌందర్యలహరి స్వప్నసుందరి...' ఆల్ టైమ్ హిట్. అలాగే, అక్కాచెల్లెళ్ళు ప్రియుణ్ణి గురించి చెప్పుకొంటున్నట్టు సామవేదం షణ్ముఖశర్మ రచించిన 'నవ మన్మథుడా అతి సుందరుడా' ఆడపిల్లల నోట మారుమోగింది.

ఇక, హీరో ఊహల్లోని స్వప్న సుందరి ఎలా ఉంటుందంటూ అతని బావలు ప్రశ్నించే సందర్భంలో ముందుగా పాట అనుకోలేదు. హీరో నోట నాలుగైదు డైలాగులతో సరిపెడదామని భావించారు. కానీ, చివరి క్షణంలో మనసు మార్చుకొని, జొన్నవిత్తులతో పాట రాయించారు. అదే... పాపులర్ సినిమా హీరోయిన్ల పేర్లతో జనరంజకమైన హాస్య రసస్ఫోరక గీతం 'రమ్యకృష్ణ లాగ ఉంటదా...' ఇవి కాక 'మా పెరటి జాంచెట్టు పళ్ళన్నీ...', 'చెమ్మచెక్క చెమ్మచెక్క చేరడేసి మొగ్గ...', అలాగే స్వర – పద సంయోజనంగా సాగే 'కిల కిల కిల కిల కిల... పడుచు కోకిల...' వేటూరి మాత్రమే చేయగల పదాల గారడీలు.

వర్ధమాన చంద్రబోస్‌కు విలువైన ఛాన్స్

ఇవాళ సుప్రసిద్ధ సినీ గీత రచయిత అయిన చంద్రబోస్‌కు 'పెళ్ళి సందడి' ఓ కెరీర్ టర్నింగ్ పాయింట్. అప్పటికి ఆయన అప్పుడప్పుడే సినిమాల్లో నిలదొక్కుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. శ్రీకాంతే హీరోగా నటించిన 'తాజ్‌మహల్' చిత్రంలో, అలాగే వెంకటేశ్ 'ధర్మచక్రం'లో... ఇలా ఒకట్రెండు సినిమాలకే పాటలు రాశారు. ఆయనను పిలిచి, రాఘవేంద్రరావు అవకాశమిచ్చారు. 'పెళ్ళిసందడి' మ్యూజికల్ హిట్‌తో రాఘవేంద్రరావు, కీరవాణి బృందంలో ఒకరయ్యారు. సినీ రంగంలో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. నాడు కేవలం రూ. 8 వేల పారితోషికం అందుకున్న ఆ వరంగల్ కుర్రాడు ఇవాళ అక్షర లక్షలు గడిస్తూ ఆస్కార్ విజేతగా ఎదిగారు.

నృత్య దర్శకుడిగా రాఘవేంద్రునికి 'నంది'!

సౌందర్య పిపాసిగా, పూలు, పళ్ళు, గ్లామర్ దుస్తులతో తన ప్రతి సినిమాలో పాటల చిత్రీకరణలో ప్రత్యేకత చాటుకోవడం దర్శకుడు రాఘవేంద్రరావు మార్కు శైలి. అలాంటిది... ఈ 'పెళ్ళి సందడి'లో పాటలన్నిటికీ ఆయనే స్వయంగా నృత్యదర్శకత్వం కూడా వహించడం విశేషం. వేరే డ్యాన్స్ మాస్టర్ ఎవరూ లేకుండా అలా ఆయనే పాటలు తీసి, ప్రేక్షకులందరినీ డ్యాన్స్ చేయించారు. అంతకన్నా విశేషం ఏమిటంటే, ప్రభుత్వ నంది అవార్డుల్లో ఆ ఏడాది బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా గుర్తింపు ఆయనకే దక్కింది. బాణీల్లో తన స్వర విశ్వరూపం చూపిన కీరవాణిని బెస్ట్ మ్యూజిక్‌డైరెక్టర్‌గా 'నంది' అవార్డ్ వరించింది.

ఈ సినిమా కోసం ఊటీ, బెంగుళూరు, శివసముద్రం తదితర అందమైన లొకేషన్లలో పాటలను చిత్రీకరించారు. ఓ పాట కోసం రాఘవేంద్రరావు దాదాపు 40 రోజుల పాటు రోజూ షూటింగ్ జరిగే ప్రతి అందమైన లొకేషన్‌లో షాట్లు తీసుకుంటూ, చివరకు దాన్ని అందంగా కూర్చి, అబ్బురపరిచారు. రాఘవేంద్రరావు కెరీర్‌పై ఈ సినిమా, ఈ పాటలు ఎంత ప్రభావం చూపాయంటే... తరువాత 2010 దశకంలో రాఘవేంద్రరావు తొలిసారిగా పెదవి విప్పి, కెమెరా ముందు తన సినీజీవితానుభవాలను పంచుకుంటున్నప్పుడు ఆ టీవీ షోకు కూడా 'పెళ్ళి సందడి'లోని హిట్ పాట ప్రేరణతో 'సౌందర్యలహరి' అనే పేరే పెట్టారు. ఆ హిట్‌పాట ట్యూన్‌నే కార్యక్రమానికి థీమ్ మ్యూజిక్‌గా ఎంచుకున్నారు.

సరికొత్త 'ఇండస్ట్రీ రికార్డ్'ల సందడి...

అప్పట్లో ఊరూరా థియేటర్లలో 'పెళ్ళి సందడే'! కోటి రూపాయల బడ్జెట్‌లో తీసిన సినిమా అందుకు అనేక రెట్లు సంపాదించడమే గొప్పనుకుంటే, కలెక్షన్లలోనే కాదు రన్‌లోనూ ఓ ఊపు ఊపేసింది. ఫస్ట్ బ్యాచ్‌లో 40 ప్రింట్లతో రిలీజ్ చేస్తే... ఏకంగా 34 కేంద్రాల్లో వంద రోజులాడింది. లేట్ రిలీజైన మరో 10 కేంద్రాల్లోనూ హండ్రెడ్ డేస్. ఇంకా విశేషమేమంటే, అంతకు ముందు అప్పటి పెద్ద హీరోల్లో ఒకరైన మోహన్‌బాబు 'పెదరాయుడు' 7 సెంటర్లలో సిల్వర్‌జూబ్లీతో ఇండస్ట్రీ రికార్డ్. కానీ, ఏ పెద్ద హీరో లేని సోకాల్డ్ స్మాల్ ఫిల్మ్ 'పెళ్ళిసందడి' 27 కేంద్రాల్లో నేరుగా సిల్వర్ జూబ్లీ జరుపుకొంది. కొత్త 'ఇండస్ట్రీ రికార్డ్' సృష్టించింది. అంతేకాదు... 28వ కేంద్రంగా షిఫ్టులతో నెల్లూరులోనూ 'పెళ్ళి సందడి' పాతిక వారాల పండగ చేసుకుంది. (తర్వాత రోజుల్లో బాలకృష్ణ 'సమరసింహారెడ్డి' 31 కేంద్రాల్లో (వాటిలో ఒకటి షిఫ్టులతో) సిల్వర్‌జూబ్లీతో ఆ రికార్డ్‌ను తిరగరాసింది).

ఒక్క సిల్వర్‌జూబ్లీ కేంద్రాల సంఖ్యలోనే కాదు... ద్విశత దినోత్సవ సెంటర్ల సంఖ్యలోనూ అప్పట్లో 'పెళ్ళి సందడి' సరికొత్త ఇండస్ట్రీ రికార్డే. మొత్తం 15 కేంద్రాల్లో 200 రోజులు ఆడడం ఆనాటికి తెలుగు సినీసీమ కనివిని ఎరుగని విషయం. (ఆ తర్వాత రోజుల్లో తరుణ్ నటించిన 'నువ్వేకావాలి' 18 సెంటర్లలో ఆ ఫీట్ సాధించి, పాత ఇండస్ట్రీ రికార్డును తిరగరాసింది).

సంవత్సరకాలం గారడీ!!

ఒక్క విజయవాడ కేంద్రమే తీసుకుంటే... ప్రేక్షకులపై 'పెళ్ళి సందడి' చేసిన మాయాజాలం అంతా ఇంతా కాదు. విజయవాడ 'స్వర్ణా ప్యాలెస్'లో 301 రోజులు ఆడింది. రోజుకు 4 ఆటల చొప్పున అలా ఒక సింగిల్ స్క్రీన్‌లో 1200 ఆటలకు పైగా ఒక చిత్రాన్ని ప్రదర్శించడం కోస్తా ఆంధ్రాలో అప్పటికీ, ఇప్పటికీ హయ్యెస్ట్ రికార్డ్. ఆ హాల్లో ఆడిన ఆ 301 రోజుల్లోనూ రోజుకు 4 ఆటల వంతున 200 రోజులూ డైలీ హౌస్‌ఫుల్లే! అలాగే, గుంటూరులోని బాలభాస్కర్ థియేటర్‌లోనూ రోజుకు 4 ఆటల చొప్పున 150 రోజుల పాటు ప్రతి రోజూ థియేటర్ బయట హౌస్ నిండినది బోర్డే!! విజయవాడలో సిల్వర్‌జూబ్లీ ఫంక్షన్ చేస్తే, హీరో చిరంజీవి దానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, అభినందించారు. తర్వాత అదే విజయవాడ, హైదరాబాద్‌లలో 'పెళ్ళి సందడి' షిఫ్టులతో 365 రోజులు ఆడింది. అలా 'గోల్డెన్ జూబ్లీ' చేసుకుంది.

మ్యూజికల్ మాయాజాలం

అప్పట్లో ఊరూవాడా ఎక్కడ విన్నా... 'పెళ్ళి సందడి' పాటలే! మ్యూజికల్ లవ్‌స్టోరీగా తీర్చిదిద్దిన ఈ ఫిల్మ్‌లో మొత్తం 9 పాటలు. ఫస్టాఫ్‌లో 6 పాటలు, సెకండాఫ్‌లో 3 పాటలు. సంగీత దర్శకుడు కీరవాణి అప్పటికే మంచి రేజ్‌లో ఉన్నారు. కీరవాణి – రాఘవేంద్రరావుల కాంబినేషన్ క్రేజు మీదుంది. అంతకు కొన్నేళ్ళ ముందే వారి కలయికలోనే వచ్చిన 'అల్లరి ప్రియుడు' (1993 మార్చి 5) సూపర్ హిట్. ఆ నేపథ్యంలో వారిద్దరి కాంబినేషన్‌లోనే సిద్ధమైంది 'పెళ్ళి సందడి'. సినిమా రిలీజుకు ముందే పాటలన్నీ సూపర్ డూపర్ హిట్.

'లహరి' సంస్థ రిలీజ్ చేసిన ఆడియోకు పిచ్చ క్రేజొచ్చింది. ఎంతగా అంటే... అప్పట్లోనే 'పెళ్ళి సందడి' ఏకంగా 3 లక్షల క్యాసెట్లు అమ్ముడుపోయాయి. అలా ఆ చిత్ర ఆడియో 'ప్లాటినమ్ డిస్క్' సాధించింది. క్యాసెట్లకున్న క్రేజును చూశాక, ఇక తెరపై పాటల చిత్రీకరణ కూడా తోడయ్యాక సినిమా పెద్ద మ్యూజికల్ హిట్టవడం ఖాయమని దర్శక, నిర్మాతలు ముందుగానే అభిప్రాయపడ్డారు. అక్షరాలా అదే నిజమైంది. పాటలు బంపర్ హిట్. సినిమా సూపర్‌హిట్. బాక్సాఫీస్ కలెక్షన్లలో సినిమా ఇండస్ట్రీ హిట్.



కీరవాణి



ప్లాటినమ్ డిస్క్ వేడుకలో అరవింద్, దాసరి, కె.జగదీశ్‌ప్రసాద్, అశ్వినీదత్, రాఘవేంద్రరావు

రవళి

ఎందరికో కెరీర్‌లో కొత్తమలుపు

'పెళ్ళి సందడి' ఎంతో మంది కెరీర్లను మార్చేసింది. హీరోగా తొలి చిత్రం 'తాజ్‌మహల్' విజయవంతమైనా, రెండో సినిమా 'పెళ్ళి సందడి'తోనే శ్రీకాంత్ స్థిరపడ్డారు. అందుబాటులో ఉండే మంచి హీరో ఇండస్ట్రీకి దొరికారు.

ఈ సినిమాలో చెల్లెలు పాత్ర ధరించిన దీప్తీ భట్నాగర్‌కు తెలుగులో ఇదే మొదటి సినిమా. ఇక, అక్క పాత్రకు ముందుగా అనుకున్నది హీరోయిన్ రవళిని కాదు... సంఘవిని. ఆమెకు డేట్లు కుదరకపోవడంతో ఆ అదృష్టం రవళిని వరించింది. అటుపైన ఆమెకు కె. విశ్వనాథ్ దర్శకత్వంలో వెంకటేశ్ సరసన 'చిన్నబ్బాయి' సహా ఎన్నో ఊహించని ఆఫర్లు వెల్లువెత్తాయి. అలాగే, ఈ సినిమాతో గీత రచయితగా చంద్రబోస్ పరిశ్రమలో నిలబడ్డారు. అప్పటికి ఆయన 'తాజ్‌మహల్', వెంకటేశ్ 'ధర్మచక్రం'... ఇలా ఒకట్రెండు సినిమాలకే పాటలు రాశారు. ఆయనను పిలిచి, రాఘవేంద్రరావు అవకాశమిచ్చారు. 'పెళ్ళి సందడి' మ్యూజికల్ హిట్‌తో రాఘవేంద్రరావు, కీరవాణి బృందంలో ఒకరయ్యారు. నాడు కేవలం రూ. 8 వేల పారితోషికం అందుకున్న ఆ వరంగల్ కుర్రాడు ఇవాళ అక్షర లక్షలు గడిస్తూ, 'ఆస్కార్' విజేతయ్యారు.

అప్పటికే జోరు మీదున్న రాఘవేంద్రరావు – కీరవాణి జోడీ ఇక విడదీయరానిదైంది. సాక్షాత్తూ రాఘవేంద్రరావు కెరీర్ సైతం మారిపోయింది. 'పెళ్ళి సందడి'తో సెల్యులాయిడ్‌పై శృంగారాన్ని బంగారంగా పండించిన ఆయన ప్రస్థానం ఆ వెంటనే అదే 1996లో మరో కొత్త మలుపు తిరిగింది. నాగార్జునతో 'అన్నమయ్య' చిత్రీకరణ మొదలైంది. అలా సెల్యులాయిడ్ కామి... మోక్షగామి అయి, రక్తిరస లాహిరి నుంచి భక్తిరస భావన వైపు మళ్ళి, ఆ జానర్‌లోనూ తనదైన ముద్ర వేయడం అసాధారణం.



రెండు దశాబ్దాల రాఘవేంద్రజాలం

హైదరాబాద్ కేంద్రమే తీసుకుంటే, సంధ్య 35 ఎం.ఎం. థియేటర్‌లో 'పెళ్ళి సందడి' 233 రోజులు ఆడి, కనివిని ఎరుగని రీతిలో కోటి రూపాయల గ్రాస్ సాధించింది. ఒక సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో ఒక తెలుగు సినిమా కోటి రూపాయల మొత్తం వసూలు చేయడం చరిత్రలో అదే తొలిసారి. తెలుగు సినీచరిత్ర పరికిస్తే... సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో తొలిసారిగా రూ. 10 లక్షల గ్రాస్ సాధించిన చిత్రం... హైదరాబాద్‌లోని వెంకటేశ థియేటర్‌లో ఎన్టీఆర్ 'అడవిరాముడు' (1977). దాదాపు ఇరవై ఏళ్ళ తర్వాత మళ్ళీ 'పెళ్ళిసందడి' (1996)తో ఓ తెలుగు సినిమా తొలిసారిగా కోటి రూపాయల గ్రాస్ వసూళ్ళు సాధించిన ఘనత దక్కించుకుంది. రెండు దశాబ్దాల వ్యవధిలో తెలుగు సినీ బాక్సాఫీస్‌కు అలాంటి కిరీటం కట్టబెట్టిన ఆ రెండు సినిమాలూ... మెగాఫోన్ మెజీషియన్ కె. రాఘవేంద్రరావు అందించినవే. అదీ దర్శకేంద్రుడి కమర్షియల్ స్టామినా. (మల్టీప్లెక్సులు వచ్చాక, హైదరాబాద్ 'ప్రసాద్– ఐమ్యాక్స్'లో హాలీవుడ్ చిత్రం 'అవతార్–పార్ట్1' (2009) ఏకంగా ఏడాది పాటు ఆడి, దాదాపు రూ. 6 కోట్ల గ్రాస్ సాధించి, రికార్డులకెక్కింది).

అదే బ్యానర్‌పై రిపీట్ అవని సక్సెస్!

'పెళ్ళి సందడి'ని రాఘవేంద్రరావు దర్శకత్వంలోనే 'మేరే సప్నోం కీ రాణీ' (1997) పేరిట ఊర్మిళా మాతోండ్కర్, మధుబాల హీరోయిన్లుగా, సంజయ్ కపూర్ హీరోగా అదే బ్యానర్‌పై నిర్మించారు. విచిత్రమేమిటంటే, ఆ రీమేక్ తెలుగులోని మ్యాజిక్‌ను రీక్రియేట్ చేయలేకపోయింది. అట్టర్‌ఫ్లాపైంది. 'పెళ్ళి సందడి' తర్వాత సరిగ్గా రెండేళ్ళకు 1998 సంక్రాంతికి ఆ దర్శక, నిర్మాతల టీమ్, అదే బ్యానర్‌పై నూతన తారలతో 'పరదేశి' (1998 జనవరి 14) ప్రయత్నం చేసింది. కానీ, అదీ ఘోరంగా ఫ్లాపైంది. దాంతో 'పెళ్ళి సందడి' చేసిన బ్యానర్‌కు పూర్తిగా తెరపడింది. తర్వాత అయిదేళ్ళకు రాఘవేంద్రరావు తన 100వ సినిమాగా అల్లు అర్జున్‌ను హీరోగా పరిచయం చేస్తూ, 'గంగోత్రి' (2003) రూపొందించారు. లక్ష్మీ ఫిలిమ్స్ జగదీశ్ ప్రసాద్ మినహా మళ్ళీ అరవిందే సమర్పకుడిగా, అశ్వినీదత్ నిర్మాతగా, యునైటెడ్ ప్రొడ్యూసర్స్ అనే కొత్త బ్యానర్‌పై అందించారు.

ఆ ముగ్గురి కెరీర్‌కీ స్వర్ణోత్సవం!

రాఘవేంద్రరావు, అశ్వినీదత్, అల్లు అరవింద్‌ల మధ్య అప్పటికీ ఇప్పటికీ మంచి స్నేహం. ఈ ముగ్గురూ ఇప్పటికి 50 ఏళ్ళ పైగా సినీ రంగ ప్రస్థానం సాగిస్తూనే ఉన్నారు. 'బాబు' (1975)తో తొలిసారి స్వతంత్ర దర్శకుడై, 50 ఏళ్ళు పూర్తయింది. ఇక, 'వైజయంతీ' పతాకంపై ఎన్టీఆర్ 'ఎదురులేని మనిషి' (1975)తో అశ్వినీదత్ స్వతంత్ర నిర్మాతై 50 ఏళ్ళు నిండాయి. అలాగే, వేరొకరితో కలిసే అయినా 'గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్' పతాకంపై 'బంట్రోతు భార్య' (1974 జూన్ 7)తో నిర్మాతైన అల్లు అరవింద్ సైతం చిత్రనిర్మాణంలో యాభై వసంతాలు పూర్తి చేసేసుకున్నారు. ముగ్గురు మిత్రుల కెరీర్‌కీ ఇది 'గోల్డెన్‌జూబ్లీ' సెలబ్రేషన్స్ ఇయర్.

ఏమైనా... రిలీజ్‌కు ముందే ఓ వేడుకలో దర్శకుడు దాసరి అన్నట్టు 'పెళ్ళి సందడి' పక్కా వాణిజ్య ఘనవిజయాల దర్శకేంద్రుడి సినిమా కాదు... కనికొద్దీ 'జ్యోతి', 'ఆమె కథ' లాంటి సిసలైన చిన్న బడ్జెట్ సాహసాలు చేసిన దర్శకుడి సినిమా. ఇంకా చెప్పాలంటే... స్టార్ హీరోల, భారీ చిత్రాల రాఘవేంద్రరావు తనను తాను స్వయంగా సవాలు చేసుకొని, కథ, కథనం, సాంకేతిక నైపుణ్యాలను నమ్ముకొని చేసిన సినిమా. సృజనాత్మకత ఉంటే చిన్న బడ్జెట్‌లోనూ అద్భుతాలు చేయవచ్చని నిరూపించిన సినిమా.

– రెంటాల జయదేవ

సేవ్ మణిపూర్ పేరుతో శనివారం ఇంఫాల్‌లో
మైతేయి పౌర సంఘాలు చేపట్టిన ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న ప్రజలు

ఇమిగ్రేషన్ అధికారులను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ
అమెరికాలోని మినియాపాలిస్‌లో శుక్రవారం జరిగిన నిరసన ప్రదర్శనకు భారీగా హాజరైన జనం

చెత్త కొండలకు కాలం చెల్లినట్టే!

అక్టోబర్ 2026 నాటికి నగరాల్లో 'జీరో డంప్ సైట్'లక్ష్యం

- 'డ్రాప్'తో క్లీన్ డ్రైవ్.. ఇప్పటికే 61% పాత చెత్త క్లియర్
- 80 శాతం చెత్త పేరుకుపోయిన 214 భారీ డంప్‌సైట్లపై దృష్టి
- బయోమైనింగ్ విధానంలో చెత్త నుంచి సంపద సృష్టి
- ఖాళీ అయిన వేల ఎకరాల్లో పార్కుల అభివృద్ధి

సాక్షి, న్యూఢిల్లీ: స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అంకానికి తెరలేపింది. దేశంలోని నగరాలను దశాబ్దాలుగా వేధిస్తున్న చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నడుం బిగించింది. 'లక్ష్య: జీరో డంప్‌సైట్'పేరుతో 2026 అక్టోబర్ నాటికి నగరాల్లోని డంప్‌సైట్లను పూర్తిగా తొలగించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఇందుకోసం 2025 నవంబర్‌లో ప్రారంభించిన 'డంప్‌సైట్ రెమిడియేషన్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్'(డ్రాప్) ప్రస్తుతం శరవేగంగా అమలవుతోందని కేంద్రం శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

భారీ లక్ష్యం.. పక్కా ప్రణాళిక

దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 2,479 డంప్‌సైట్లు ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. ఇవి సుమారు 15 వేల ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. వీటిలో పేరుకుపోయిన చెత్త పరిమాణం అక్షరాలా 25 కోట్ల మెట్రిక్ టన్నులు. ఈ చెత్త కారణంగా భూగర్భ జలాలు కలుషితమవ్వడంతో పాటు, గాలిలో ప్రమాదకర వాయువులు కలుస్తున్నాయి. తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూ స్థానికుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేపట్టింది.

214 ప్రాంతాలపై 'స్పెషల్ ఫోకస్'

దేశంలోని మొత్తం పాత చెత్తలో దాదాపు 80 శాతం చెత్త కేవలం 214 భారీ డంప్‌సైట్లలోనే ఉందని ప్రభుత్వం గుర్తించింది. 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 200 మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ఈ ప్రాంతాలను అత్యంత ప్రాధాన్యతగా ఎంచుకుంది. వీటిలో పేరుకుపోయిన 8.6 కోట్ల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించేందుకు రూ. 6,700 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.

చెత్త నుంచి సంపద ఎలా?

కేవలం చెత్తను ఒక చోటి నుంచి మరో చోటికి తరలించడం కాకుండా.. 'బయోమైనింగ్'అనే శాస్త్రీయ పద్ధతిలో దానిని వనరుగా మారుస్తున్నారు. చెత్త నుంచి వేరు చేసిన మట్టి, రాళ్లను రోడ్ల నిర్మాణానికి, లోతట్టు ప్రాంతాలను పూడ్చడానికి వినియోగిస్తున్నారు. దీనివల్ల నిర్మాణ రంగంలో కొత్త మట్టి అవసరం తగ్గుతుంది. ప్లాస్టిక్, పేపర్, బట్టలు వంటి మండే స్వభావం ఉన్న వ్యర్థాలను 'రెఫ్యూజ్ డిరైవ్డ్ ఫ్యూయల్' (ఆర్డీఎఫ్)గా మార్చి సిమెంట్ ఫ్యాక్టరీలు, విద్యుత్ ప్లాంట్లలో బొగ్గుకు ప్రత్యామ్నాయంగా వాడుతున్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను రీసైకిల్ చేసి ఇటుకలు, పేవర్ బ్లాకులు, టైల్స్‌గా తయారు చేస్తున్నారు. లోహాలు, గాజు, ప్లాస్టిక్ వంటి వాటిని రీసైక్లింగ్ యూనిట్లకు పంపిస్తున్నారు. కేవలం పనికిరాని వ్యర్థాలను మాత్రమే సైంటిఫిక్ ల్యాండ్‌ఫిల్స్‌కు తరలిస్తున్నారు.

విజయం దిశగా అడుగులు

ఇప్పటికే దేశవ్యాప్తంగా 61 శాతానికి పైగా పాత చెత్తను ప్రాసెస్ చేశారు. 2025 ఒక్క ఏడాదే 438 నగరాల్లోని 459 డంప్‌సైట్లను పూర్తిగా క్లీన్ చేశారు. ఢిల్లీలోని భల్స్వా డంప్‌సైట్ ఇందుకు నిదర్శనం. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ దీనిని దత్తత తీసుకుని పర్యవేక్షించగా.. కేవలం నెలన్నర రోజుల్లోనే భారీగా చెత్తను తొలగించారు. అక్కడ 25 ఎకరాల భూమిని శుభ్రం చేసి, అందులో 5 ఎకరాల్లో వెదురు వనాన్ని పెంచుతున్నారు.

'5 పి'ఫార్ములాతో ముందడుగు

స్వచ్ఛ భారత్ అర్బన్ 2.0 కింద ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కేంద్రం '5పి 'వ్యూహాన్ని అమలు చేస్తోంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు డంప్‌సైట్లను దత్తత తీసుకుని పనులను వేగవంతం చేయడం. నగరాలకు ఆర్థిక భారం కాకుండా కేంద్రమే టన్నుకు రూ.550 చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. నేషనల్ హైవేస్ అథారిటీ, సిమెంట్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని వ్యర్థాలను వారికి అందిస్తున్నారు. డంప్‌సైట్ల సమీపంలో నివసించే ప్రజలకు అవగాహన కల్పించడం, సఫాయి మిత్రల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, పనుల్లో జాప్యం లేకుండా టెక్నాలజీ సాయంతో పర్యవేక్షణ వంటి 5 అంశాలపై కేంద్రం దష్టి సారించింది. డంప్‌సైట్ల తొలగింపు ద్వారా నగరాల్లో కాలుష్యం తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఇది 'వికసిత్ భారత్ 2047'లక్ష్య సాధనలో కీలకమని కేంద్రం పేర్కొంది. క్లీన్ చేసిన స్థలాల్లో పార్కులు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి నగరాలకు కొత్త ఊపిరిలూదనున్నారు. భవిష్యత్తులో కొత్తగా డంప్‌సైట్లు ఏర్పడకుండా తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు.

3న తెరుచుకోనున్న అమృత్ ఉద్యాన్

సందర్శనలకు అనుమతించనున్న రాష్ట్రపతి భవన్

మార్చి 31వ తేదీ వరకు అవకాశం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి భవన్ ఆవరణలోని అమృత్ ఉద్యాన్‌ను ప్రజల సందర్శన కోసం మంగళవారం నుంచి తెరవనున్నారు. భీమ్, అర్జున్, మదర్ థెరెస్సా తదితర 145 వెరైటీల గులాబీ లు సహా వేలాది రకాల ఫల, పుష్ప జాతులను ఉచితంగా చూసే అవకాశం కల్పించారు. ఇందుకోసం ఉచితంగా బుక్ చేసుకోవచ్చని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము ప్రెస్ సెక్రటరీ నవికా గుప్తా శనివారం మీడియాకు వెల్లడించారు.

సందర్శన వేళలివే..

ఫిబ్రవరి 3 నుంచి మార్చి 31వ తేదీ వరకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. వారంలో ఆరు రోజులపాటు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సందర్శించుకోవచ్చు. అయితే, చిట్టచివరి ఎంట్రీకి సాయంత్రం 5 గంటల వరకే అవకాశం ఉంటుందని గుప్తా వివరించారు. నిర్వహణ సంబంధ పనుల కోసం ప్రతి మంగళవారం ఉద్యాన్‌ను మూసివేస్తామని, అలాగే హోలి పండుగను పురస్కరించుకుని 4వ తేదీన సందర్శకులను అనుమతించమన్నారు.

ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్..

ఈ ఏడాది సందర్శకులు ఆన్‌లైన్‌లో https://visit.rashtrapatibhavan.gov.in/. ద్వారా ముందుగానే స్లాట్‌లను బుక్ చేసుకుకోవాల్సి ఉంటుందని నవికా గుప్తా చెప్పారు. తర్వాతి రోజు సందర్శన కోసం ముందు రోజు ఉదయం 10 గంటల్లోపు బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నార్త్ అవెన్యూ, రాష్ట్రపతి భవన్ మధ్యన గల ప్రెసిడెంట్ ఎస్టేట్ 35వ నంబర్ గేటు ద్వారా సందర్శకుల రాకపోకలకు ఏర్పాట్లు చేశామని ఆమె వివరించారు. సందర్శకుల కోసం ప్రతి 30 నిమిషాలకు సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ నుంచి 35వ నంబర్ గేట్ వరకు షటిల్ బస్సు సౌకర్యం ఉందన్నారు. చివరి షటిల్ బస్ సర్వీసు సాయంత్రం 4 గంటలకు ఉంటుందని చెప్పారు.

ఏమేం చూడొచ్చునంటే..

బాల వాటిక, ఫ్లుమెరియా గార్డెన్, బన్యన్ గార్డెన్, బోన్సాయ్ గార్డెన్, బాబ్లింగ్ బుక్, సెంట్రల్ లాన్, లాంగ్ గార్డెన్, సర్క్యులర్ గార్డెన్‌లను సందర్శించుకునేందుకు అవకాశముంది. వందలాది రకాల గులాబీలతో పాటు తులిప్‌లను చూడొచ్చని నవికా గుప్తా అన్నారు. సందర్శకులు ఇక్కడ గలగల పారే సెలయేరు(బాబ్లింగ్ బ్రూక్)ను, అందంగా తీర్చిదిద్దిన బన్యన్ గార్డెన్‌లో పాదాల ఒత్తిడి చికిత్సకు అనువైన నడక దారులు (రిఫ్లెక్సాలజీ పాత్స్)ను కూడా చూడొచ్చని ఆమె వివరించారు. ఈ ఏడాది అమృత్ ఉద్యాన్ కోసం 85 పుష్ప జాతులను ఎంపిక చేశామని ఉద్యాన్ ఇన్‌ఛార్జి అవనీశ్ బన్సల్ తెలిపారు. అమృత్ ఉద్యాన్‌తోపాటు రాష్ట్రపతి భవన్, రాష్ట్రపతి భవన్ మ్యూజియంలను వారంలో ఆరు రోజులపాటు మంగళవార నుంచి ఆదివారం వరకు చూడొచ్చు. అదేవిధంగా, ప్రతి శనివారం జరిగే ఛేంజ్ ఆఫ్ గార్డ్ వేడుకను కూడా తిలకించే అవకాశముంది.

వీటిని వెంట ఉంచుకోవచ్చు

సందర్శకులు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ తాళం చెవులు, పర్సులు, హ్యాండ్‌బ్యాగులు, వాటర్ బాటిళ్లు, శిశువుల కోసం పాల బాటిళ్లను వెంట తెచ్చుకోవచ్చని చెప్పారు. ఉద్యాన్ లోపల వివిధ పాయింట్లలో తాగు నీరు, టాయిలెట్లు, ప్రాథమిక చికిత్స సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. అదేవిధంగా, రక్షణ శాఖ సిబ్బంది కోసం మార్చి 3న, సీనియర్ సిటిజన్ల కోసం మార్చి 5న, మహిళలు, గిరిజన స్వయం సహాయక బృందాల మహిళల కోసం మార్చి 10న, దివ్యాంగుల కోసం మార్చి 13వ తేదీన సందర్శనలకు ప్రత్యేకించామన్నారు.

కుక్కలా మొరుగుతూ, నడుస్తూ, కరుస్తూ..

రేబిస్ లక్షణాలతో యువకుడి వింత ప్రవర్తన

పాలన్‌పూర్: గుజరాత్‌లో కుక్కకాటుతో రేబిస్ వ్యాధి బారిన పడిన 27 ఏళ్ల యువకుడు వింతగా ప్రవర్తిస్తున్నాడు. చేతులు నేలపై ఆన్చి శునకంలా నాలుగు పాదాలపై నడుస్తున్నాడు. అచ్చు కుక్కలా మొరుగుతున్నాడని ప్రభుత్వాస్పత్రి వైద్యులు తెలిపారు. బనస్కాంథ జిల్లాలోని పాలన్‌పూర్ పరిధిలోని ఈ ఘటన జరిగింది. నరసాల్ గ్రామానికి చెందిన దేవా డుంగ్రీ అనే వ్యక్తిని మూడు నెలల క్రితం ఒక శునకం కరిచింది. దీంతో ఆ శునకంనుంచి ఇతని శరీరంలోకి ప్రాణాంతక రేబిస్ వైరస్ చేరింది. వారాలు గడిచే కొద్దీ వ్యాధి ముదిరి ఇతన ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. కుక్కలా అరుస్తూ, కరుస్తూ, నడుస్తూ బీభత్సం సృష్టిస్తున్నాడు. దీంతో గ్రామస్థులు ఇతడిని బంధించి ఆస్పత్రికి అప్పజెప్పారు. ఆస్పత్రిలో చేర్పించాక అతని పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. ఇతని విపరీత వైఖరి చూసి వెంటనే ఏకాంతంగా ఉండే ఐసొలేషన్ గదికి మార్చారు. ఆ గది కిటీకి ఇనుప చువ్వలను బలంగా కొరుకుతూ అరుస్తున్న వీడియో ఇప్పుడు సామాజికమాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అదుపు తప్పుతున్న ఇతడిని శాంతింపజేసేందుకు ఆస్పత్రి వర్గాలు వెంటనే పోలీసులు, అటవీ శాఖ సిబ్బందిని రప్పించారు. వాళ్లు జంతువులకు ఇచ్చే మత్తు మందును మెష్, వల సాయంతో బలంగా అదిమిపట్టి ఎలాగోలా ఇతనికి ఇచ్చి నిద్రపుచ్చారు. ఇతను బతికే అవకాశాలు అత్యల్పంగా ఉన్నాయని వైద్యులు తేల్చిచెప్పారు. కుక్క కరిచిన వెంటనే యాంటీ-రేబిస్ వ్యాక్సిన్ తీసుకోకపోవడంతో ఇతని ప్రాణాలమీదకొచ్చిందని వైద్యులు తేల్చిచెప్పారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ గణాంకాల ప్రకారం ప్రాణాంతక వైరస్‌లలో రేబిస్ ఒకటి. రేబిస్ మానవశరీరంలోకి వ్యాపించాక మెదడు, వెన్నుపూస కణాలను అత్యంత ప్రభావితం చేస్తుంది. కేంద్ర నాడీ వ్యవస్థ అదుపుతప్పి చివరకు ప్రాణాలు పోతాయి.

రిక్షాలో 'అంతిమ' యాత్ర

- అంబులెన్స్ ఇవ్వకపోవడంతో మృతదేహాన్ని రిక్షాలో తీసుకొచ్చిన కుటుంబం
- ఫరీదాబాద్‌లో అమానవీయ ఘటన

ఫరీదాబాద్: ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులకు కనీసం గౌరవప్రదంగా ఇంటికి సాగనంపే భాగ్యంకూడా దక్కట్లేదు. టీబీ వ్యాధిలో మరణించిన 35 ఏళ్ల మహిళను ఇంటికి తరలించేందుకు ప్రభుత్వాసుపత్రి సిబ్బంది అంబులెన్స్‌కు నిరాకరించడంతో గత్యంతరం లేక ఆ పేద కుటుంబం ఆమె మృతదేహాన్ని రిక్షాలో తరలించిన హృదయవిదారక ఘటన హరియాణాలోని ఫరీదాబాద్‌లో జరిగింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం అనురాధా దేవి అనే మహిళ గత ఆరునెలలుగా టీబీతో బాధపడుతోంది. ఢిల్లీ ఎయిమ్స్ సహా పలు ఆస్పత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండాపోయింది. ఉన్న డబ్బంతా ఆస్పత్రుల ఫీజుల కోసం ఖర్చయిపోవడంతో చిల్లిగవ్వ లేక చివరకు బాద్షా ఖాన్ సివిల్ ఆస్పత్రిలో చేర్పించారు. బుధవారం ఆమె తీవ్ర అనారోగ్యంతో కన్నుమూసింది. సరూర్‌పూర్ గ్రామంలోని ఇంటికి తరలించేందుకు అంబులెన్స్ పంపాలని భర్త ఆస్పత్రి సిబ్బందిని బతిమాలినా ఎవరూ పట్టించుకోలేదు. చేతిలో డబ్బుల్లేక చివరకు పొరుగింటి వాళ్ల నుంచి కొంత అప్పు తీసుకొని ఒక రిక్షాను అద్దెకు తీసుకొచ్చి అందులోకి భార్య మృతదేహాన్ని ఎక్కించి 12 కిలోమీటర్ల దూరంలోని సొంతింటికి బయల్దేరారు. భర్త నడుస్తూ, కుమారుడు తల్లి మృతదేహాన్ని ఒక వస్త్రంతో కప్పి ఏడుస్తూ వెళ్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా షేర్ అయింది. '' అంబులెన్స్ ఇచ్చేదే లేదు. సొంత ఏర్పాట్లు చేసుకో. బయటి వ్యక్తులకు 700 రూపాయలు ఇస్తే ఏదో ఒకటి ఏర్పాటుచేస్తారు'' అని అంబులెన్స్ సిబ్బంది తెగేసి చెప్పారని భర్త ఝుంఝున్ వాపోయాడు. పేదలకు ప్రభుత్వాసుపత్రుల్లో కనీస గౌరవం దక్కట్లేదంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఘటనపై బీకే సివిల్ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ జయంత్ అహూజా స్పందించారు. ''ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రామ్ భాగవత్ ఆధ్వర్యంలో అత్యున్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేశాం. బాధ్యులపై శాఖాపర చర్యలు తీసుకుంటాం'' అని అహూజా ప్రకటించారు. ఘటనపై ఫరీదాబాద్ రెడ్‌క్రాస్ కార్యదర్శి బీజేంద్ర సౌరత్ మాట్లాడారు. ''ఆస్పత్రుల్లో ఇలాంటి సేవలు ఉచితం. మాకు ఈ విషయంపై ఎలాంటి ఫోన్‌కాల్ రాలేదు'' అని ఆయన వివరణ ఇచ్చారు.

ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం అందరి విధానం కావాలి: భారత్

న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం సార్వజనీన విధానంగా మారాలని భారత్ పేర్కొంది. భారత్–అరబ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఇందులో అరబ్ లీగ్‌కు చెందిన 19 సభ్యదేశాల నుంచి మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రారంభం ప్రసంగం చేశారు. గాజా సంక్షోభానికి ముగింపు పలికే సమగ్ర శాంతి పథకం భద్రతా మండలి తీర్మానం 2803కు అనుగుణంగా ఉండటం మేలన్నారు. కొన్నేళ్లుగా పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు ప్రపంచదేశాలపై తీవ్ర ప్రభావం చూపాయన్నారు. ఇటువంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, ఉమ్మడి ప్రయోజనాల కోసం శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును బలోపేతం చేసే శక్తులకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని జై శంకర్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదంతో ఎదురవుతున్న సవాళ్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన... దీనిని ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్త సమన్వయ ప్రయత్నాలు జరగాలని పిలుపునిచ్చారు. రెండు ప్రాంతాలకు ఉన్న అతిపెద్ద ఉమ్మడి ముప్పు అన్ని రూపాల్లోనూ ఉన్న ఉగ్రవాదమేనని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంబంధాలను, ప్రాథమిక దౌత్య సూత్రాలను ఉల్లంఘించే సీమాంతర ఉగ్రవాదం ఏమాత్రం ఆమోదయోగ్యం కానిదని స్పష్టం చేశారు. ఉగ్రవాద బాధిత దేశాలకు తమను తాము రక్షించుకునే హక్కు ఉందని తెలిపారు. ఉగ్రవాదం పీడను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని, జీరో టాలరెన్స్ విశ్వజనీన నియమావళిగా ఉండాలని జైశంకర్ అన్నారు.

మోదీతో అరబ్ దేశాల విదేశాంగ మంత్రుల భేటీ

భారత్– అరబ్ లీగ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి వచ్చిన మంతుల్రు అంతకు ముందు ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సుస్థిర పశ్చిమాసియా కోసం మోదీ చేస్తున్న కృషిని వారి ప్రశంసించారు. 'అరబ్ ప్రపంచం భారత్ యొక్క విస్తృత పొరుగులో ఒక భాగం. మన మధ్య లోతైన నాగరికత సంబంధాలు, ప్రజల మధ్య అనుబంధాలు, చిరకాల సోదర బంధాలు ఉన్నాయి. అలాగే శాంతి, ప్రగతి, స్థిరత్వంపై మనకు ఉమ్మడి నిబద్ధత ఉంది'అని మోదీ వారితో పేర్కొన్నారు.

ఏప్రిల్ 30కల్లా అయోధ్య ఆలయం సంపూర్తి

మొత్తం అంచనా రూ.1,900 కోట్లు..నిర్మాణ కమిటీ వెల్లడి

అయోధ్య: అయోధ్యలో శ్రీరామాలయ నిర్మాణ పనులు ఏప్రిల్ 30వ తేదీకల్లా పూర్తవుతాయని భావిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,900 కోట్లు కాగా, జీఎస్టీ సహా ఇప్పటికే రూ.1,600 కోట్లు చెల్లించామన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ రెండు రోజుల సమావేశం ముగిసిన అనంతరం శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో కీలక నిర్మాణాల బాధ్యత తీసుకున్న లార్సెన్ అండ్ టూబ్రో, టాటా కన్సల్టెన్సీ సంస్థలు పూనులు పూర్తి చేసి ఏప్రిల్ 30వ తేదీకల్లా వైదొలగుతాయని మిశ్రా వివరించారు. అదే రోజుకు అన్ని రకాల బిల్లుల చెల్లింపులు, ఇతర పనులు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ రెండు కంపెనీలు తాము చేపట్టిన పనులకు మూడేళ్ల వారెంటీ ఇచ్చాయని నృపేంద్ర మిశ్రా అన్నారు. నిర్వహణ పనుల నిమిత్తం నిపుణుల బృందాలను ఆలయ సముదాయంలోనే అందుబాటులో ఉంచుతాయన్నారు. ఏప్రిల్ 30వ తేదీ తర్వాత ఆలయ సముదాయం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధీనంలోకి వస్తుందని మిశ్రా వివరించారు.

ఎయిమ్స్‌కు సోనమ్ వాంగ్‌చుక్ తరలింపు

జోథ్‌పూర్: జోథ్‌పూర్ సెంట్రల్ జైలులో ఉన్న లద్దాఖ్‌కు చెందిన ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధికారులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. జోథ్‌పూర్‌లోని ఎయిమ్స్‌లో ఆయనకు శుక్ర, శనివారాల్లో వైద్య పరీక్షలు జరిగాయని అధికారులు తెలిపారు. లద్దాఖ్‌లో హింసను ప్రేరేపించారంటూ పోలీసులు గతేడాది సెప్టెంబర్ 27వ తేదీన వాంగ్‌చుక్‌ను జోథ్‌పూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఉదర సంబంధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వాంగ్‌చుక్‌కు గాస్ట్రో ఎంటరాలజీ విభాగం నిపుణులు పరీక్షలు చేశారన్నారు. గంటన్నర తర్వాత తిరిగి జైలుకు తీసుకెళ్లామని చెప్పారు. వాంగ్‌చుక్ భార్య వేసిన పిటిషన్‌పై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు...ఆయనకు పరీక్షలు చేయించాలంటూ గురువారం ఆదేశాలు జారీ చేయడం తెల్సిందే.

పాక్‌లో మరో 70 మంది ఉగ్రవాదులు మృతి

కరాచీ: బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్ఏ) లక్ష్యంగా పాక్ సైన్యం ఏరివేత కార్యక్రమం కొనసాగుతోంది. బలూచిస్తాన్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో చేపట్టిన కూంబింగ్‌లో కనీసం 70 మంది ఉగ్రవాదులు హతమయ్యారని ప్రభుత్వం తెలిపింది. వీరిలో ఎక్కువ మంది బీఎల్ఏకు, కొందరు తాలిబన్ సాయుధులని తెలిపింది. అయితే, 108 మంది వరకు ఉగ్రవాదులు చనిపోయినట్లు సైన్యం చెబుతోంది. అదేవిధంగా, పది మంది భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వం పేర్కొంది. శనివారం రాత్రి కూడా ఆపరేషన్ కొనసాగుతుందని వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో 41 మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు సైన్యం ప్రకటించడం తెల్సిందే.

సౌదీ, ఇజ్రాయెల్‌లకు అమెరికా ఆయుధాలు

వాషింగ్టన్: ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలకు భారీగా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమైంది. ఇజ్రాయెల్‌కు 667 కోట్ల డాలర్లు, సౌదీకి 900 కోట్ల డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధాలను పెద్ద మొత్తంలో విక్రయించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇరాన్‌పై అమెరికా సైనిక దాడులు చేసే అవకాశం ఉందన్న వార్తలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం ఈ విషయాన్ని కాంగ్రెస్‌కు తెలిపిన విదేశాంగ శాఖ, ఆ వెంటనే ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. విదేశాంగ విధానానికి అనుగుణంగా, అమెరికా ప్రయోజనాలరీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందులో తెలిపింది. సౌదీకి విక్రయించే వాటిలో 730 పేట్రియాట్ క్షిపణులు, సంబంధిత పరికరాలున్నాయి. వీటితో సౌదీ అరేబియా క్షిపణి రక్షణ వ్యవస్థ మెరుగుపడుతుందని తెలిపింది. అదేవిధంగా, 30 అపాచీ అటాక్ హెలికాప్టర్లు, సంబంధిత సామగ్రి, 3,250 లైట్ టాక్టికల్ వాహనాలను ఇజ్రాయెల్‌కు విక్రయించనున్నామని వివరించింది.

పెరిగిన అంతర్జాతీయ పర్యాటకులు

2024లో 2.05 కోట్ల మంది వచ్చారన్న కేంద్రం

సాక్షి, న్యూఢిల్లీ: వివిధ దేశాల నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని కేంద్ర పర్యాటక శాఖ వెల్లడించింది. 2020లో 63.37 లక్షలుగా ఉన్న అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య వరుసగా, 2021లో 70.10 లక్షలు, 2022లో 1.43 కోట్లు, 2023లో 1.88 కోట్లు, 2024లో 2.05 కోట్లుగా ఉందని వివరించింది. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రాంతాలు, ట్రావెల్ ట్రేడ్ రంగంతో కలిసి పర్యాటక శాఖ ప్రచార కార్యక్రమాలు నిర్వహించిందని వెల్లడించింది. ప్రచార కార్యక్రమాలకు ఐదేళ్లలో రూ.205 కోట్ల మేర ఖర్చు చేసినట్లు పేర్కొంది. పర్యాటక రంగం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, దేశ ఆర్థిక వ్యవస్థకు బలమిస్తుందని కేంద్రం అభిప్రాయపడింది. భారత్‌ను ప్రముఖ పర్యాటక గమ్యంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది.

ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు ఎక్కువే: ఐఎండీ

న్యూఢిల్లీ: ఈ ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. అదే సమయంలో, సాధారణం కంటే తక్కువగా వర్షాలు కురుస్తాయంది. ముఖ్యంగా హిమాలయ ప్రాంతంలో కనిపిస్తున్న పొడి వాతావరణం ఈ మార్పులకు కారణమని పేర్కొంది. ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర శనివారం మీడియాతో మాట్లాడారు. దేశం మొత్తమ్మీద చూస్తే ఈ ఫిబ్రవరి నెలలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగానే ఉంటుందన్నారు. కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణానికి మించి ఉంటాయన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల పంటల పెరుగుదల వేగం పుంజుకుంటుందన్నారు. గోధుమ, బార్లీ వంటి పంటలు నిర్ణీత సమయం కంటే ముందుగానే కోతకు వచ్చే అవకాశముందన్నారు. ఫలితంగా, కంకుల్లో గింజలు సరిగా లేక, తాలు గింజల కారణంగా దిగుబడి తగ్గుతుందని వివరించారు.

ఈసీకి మమత మరో లేఖ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)కు ఆవలంభిస్తున్న పద్ధతులు, విధానాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీఎం మమతా బెనర్జీ మరోసారి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. తమ రాష్ట్రంలో కేవలం సర్ కోసమే 8,100 మంది మైక్రో అబ్జర్వర్లను రంగంలోకి దించడాన్ని ఆమె ప్రస్తావించారు. దేశ ఎన్నికల చరిత్రలో ఇలాంటిది ఇదే మొదటిసారని పేర్కొన్నారు. చాలా సున్నితమైన, కీలకమైన సర్ ప్రక్రియ కోసం ఎలాంటి శిక్షణ, నైపుణ్యం లేని వారిని నియమించారని అభ్యంతరం తెలిపారు. అదేవిధంగా, త్రిపుర కేడర్ నుంచి నలుగురు ఐఏఎస్‌లు, కేంద్రం నుంచి నలుగురు, రాష్ట్రం నుంచి 12 మందిని పరిశీలకులుగా విధులు కేటాయించారన్నారు. ఏకపక్షంగా వీరు తీసుకుంటున్న నిర్ణయాలతో భయాందోళనలకు లోనై 140 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 3, 10వ తేదీల్లో కూడా సీఎం మమత సీఈసీకి లేఖలు రాయడం తెల్సిందే.

ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్‌పై ఎంపీ ఫిర్యాదు

న్యూఢిల్లీ: తన పేరుతో కొనసాగుతున్న ఫేస్‌బుక్ అకౌంట్‌లో తప్పుదోవ పట్టించే పోస్టులు, అసత్య వార్తలు వస్తున్నాయంటూ బీజేపీ లోక్‌సభ ఎంపీ మనోజ్ తివారీ ఆరోపించారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆయన జనవరి 22వ తేదీన ఢిల్లీలోని మందిర్‌మార్గ్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన ఫొటోతో ఉన్న ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్‌లో వివాదాస్పద యూజీసీ నిబంధనలను తీవ్రంగా విమర్శిస్తూ ఒక పోస్ట్ రావడంతో ఆయన ఈ మేరకు చర్యకు ఉపక్రమించారు. అయితే, పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా ఆ ఫేక్ అకౌంట్ యాక్టివ్‌గానే ఉందంటూ భోజ్‌పురి గాయకుడు, నటుడు కూడా అయిన తివారీ శనివారం ఎక్స్‌లో తెలిపారు. ఎంపీ తివారీ ఫిర్యాదుపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

పార్లమెంట్ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

1. భారతదేశంలో సమాఖ్య ప్రభుత్వ ఏర్పాటుకు కిందివాటిలో ఏ చట్టం ఆధారం?
   a) 1909 మార్లే – మింటో సంస్కరణల చట్టం
   b) 1919 మాంటెగ్ – చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం
   c) 1935 భారత ప్రభుత్వ చట్టం
   d) 1947 భారత స్వతంత్ర చట్టం
2. రాజ్యాంగ పరిషత్ ఉప సంఘమైన సలహా సంఘం అధ్యక్షుడిగా ఎవరు పని చేశారు?
   a) బి. నర్సింగరావు b) జె.బి. కృపలాని
   c) సర్దార్ వల్లభాయ్ పటేల్
   d) రాజేంద్రప్రసాద్
3. రాజ్యాంగ ప్రవేశిక ప్రకారం రాజ్యాంగం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   a) 26-1-1950 b) 15-8-1947
   c) 24-1-1950 d) 26-11-1949
4. 1976లో రాజ్యాంగ ప్రవేశికలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన పదాలేవి?
   a) సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర
   b) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక
   c) సామ్యవాద, లౌకిక, సమగ్రత
   d) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర
5. భారత రాజ్యాంగంలోని ఒకటో అధికరణ భారత ప్రభుత్వాన్ని ఏవిధంగా ప్రకటించింది?
   a) సమాఖ్య ప్రభుత్వం
   b) అర్ధ సమాఖ్య ప్రభుత్వం
   c) కేంద్రీకృత సమాఖ్య ప్రభుత్వం
   d) పైవేవీ కాదు
6. భారతదేశంలో ప్రభుత్వం ఎంతవరకు అధికారంలో కొనసాగుతుంది?
   a) ప్రజల విశ్వాసం మేరకు
   b) రాష్ట్రపతి విశ్వాసం మేరకు
   c) పార్లమెంట్ విశ్వాసం మేరకు
   d) లోక్‌సభ విశ్వాసం మేరకు
7. అల్ప సంఖ్యాకుల సంరక్షణ కోసం చేర్చిన ప్రత్యేక హక్కు ఏది?
   a) సమానత్వ హక్కు
   b) విద్య, సాంస్కృతిక హక్కు
   c) మత స్వాతంత్ర్య హక్కు
   d) పీడనాన్ని నిరోధించే హక్కు
8. ప్రభుత్వాలు తమ కర్తవ్యాలను, విద్యుక్త ధర్మాలను సమర్థంగా నిర్వహించడానికి తోడ్పడేవి?
   a) ఆదేశిక సూత్రాలు
   b) ప్రాథమిక హక్కులు
   c) ప్రాథమిక విధులు d) ప్రణాళికలు
9. ఏ కమిటీ సిఫార్సు మేరకు 2002 నుంచి జాతీయ జెండా నియమావళిని అమల్లోకి తీసుకువచ్చారు?
   a) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
   b) స్వరణ్‌సింగ్ కమిటీ
   c) జస్టిస్ వర్మ కమిషన్
   d) జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ
10. కిందివాటిలో సరికానిది ఏది?
    a) అంటరానితనం నిషేధం: అధికరణ – 17
    b) వెట్టిచాకిరి నిషేధం: అధికరణ – 23
    c) బలవంతంగా మతమార్పిడి నిషేధం: అధికరణ –29
    d) బాలకార్మికుల వ్యవస్థ నిషేధం: అధికరణ – 24
11. ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని 2015లో ఏ రాష్ట్రంలో నిర్వహించారు?
    a) గుజరాత్ b) మహారాష్ట్ర
    c) తెలంగాణ d) హర్యానా
12. రాజ్యసభలో సీట్ల కేటాయింపు గురించి ఏ షెడ్యూల్‌లో పేర్కొన్నారు?
    a) షెడ్యూల్–1 b) షెడ్యూల్–4
    c) షెడ్యూల్–10 d) షెడ్యూల్–8
13. రాష్ట్రపతిని ఎన్నుకునే 'ఎలక్ట్రోరల్ కాలేజీ'లో ఎవరు సభ్యులుగా ఉంటారు?
    a) పార్లమెంట్ సభ్యులు, అసెంబ్లీ సభ్యులు
    b) ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, ఎన్నికైన విధానసభ సభ్యులు
    c) పార్లమెంట్ సభ్యులు మాత్రమే
    d) ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది
14. కింద పేర్కొన్నవారిలో అతి తక్కువ కాలం రాష్ట్రపతిగా పనిచేసింది ఎవరు?

    a) జాకీర్‌హుస్సేన్ b) ఫకృద్దీన్ అలీ అహ్మద్
    c) వి.వి.గిరి d) నీలం సంజీవరెడ్డి
15. విదేశీ రాయబారిగా పనిచేసి రాష్ట్రపతి అయిన వ్యక్తి ఎవరు?
    a) జాకీర్ హుస్సేన్ b) కె.ఆర్.నారాయణన్
    c) ఫకృద్దీన్ అలీ అహ్మద్
    d) నీలం సంజీవరెడ్డి
16. కిందివాటిలో సరైన వాక్యం ఏది?
    a) అధికరణ – 108 ప్రకారం రాష్ట్రపతి పార్లమెంట్ ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు
    b) అధికరణ – 72 ప్రకారం నేరస్థులకు క్షమాభిక్ష పెట్టవచ్చు. శిక్ష తగ్గించవచ్చు
    c) అధికరణ –143 ప్రకారం – రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరవచ్చు
    d) పైవన్నీ
17. కిందివారిలో ఎవరికి సభలో సభ్యత్వం లేకపోయినా నిర్ణాయక ఓటు హక్కు ఉంటుంది?
    a) లోక్‌సభ స్పీకర్ b) రాజ్యసభ చైర్మన్
    c) విధాన పరిషత్ అధ్యక్షులు
    d) రాజ్యసభ డిప్యూటీ చైర్మన్
18. ఉప రాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడినప్పుడు తాత్కాలిక ఉప రాష్ట్రపతిగా ఎవరు కొనసాగుతారు?
    a) రాజ్యసభ ఉపాధ్యక్షుడు
    b) లోక్‌సభ స్పీకర్ c) ప్యానెల్ స్పీకర్
    d) ఎవరూ కాదు
19. కిందివారిలో అతి తక్కువ కాలం ప్రధానిగా పని చేసింది ఎవరు?
    a) అటల్ బిహారీ వాజ్‌పాయ్
    b) చంద్రశేఖర్
    c) వి.పి.సింగ్ d) దేవెగౌడ
20. కిందివాటిలో సరికానిది ఏది?
    a) జాతీయ ప్రభుత్వాన్ని నడిపిన ప్రధాని – జవహర్ లాల్ నెహ్రూ
    b) మైనార్టీ ప్రభుత్వాన్ని నడిపిన ప్రధాని – పి.వి. నరసింహారావు
    c) సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎక్కువ కాలం నడిపిన ప్రధాని – వాజ్‌పాయ్
    d) సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి ప్రధాని – మొరార్జీ దేశాయ్
21. ఎవరి జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించారు?
    a) జవహర్ లాల్ నెహ్రూ
    b) గుర్జారీ లాల్ నందా
    c) లాల్ బహదూర్ శాస్త్రి
    d) అటల్ బిహారీ వాజ్‌పాయ్
22. 1947లో నెహ్రూ ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో విదేశాంగ శాఖను నిర్వహించిన మంత్రి ఎవరు?
    a) సర్దార్ వల్లభాయ్ పటేల్
    b) జగ్జీవన్‌రామ్
    c) ఎస్.పి. ముఖర్జీ d) నెహ్రూ
23. మంత్రి మండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ సభ్యుల సంఖ్యలో 15 శాతానికి మించకూడదని ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు?
    a) 89 b) 91 c) 92 d) 100
24. మంత్రి మండలి సభ్యులు వ్యక్తిగతంగా ఎవరికి బాధ్యత వహిస్తారు?
    a) రాష్ట్రపతి b) ప్రధానమంత్రి
    c) పార్లమెంట్ d) లోక్‌సభ
25. ఏ ప్రధానమంత్రి కాలంలో ఇద్దరు ఉప ప్రధాన మంత్రులు పనిచేశారు?
    a) చరణ్‌సింగ్ b) వి.పి.సింగ్
    c) మొరార్జీ దేశాయ్ d) ఇందిరాగాంధీ
26. పార్లమెంట్ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?
    a) 13-5-1952 b) 13-5-1950
    c) 1-4-1952 d) 14-5-1952
27. లోక్‌సభ మొత్తం స్థానాల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా కేటాయించిన సీట్ల సంఖ్య?
    a) 79, 41 b) 84, 47
    c) 84, 44 d) 79, 47
28. లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల సంఖ్యను 2026 వరకు పొడిగించకూడదని ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు?
    a) 81 b) 84 c) 85 d) 91
29. లోక్‌సభకు మొదటి మధ్యంతర ఎన్నికలు జరిగిన సంవత్సరం?
    a) 1967 b) 1971 c) 1980 d) 1991
30. పార్లమెంట్ ఉమ్మడి సభ సమావేశానికి అధ్యక్షత వహించేది ఎవరు?
    a) భారత రాష్ట్రపతి b) ప్రధానమంత్రి
    c) లోక్‌సభ స్పీకర్ d) రాజ్యసభ చైర్మన్
31. ప్రస్తుతం కొనసాగుతున్న రాజ్యసభ ఎన్నోది?
    a) 13 b) 14 c) 16 d) ఏదీకాదు
    (* రాజ్యసభ శాశ్వతమైంది)
32. ప్రస్తుత రాజ్యసభ ఉపాధ్యక్షులు ఎవరు?
    a) హమీద్ అన్సారీ b) హరివంశ్
    c) తంబిదొరై d) గులాంనబీ ఆజాద్
33. ఆర్థిక బిల్లుకు సంబంధించి సరికానిది?
    a) రాష్ట్రపతి ఆమోదంతో మొదట లోక్‌సభలో ప్రవేశపెట్టాలి
    b) లోక్‌సభలో ఆమోదం పొందకపోతే ప్రభుత్వం కూలిపోతుంది
    c) రాజ్యసభకు పంపినప్పుడు ఆమోదించి లేదా వ్యతిరేకించి 14 రోజుల్లో తిప్పి పంపాలి
    d) రెండు సభల మధ్య విభేదాలు ఏర్పడితే రాష్ట్రపతి ఉమ్మడి పార్లమెంట్ సభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు
34. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి ఎంత మంది సభ్యుల మద్దతు కావాలి?
    a) 20 b) 50 c) 100 d) 273
35. పార్లమెంటరీ ప్రక్రియలో పేర్కొనని పదం ఏది?
    a) ప్రశ్నల గంట b) శూన్య కాలం
    c) వాయిదా తీర్మానం
    d) సావధాన తీర్మానం
36. పార్లమెంటరీ కమిటీల్లో అతి ప్రాచీనమైంది?
    a) ప్రభుత్వ ఖాతాల సంఘం
    b) ప్రభుత్వ అంచనాల సంఘం
    c) ప్రభుత్వ ఉపక్రమాల సంఘం
    d) సభా వ్యవహారాల సంఘం
37. పార్లమెంట్, రాష్ట్రపతి, మంత్రిమండలి మధ్య సంధానకర్తగా ఎవరు పనిచేస్తారు?
    a) రాష్ట్రపతి b) ప్రధానమంత్రి
    c) లోక్‌సభ స్పీకర్ d) కేబినెట్ కార్యదర్శి
38. కేంద్ర కేబినెట్ సభ్యుడు కాకపోయినా కేబినెట్ సమావేశాల్లో పాల్గొనే అర్హత ఉన్నవారెవరు?
    a) అటార్నీ జనరల్ b) లోక్‌సభ స్పీకర్
    c) హోంశాఖ కార్యదర్శి d) భారత రాష్ట్రపతి
39. కేంద్రం – రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలోకి వస్తుంది?
    a) ప్రారంభ అధికార పరిధి
    b) అప్పీళ్ల విచారణ పరిధి
    c) సలహా అధికార పరిధి
    d) పైవేవీకాదు
40. జాతీయ ప్రజాస్వామ్య కూటమి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేసిన జాతీయ న్యాయమూర్తుల నియామక కమిషన్ అధ్యక్షునిగా ఎవరు కొనసాగుతారు?
    a) ప్రభుత్వం నియమించిన న్యాయమూర్తి
    b) భారత రాష్ట్రపతి
    c) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    d) సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి

సమాధానాలు

1) c; 2) c; 3) d; 4) c; 5) d;
6) d; 7) b; 8) a; 9) c; 10) c;
11) a; 12) b; 13) b; 14) a; 15) b;
16) d; 17) b; 18) d; 19) b; 20) c;
21) d; 22) d; 23) b; 24) a; 25) c;
26) a; 27) b; 28) b; 29) b; 30) c;
31) d; 32) b; 33) d; 34) b; 35) b;
36) a; 37) c; 38) a; 39) a; 40) c.

పోర్ట్‌లాండ్ సిమెంట్‌లోని ప్రధాన అనుఘటకాలు?

సిమెంట్

భవనాలు, వంతెనలు, ఆనకట్టలు తదితర నిర్మాణాల్లో ఉపయోగించే అతి ముఖ్యమైన పదార్థం సిమెంట్. దీన్ని 1824లో జె.ఆస్పిడిన్ అనే తాపీమేస్త్రి కనుగొన్నాడు. సున్నపురాయి, బంకమట్టి మిశ్రమాన్ని అధిక ఉష్ణోగ్రతకు వేడిచేస్తే అది ఒక పొడిని ఏర్పరుస్తుందని, దీనికి తగినంత నీటిని కలిపితే కొన్ని గంటల్లో అది రాయిలా గట్టి పడుతుందని ఆస్పిడిన్ కనుగొన్నాడు. ఈ పదార్థం 'పోర్ట్‌లాండ్' అనే ప్రదేశంలో దొరికే రాయి లాంటి బలమైనది కావడం వల్ల దీన్ని 'పోర్ట్‌లాండ్ సిమెంట్'గా వ్యవహరించారు.

- సిమెంట్ అనేది ప్రధానంగా కాల్షియం సిలికేట్‌లు, కాల్షియం అల్యూమినేట్ల మిశ్రమం. ఇందులో కొద్ది మొత్తంలో ఐరన్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం లోహాల ఆక్సైడ్‌లు, కరిగిన సల్ఫర్ ట్రై ఆక్సైడ్‌లు ఉంటాయి.
- సిమెంటుకు ప్రధాన ముడి పదార్థాలు సున్నపురాయి, బంకమన్ను.
- సిమెంట్‌ను తడి పద్ధతి, పొడి పద్ధతి అనే రెండు విధానాల్లో తయారుచేస్తారు.
- ముడి స్లరీ (చూర్ణం)ను 'ప్రగలన పదార్థం' అంటారు. దీన్ని తిరుగుడు కొలిమిలో 'గ్యాస్' లేదా 'బొగ్గు'ను మండించి వేడి చేస్తారు. ఈ విధానంలో ఏర్పడే పదార్థం 'బూడిద రంగు' ఉన్న గట్టి బంతుల రూపంలో ఉంటుంది. వీటిని 'సిమెంట్ క్లింకర్'లు అంటారు.
- సిమెంట్ క్లింకర్లను చూర్ణం చేసి 2 నుంచి 3 శాతం 'జిప్సం'ను కలిపితే వచ్చేదే వ్యాపారాత్మక సిమెంట్.

నిర్మాణ రంగంలో సిమెంట్ ఆవిష్కరణ ఒక అద్భుత ఘట్టం. ఆధునిక యుగంలో సిమెంట్ రహిత నిర్మాణాలను ఊహించలేం. ఇటీవల రోడ్లను సైతం సిమెంట్‌తోనే వేస్తున్నారు. హైదరాబాద్‌లో వివిధ సిమెంట్ కంపెనీల ఆధ్వర్యంలో ఒక కిలోమీటర్ మేర 'వైట్ ట్యాపింగ్' చేశారు. మారుతున్న కాలంతో పాటు సిమెంట్ ప్రాధాన్యం మరింత పెరుగుతోంది.

- జిప్సం అనేది ఆర్ద్ర కాల్షియం సల్ఫేట్. సిమెంట్ సెట్టింగ్‌ను కంట్రోల్ చేయడానికి జిప్సం కలుపుతారు. ఒకవేళ జిప్సంను కలుపకపోతే సిమెంట్‌కు నీరు కలిపిన వెంటనే గట్టి పడుతుంది.
- సిమెంట్ గట్టిపడే ప్రక్రియలో కాల్షియం అల్యూమినేట్లు వేగంగా ఆర్ద్రీకరణం చెంది 'కాల్షియం అల్యూమినియం హైడ్రేట్ (CAH)'లుగా మారతాయి. ఇది ఉష్ణం వెలువడే చర్య (ఉష్ణమోచక చర్య).
- సిమెంట్ పరిశ్రమల్లో ఇటీవల 'ఫ్లై యాష్'ను ఉపయోగిస్తున్నారు. థర్మల్ విద్యుత్ ప్లాంట్లలో 'నేలబొగ్గు' లేదా 'కోక్'ను మండించడం వల్ల చివరగా మిగిలే బూడిదనే ఫ్లై యాష్ అంటారు.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
రసాయన శాస్త్రం

- ఫ్లై యాష్‌లో ప్రధానంగా సిలికాన్ డై ఆక్సైడ్ (SiO_2), అల్యూమినియం ఆక్సైడ్ (Al_2O_3), కాల్షియం ఆక్సైడ్‌లు ఉంటాయి. అత్యల్ప ప్రమాణాల్లో ఆర్సెనిక్, బెరీలియం, బోరాన్, కాడ్మియం, క్రోమియం, కోబాల్ట్, లెడ్, మాంగనీస్, పాదరసం (మెర్క్యురీ), మాలిబ్డినం, సెలీనియం లాంటి మూలకాలు కూడా ఉంటాయి.
- ఫ్లై యాష్‌ను సిమెంట్‌లో ఉపయోగించడం వల్ల వాతావరణంలోకి విడుదలయ్యే 'హరిత గృహ' వాయువైన కార్బన్ డై ఆక్సైడ్ (CO_2) తగ్గుతుంది.

గాజు

గృహాలంకరణ వస్తువుల్లో గాజుకే ప్రాధాన్యం ఉంది. గ్లాస్ బ్లోయింగ్‌లో రోమన్‌లదే పైచేయి. ఘనరూపంలో ఉన్నప్పటికీ గాజు నిజమైన స్ఫటిక పదార్థం కాదు. ఇది అస్ఫటిక పదార్థం. గాజు ద్రవాన్ని త్వరగా చల్లబరచడం వల్ల దాని స్నిగ్ధత అధికమై ఘనరూపాన్ని సంతరించుకుంటుంది. అందువల్ల గాజును 'అతి శీతలీకరణం చెందిన ద్రవం' అంటారు.

- గాజు ప్రధానంగా సోడియం సిలికేట్, కాల్షియం సిలికేట్, సిలికాల మిశ్రమం.
- గాజుకు కావాల్సిన ముడి పదార్థాలు సోడా యాష్ (Na_2CO_3), సున్నపురాయి ($CaCO_3$), ఇసుక (SiO_2).
- ముడి పదార్థాల మిశ్రమ పొడిని 'బాచ్' అంటారు.
- బాచ్ ద్రవీభవన స్థానం (కరిగే ఉష్ణోగ్రత)ను తగ్గించడానికి కొన్ని పగిలిన గాజు ముక్కలను కలుపుతారు. వీటిని 'కల్లెట్' అంటారు.
- మొత్తం మిశ్రమాన్ని కొలిమిలో 1000°C వద్ద వేడి చేస్తే ద్రవగాజు ఏర్పడుతుంది.దీనిపై తేలియాడే మలినాలను 'గాజుగాల్' అంటారు.
- ద్రవ గాజును త్వరగా చల్లబరిస్తే పెళుసుగా మారే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రత్యేక పద్ధతిలో నెమ్మదిగా చల్లబరుస్తారు. మంద శీతలీకరణం వల్ల గాజుకు అధిక బలం చేకూరుతుంది.
- గాజును వివిధ రంగుల్లో పొందడానికి ద్రవగాజుకు కొన్ని లోహ ఆక్సైడ్‌లను లేదా లోహ లవణాలను కలుపుతారు. క్రోమియం ఆక్సైడ్‌తో ఆకుపచ్చ, మాంగనీస్ ఆక్సైడ్‌తో ఊదా, కాపర్ సల్ఫేట్‌తో నీలం, బంగారం క్లోరైడ్‌తో కెంపు, క్యుప్రస్ ఆక్సైడ్‌తో ఎరుపు రంగులు లభిస్తాయి.
- గాజును 'ఆక్సిజన్–ఎసిటలీన్' మంటతో వేడి చేసి మెత్తబరుస్తారు. అందులోకి గాలిని పంపి కోరిన ఆకృతిలో గాజు వస్తువులను తయారు చేస్తారు. ఈ నైపుణ్యాన్నే 'గ్లాస్ బ్లోయింగ్' అంటారు.
- పైరెక్స్ గాజు, బోరోసిలికేట్ గాజు గ్లాస్ బ్లోయింగ్ ప్రక్రియలకు అనువైనవి.

మాదిరి ప్రశ్నలు

1. ప్రాచీన కట్టడాలకు వినియోగించిన 'దంగుసున్నం' తయారీకి అవసరం లేని ముడిపదార్థం ఏది?
   ఎ) సున్నం బి) ఇసుక
   సి) నీరు డి) బొగ్గు
2. సిమెంట్ అనేది వేటి మిశ్రమం?
   ఎ) కాల్షియం సల్ఫేట్, కాల్షియం క్లోరైడ్
   బి) కాల్షియం ఫాస్ఫేట్, కాల్షియం అల్యూమినేట్
   సి) కాల్షియం సిలికేట్లు, కాల్షియం అల్యూమినేట్
   డి) సోడియం క్లోరైడ్, కాల్షియం క్లోరైడ్
3. సిమెంట్ తయారీలో వినియోగించే ఉష్ణోగ్రత?
   ఎ) 100-200°C బి) 1700-1900°C
   సి) 2000-2500°C డి) 170-190°C
4. సిమెంట్ పరిశ్రమను ఎలాంటి ప్రాంతాల్లో నెలకొల్పుతారు?
   ఎ) ఇసుక దొరికే ప్రాంతం
   బి) సున్నపురాయి దొరికే ప్రాంతం
   సి) నదీ తీర ప్రాంతం
   డి) సముద్ర తీర ప్రాంతం
5. సిమెంట్ తయారీకి కావలసిన ముడి పదార్థాలు?
   ఎ) సున్నపురాయి బి) బంకమన్ను
   సి) బొగ్గు డి) పైవన్నీ
6. బూడిద వర్ణం ఉన్న సిమెంట్ బంతులను ఏమంటారు?
   ఎ) సిమెంట్ బాల్స్ బి) బక్కీ బాల్స్
   సి) సిమెంట్ క్లింకర్స్ డి) కల్లెట్స్
7. సిమెంట్‌కు జిప్సం కలపడానికి కారణం?
   ఎ) రంగు కోసం బి) గట్టిదనం కోసం
   సి) నునుపుదనం కోసం
   డి) సెట్టింగ్ నెమ్మదిగా జరగడం కోసం
8. కిందివాటిలో మోటారు వాహనాల నుంచి వెలువడని కాలుష్యకారిణి ఏది?
   ఎ) కార్బన్ డై ఆక్సైడ్ బి) ఫ్లై యాష్
   సి) నైట్రోజన్ ఆక్సైడ్‌లు డి) నీటి ఆవిరి
9. ఫ్లై యాష్‌ను ఎక్కువగా వేటికి ఉపయోగిస్తారు?
   ఎ) ఇటుకల తయారీ
   బి) సిమెంట్ తయారీ
   సి) ఎ, బి డి) ఏదీకాదు
10. ఫ్లై యాష్ గురించి సరికాని వాక్యం ఏది?
    ఎ) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఉప ఉత్పన్నం ఫ్లై యాష్
    బి) ఫ్లై యాష్‌కు క్షార ధర్మం ఉంటుంది
    సి) నీటిని పీల్చుకునే ధర్మం ఉంటుంది
    డి) విషపూరిత మూలకాలు ఉండవు
11. ఫ్లై యాష్‌లో ఉండే హానికారక లోహాలు ఏవి?
    ఎ) ఆర్సెనిక్ బి) మెర్క్యురీ
    సి) లెడ్ డి) పైవన్నీ
12. ఫ్లై యాష్‌లో ప్రధానంగా ఉండేవి?
    ఎ) సిలికాన్ డై ఆక్సైడ్
    బి) అల్యూమినియం ఆక్సైడ్
    సి) కాల్షియం ఆక్సైడ్ డి) పైవన్నీ
13. సిమెంట్‌లో సాధారణంగా కలిపే జిప్సం శాతం?
    ఎ) 10–20 శాతం బి) 5–10 శాతం
    సి) 50 శాతం డి) 2–3 శాతం
14. గాజు అనేది ఒక..?
    ఎ) స్ఫటిక ఘనపదార్థం
    బి) అస్ఫటిక ఘన పదార్థం
    సి) అతి శీతలీకరణం చెందిన ద్రవం
    డి) జెల్లీ
15. గాజు రసాయనికంగా వేటి మిశ్రమం?
    1. సోడియం సిలికేట్
    2. కాల్షియం సిలికేట్ 3. సిలికా
    ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3 మాత్రమే
    సి) 1, 3 మాత్రమే డి) పైవన్నీ
16. ప్రయోగశాలలోని గాజు పరికరాల తయారీకి వాడే గాజు?
    ఎ) సోడా గాజు బి) క్వార్ట్జ్ గాజు
    సి) పైరెక్స్ గాజు డి) ఏదీకాదు
17. విద్యుత్ బల్బులు, దృశ్య పరికరాల తయారీకి వాడే గాజు?
    ఎ) సోడా గాజు బి) క్వార్ట్జ్ గాజు
    సి) ఫ్లింట్ గాజు
    డి) బోరోసిలికేట్ గాజు
18. గాజును కోయడానికి ఉపయోగించే పదార్థం?
    ఎ) గాజు బి) వజ్రం
    సి) స్టీల్ డి) టంగ్‌స్టన్
19. పోర్ట్‌లాండ్ సిమెంట్‌లోని ప్రధాన అనుఘటకాలు?
    ఎ) సున్నం, సిలికా, ఐరన్ సల్ఫైడ్
    బి) సున్నం, సిలికా, సోడా
    సి) సున్నం, సిలికా, అల్యూమినా
    డి) సిలికా, సున్నం, ఐరన్ ఆక్సైడ్
20. గాజు అనేది ఒక..?
    ఎ) విద్యుత్ వాహకం బి) ఉష్ణ వాహకం
    సి) ఉష్ణబంధకం (ఇన్సులేటర్)
    డి) అర్ధ వాహకం
21. బంకమట్టి నుంచి సిమెంట్‌లోకి ప్రధానంగా చేరేది?
    ఎ) కాల్షియం సిలికేట్
    బి) అల్యూమినియం సిలికేట్
    సి) సోడియం సిలికేట్
    డి) సోడియం కార్బొనేట్
22. కిటికీ అద్దాలు, గాజుసీసాల తయారీకి ఉపయోగించే గాజు?
    ఎ) ఫ్లింట్ గాజు
    బి) సోడా గాజు (మెత్తని గాజు)
    సి) గట్టిగాజు డి) పైరెక్స్ గాజు
23. గ్లాస్ బ్లోయింగ్ ప్రక్రియలో వాడే వాయువు?
    ఎ) ఆక్సిజన్ బి) ఎసిటలీన్
    సి) ఆక్సీ–ఎసిటలీన్ డి) హైడ్రోజన్
24. సాధారణ గాజుకు కలిపే వివిధ పదార్థాలు, అవి ఇచ్చే రంగులను జతపరచండి.
    ఎ) మాంగనీస్ డై ఆక్సైడ్ 1) ఊదా
    బి) కోబాల్ట్ ఆక్సైడ్ 2) నీలం
    సి) క్రోమియం ఆక్సైడ్ 3) ఆకుపచ్చ
    డి) క్యుప్రస్ ఆక్సైడ్ 4) ఎరుపు

	ఎ	బి	సి	డి
ఎ)	1	2	3	4
బి)	4	3	2	1
సి)	2	4	1	3
డి)	3	1	4	2

25. గాజుపై గాట్లు పెడుతూ ఎచ్చింగ్ చేయడానికి వాడే ఆమ్లం ఏది?
    ఎ) హైడ్రోక్లోరికామ్లం (HCl)
    బి) హైడ్రోఫ్లోరికామ్లం (HF)
    సి) నైట్రికామ్లం (HNO_3)
    డి) సల్ఫ్యూరికామ్లం (H_2SO_4)
26. వాటర్ గ్లాస్ అని దేనికి పేరు? (Gr-II, 2012)
    ఎ) సోడియం సిలికేట్
    బి) అల్యూమినియం సిలికేట్
    సి) జింక్ సిలికేట్ డి) కాల్షియం సిలికేట్
27. అతినీలలోహిత కిరణాలకు పారదర్శకంగా పని చేసే గాజు?
    ఎ) ఫ్లింట్ గాజు బి) క్వార్ట్జ్ గాజు
    సి) పైరెక్స్ గాజు డి) పైవన్నీ
28. బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్‌ను దేనితో తయారు చేస్తారు?
    ఎ) క్వార్ట్జ్ గాజు బి) మెత్తని గాజు
    సి) గట్టిగాజు పొరల మధ్య థర్మోప్లాస్టిక్ పాలీ కార్బొనేట్ పొరలను బలంగా అతికిస్తారు
    డి) బోరోసిలికేట్ గాజు

సమాధానాలు

1) డి; 2) సి; 3) బి; 4) బి; 5) డి;
6) సి; 7) డి; 8) బి; 9) సి; 10) డి;
11) డి; 12) డి; 13) డి; 14) సి; 15) డి;
16) సి; 17) బి; 18) బి; 19) సి; 20) సి;
21) బి; 22) బి; 23) సి; 24) ఎ; 25) బి;
26) ఎ; 27) బి; 28) సి.

విద్య, ఉద్యోగ సమాచారం

హెచ్‌సీఎల్, కోల్‌కతాలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

కోల్‌కతాలోని హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సీఎల్) ఒప్పంద ప్రాతిపదికన యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03.
» **అర్హత:** ఎంఎస్సీ(జియాలజీ/అప్లైడ్ జియాలజీ/టెక్ ఇన్ అప్లైడ్ జియాలజీ)ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు రూ.65,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** గూగుల్ ఫామ్ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 07.02.2026.
» **వెబ్‌సైట్:** www.hindustancopper.com

ఐఐటీ ఢిల్లీలో జూనియర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ఢిల్లీ ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్(అడ్మిన్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ(ఆర్ట్స్/సైన్స్/కామర్స్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.29,290 నుంచి రూ.38,220.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** rsingh@physics.iitd.ac.in
» **దరఖాస్తులకు చివరితేది:** 12.02.2026.
» **వెబ్‌సైట్:** https://ird.iitd.ac.in

ఆర్ఆర్ఐ బెంగళూరులో రీసెర్చ్ అసిస్టెంట్ పోస్టులు

బెంగళూరులోని రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఆర్ఆర్ఐ) తాత్కాలిక ప్రాతిపదికన రీసెర్చ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంఎస్సీ/ఎంటెక్ లేదా బీఈ/బీటెక్ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 13.02.2026 నాటికి 35 ఏళ్లు ఉండాలి.
» **స్టైపెండ్:** నెలకు రూ.31,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 13.02.2026.
» **వెబ్‌సైట్:** https://www.rri.res.in

ఓజోన్ పొర సంరక్షణకు ఏర్పాటైన అంతర్జాతీయ ఒప్పందం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పర్యావరణం

పర్యావరణం

భూమిపై ఉన్న ఘన, ద్రవ, వాయు, జీవ సమ్మేళనాన్ని పర్యావరణం అంటారు. జీవుల మనుగడకు అవసరమైన గాలి, నీరు, ఆహారం పూర్తిగా కలుషితమవుతున్నాయి. సహజ వనరులు తరిగిపోతుండటంతో డిమాండ్ పెరుగుతోంది. ఫలితంగా వాటి దుర్వినియోగం కూడా అధికమై పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది. పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితిగతులపై పర్యావరణ నష్ట ప్రభావం తీవ్రంగా ఉంది. వంట చెరకు లభ్యత, పశుగ్రాసం, భూగర్భ, ఉపరితల వనరులు తగ్గి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. ఒక ప్రాంత సుస్థిరాభివృద్ధి పర్యావరణ పరిరక్షణపై ఆధారపడి ఉంటుంది.

పర్యావరణ విభాగాలు

పర్యావరణాన్ని నాలుగు భాగాలుగా విభజించవచ్చు. అవి..

1. వాతావరణం(అట్మాస్ఫియర్)
2. శిలావరణం(లిథోస్ఫియర్)
3. జలావరణం(హైడ్రోస్ఫియర్)
4. జీవావరణం(బయోస్ఫియర్)

వాతావరణం (అట్మాస్ఫియర్)

భూమి ఉపరితలంపై ఉన్న వాయు పొరల నిర్మాణమే వాతావరణం లేదా అట్మాస్ఫియర్. గురుత్వాకర్షణ శక్తి వల్ల ఇది భూమిపై ఉంటుంది. ఇందులో ట్రోపోస్ఫియర్, స్ట్రాటోస్ఫియర్, మీసోస్ఫియర్, థర్మోస్ఫియర్ అనే నాలుగు విభాగాలున్నాయి. రెండు పొరల మధ్య హద్దుగా ఉండే ప్రాంతాన్ని 'పాజ్' అంటారు. ఉదాహరణకు.. స్ట్రాటోస్ఫియర్, మీసోస్ఫియర్ మధ్యనున్న ప్రాంతాన్ని స్ట్రాటోపాజ్ అంటారు.

ట్రోపోస్ఫియర్

ఇది భూమి ఉపరితలానికి దగ్గరగా ఉన్న వాతావరణ పొర. ఈ పొర ధ్రువాల వద్ద 6–8 కి.మీ. ఎత్తు వరకు, భూమధ్యరేఖ వద్ద 18 కి.మీ. ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది. పైకి వెళ్లేకొద్దీ ప్రతి కిలోమీటరుకు ఉష్ణోగ్రత ఆరు డిగ్రీల చొప్పున తగ్గుతుంది. సుమారు 12 కి.మీ. ఎత్తు వద్ద ట్రోపోపాస్ అనే పరివర్తన ప్రాంతం మొదలవుతుంది. ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతాయి.

స్ట్రాటోస్ఫియర్

వాతావరణంలోని రెండో పొర అయిన స్ట్రాటోస్ఫియర్, ట్రోపోపాజ్ నుంచి మొదలై 50 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది. ఇక్కడ ఉష్ణోగ్రత మైనస్ 60 డిగ్రీలుగా ఉంటుంది. ఈ ప్రాంతంలో గంటకు 320 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయి. స్ట్రాటోస్ఫియర్‌లో ఓజోన్ అధిక మోతాదులో ఉండటం వల్ల దీన్ని ఓజోనోస్ఫియర్ అని కూడా అంటారు. హానికర అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమిని చేరకుండా ఈ పొర అడ్డుకుంటుంది.

మీసోస్ఫియర్

స్ట్రాటోపాజ్ నుంచి దాదాపు 80 కి.మీ. ఎత్తు వరకు ఈ ప్రాంతం విస్తరించి ఉంటుంది. ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతాయి. మీసోస్ఫియర్ పైనున్న ప్రాంతం వాతావరణంలోని అన్ని భాగాల కంటే అత్యంత శీతలంగా ఉంటుంది. ఉల్కాపాతం భూమిని చేరకపోవడానికి మీసోస్ఫియరే కారణం.

థర్మోస్ఫియర్

ఇది మీసోపాజ్ నుంచి మొదలవుతుంది. థర్మోస్ఫియర్‌ను ఐనోస్ఫియర్, ఎక్సోస్ఫియర్‌లుగా విభజిస్తారు. కింది భాగమైన ఐనోస్ఫియర్ భూవాతావరణంలో 100–120 కి.మీ. ఎత్తు నుంచి 550 కి.మీ. ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది. ఐనోస్ఫియర్‌లో నత్రజని, ఆక్సిజన్ లాంటి మూలకాల పరమాణువులు సౌర వికిరణాన్ని గ్రహించి అయానీకరణం చెందుతాయి. భూ ఉపరితలం నుంచి వచ్చే రేడియో తరంగాలను పరావర్తనం చేసి సమాచార ప్రసారానికి ఐనోస్ఫియర్ తోడ్పడుతోంది. బలమైన సౌరగాలులు వీచినప్పుడు ఐనోస్ఫియర్ సంఘటనం మారే ప్రమాదం ఉంది. ఫలితంగా సమాచార వ్యవస్థలు దెబ్బతింటాయి.

శిలావరణం

భూమిపై ఉన్న ఖండాలన్నింటినీ కలిపి శిలావరణం అంటారు. భూమి ఉపరితలం మొత్తం కొన్ని ప్రత్యేక ఫలకాలపై అమరి ఉంటుంది. ఈ ఫలకాల నిర్మాణం, వాటి కదలికలను ప్లేట్ టెక్టానిక్స్ సిద్ధాంతం వివరిస్తుంది. 200 మిలియన్ సంవత్సరాల కిందట భూభాగం మొత్తం ఒకే చోట కలిసి ఉండేది. దీన్ని పాంజియా అని పిలుస్తారు. 50 మిలియన్ ఏళ్ల క్రితం ఇది రెండు భాగాలుగా చీలింది. ఉత్తరంగా ఉన్న భాగాన్ని లారెన్షియా అని, దక్షిణ దిశగా విడిపోయిన ప్రాంతాన్ని గోండ్వానా అని పిలుస్తారు. ఇవి మరింత దూరం కదిలి ప్రస్తుత ఖండాలు ఏర్పడ్డాయి. ఖండ చలన సిద్ధాంతం.. ఖండాల నిర్మాణం, వాటి కదలికలను వివరిస్తుంది. భూమి ఉపరితలం నుంచి లోపలి వైపు మూడు భాగాలుంటాయి. భూపటలం(క్రస్ట్), భూప్రావారం (మాంటెల్), భూకేంద్రం(కోర్). భూపటలం ఉపరితలం నుంచి సుమారు 100 కి.మీ. లోతు వరకు ఉంటుంది. భూపటల ఉపరితలంపై వదులుగా ఉండే పొరలను మృత్తిక లేదా నేల అంటారు. 100 కి.మీ. లోతు నుంచి 2900 కి.మీ. లోతు వరకు భూప్రావారం(మాంటెల్) అనే పొర ఉంటుంది. దీని తర్వాత మధ్యభాగం భూకేంద్రం(కోర్). దీనిలో బాహ్యకేంద్రం, అంతర కేంద్రం అనే రెండు భాగాలు ఉంటాయి. బాహ్యకేంద్రం 2900 కి.మీ. నుంచి 5100 కి.మీ. వరకు ఉంటుంది. అంతర కేంద్రం 5100 కి.మీ. నుంచి సుమారు 6378 కి.మీ. వరకు ఉంటుంది.

జలావరణం

భూమిపై వివిధ రూపాల్లో ఉన్న మొత్తం నీటిని జలావరణం లేదా హైడ్రోస్ఫియర్ అంటారు. పూర్వం సముద్ర జలమంతా పూర్తిగా సాదుజలంగా ఉండేది. కొన్ని మిలియన్ సంవత్సరాల నుంచి నేల క్రమక్షయం జరిగి ఖనిజాలు సముద్రంలోకి చేరడంతో లవణీయత పెరిగింది. భూమి ఉపరితలం 75 శాతం నీటితో నిండి ఉంది. భూమిపై ఉన్న మొత్తం నీటిలో 97.5 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతా 2.5 శాతం నీరు సాదుజలం లేదా మంచి నీరు. మంచి నీటిలో 0.3 శాతం నదులు, సరస్సుల్లో ఉంది. భూగర్భ జలంగా 30.8 శాతం, హిమనీనదాల రూపంలో 68.9 శాతం ఉంది.

భూమిపై నీటి విస్తరణను జల వలయం నిర్ధారిస్తుంది. నీరు ఆవిరై మేఘాల రూపంలోకి సాంద్రీకరణం చెంది ఆ తర్వాత మంచు, వర్షం రూపంలో భూమిని చేరుతుంది. ఇలా చేరిన నీటిలో కొద్ది మొత్తం భూగర్భంలోకి ఇంకుతుంది. మిగతాది నదులు, సముద్రాల్లోకి చేరుతుంది. ధ్రువ ప్రాంతాల్లో శీతాకాలంలో ఈ నీరు గడ్డకట్టి వేసవిలో కరుగుతుంది. ఈ రకమైన నిరంతర నీటి ఆవిరి కదలికలను జలవలయం అంటారు.

జీవావరణం

భూమిపై ఉన్న జీవులు, జీవం విస్తరించిన ప్రాంతాలన్నింటినీ కలిపి బయోస్ఫియర్ అంటారు. భూమిపై సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల క్రితం జీవం ఆవిర్భవించింది. అనేక సిద్ధాంతాలు భూమిపై జీవం ఆవిర్భవించే విధానాన్ని వివరిస్తున్నాయి. వీటిలో ముఖ్యమైనవి...

1. ప్రత్యేక సృష్టి సిద్ధాంతం: దీని ప్రకారం భూమిపై జీవులను దేవుడు సృష్టించాడు. ఈ సిద్ధాంతానికి తగిన నిదర్శనాలు లేని కారణంగా దీన్ని నమ్మకంగానే భావిస్తారు.

2. పాన్‌స్పెర్మియ సిద్ధాంతం: దీని ప్రకారం భూమిపై జీవులు ఆవిర్భవించలేదు. భూమి అవల నుంచి గ్రహశకలాలు లేదా గ్రహాంతర వాసుల ద్వారా భూమిపైకి చేరి ఆ తర్వాత పరిణామ క్రమంలో మార్పు చెందాయి.

3. జీవ ఆవిర్భావ సిద్ధాంతం: అలెగ్జాండర్ ఇవనోవిచ్ ఒపారిన్, జె.బి.ఎస్. హాల్డెన్ అనే శాస్త్రవేత్తలు ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. దీని ప్రకారం భూమిపై జీవ ఆవిర్భావానికి ముందు జీవ రసాయనాలు ఆవిర్భవించాయి. ఈ జీవ రసాయనాల చర్యల ద్వారా భూమిపై పూర్వ జీవకణాలు ఏర్పడ్డాయి. తర్వాత వాటి నుంచి సంపూర్ణ జీవకణాలు ఆవిర్భవించాయి. భూమిపై ఆవిర్భవించిన తొలి తరం జీవులన్నీ అవాయు జీవులు. ఇలాంటి కొన్ని అవాయు జీవులు నీటి అణువులను విచ్ఛిన్నం చేయడంతో గాల్లోకి క్రమంగా ఆక్సిజన్ విడుదలైంది. తొలుత కేంద్రక పూర్వ జీవులు ఏర్పడి ఆ తర్వాత నిజ కేంద్రక జీవులు ఆవిర్భవించాయి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. ఆవరణ వ్యవస్థలో గతిశీల భాగం? (గ్రూప్–2, 2008)
   ఎ) ఆహార గొలుసు బి) ఇకలాజికల్ నిచే
   సి) ఎకోటోన్ డి) ఏదీకాదు
2. పాన్‌స్పెర్మియ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది? (2004 గ్రూప్–1)
   ఎ) అర్హీనియస్ బి) ఒపారిన్
   సి) స్వారెజ్ డి) ఎవరూ కాదు
3. తక్కువ ఉష్ణోగ్రతలను తట్టుకునే జీవులను ఏమంటారు? (గ్రూప్–1 2010 రీ ఎగ్జామ్)
   ఎ) స్టోనోథర్మల్ బి) సైక్రోఫైల్స్
   సి) యూరిథర్మల్ డి) పైకిలో థర్మల్
4. భారతదేశంలోని విశిష్టమైన స్త్రీ పర్యావరణవేత్త (ఎన్విరాన్‌మెంటలిస్ట్) ఎవరు? (గ్రూప్–1, 1999)
   ఎ) మేధాపాట్కర్ బి) మమతా బెనర్జీ
   సి) సరోజిని మహర్షి
   డి) మార్గరెట్ ఆల్వా
5. కింది వాటిలో ఫ్లోటింగ్ నేషనల్ పార్కు ఏది? (సివిల్స్ ప్రిలిమ్స్–2015)
   ఎ) కజిరంగ జాతీయ పార్కు
   బి) కైబుల్ లామ్జావు జాతీయ పార్కు
   సి) కార్బెట్ జాతీయ పార్కు
   డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ; 2) ఎ; 3) ఎ; 4) ఎ; 5) బి.

మాదిరి ప్రశ్నలు

1. ఓజోన్ పొర సంరక్షణకు ఏర్పాటైన అంతర్జాతీయ ఒప్పందం?
   ఎ) క్యోటో ఒప్పందం
   బి) మాంట్రియాల్ ఒప్పందం
   సి) స్టాక్‌హోమ్ ఒప్పందం
   డి) రామ్సార్ ఒప్పందం
2. కింది వాటిలో ఓజోన్ పొరను దెబ్బతీసేది?
   ఎ) క్లోరోఫ్లోరో కార్బన్లు
   బి) హాలోన్లు
   సి) మిథైల్ బ్రోమైడ్
   డి) పైవన్నీ
3. చిప్కో ఉద్యమం ఏ ప్రాంతంలో ప్రారంభమైంది?
   ఎ) ఉత్తరాంచల్
   బి) కర్ణాటక
   సి) బిహార్
   డి) మధ్యప్రదేశ్
4. చిప్కో ఉద్యమంలో పాల్గొన్నవారు?
   ఎ) సుందర్‌లాల్ బహుగుణ
   బి) చండీ ప్రసాద్ భట్
   సి) సుదేశాదేవి
   డి) పైవారందరూ
5. సైలెంట్ స్ప్రింగ్ అనే గ్రంథాన్ని రచించి అమెరికాలో డి.డి.టి.కి వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించింది ఎవరు?
   ఎ) జాన్ ముయర్
   బి) బెంజిమిన్ ఫ్రాంక్లిన్
   సి) రాచెల్ కార్సన్
   డి) ఎవరూ కాదు
6. 'ఎ శాండ్ కౌంటీ అల్మనాక్' గ్రంథ రచయిత ఎవరు?
   ఎ) డేవిడ్ హెన్రీ
   బి) ఆల్డో లియోపోల్డ్
   సి) జాన్ ముయర్
   డి) బెంజిమిన్ ఫ్రాంక్లిన్
7. అటవీ హక్కు చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
   ఎ) 2006 బి) 2007
   సి) 2008 డి) 2009
8. 1986లో అమల్లోకి వచ్చిన చట్టం?
   ఎ) జల కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం
   బి) వాయు కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం
   సి) పర్యావరణ పరిరక్షణ చట్టం
   డి) జల కాలుష్య సుంకం చట్టం
9. జీవవైవిధ్య చట్టాన్ని అమలు చేసే నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
   ఎ) చెన్నై, తమిళనాడు
   బి) బెంగళూరు, కర్ణాటక
   సి) హైదరాబాద్, తెలంగాణ
   డి) తిరువనంతపురం, కేరళ
10. భూమిపై ఆవిర్భవించిన మొదటి పూర్వకణానికి ఒపారిన్ ఇచ్చిన పేరు?
   ఎ) ప్రోటినాయిడ్
   బి) సింబయాంట్
   సి) కొయసెర్వేట్
   డి) ప్రోక్యారియోట్

సమాధానాలు

1) బి; 2) డి; 3) ఎ; 4) డి; 5) సి; 6) బి; 7) ఎ; 8) సి; 9) ఎ; 10) సి.

The antonym of Critical is..

BANK EXAMS

GENERAL ENGLISH

Directions (Q.No. 1-5): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in **bold** to help you locate them while answering some of the questions.

Climate change poses potentially devastating effects on India's agriculture. While the overall parameters of climate change are increasingly accepted – a 1 °C average temperature increase over the next 30 years, sea level rise of less than 10 cm in the same period, and regional monsoon variations and corresponding droughts- the impacts in India are likely to be quite site and crop specific. Some crops may respond favourably to the changing conditions, others may not. This emphasizes the need to **promote** agricultural research and create maximum flexibility in the system to permit adaptations.

The key ingredient for "drought proofing" is the managed recharge of aquifers. To ensure continued yields of important staple crops, it may also be necessary to shift the locations where these crops are grown, in response to temperature changes as well to water availability. The latter will be a key factor in making long term investment decisions.

For example, water runoff from the Himalayas is predicted to increase over the next 30 years as glaciers melt, but then decline substantially thereafter. It will be **critical** to provide incentives to plan for these large-scale shifts in agro-ecological conditions.

India needs to make long term investment in research and development in agriculture. India is likely to experience changed weather patterns in future.

1. Consider the following statements:
   Climate change may force the shifting of locations of the existing crops due to
   a) Melting of glaciers
   b) Water availability and temperature suitability at other locations
   c) Poor productivity of crops
   d) Wider adaptability of crop plants
   Which of the statements given above are correct?
   1) a, b, & c 2) b & c only
   3) a & d only 4) a & c
   5) a, b, c, & d
2. To promote agricultural research in India is important because:
   1) To predict variations in monsoon patterns and to manage water resources.
   2) To make long term investment decisions for economic growth.
   3) To facilitate wider adaptability of crops.
   4) To predict drought conditions and to recharge aquifers.
   5) Changed weather patterns in future.
3. The spillover from the Himalayas is due to
   1) large-scale shifts in agro-ecological conditions.
   2) changed weather patterns in future
   3) productivity of crops
   4) melting of glaciers
   5) adaptability of crop plants
4. The antonym of **Critical** is
   1) waver 2) steady 3) unsure
   4) insecure 5) fasten
5. The synonym of **promote** is
   1) encompass 2) encourage
   3) entangle 4) entrust 5) encode

Directions (Q.No. 06-10): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

6. There is a ____ gap between rich and poor.
   1) vary 2) variety3) similar
   4) reported 5) yawning
7. She ____ to escape from her office job.
   1) earned 2) yelled 3) yearned
   4) yielded 5) learn
8. The seriousness of the situation is ____ to appreciate in its ____.
   1) easy; complete
   2) different; wholesome
   3) difficult; totality
   4) hard; completeness
   5) tough; compliment
9. The new policy was adopted in the ____ of fierce ____.
   1) wake; opponent
   2) show; postponement
   3) teeth; criticism
   4) course; outcome
   5) reality; injustice
10. The computer is now an ____ tool for the family doctor.
   1) value 2) valid
   3) price 4) worth
   5) invaluable

Directions: (Q.No. 11-15): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

11. The magazine is issued <u>year two times.</u>
   1) year twice 2) twice yearly
   3) yearly two 4) two yearly
   5) no correction required
12. She yelled at the child to <u>getting down</u> from the wall.
   1) got down 2) get down
   3) getting away 4) get upon 5) no correction required
13. All her yesterday's <u>has</u> vanished without a trace.
   1) Have 2) had
   3) has been 4) have being
   5) no correction required
14. My son's 13 but he's <u>younger</u> for his age.
   1) Youngest 2) youth
   3) older 4) young
   5) no correction required
15. When the needle enters the red zone the engine is <u>indicator</u> hot.
   1) Too 2) much
   3) becomes 4) left
   5) no correction required

Directions (Q.No. 16-25): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

16. Exam results (1)/ are not the only (2)/ yard stick of a (3)/ school performance. (4)/ no error (5)
17. I have always (1)/ had a yen (2)/ to travel (3)/ around the world. (4)/ no error (5)
18. Because of the rapid progress (1)/ that science has made (2)/ the universe is slow yielding (3)/ up its secrets. (4)/ no error (5)
19. She brings to the job (1)/ a rare combination (2)/ of youth and (3)/ experiences. (4)/ no error (5)
20. The group was made up of (1)/ people with a range of age, (2)/ professions, incomes and (3)/ computer expertise. (4)/ no error (5)
21. Between 1957 and 2007 expenditures (1)/ in all 5 categories changed to some extent, (2)/ but the most marked change (3)/ was in the food category. (4)/ no error (5)
22. It seems that the man (1)/ who is dropping (2)/ off his own water bottle in the recycling bin (3)/ drove there in his car. (4)/ no error (5)
23. Reality TV shows involve real people perform (1)/ ridiculous and often dangerous acts (2)/ and generally behaving horribly (3)/ towards each other. (4)/ no error (5)
24. It is a legal requirement (1)/ for airline operators to provide (2)/ suitable refreshment (3)/ in the event of a long delay. (4)/ no error (5)
25. For some people, the huge increase in public surveillance (1)/ is a threat to the individual's social liberties (2)/ and was a sign that society (3)/ is becoming increasingly authoritarian. (4)/ no error (5)

Directions (Q.No. 26-30): Read each sentence which has four parts to find out whether there is any grammatical mistake or spelling mistake in it. Certain words are given in bold in each part to identify the error. Mark the number of that part with error as your answer.

26. Several **alarming** (1) incidents **occurred in** recent years (2) and **was widely** (3) **reported in** (4) the press.
27. **A** (1) general public should **rise to** (2) address the **social evil of** (3) corporal **punishment.** (4)
28. The teacher **was sought** (1) not only for imparting knowledge **and** (2) skills to students **but for also** (3) shaping their minds **and character.** (4)
29. **Prolonged** (1) television **viewvers** (2) have a higher **risk of** (3) fatal pulmonary **embolism.** (4)
30. **I want to** (1) travel to **sea** (2) the world **around** (3) and appreciate new **cultures.** (4)

Directions (Q.No. 31-35): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Thomas Smart conferred upon Sastri the appellation "Silver Tongued Orator of the British Empire" and he was so called all over the United Kingdom.
B) Srinivasa Sastri was known for his mastery over the English language and his oratory. As a student, he once corrected a few passages in J. C. Nesfield's "English Grammar".
C) The Master of Balliol, Arthur Lionel Smith swore that he had never realized the beauty of the English language until he heard Sastri, while Lord Balfour remarked that listening to Srinivasa Sastri made him realize the heights to which the English language could rise.
D) Whenever he was on visit to the United Kingdom, Sastri was often consulted over spellings and pronunciations.
E) Srinivasa Sastri's inspirations were William Shakespeare, Sir Walter Scott, George Eliot, John Stuart Mill, Thomas Harvey, Victor Hugo and Valmiki - Indian sage and the author of the Hindu epic Ramayana.
F) His mastery over the English language was recognized by King George V, Winston Churchill, Lady Lytton and Lord Balfour who rated him amongst the five best English-language orators of the century.

31. What is the FIFTH sentence after rearrangement?
   1) A 2) B 3) D 4) E 5) F
32. What is the THIRD sentence after rearrangement?
   1) A 2) B 3) D 4) F 5) E
33. What is the FOURTH sentence after rearrangement?
   1) A 2) C 3) D 4) E 5) F
34. What is the FIRST sentence after rearrangement?
   1) B 2) A 3) C 4) E 5) F
35. What is the SECOND sentence after rearrangement?
   1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q.No. 36-40): Choose the word which is wrongly spelt from the five options given.

36. 1) pedagogue 2) vilify
   3) extraneous 4) bucollic
   5) conundrum
37. 1) powwow 2) malignant
   3) untenable 4) capricious
   5) dissipete
38. 1) railery 2) splenetic
   3) palaver 4) lachrymose
   5) tenacity
39. 1) exiguity 2) pillary
   3) concomitant 4) surfeit
   5) adjudicate
40. 1) promulgate 2) cataclysm
   3) deluge 4) simulacrom
   5) mural

Answers

1) 1; 2) 4; 3) 4; 4) 2; 5) 2;
6) 5; 7) 3; 8) 3; 9) 3; 10) 5;
11) 2; 12) 2; 13) 2; 14) 4; 15) 1;
16) 3; 17) 5; 18) 3; 19) 4; 20) 2;
21) 1; 22) 4; 23) 1; 24) 3; 25) 3;
26) 3; 27) 1; 28) 3; 29) 2; 30) 2;
31) 1; 32) 4; 33) 2; 34) 1; 35) 3;
36) 4; 37) 5; 38) 1; 39) 2; 40) 4.